కళ్ళు తెరిపించాలి

నేటి బాలలు
రేపటి పౌరులు
బాలల బ్రతుకులు
కారాదు చీకటి రాత్రులు
తాగుబోతు తండ్రులు
తిరుగుబోతు తల్లులు
కొందరు కారకులైతే
విధివంచితులైన స్త్రీలు
ఏటికి ఎదురీదలేని పురుషులు
అస్తవ్యస్త ఆర్థిక వ్యవస్థ సుడిగుండంలో
చిక్కి అష్ట కష్టాలు పడే తండ్రులు కొందరు
'చిన్నారి బాలల దీనగాథలు' శీర్షిక
కళ్ళు తెరిపించాలి సభ్యసమాజాన్ని రేపిక

—పి. శ్రీమన్నారాయణ, అద్దంకి

సంక్రాంతి సంచిక

మాధవి ముఖ చిత్రంతో వెలువడిన "సంక్రాంతి సంచిక" చాలా శోభాయమానంగా ఉంది కొత్త సీరియల్ "ఆశయం" ఆసక్తిని కలిగిస్తోంది ఈ వారం కార్టూన్లు చాలా బావున్నాయి మరో పాఠకుల శీర్షిక 'చిన్నారి బాలల దీనగాథలు" ప్రవేశపెట్టి పాఠకుల్లోని రచనా పటిమని వెలికి తెస్తున్న సంపాదకులకి హృదయపూర్వక అభినందనలు అవసరాల రామకృష్ణారావుగారి– "కాంతి కిరణం బలివాడ కాంతారావుగారి 'మోక్షం' కథలు తలమానికాలు

—సాయిని రాజు, నేలకొండపల్లి

★ ★ ★

'సంక్రాంతి సంచిక' మనోహరంగా ఉంది కొత్త సీరియల్ 'ఆశయం' మొదట్లోనే ఆకట్టుకుంది సావిత్రిగారి జవాబులు వాడిగా, ముక్కు సూటిగా వున్నాయి

—టి శేఖరకుమార్, తిరువూరు

★ ★ ★

కొత్తగా ప్రవేశపెట్టిన 'చిన్నారి బాలల దీనగాథలు' ఎందరో అభాగ్యులైన పసివాళ్ళ దీనగాథలను వెలుగులోకి తెచ్చే మంచి శీర్షిక

సూరిగాడు' కథ ఎంతో వాస్తవంగా వుంది తనకు మనస్కరించని పనికి 'సూరిగాడు' బలవంతంగా వెళ్ళవలసి రావటం, అక్కడ తనపై లేని దొంగతనం మోపబడటంతో నల్లులమందు తాగి ఆత్మహత్య చేసుకోవటం ఎంతో హృదయ విదారకంగా వుంది

—వక్కలంక రామారావు, మానేపల్లి

★ ★ ★

సంక్రాంతి సంచికలో 'కాంతి కిరణం', 'మోక్షం'– కథలు బాగున్నాయి 'ఆశయం'– కొత్త సీరియల్ ప్రారంభంలోనే మంచి మలుపులో నున్నది 'చిన్నారి బాలల దీనగాథలు'– ఒక ప్రత్యేకత

—యన్ కనకారావు, పర్లాకిమిడి

★ ★ ★

'పడగ నీడ' కథ చాలా బాగావున్నది రచయిత శ్రీ



వర్ధమన్నాటి కుటుంబరావుగారికి మా ధన్య వాదాలు పాఠకుల శీర్షిక, గర్భస్థ శిశువు చెప్పిన కథలు చాలా బావున్నాయి

కె విజయలక్ష్మి, రమణి, పావని, గుంటూరు

★ ★ ★

రౌడిగాడి కొడుకు, రౌడిగాడి పెళ్ళాంలా తన భార్య బిడ్డలు బ్రతక్కూడదు 'పడగ నీడ' కథలో భుజంగం ఆవేదన రచయిత చక్కగా వివరించారు

జి. రమణిమోహన్, కడప

★ ★ ★

అవసరాల రామకృష్ణారావుగారి 'కాంతి కిరణం' కథ బాగుంది

—పానకాల రాము, గుంటూరు

★ ★ ★

'చిన్ననాటి సంక్రాంతి' 'చిన్నారి బాలల దీనగాథలు' కాంతి కిరణం కథల్తో మా యింటిల్లిపాదిని ఆనందముతో సంక్రాంతి సంచిక ముంచివేసినది మాధవి ముఖచిత్రం పున్నమినాటి చంద్రునివలె వికసించినది. యిటు సంక్రాంతి, అటు పౌర్ణమి. అబ్బ! ఎంత బాగున్నది యీ సంక్రాంతి సంచిక!

పుప్పాల సత్యనారాయణ, టిట్లాఘుర్ (ఒరిస్సా)

★ ★ ★

సంక్రాంత సంచికలో అభిమాన తారలపై అభిప్రాయం' శీర్షికలో జాతీయ నటి సూపర్ ఏక్టర్ సుహాసినిపై 'వేములవాణిగారి అభిప్రాయం చాలా బాగుంది.

—కాజ హనిత, ఏలూరు

★ ★ ★

మాధవి ముఖ చిత్రం గల ఈ సంచికలో వెలువడిన క్రొత్త సీరియల్ "ఆశయం ఆదిలోనే ఆకట్టుకున్నది నర్మద విజయ్‌ని పెళ్ళి చేసు కుంటుందా లేక ఎలా మలుపు తిరుగుతుందో వచ్చే సంచిక చెప్పాలి మధ్య పేజీలలోని కలర్ ఫోటోలు చాలా బాగున్నాయి

పక్కి రాధాగోపాలకృష్ణ, బల్లిగూడ (ఒరిస్సా)

★ ★ ★

'ఆశయం' కొత్త సీరియల్ ప్రారంభంలోనే నన్ను ఆకట్టుకుంది– ముఖ్యంగా స్వశక్తితో ఉద్యోగం సంపాదించి నర్మదను వివాహం చేసుకోవాలనే ఆశయం గల విజయ్ పాత్రనాకు నచ్చింది 'ఆరోహణ' సీరియల్ నన్ను ఆకట్టుకుంది

ఎస్. రామచంద్రమూర్తి, రామగిరి, నల్లగొండ

(74 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు .
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు · (1938-1972)
13-19, ఫిబ్రవరి '87
శ్రీ అక్షయ నామ సం మాఘ శు పూర్ణిమ.
సంపుటము 79 : సంచిక 24
ముఖ్య సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు 2 75
పోస్టులో 6నెలల చందా	రు 80 60
పోస్టులో 12నెలల చందా	రు 161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి శోభన
(ఫొటో : ఎం కె రామమూర్తి)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

ఆంధ్రప్రదేశ్ టూరిజం సమర్పిస్తున్న

ఆంధ్రప్రదేశ్ యాత్రలు

ఆంధ్రప్రదేశ్ టూరిజం వారు మీ అభిరుచికి, ఆసక్తికి అనుగుణంగా మూడు యాత్రా ప్రణాళికలను సమర్పిస్తున్నారు. వీటిలో తెలుగు సంస్కృతి,నాగరికతా వైశిష్ట్యం, తీర్థయాత్రా సందర్శనం, ఆంధ్రప్రదేశ్ రమణీయ ప్రకృతి పరిచయం వరుసగా చేయబడుతున్నాయి.

పుణ్యక్షేత్ర తీర్థయాత్ర: ఇది ఏడు రోజుల యాత్రమాల. ఇందులో హైదరాబాదు నుండి బయలుదేరి భద్రాచలం, సింహాచలం,అన్నవరం,విజయవాడ,తిరుపతి,శ్రీశైలం, కంచి మొదలయిన ప్రఖ్యాత పుణ్యక్షేత్ర సందర్శనం చేయగలరు. ఈ యాత్ర జనవరి 1987 నుండి ప్రతి నెల 5వ తేదీన మొదలవును.

యాత్ర ఖర్చు: ప్రతి వ్యక్తికి రూ. 525 – (కేవలం ప్రయాణ ఖర్చులు మాత్రమే.)

ఉత్తర ఆంధ్రప్రదేశ్ యాత్ర : ప్రకృతిలో మనోహర ప్రదేశాలయిన అరకులోయలు, స్వర్ణ కాంతులీనే ఇసుక తిన్నెలు గల విశాఖ సముద్ర తీరం, శ్రీసత్యనారాయణ విరాజిత అన్నవరం, విశ్వ విఖ్యాత నాగార్జున సాగర్, బౌద్ధ సంస్కృతీ కేంద్రమైన నాగార్జున కొండ, ఉరవళ్ళు త్రొక్కే ప్రకృతి శక్తిని మానవోపయోగంగా చేసే సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ డామ్, కాకతీయ సంస్కృతీ కేంద్రం వరంగల్, పవిత్ర గోదావరీ తీరాన వెలసిన భద్రాచలం, ఆంధ్ర చక్రవర్తి రాజ రాజ నరేంద్రుని రాజధాని రాజమండ్రి, తెలుగు సంస్కృతికి పట్టు కొమ్మ అయిన విజయవాడ, అమరావతి మొదలయిన ప్రదేశాల సంస్కృతీ దర్శనం - ఏడు రోజుల యాత్ర ప్రతి నెల 15వ తేదీన మొదలవును.

యాత్ర ఖర్చు: ప్రతి వ్యక్తికి రూ. 325 – (కేవలం ప్రయాణ ఖర్చులు మాత్రమే)


రాయలసీమ యాత్ర : ఇది కేవలం ఆరు రోజుల యాత్ర, మానవ ప్రభావం అంతగా సోకని రమణీయ పర్వత ప్రాంతాల అయిన హార్స్‌లీ కొండలు, శ్రీవేంకటేశ్వర క్షేత్రం తిరుపతి, లేపాక్షి, మంత్రాలయం, ఆధునిక దేవాలయం – ప్రఖ్యాతమైన మానవ నిర్మిత ఆనకట్ట నాగార్జున సాగర్ బౌద్ధ సంస్కృతీ వ్యాప్తిక ప్రపంచ కేంద్రమైన నాగార్జున కొండ, అందలి ప్రాచీన వస్తు ప్రదర్శనశాల – మరియు పుట్టపర్తి శ్రీసత్యసాయిబాబా సన్నిధికి ఈ యాత్ర జనవరి 1987 నుండి ప్రతి నెల 25వ తేదీన మొదలవును.

యాత్ర ఖర్చు: ప్రతి వ్యక్తికి రూ. 300/–, (కేవలం ప్రయాణ ఖర్చులు మాత్రమే)

మీ ప్రత్యేక యాత్రా ప్రణాళికలు కూడా ఏర్పాటు చేయబడును. గ్రూప్ బుకింగులకు ప్రత్యేక సదుపాయం కలదు.

వివరములకు సంప్రదించండి :

ఆంధ్రప్రదేశ్ టూరిజం
గగన్ విహార్, ఎం.జె. రోడ్,
హైదరాబాద్-500 001.
ఫోన్ : 556493, 70087, 77192
233384, 233385.



విదూషకుల పాలనలో విలాసాల జోరు!

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

మన పాలకులు ఎడతెగని విలాస యాత్రలలో ఉన్నారు. పంజాబ్‌లో డజన్ల కొద్ది స్త్రీలూ పురుషులూ చంపివేయబడుతూండగా ప్రధాన మంత్రీ, ఆయన మిత్రులూ ఎక్కడో సుదూరాన అండమాన్ దీవులలో విలాసాలలో మునిగి ఉన్నారు ఇది ఒక్కరోజో రెండు రోజులో అయితే అర్థం చేసుకోవచ్చును కాని ఈ విలాసాలు దాదాపు పదిహేను రోజులు సాగాయి. రోము నగరం తగులబడి పోతుంటే ఫిడేలు వాయిస్తూ కూచున్న నీరో చక్రవర్తికి కూడ తన ప్రజల గురించి ఇంతకన్నా ఎక్కువ శ్రద్ధాసక్తులుండేవి.


గత వారం, జైళ్ళ శాఖ ఇనస్పెక్టర్ జనరల్‌ను చండీఘర్‌లో పట్టపగలు కాల్చి చంపారు చండీఘర్ ఖచ్చితంగా చెప్పాలంటే పంజాబ్‌లో భాగం కాదు. బహుశా దేశం మొత్తం మీద అతి ఎక్కువగా రక్షించబడుతున్న నగరం కూడా. ఆ నగరంలో భద్రతా శాఖ మీ శ్వాస లాగ మిమ్మల్ని వెంటాడుతుంది గనుక మీ గుర్తింపు పత్రాలు చూపమని మిమ్మల్ని అధికారులు ప్రశ్నించకుండా ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి ఆ మాటకొస్తే, ఒక వీధినుంచి మరో వీధికి వెళ్ళడం అసాధ్యం. కొన్ని వారాల క్రితం నేను జూలియో రిబెయిరోను ఇంటర్వ్యూ చేయడానికి వెళ్ళినప్పుడు డజనుకన్న ఎక్కువ భద్రతా వలయాల గుండా వెళితేగాని ఆయనను కలవలేక పోయాను. అలాంటి నగరంలో, జైళ్ల ఇనస్పెక్టర్ జనరల్ షాపింగ్‌కు వచ్చినప్పుడు ఒక ప్రశాంతమైన సందులో ఆయనని కాల్చి చంపారు

ఆ సమయంలో ప్రధాన మంత్రి ఎక్కడున్నారు? ఆయన అప్పుడు సుదూరాన శాంతి నికేతన్‌లో అప్పటికే విసుగెత్తి ఉన్న విద్యార్థులకు టాగోర్ విలువల గురించి ఉపన్యసిస్తున్నారు మనలో ఏ ఒక్కరికన్నా కూడా టాగోర్ గురించి ఆయనకు తక్కువే తెలుసని నాకు గట్టి నమ్మకం. పూనాలో జనరల్ వైద్య హత్య చేయ బడ్డప్పుడు రాజీవ్ గాంధీ విదేశాల్లో ఉన్నారు. గత సంవత్సరంలో పంజాబ్‌లో దాదాపు వెయ్యిమంది చంపివేయ బడితే, ప్రధాన మంత్రి పంజాబ్ పొలిమేరల్లోకి కూడా వెళ్ళలేదు కాని ప్రపంచదేశాల రాజధానుల్లో అరింటిని సందర్శించి, అక్కడి ప్రజలకు శాంతి తక్షణావశ్యకత గురించి ఉద్బోధించేందుకు మాత్రం ఆయనకు సమయం చిక్కింది

గత సంవత్సరమంతా ఢిల్లీ ఏదో ఒక విలాసంలో మునిగి తేలుతూనే ఉంది రాజీవ్‌గాంధీ, ఆయన సహచరులు ఏవి విషయాలకు ఉత్సవాలు చేసుకుంటున్నారో భగవంతుడికే తెలియాలి ఎందుకంటే ఈ మన దేశంలో ఉత్సవం జరుపుకోవలసిన అర్హత కలిగిన విషయాలు అతి తక్కువ గదా! మనలో చాలా మందికి ఇది అతి దారుణమైన సంవత్సరం - ధరలు పెరుగుతున్నాయి, ఉద్యోగాలు కరువైపోతున్నాయి, రేపు ఏం జరగనున్నదో – ఆ మాటకొస్తే ఇవాళే ఏం జరుగనున్నదో – మీకు తెలియదు ఇలాంటి స్థితిలో రాజీవ్ గాంధీ అనుచరులు టోపీలు గాలిలోకి విసిరేస్తూ ఏదో ఒక కారణం మీద ఏడాదంతా ఉత్సవాలు జరుపుకుంటూనే ఉన్నారు– అదీ ప్రజలు చెల్లించిన పన్నులతో

ఈ వారం ఢిల్లీలో అన్ని రహదారులూ విజయ్ చౌక్ వైపే దారి తీస్తాయి, అక్కడే గణతంత్ర దినోత్సవ విన్యాసాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి ఢిల్లీ నగరాన్ని సరిగ్గా రెండుగా, ఉత్తర, దక్షిణాలుగా విడదీసే రాజ్‌పథ్ మీద టాంకుల నుంచి, సాయుధ శకటాల వరకు అన్ని రకాల రక్షణ వాహనాలు క్రిక్కిరిసి ఉండడంతో మొన్న ఒక రోజు నేనా రహదారిని దాటలేక పోయాను ఈ హడావిడి ఇంకో పదిహేను రోజులో, ఎంతో సాగుతుంది– దాదాపు సుదీర్ఘ విలాసయాత్ర లాగా మీరు కార్యాలయాలకు వెళ్ళి చూస్తే అక్కడేమీ పని జరగడం లేదని మీరు గమనిస్తారు. వదంతులకు అంతమనేది ఉండదు గనుక అక్కడ ప్రతి ఒక్కరూ మరొకరి చెవులు కొరకడంలో నిమగ్నమై ఉన్నారు నిజానికి పూర్తిగా పదిహేను రోజుల పాటు ప్రభుత్వ మనేదే లేకుండా పోయింది ప్రధాన మంత్రి స్వయంగా సుదీర్ఘ సెలవులో విందులూ వినోదాలకు వెళ్ళి పోయారు. ఇతర మంత్రులు నిశ్శబ్దంగా, కొందరు విదేశాలకూ, మరికొందరు రాజధాని వదిలి విహార స్థలాలకూ వెళ్ళిపోయారు రెండు వారాల పాటు దేశంలో ప్రభుత్వం లేకుండా పోయింది దేశాన్ని ఉన్నతాధికారులే పరిపాలించారు

ఎవరికైనా ఇదంతా చూసి ఏ అభిప్రాయం కలుగుతుందంటే, రాజీవ్ గాంధీ, ఆయన సహచరులు హఠాత్తుగా అధికారంలోకి వచ్చారు అకస్మాత్తుగా, అనూహ్యంగా వచ్చిన ఈ అధికారాన్ని వాళ్ళు చేతికందినంతా వాడుకుంటున్నారు ఎందుకంటే రెండేళ్ళ క్రితం వాళ్ళను కరుణించినట్టు అదృష్ట దేవత ఎప్పుడు ఎవరిని కరుణిస్తుందో తెలియదు గదా ఇది చూసి ఎవరైనా ఏ అభిప్రాయానికి రావచ్చునంటే ఈ కుర్రకారు– అలాకాక వాళ్ళను మరేమని పిలవాలి? – చాల కాలంగా ఈ విలాసాలలో మునిగి ఉన్నారు విదేశ యాత్రలు, దేశంలో, విదేశాలలో ఉత్సవాలు తమ తొత్తులతో పాటు ఇక్కడా అక్కడా కాలక్షేపాలు – దేశం ఏమయిపోయినా సరే గత సంవత్సరం వాళ్ళు డబ్బు మూటల ముళ్ళన్నీ విప్పేశారు, వాణిజ్యంలో లోటు దాదాపు పదివేల కోట్ల రూపాయలకు పెరిగింది ఇందుకు సంజాయిషీ ఏమీ లేదు ఈ కుర్రకారు దీపం ఉండగానే ఇల్లు చక్క





కన్న కలలు ఫలించాయి.


పైలట్! పైలట్ కావలనే మావాడు ఎప్పుడూ కలకనేవాడు. చిన్నతనంలో ఎప్పుడు మాట్లాడినా సరే దాని గురించే చెబుతూ ఉండేవాడు. మంచి బలంగా, ఆరోగ్యంగా, దారుఢ్యంగా పెరిగి పెద్దయ్యేందుకు రోజుకి రెండుసార్లు హార్లిక్స్ తాగమని వాడికి చెప్పేదాన్ని, నాకు జ్ఞాపకం ఉంది.

ఇప్పుడు అవన్నీ నిజం అయ్యాయి. రోజుకి రెండుసార్లు హార్లిక్స్ తాగడం వాడికి అలవాటు చేశాం. నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఇన్నేళ్ళు కూడా అదే వాడిని ఆదుకుంది!



పెరిగే పిల్లలకు చాలా మంచిది.

మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికర మైన పానీయం. పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?



మంచి పుష్టికరమైనది

HMM-9240 TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

పాఠకులకి మరో సరికొత్త శీర్షిక

చిన్నారి బాలల దీన గాథలు

పై వారమే ప్రారంభం!

మన భారతీయ సంస్కృతిలో పసి పిల్లలని దైవ స్వరూపులుగా భావిస్తారు. వారిపట్ల అంతులేని ప్రేమాభిమానాలని ప్రదర్శిస్తారు వారిపై అత్యాచారాలు జరగటం అన్నది పూర్వం ఎంతో అరుదుగా ఉండేది కానీ ఇటీవల పరిస్థితి కొంత మారింది ముక్కుపచ్చలారని చిన్నారి బాలలని వెట్టిచాకిరీకి వాడుకోవటం, వారి బంగారు భవిష్యత్తుని మొగ్గలో నే తుంచివెయ్యటం జరుగుతున్నది చిన్న పిల్లలని అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో, పనులలో అతి తక్కువ వేతనానికి నియమించటం జరుగుతున్నది వారు ప్రమాదాలకి గురై మరణించటమో, శాశ్వతంగా వికలాంగులై పోవటమో జరుగుతున్నది. ఎందరో పసివారు పెద్దల నిరాదరణ కారణంగా అనాథ శరణాలయాల పాలవుతున్నారు తలి దండ్రుల నీడలో ప్రేమాభిమానాలతో పెరగవలసిన ఆ వయసులో వారు పెద్దల నిరాదరణకి, క్రౌర్యానికీ దారుణంగా గురవుతున్నారు అద్దంలాంటి స్వచ్ఛమైన వారి లేత మనస్సులపై అటువంటి అకృత్యాలు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి భవిష్యత్తులో వారేవిధంగా మారతారో, వారి మనః ప్రవృత్తులు ఏ విధంగా ఉంటాయన్నది ఊహించటం కష్టం

పసి పిల్లలపై జరుగుతున్న ఈ దారుణాలకి గల కారణాలని, వాటిని నివారించే పరిష్కార మార్గాలని చర్చించే సహేతుకమైన రచనలని పంపవలసిందిగా పాఠకులని కోరుతున్నాము

పరిశీలనకి పంపే రచనలు స్వంత రచనలై ఉండాలి ఒక అరఠావు పేజీ మించకుండా కాగితానికి ఒకవైపే రాసి పంపాలి రాసిన వారి పేరు, పూర్తి చిరునామా వ్రాత ప్రతిపై స్పష్టంగా రాయాలి రచనతో పాటు అది రాసిన వారి ఫొటో కూడా జతపరచి పంపవచ్చు ప్రతి రచనతో కింద ఇచ్చిన కూపన్ జతపరిచి పంపాలి

ప్రచురణకి స్వీకరించిన రచనలని అవి రాసిన వారి ఫొటోలతో (పంపి ఉంటే) వీలువెంబడి ప్రచురిస్తాము ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపగోరేవారు స్వంత చిరునామాకల, తగినన్ని తపాలాబిళ్లలు అతికించిన కవరు జతపరిచి పంపవలసి ఉంటుంది వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు ప్రచురించిన ప్రతి రచనకూ పారితోషికం ఉంటుంది

పాఠకులు తమ రచనలని "చిన్నారి బాలల దీన గాథలు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520003 అనే చిరునామాకి పంపాలి

–సంపాదకుడు

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు :..

పూర్తి చిరునామా :..

....

....


పిన్ కోడ్ :

న్యూఢిల్లీ లేఖ

బెట్టుకుంటున్నారు ఎందుకంటే రేపు ఏం జరుగనున్నదో వారికి తెలియదు. వాళ్ళు పట్టించుకోరు.

రాజీవ్ గాంధీ భద్రతకు పెడుతున్న వ్యయం రోజుకు ఒక కోటి రూపాయలని నేను విన్నాను. గుర్తుంచుకోండి ఒక్క రోజుకు మాత్రమే కోటి రూపాయిలు అండమాన్ విలాసాలకు కొన్ని కోట్లు ఖర్చయ్యాయనుకుంటే, ఈ ఖర్చులన్నీ కలిపి చూస్తే ఈ పేదదేశం ఖర్చు చెయ్యగల దానికంటె ఎక్కువ ఈ బృందం ఖర్చు చేస్తున్నదని తెలుస్తుంది. వర్ణవివక్షతకు వ్యతిరేకంగా యువతరం' అనే సమావేశం చాలసేపు టీ వీ లో చూపారు గనుక మీరు చూసే ఉంటారు దానికి యాభై లక్షల రూపాయలు ఖర్చయ్యాయట ఈ సమావేశానికి 90 కన్న ఎక్కువ దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారని అన్నారు కాని తీర్మానాలు చర్చించే టప్పుడు అక్కడ అతి కొద్ది మందే ఉన్నారు ఈ ఆడా మగా అంతా మన ఖర్చుతో ఐదు నక్షత్రాల హోటళ్ళలో బస చేశారు మన సొమ్ముతో నే విలాసంగా కులాసాగా గడిపి పోయారు. దక్షిణాఫ్రికాలో అమలు అవుతున్న వర్ణ విచక్షణ మీద వీళ్ళు చేసిన పనులు, మాట్లాడిన మాటలూ ఏ ప్రభావమూ చూపలేవు ఎందుకంటే వర్ణ విచక్షణను నిరసిస్తున్న దేశాలలో నే కొన్నింటికి తమ స్వంత వర్ణ విభేదాలున్నాయి కాని విషయం అది కాదు. ఈ సమావేశం ఏర్పాటు చేసింది ప్రభుత్వం కాదు, ఒక రాజకీయ పార్టీ ఖర్చంతా ప్రభుత్వం భరించింది అంటే మీరూ నేనూ భరించాం. మనం చెల్లించిన పన్నులలో నించే ఈ ఉత్సవాల ఖర్చంతా జరుగుతున్నది ఇలా సంవత్సరంలో జరిగిన ఉత్సవాల ఖర్చులన్నీ కలిపి చూస్తే, మనం పేదదేశంగా ఇంకా ఎందుకున్నామో మీకే తెలుస్తుంది

విచ్చల విడి విలాసాల మీద ఇంత ఎక్కువ ఖర్చు పెట్టే మరే దేశమూ ఆసియాలో నాకు తెలియదు అప్నా ఉత్సవ్‌కు యాభై కోట్ల రూపాయలు ఖర్చయింది – యాభై కోట్లు గంగలో కలిసి పోయాయి ఈ ప్రభుత్వం తన భావ దారిద్ర్యాన్ని కప్పి పుచ్చుకోవటానికి ఈ ఉత్సవాలు రూపొందిస్తున్నదేమో నని నాకనిపిస్తున్నది ఎందుకంటే, ఈ ప్రభుత్వం తన అధిపత్యాన్ని కోల్పోయింది. తనను అధికారం లోకి తీసుకు వచ్చిన ప్రజలకు అది ఇక ఏమీ ఇవ్వలేదు. వాస్తవమేమంటే ఆ ఎన్నికలు ఒక పెద్ద ఫార్సు, అవి నిజమైన ఎన్నికలు కావు. పదవికి ఎంత మాత్రమూ తగని వ్యక్తిని, దివంగత ప్రధాని కుమారుడిని ఎన్నుకునేలా ప్రజలు భయోత్పాతంలో మునిగి పోయారు. ఎప్పుడూ మీకు తగిన ప్రభుత్వమే మీకు అందుతుంది. ఐతే తరచుగా, ప్రస్తుతంలో లాగ, మీకు తగని ప్రభుత్వం కూడా అధికారం లోకి రావచ్చు. కాని ఈ దేశప్రజలకు తమ పేరు మీద ఇవాళ రాజ్యం చేస్తున్న విదూషకులకంటే మంచి ప్రభుత్వం చేత పాలించ బడే అర్హత ఉన్నది. □



(గత సంచిక తరువాయి)

తల్లి చనిపోయిందని.. తండ్రే ఆమెను చంపాడనే విషయం ఆ పసి మనసుల్లో గాఢంగా ముద్రించుకుపోయింది. ఆ క్షణంలో తండ్రి వాళ్ళకి దెయ్యంలా .. రాక్షసుడిలా.. మనుషులను పీక్కుతినే పిశాచంలా కనిపించాడు అసహ్యం జుగుప్స... కసి బాధ ఆ చిన్నారి మనసులను పెనవేసుకుపోయాయి గజ గజ ఒణుకుతూ నిర్ఘాంతపోయినట్టు నిలబడిపోయారు పిల్లలు. కళ్ళవెంట నీరు ధారగా కారిపోతోంది . వెనుతిరిగి పిల్లల్ని చూశాడు పాపారావు తమనుకూడా చంపేస్తాడనే భయంతో ఒకళ్ళ నొకళ్ళు గట్టిగా పట్టుకున్నారు పిల్లలు..

వాళ్ళకక్కడనుంచి పారిపోవాలనుంది నాన్న అమ్మని చంపేశాడని బజార్నపడి ఎలుగెత్తి అరవాలనుంది. ఊరంతా కట్టగట్టుకొచ్చి కర్రలతో తమ తండ్రిని చంపిపారేస్తే బాగుండుననిపిస్తోంది. ఉద్రేకంతో.. భయంతో కంపించిపోతూ... ఏ క్షణానయినా ఫెయింటయి పడిపోయేలా ఉన్నారు వాళ్ళు. "నోరెత్తారంటే చంపేస్తాను. వెళ్ళి మంచాలమీద పడుకుని నిద్రపొండి. ఎవరయినా ఏదన్నా అడిగితే "మాకేం తెలీదు. మేం నిద్రపోతున్నాం నాన్నలేపితే లేచాం..." అని చెప్పండి. పిచ్చి పిచ్చిగా వాగినట్టు తెలిసిందో మిమ్మల్ని కూడా అలాగే చంపేస్తాను." అని పిల్లల్ని బెదిరించాడు పాపారావు.

గదిలో కెళ్ళి ఒకరిమీదొకరు చేతులేసుకు పడుకుని కళ్ళు గట్టిగా మూసుకున్నారు పిల్లలు. మూసిన కనురెప్పల మాటున శోక సముద్రం పొంగి పొరలుతోంది. పెదవులు "అమ్మ" .. "అమ్మ..." అని ఉచ్చరిస్తున్నాయి. తల్లిలేదనే బెంగ, వేదన ఆ పసి మనసుల్ని కోసేస్తోంది

చెట్టునుంచికోసి అవతలికి విసిరెయ్యబడ్డ లేలేత చెంగల్వ పూలలా వాడి, మంచాని కతుక్కుపోయారు వాళ్ళు .

తలుపు తీసుకు బయటకెళ్ళి తన భార్య కాలిపోతోంది, రక్షించమని పెద్దగా అరిచి కేకలు పెట్టాడు పాపారావు క్షణాలమీద అక్కడ పెద్ద గుంపు పోగయింది . గుర్తు పట్టటానికి వీల్లేనంత భయంకరంగా, ఉంది హరిణి శరీరం.. అంతా భయంగా కుతూహలంగా చూస్తూ 'అయ్యయ్యో, ఎలా జరిగింది?" అని పాపారావు నడుగుతున్నారు.

"కాఫీ పెడతానని వెళ్ళింది. ఇంతలో కేకలు వినిపించాయి నేవెళ్ళేసరికే అంతా అయిపోయింది నాగుండెల్లో చిచ్చుపెట్టి, నన్ను నా పిల్లల్ని దిక్కులేని వాళ్ళనుచేసి వెళ్ళిపోయింది. ' అంటూ వల వలా ఏడిచేస్తున్నాడు పాపారావు .

'పిల్లలేరి?' అన్నాయి కొన్ని కంఠాలు

పిల్లల్ని దగ్గరకు తీసుకుని వెక్కిళ్ళు పెడుతూ ఏడుస్తున్నాడు పాపారావు, సాధ్యమైనంతవరకూ వాళ్ళను తనదగ్గరే ఉంచుకోటానికి ప్రయత్నిస్తున్నాడతను

తండ్రి ఉనికి జుగుప్సగా ఉంది వాళ్ళకి. జాలిగా దగ్గరకు తీసుకున్న వాళ్ళనతుక్కుపోయి ఏడుస్తున్నారు వాళ్ళు ..

'దరిద్రపు ముండాకొడుకు, బ్రతికినన్నాళ్ళు ఆమె ఉసురు పోసుకున్నాడు. ఒక్కరోజు మనసారా నవ్వుకుని ఎరుగదా ఇల్లాలు ఈ దరిద్రుడి పోరుపడలేక కావాలనే కాల్చుకుని చచ్చిపోయిందేమో" అనుకుంటూనే పైకిమాత్రం పాపారావు పట్ల సానుభూతిని ప్రకటిస్తున్నారంతా

ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదనే అనుమానం అందరి మనసులనూ ఆవరించుకుంది.

ఈ వార్త పైడిపల్లె అంతా గుప్పుమంది

వెళ్ళే జనం వెడుతుంటే వచ్చే జనం వస్తున్నారు అందరి నోటంటా ఇదే చర్చ కొందరు పాపారావింటి ముందు నిలబడి అతన్ని ఓదారుస్తున్నట్టు నటిస్తూనే పిల్లలు ఎప్పుడు ఒంటరిగా దొరుకుతారా వాళ్ళ ద్వారా ఇన్ఫర్మేషన్ లాగాలని వెయ్యి కళ్ళతో కనిపెడుతున్నారు. దీన్ని ముందుగానే ఊహించిన పాపారావు వాళ్ళకా అవకాశం దొరకనివ్వటం లేదు పిల్లల్ని ఒక చేత్తో పట్టుకుని ఎలర్ట్‌గా ఉంటూనే ఏడుస్తున్నాడు

పాపారావు ఇంటి పక్క ఇల్లు కోదండంది వాళ్ళిద్దరికీ పడదు. అయితే ఆ విషయాన్ని ఇద్దరూ పైకి ప్రకటించుకోరు హరిణికి కోదండం దూరపు బంధువు.

జరిగిన కథ – 14: బాబూరావును ఎదిరించి వివాహం చేసుకున్న మంజీర ప్రణీత్‌లకు రాజకుమార్ సాయంగా ఉంటాడు. ప్రణీత్ మీద బాబూరావుకు ద్వేషం పెంచుతుంటాడు పాపారావు. శర్వాణి మళ్ళీ గర్భం ధరించిందని తెలిసి తల్లిని చూడాలని మంజీర ప్రాణం కొట్టుకులాడుతుంది. గూడెం వ్యవహారాల్లో చీలికలు తేవాలని పాపారావు చేసిన ప్రయత్నాలను ప్రణీత్ భగ్నం చేస్తాడు. బాబూరావు, శర్వాణిల కొడుకు బారసాలకు కూడ కూతురికి ఆహ్వానం పంపరు మంజీర మనసులో విషం చిలకడానికి పాపారావు ప్రయత్నిస్తుంటాడు పిలవని పేరంటానికయినా వెళ్దామని ఆందోళన పడిన మంజీరను ప్రణీత్ దక్షయజ్ఞం కథ చెప్పి వెళ్ళకుండా ఉండడానికి ఒప్పిస్తాడు తాగిన మైకంలో పాపారావు హరిణిని చావగొడతాడు. తగులబెట్టడానికి ప్రయత్నించి, హరిణికి స్పృహ రావడంతో పూర్తిగా తల చితక బాది చంపేస్తాడు

పాపారావే హరిణిని కాల్చి చంపాడనే అనుమానం కోదండానికి ఉంది ..

కోదండం ఆ తెల్లవారు జామున బహిర్భూమికి వచ్చినప్పుడు పాపారావు ఇంట్లో నుంచి హరిణి హృదయ విదారకమైన అరుపు వినిపించింది ఈ దరిద్రుడు మళ్ళీ ఆ పిల్లను కొడుతున్నాడు కాబోలు" అనుకుంటూ పాపారావు గోడ దగ్గరగా వచ్చి చెవి ఒగ్గి శ్రద్ధగా విన్నాడు కోదండం. గోడలు ఎత్తుగా ఉండటం కంతలు కూడా లేకపోవటంతో ఏం కనపడ్డం లేదు. ఇంతలో ఏదో కాలుతున్న వాసన పిల్లల ఏడుపు . నోరెత్తారంటే చంపేస్తాను అంటున్న పాపారావు గొంతు, ఆ తరవాత పిల్లల్ని లోపలికి లాక్కుపోయిన శబ్దం .

ఇహ హరిణి గొంతు కూడా మళ్ళీ వినపడక పోవటంతో కంప కాలుస్తున్నారేమోననుకుని వెనుతిరిగి వెళ్ళిపోయాడు కోదండం ఇప్పుడు హరిణి మరణంతో దాన్ని అన్వయిస్తే పాపారావే హంతకుడు అనే విషయం అతనికి స్పష్టమవుతోంది పిల్లల నడిగితే స్పష్టంగా తెలుస్తుందని" పిల్లల్ని మా ఇంటికి తీసి కెడతాను అక్కడుంటే తల్లి శవాన్ని చూసి భయపడతారు." అంటూ వాళ్ళ మీద చెయ్యి వేశాడు కోదండం

ఒద్దు వాళ్ళు నా కళ్ళెదురుగా లేకపోతే నేను దీన్నసలు తట్టుకోలేను" అంటూ ఖంగారుగా పిల్లల్ని తన చేతుల మధ్యకు లాక్కుంటున్న పాపారావు ప్రవర్తన నాటకీయంగా అనిపించింది కోదండానికి

నిశ్శబ్దంగా అక్కడి నుంచి తప్పుకుని ప్రణీత్ దగ్గర కెళ్ళి జరిగిందంతా చెప్పి, హరిణి అన్నలకి ఫోన్ చేశాడు కోదండం .. పోస్టుమార్టం లాంటివి జరక్కుండా చూడమని శవాన్ని దహనం చేసెయ్యటాని కెవరూ అడ్డు పడకుండా చెయ్యమని బాబూరావు దగ్గర మొరపెట్టుకున్నాడు పాపారావు...

చకచకా భార్య అంత్యక్రియల కేర్పాటు చేస్తున్న పాపారావును తన బలగంతో ప్రతిఘటించాడు ప్రణీత్

'శవాన్ని పోస్టుమార్టం వగైరాలు జరిగే వరకూ కదిలించటానికి వీల్లేదు" అన్నాడు ప్రణీత్-

"బాబూరావు గారేం చెప్పలేదా?" అనుమానంగా అడిగాడు పాపారావు.

'ఎవరెన్ని చెప్పినా నా డ్యూటీ నేను నిర్వర్తించి తీరతాను

డి ఎస్ పి ఫోన్ చేసి చెప్పాడు ప్రణీత్‌ని ఆ ఛాయలకు పోవద్దని

ఇలాంటి మానసికమైన ఒత్తిడులను పైడిపల్లెలో అడుగు పెట్టిన మరుక్షణం నుంచీ ఎదుర్కొంటునే ఉన్నాడు ప్రణీత్.

బాబూరావుకు సంబంధించిన కేసుల్ని క్లోజ్ చెయ్యమనే ఒత్తిడులు.. తమ మాట్ల నతడు వినటం లేదనే ఉక్రోషం ప్రజలకుదగ్గరవుతూ తమందరికన్నా మంచివాడుగా గుర్తింపబడుతున్నాడనే ఈర్ష్యతో అధికారులు ప్రతి చిన్న విషయానికి ప్రణీత్ మీద విరుచుకు పడుతుంటారు. ఎక్కడో ఒకచోట అతన్ని ఇరికించాలని ప్రయత్నిస్తున్నారు వాళ్ళు.

దీన్నంతా చాలెంజ్‌గానే తీసుకుంటున్నాడు ప్రణీత్ అతనికి ప్రజల మద్దతు పుష్కలంగా ఉండటం ఎస్ పి కి అతనంటే ఏర్పడ్డ సదభిప్రాయంతో ప్రణీత్ చాలా వరకూ నెగ్గుకొస్తున్నాడు

ఆ వూర్లో ఒక యువజన సంఘం ఉంది యువకులు ఉత్సాహవంతులు, చదువుకున్నవాళ్ళు, సాహసవంతులూ అందులో మెంబర్స్ వాళ్ళందరికీ ప్రణీత్ అంటే ఓ గొప్ప ఇమేజ్.

మామగారు, మినిస్టరూ అయిన బాబూరావుని ధైర్యంగా ... నిజాయితీగా ఎదుర్కొనే ప్రణీత్ మీద వాళ్ళకు చాలా అభిమానం..

పోస్టుమార్టం వగైరా ఫార్మాలిటీస్ యధావిధిగా జరపాలని... హరిణి తరుపున వాళ్ళు వచ్చే వరకూ శవాన్ని కదిలించగూడదనీ యువజన సమితి వాళ్ళు గొడవ ప్రారంభించారు

ప్రణీత్ పాపారావు పిల్లల్ని ప్రశ్నిస్తున్నాడు. .

పాపారావు పెద్ద కొడుకులో అంత వరకూ బలవంతాన అణిచి ఉంచిన .. తండ్రి పట్ల ఉన్న అసహ్యం ప్రణీత్‌ని చూడగానే ఒక్కసారిగా బయటపడింది. ఆ పిల్లడా అవకాశాన్ని వదిలి పెట్టలేదు. తను నిజం చెపితే ... ప్రణీత్, తండ్రిని శిక్షస్తాడు అనే నమ్మకం ఆ చిన్న మనసుకు బాగా పట్టింది.

"పిల్లల్ని అలా బెదిరించి అడగటానికి నేనొప్పుకోను. పసిపిల్లల కేం తెలుసు? వాళ్ళు బెదిరిపోతారు." అంటూ వాళ్ళని దూరంగా లాక్కుపోబోయాడు



ఒడిలో చెలి మోహన రాగం

పాపారావు.

"పాపారావు గారూ, మర్యాదగా పిల్లల్ని వదలండి" ప్రణీత్ గర్జనతో పిల్లలే పాపారావుని విదిలించుకుని ప్రణీత్ దగ్గరకు పరుగెత్తారు...

జరిగిన సంగతులన్నీ పూస గుచ్చినట్లు చెప్పేశాడు పెద్దపిల్లడు. మధ్య మధ్య మోచేతి అంచుతో కళ్ళు తుడుచుకుంటూ... ఒక్కోసారి పెద్దగా ఏడుస్తూ ఆ విషయాలు చెపుతున్న అన్నను చూసి మిగతా పిల్లలు కూడా "అమ్మ... అమ్మ . " అంటూ ఏడుపు మొదలెట్టారు

జాలితో కళ్ళ నీళ్ళ పర్యంతమైంది అక్కడి వాళ్ళకి.

"మా నాన్న మమ్మల్ని కూడా చంపేస్తాడు " అని భయపడుతున్న పిల్లల్ని, వాళ్ళ మేనమామలు వచ్చే వరకూ కోదండం ఇంట్లో ఉండేలా ఏర్పాటు చేశాడు ప్రణీత్.

పాపారావు పట్ల వ్యతిరేకత ఒక్కసారిగా పెల్లుబికిందక్కడ . పాపారావు ఇంటి మీద విరుచుకు పడబోతున్న జనాన్ని అదుపు చెయ్యటం కష్టమయింది ప్రణీత్‌కి. పాపారావును చీల్చి చెండాడాలన్నంత ఉద్రేకంలో ఉన్నారు జనం ...

ప్రణీత్ తప్పుకుంటే పాపారావు ఆస్తినంతా నిమిషాల మీద దగ్ధం చెయ్యాలన్నంత కసిగా ఉన్నారు వాళ్ళు ..

హరిణి ప్రమాదవశాత్తూ చనిపోయిందని.. అయినా గొడవవుతుంది కాబట్టి తను అతన్ని కాపాడాలనీ అనుకున్నాడే గానీ.. పాపారావే హరిణిని బలవంతాన చంపి ఉంటాడని బాబూరావు ఊహించలేదు.

పిల్లలు అలా చెప్పటం .. జనంలో పాపారావు పట్ల పెల్లుబుకుతున్న నిరసన వెల్లువ గమనించి ప్రస్తుతానికి తను కల్పించుకోకుండా ఊరుకోటమే మంచిదని నిశ్శబ్దంగా ఉండిపోయాడు బాబూరావు ..


జరగవలసిన కార్యక్రమాలన్నీ యధాతధంగా పూర్తి చేశాడు ప్రణీత్ హరిణి అన్నలు కూడా వచ్చారు.

పాపారావే తమ చెల్లిని కాల్చి చంపాడని పోలీస్ రిపోర్టిచ్చారు హరిణి అన్నలు. పాపారావును శిక్షించి తమకు న్యాయం చేకూర్చవలసిందిగా ఆమె తలిదండ్రులు కలెక్టరుకు .. ముఖ్యమంత్రికి . గవర్నరుకు వినతి పత్రాలు సమర్పించారు...

ఈ సంఘటనతో పైడిపల్లిలో పాపారావును అసహ్యించుకునే వారి సంఖ్య పెరిగింది...

అతని మీద చార్జిషీట్ దాఖలు చేశాడు ప్రణీత్..

పాపారావుకు బెయిల్ కూడా దొరకలేదు. వాతావరణంలో ఉద్రిక్తత తగ్గే వరకూ తను తెర మరుగునే ఉండాలని నిర్ణయించుకున్నాడు బాబూరావు.



"నీకు శిక్ష పడకుండా నేను చూస్తాను కోర్టులో కేసు కొట్టి వేసేలా నేను కృషి చేస్తాను

కేసు హియరింగ్ కొచ్చేసరికి ప్రజలలో ఇప్పటి ఉద్రేకం మచ్చుకు కూడా ఉండదు ఆ పొంగు తగ్గగానే వాళ్ళు ఉదాసీనంగా మారిపోతారు

కోర్టు తీర్పు గనక ఎవరూ నోరెత్తరు.

ఇప్పుడ నవసరంగా బయటపడి రసాభాస చేసుకోటం కన్నా . ఒకేసారి పెద్దఎత్తున ప్రయత్నించి కోర్టు చేత నిన్ను నిర్దోషిగా తీర్పు ఇప్పించటం బెటరు." అని పాపారావుకు నచ్చ చెప్పాడు బాబూరావు.

తన కుడి భుజమైన పాపారావెళ్ళి జైల్లో కూర్చోటం ... పైడిపల్లి జనంలో ప్రణీత్ హీరోలా వెలిగిపోవటం. ఏ ఒత్తిడికీ ప్రణీత్ లొంగకపోవటం .. తమ వర్గంలో చేరమని తనే స్వయంగా రాయబారమంపినా అతను తిరస్కరించటం ఇదంతా బాబూరావుకు ఆగ్రహాన్ని కలిగిస్తోంది.

పెద్దఎత్తున ప్రజల మద్దతు ప్రణీత్‌కు లభించటం.. అతని ట్రాన్స్ఫర్‌కు ప్రజలు ఒప్పుకోకుండా పోరాడటం ... ప్రణీత్ రాజకుమార్‌కు ఫర్‌గా ఉండటం... ఇందువల్ల రాజకుమార్ వర్గం ప్రజల అభిమానాన్ని సంపాయించుకోటం... తన వర్గం వాళ్ళు నీచులుగా.... గూండాలుగా ప్రజల మనసుల్లో ముద్రింపబడటం ... జరుగుతున్న సంఘటనలు బాబూరావుకు పిచ్చెక్కిస్తున్నాయి.

ప్రణీత్ ఇక్కడ ఇలా బలపడటం మంచిది కాదు. దీన్నిలాగే కొనసాగనిస్తే .. వచ్చే ఎన్నికల్లో రాజకుమార్ చేతుల్లో తను దారుణంగా ఓడిపోవటం ఖాయం. కనీసం డిపాజిట్ కూడా దక్కదు తన రాజకీయ జీవితానికి శాశ్వతంగా సమాధి కట్టబడుతుంది.

నో! నో! అలా జరగటానికి వీల్లేదు.

ప్రణీత్ గాడిని సఫా చేయించి పారేస్తే?

ఎందుకో బాబూరావు మనసు కొద్దిగా ఒణికింది.

కూతురి మీద తనకు ప్రస్తుతం ఉన్న కోపం ఆమె నుదుటి కుంకుమను బలవంతంగా చెరిపేసేంత దారుణమైనది కాదు.

మరెలా?

వాడు తనకు ఆగర్భ శత్రువు.

వాడిని చంపాలి

మానసికంగా చిత్రవధ చెయ్యాలి కుమిలి కుమిలి చచ్చేలా చెయ్యాలి

తన కాళ్ళు పట్టుకుని ఏడిచే పరిస్థితికి వాడిని దిగజార్చాలి

అదే... ఎలా?

వాడికి భార్య అంటే చచ్చేంత మమకారంట!

ప్రణీత్ గాడి బలహీనత తన మంజూ!

ఈ వీక్ పాయింటు మీద దెబ్బకొట్టాలి. దాన్ని తను వాడుకోవాలి. ఇంతకన్నా బలమైన శిక్ష ఇంకోటి లేదు వాడికి.

మంజీరను అడ్డం పెట్టుకుని వాడిని చావు దెబ్బ కొట్టాలి.. ఇందుకు తగిన మార్గం కోసం ఒంటరిగానే ప్లాన్ వేస్తున్నాడు బాబూరావు

ఇలాంటి దురాలోచనలకు ఎప్పుడూ తోడుగా ఉండే పాపారావు ప్రస్తుతం లేడు అయినా ఏ మాత్రం అధైర్యపడకుండా జాగ్రత్తగా పథకం వేస్తున్నాడు బాబూరావు...

★ ★ ★ ★

పాపారావు కేసు డిస్ట్రిక్ట్ కోర్టులో జరుగుతోంది.

అక్కడి జడ్జి కూతుర్ని కూడా ఆయన అల్లుడు ఇలాగే కాల్చి చంపేసి చట్టానికి దొరక్కుండా తప్పించుకున్నాడు. ఈ కేసు స్వభావ స్వరూపాలు పరికించిన ఆయన మనసు భగ్గుమంది. హరిణి పిల్లల మొహాలు చూస్తుంటే చనిపోయిన తన కూతురి పిల్లలు గుర్తొచ్చి ఆయన హృదయం ద్రవించింది

"ఏమయినా సరే, ఇలాంటి దరిద్రుల్ని వదలకూడదు. ఏ ఒత్తిడికీ తను లొంగగూడదు. ఇలాంటి వాళ్ళకి వరసగా కఠిన శిక్షలు పడుతుంటే మిగిలిన వాళ్ళకి బుద్ధొస్తుంది.

ఒక నాగమణి .. ఒక సూర్యకుమారి ... ఒక హరిణి... ఎంత మంది ఆడపిల్లలిలా మృగవాడి దౌర్జన్యానికి గురయి సజీవ దహనం కావాలి?

ఈ మారణకాండ ఇలా కొనసాగటానికి వీల్లేదు. తను ఒక గట్టి

శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరీ వరశివాభ్యాంనమః

ఆంధ్రపత్రిక


పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో త్వరలో వెలువడుతుంది

ప్రభవనామ సంవత్సర పూర్ణశాస్త్రీయ పంచాంగము

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో త్వరలో వెలువడుతుంది


మేషం
వృషభం
మిథునం
కర్కాటకం
సింహం
కన్య




తుల
వృశ్చికం
ధనుస్సు
మకరం
కుంభం
మీనం

'దైవజ్ఞచిన్తామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి,

'భాషాప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది.

ఆంధ్రపత్రికా కార్యాలయము

ప్రతి 1-కి రూ. 5-00

గాంధీనగరం - విజయవాడ - 3. — బషీర్‌బాగ్ - హైదరాబాద్ - 29.

ఒడితో చెలి మోహన రాగం

పోచగానయినా ఇందులో ఉపయోగపడాలి చివరికి తన పదవికే చలనం ఏర్పడుతుందన్నా తను జంక కూడదు" అని నిర్ణయించుకున్నాడు జడ్జీ

పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా నిజాయితీపరుడే డాక్టర్ సర్టిఫికెట్. పిల్లల కథనం మొదలైనవన్నీ క్షుణ్ణంగా పరిశీలించి పాపారావును దోషిగా ధృవీకరిస్తూ అతనికి యావజ్జీవకారాగార శిక్షవిధించాడు జడ్జి

పాపారావు రాజమండ్రి సెంట్రల్ జెయిలుకు పంపబడ్డాడు..

*   *   *   *   *   *

"కంగ్రాచ్యులేషన్సన్నయ్యా' వాడు వెధవని తెలిసినా కూడా ఎవరూ పాపారావు జోలికెళ్ళ లేదింత వరకూ కానీ నువ్వు మాత్రం వాడిని ఢీకొని, వాడి పొగరణిచి రాజమండ్రి జెయిలుకు తోలేశావు మా ఆడవాళ్ళందరి తరుఫునా నిన్ను అభినందిస్తున్నాను' అన్నది హైమ

నవ్వి వూరుకున్నాడు ప్రణీత్

కానీ ప్రణీత్ శ్రమ ఫలించలేదు అంత రిస్క్ తీసుకుని పాపారావు కేసులో పని చేసి అతన్ని జెయిలుకు పంపినా చివరికి ప్రణీత్‌కి పరాజయం తప్పలేదు ఈ రాజకీయ చదరంగంలో అంతిమ విజయం బాబూరావుకు తద్వారా పాపారావుకే లభించింది

పాపారావు హైకోర్టుకు అప్పీలు చేసుకున్నాడు

బాబూరావు పలుకుబడి వల్ల కేసు చాలా త్వరగా హియరింగ్ కొచ్చేసింది డబ్బు ఇష్టం వచ్చినట్లు వెదజల్లబడింది

చిన్నపిల్లల సాక్ష్యాన్ని కోర్టు అంగీకరించలేదు మిగతా సాక్ష్యాలన్నీ తారుమారయ్యాయి

హైకోర్టు పాపారావును నిర్దోషిగా తీర్మానించి విడుదల చేసింది

కాలరెత్తుకుని పొగరుగా హైదిపల్లెలో అడుగు పెట్టిన పాపారావుని చూసి జనం బిత్తరపోయారు కానీ ఆ రోజులా తిరగబడలేకపోయారు ఆ నాటి ఊపూ, ఉద్రేకం వాళ్ళలో ఇప్పుడు మచ్చుకు కూడా లేవు.

"చావనిద్దూ, మనకెందుకు" అనుకునే స్థాయికి దిగజారిపోయారు ప్రజలు

కాసేపు అధికార యంత్రాంగాన్ని మినిస్టర్లనీ కోర్టులనీ దుయ్యబట్టి తాము కూడా నోరు మూసుకున్నారు యువజన సంఘం వాళ్ళు

'ఇది అన్యాయం కదూ? నువ్వింత కష్టపడ్డా ఫలితం దక్కలేదు నేరస్థులని తెలిసీ వాళ్ళ చర్యల్ని కళ్ళారా చూసి కూడా కోర్టు నిర్దోషి అని తీర్పు చెపుతుంటే ఉదాసీనంగా చూస్తూ ఉండిపోతున్నారు జనం ఇలాంటి వాళ్ళని ప్రజలే కఠినంగా శిక్షించాలసలు

ఇహ... పాపారావు లాంటి వాళ్ళకి పట్టపగ్గాలుంటాయా? మరి ఇంత దారుణమా! ఏ నేరం చేసినా తాము ఇలాగే తప్పించుకోవచ్చు అనే నమ్మకం పాపారావు లాంటి వాళ్ళలో ఇలా పెంచి పోషిస్తున్నంత వరకూ ఈ దారుణాలిలా నిరాటంకంగా కొనసాగుతూనే ఉంటాయి.

చూడిహ .. ఆ పాపారావు గాడు హైదిపల్లెను ఓ ఊపు ఊపి వదులుతాడు ఆవేశంగా అన్నది హైమ

ప్రణీత్‌కీ ఇది బాధాకరంగానే ఉంది

కానీ తన పరిధుల్ని మించి ఇంతకన్నా తనేం చెయ్యగలడు?

"ఒక నిజాయితీ పరుడైన పోలీసాఫీసర్ ఒక స్థానిక గూండా విషయంలో చిత్తుగా ఓడిపోవటం ఇందుకు తన పైఅధికారులే కారణం కావటం రాజకీయ నాయకులు పోలీస్ డిపార్ట్‌మెంటును తమ స్వంత డిపార్ట్‌మెంటుగా భావించి గుప్పెటలో బిగించి పట్టుకుంటూ నేరస్థులకు బాసటగా నిలవటం . .

ఈ విషవలయంలో తనలాంటి వాళ్ళు నలిగి పోవటం తప్ప ఏముంది? ఏం సాధించగలిగాడు తను? ఒక హంతకుడిని కాపాడటానికి ఎన్ని ప్రయత్నాలు! అందుకే అందుకే ఇలాంటి వెధవల్ని కోర్టు దాకా తీసుకుపోకుండా తామే లాకప్‌లో పారేసి చితక పొడవాలి ప్రజల చేత వెలి వేయించాలి. అడుగడుగునా అవమానా లెదురయేలా చెయ్యాలి

కానీ. ఇవి జరిగేవి కావు రేప్పొద్దున్న ఈ జనంలో నుంచే ఓ ఆడపిల్ల తండ్రి వెళ్ళి పాపారావుకు కాళ్ళు కడిగి కన్యాదానం చేస్తాడు

"ఆవిడ ఖర్మకొద్దీ అనుభవించే రాతలేక మొదటి భార్య చనిపోయింది అతని మీదకసికొద్దీ తప్పుడు ప్రచారం చేశారు గానీ, కోర్టు అతన్ని నిర్దోషి అని తీర్పివ్వలేదూ?" అని తమను భ్రమలో పెట్టుకుంటారు." విరక్తిగా అనుకున్నాడు ప్రణీత్.

"నీవరకూ నువ్వు చేశావు ఇలా జరగటంలో నీ బాధ్యతేం లేదుగదా. ఓదార్పుగా అన్నది కామేశ్వరి

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

కొన్ని రోజులు గడిచాక గోపాలం బాబూరావు తరుఫున ప్రణీత్ ఇంటికి రాక పోకలు సాగించాడు. మంజీర పుట్టింటి చుట్టంలా వచ్చి ఆమెను పరామర్శించే వాడు ఆమె పుట్టింటి కబుర్లు వర్ణించి చెప్పేవాడు.

"అమ్మా! అతని కోసం నువ్వు అన్నీ త్యాగం చేసి వచ్చావుగదా! మీ ఆయన నీ కోసం కాస్త తన పట్టుదల సడలించుకో కూడదా? మీ అమ్మ నీకోసం నిరంతరం దుఃఖిస్తూనే ఉంది మీ నాన్నకి కూడా ఇప్పుడు నీ మీద కోపంలేదు.

'నా గుండెల మీద పెరిగిన నా మంజూ తన కాలితో అక్కడే తన్ని పోయింది . అని ఆయనా బాధపడుతున్నాడు మీరంతా ఒకటిగా ఉంటే ఎంత బావుంటుంది?

గడుసులోకం —బాబు



రచయిత్రి జవాబులు



ఎ. రవీంద్ర, నెల్లూరు

ప్ర : సావిత్రిగారూ! మీరు పాఠకులు మెచ్చేవిధంగా సీరియల్స్ రాస్తారా లేక మీ మనసుకు నచ్చే విధంగా రాస్తారా?

జ : నామనసుకు నచ్చి, పాఠకులు మెచ్చే విధంగా.

డి. నాగేంద్రరావు, హైదరాబాదు

ప్ర . ... దయచేసి నా ఉత్తరాన్ని చెత్త బుట్టలో పారెయ్యకండేం?

జ మీ సుదీర్ఘమైన లేఖ అందింది. కానీ... మీరు ఆ రంగంలో అనుభవమున్న వాళ్ళను సంప్రదించటం మంచిది సలహాలతో సమస్యలు పరిష్కారం కావు. కొన్ని విషయాలలో ఆత్మ విశ్వాసంతో స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవాలి.

సారీ! పర్సనల్‌గా జవాబివ్వటం కుదరదు

యమ్. సుధాకరరెడ్డి, కాజ

ప్ర . మీ "ఒడిలో చెలి మోహనరాగం" శైలి, కథ నడిపించే తీరు... స్పష్టంగా కనుపించే సాహితీ విలువలు నాకు బాగా నచ్చాయి. బాబూరావుకు తగిన శిక్ష విధిస్తారా?

జ అలాంటి రాజకీయ వేత్తలు తగిన శిక్షకు గురి కావాలని మీరు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారా?

కె. శాయిలీల, నందివెలుగు

ప్ర : 'ఒడిలో చెలి మోహనరాగం' ఇతివృత్తం చూస్తుంటే పొలిటికల్ సెటైర్‌లా ఉంది. పేరుకూ ఇతివృత్తానికీ పోలికేమిటో తెలియజెయ్యండి?

జ : ఈ రెండూ ఒకదాన్నొకటి అల్లుకుని ఉన్నాయి. చివరి వరకూ చదివితే ఆ పోలికేమిటో మీకే తెలుస్తుంది.

ఎల్. ఇంద్రాణి, విశాఖపట్నం

ప్ర : మీ దృష్టిలో 'ఉత్తమ ప్రశ్న' అంటే ఎలా ఉండాలి?

జ . ఇలామాత్రం కాదు.

బి. శ్రీనివాసరావు, విజయనగరం

ప్ర : మీరు రాసిన ఒడిలో చెలి మోహనరాగం మీరు చదివితే ఎలా ఫీలవుతారు?

జ : ఇంకానయం? మీ "ఒడిలో చెలి మోహనరాగం" మీరేరాస్తే ఎలా ఫీలౌతారు?" అని అడగలేదు.

ఉత్తమ ప్రశ్న

వంటేరు విజయప్రసూనాంబ, బ్రాహ్మణ క్రాక

ప్ర : మీ "ఒడిలో చెలి మోహనరాగం" సస్పెన్స్ భయానకం, భీభత్సం లేకుండా సాఫీగా..... వాస్తవానికి అతి దగ్గరగా సాగుతోంది. కానీ... ఈ సీరియల్ పేరు తికమక పెడుతోంది. కథకూ పేరుకూ ఎలాంటి సంబంధం ఉన్నది? ఆ పేరు ఎందుకు ఎన్నుకున్నారు?

జ : ఈ నవలలో ముఖ్య పాత్రధారి అయిన ప్రణీత్‌కీ ఆ పేరుకీ చాలా దగ్గర సంబంధముంది. చివరివరకూ చదివితే మీకే అర్థమవుతుంది.

వై. బాబ్జీ, ఎన్. చిట్టి, తిరుమల

ప్ర : సావిత్రిగారూ? మీరు రాస్తున్న ఒడిలో చెలి మోహనరాగంలో శార్వాణి పాత్రకు బాగావెయిట్' యిచ్చారు. 9–15 జనవరి, 87 పత్రికలో శార్వాణిని హరిణిగా సంబోధించా రేమిటండీ?

జ : శార్వాణి బాబూరావు భార్య 9–15 జనవరి, 87 పత్రికలో 'హరిణి' పాపారావు భార్య. మరోసారి చదవండి. అవి రెండూ వేరు వేరు పాత్రలని మీకే అర్థమవుతుంది.

కె. సీతారామశాస్త్రి, పాల్వంచ

ప్ర : మీకు బాగా నచ్చిన నవల ఏది?

జ : వేయి పడగలు.

కె. శివరామిరెడ్డి, నందివెలుగు

ప్ర : రచయిత్రులు తమ రచనల్లో రాజకీయాలను యధాతథంగా చిత్రించ గలగటం కత్తి మీద సాము అనుకునే వాళ్ళుం ఇన్నారు్ళు..

జ : పోన్లెండి. ఇప్పటి కయినా మీ అభిప్రాయం మార్చుకోగలిగారు.

కొండమూరి శ్యామ, గుత్తినదీవి

ప్ర : సావిత్రిగారూ! రాజకీయాల గురించి ఇంత విపులంగా రాస్తున్నారు మీరు రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటారా?

జ : నయం! "ఒక మినిస్టర్ గురించి ఇంత విపులంగా రాస్తున్నారు. మీరు మినిస్టర్‌గా చేశారా?" అని అడగలేదు!

ఎమ్. సోమశేఖర్, బళ్ళారి

ప్ర : మనసినిమాల్లో హీరోయిన్ వేదమంత్రాల మధ్య హీరోతో 'తాళి' కట్టించుకుని, భార్యగా నటించి ఆమే మరోసినిమాలో అదే హీరోకు చెల్లిగా నటిస్తుంది.

నిజ జీవితంలో ఇలా జరగదు ఎందుకని?

జ : నటనకు ఆస్కారం లేని నిజ జీవితం గనక.

బి. వెంకటరావు, కందుకూరు

ప్ర : రచనకూ – నటనకూ గల సంబంధమేమిటి?

జ : రెండూ హృదయాన్ని స్పందింప చేసి . రిలాక్సేషన్ నిచ్చేవే. □

అలా ఆయన ఆశ పడటంలో అసహజమేముంది? నిజాయితీ నిజాయితీ అంటూ మీ ఆయనెందుకలా కొట్టుకుంటాడు? ఈయనొక్కడూ దేశాన్ని ఉద్ధరించగలడా? ఆ రాజకుమార్ మాత్రం పత్తిత్తా?

మీ నాన్న ఇప్పుడు పెద్ద పదవిలో ఉన్నాడు కడుపు మంట పట్టలేక ఎందరో ఎన్నెన్నో ప్రచారం చేస్తుంటారు. ఆయన లకలుకలు ఆయన కుంటాయి. అందులో మీ ఆయనెందుకు వేలు పెట్టటం? . .' అంటూ ఈ విధంగా మంజీరకు నూరి పోసేవాడు గోపాలం

అతని రాకపోకలు ప్రణీత్, వెంకట్రామయ్య ఇంట్లో లేనప్పుడు మాత్రమే జరిగేవి

ప్రపంచమంటే ఏమిటో తెలుసుకునేంత వయసూ, అనుభవం రెండూ లేవు మంజీరకు.

పుట్టింట్లో తల్లీ తాతగార్ల ఆప్యాయత గారాబం..... తన పెంకితనం.. ఇవేతప్ప ఊరి రాజకీయాల నామె పట్టించుకునేది కాదు. ఆ అవసరం ఆమె కుండేది కాదు తండ్రి చెడ్డతనం తల్లికి తెలిసినంతగా ఆమెకు తెలీదు ఆమె దృష్టిలో తన తండ్రి మంచివాడే.

అంత అమాయకంగా పెరిగిన మంజీరతో ఆమె తండ్రి నీచత్వం గురించి ప్రణీత్ కూడా ఎప్పుడూ చెప్పడు ఇవన్నీ ఆమెకు చెప్పి, పచ్చి పాలలాంటి ఆమె మనసును విరచటం... ఆమెనీ రొచ్చులోకి లాగటం ప్రణీత్ కిష్టముండేది కాదు అందుకే అలాంటి విషయాలామెకు చెప్పేవాడుకాదు. అదే అతను చేసిన తప్పు

అవగాహన లేని మంజీరకు గోపాలం చెప్పే మాటలు సబబుగానే అనిపించేవి పుట్టింటి మీద అభిమానం ఒక్కసారిగా పొంగి... తండ్రి మీద జాలి. తల్లి వ్యధను తలుచుకుంటే దుఃఖం.... తాతగార్ని తల్చుచుకుంటే బాధ . తమ్ముడిని చూడాలనే ఉద్వేగం... ప్రణీత్ మొండి తనానికి కొద్దిగా కోపం కలిగేవి మంజీరకు.

గోపాలం మాటలు అంత కళాత్మకంగా.... పవర్‌ఫుల్‌గా ఉండేవి

వాళ్ళేం మాట్లాడు కుంటున్నారో చాటుగా వినే అల్పత్వం కామేశ్వరిలో లేదు ఒక గంట సేపు గోపాలం వచ్చి కూచున్నా కామేశ్వరి వీళ్ళని పట్టించుకునేది కాదు. అందుకే గోపాలం ద్వారా బాబూరావు పన్నుతున్న పథకం నిరాటంకంగా అమలు జరగ సాగింది...

(ఇంకాఉంది)

వ్యక్తిగతం



వైస్ అడ్మిరల్‌గా పదవీ విరమణ చేసిన శ్రీ ఎన్. పి. దత్తా అంతర్జాతీయ పడవ పందాల సంఘం (ఐ వై ఆర్ యు) న్యాయనిర్ణేతగా నియమితులయ్యారు. ఈ సంఘం కేంద్ర కార్యాలయం లండన్‌లో ఉంది. ఆయన ఈసంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పదవిని పొందిన తొలి భారతీయుడు శ్రీ ఎన్ పి దత్తానే ప్రస్తుతం ఆయన యాటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎంపిక కమిటీకి అధ్యక్షుడుగా ఉన్నారు సియోల్‌కు వెళ్ళిన పడవ పందాల బృందానికి ఈయన మేనేజర్‌గా పని చేశారు □



సుప్రసిద్ధ సోవియట్ భౌతిక శాస్త్రవేత్త సఖరోవ్‌ను సోవియట్ ప్రభుత్వం ప్రవాసం నుంచి విడుదల చేసి మాస్కో రావడానికి అనుమతించింది సఖరోవ్ వయసు 65 సంవత్సరాలు పరమాణు భౌతిక శాస్త్రంపై ప్రత్యేక పరిశోధనలు చేసిన సఖరోవ్‌ను 'సోవియట్ హైడ్రోజన్ బాంబు నిర్మాత'గా అభివర్ణిస్తారు 1970 లో అనధికారికంగా ఏర్పడిన మానవ హక్కుల సమితిలో ఆయన, ఆయన సతీమణి శ్రీమతి బానర్ స్థాపక సభ్యులు. 1975 లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు హైడ్రోజన్ బాంబు రహస్యాలు ఆయనకు తెలుసు గనుక ఆయన దేశం విడిచి వెళ్ళగూడదని ప్రకటించి ఆ బహుమతిని ఆయన స్వయంగా స్వీకరించడాన్ని సోవియట్ ప్రభుత్వం నిరోధించింది. 1979 లో ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ సైన్యం జరిపిన దురాక్రమణను ఆయన నిశితంగా విమర్శించారు దీని ఫలితంగా ఆయనకు 1980 లో మాస్కోకు 380 కిలో మీటర్ల దూరంలోని గోర్కీ నగరానికి ప్రవాసానికి పంపించారు. శ్రీమతి బానర్ సోవియట్ వ్యతిరేక దుష్ప్రచారానికి పాల్పడుతున్నదనే కారణంపై ఆమెకు కూడ 1984 లో ఐదు సంవత్సరాల ప్రవాస శిక్ష విధించారు చివరికి డిసెంబర్ చివరి వారంలో సోవియట్ అత్యున్నత పాలక వర్గం సఖరోవ్ దంపతులను ప్రవాసం నుంచి విడుదల చేయాలని, మాస్కోలో ప్రవేశించేందుకు అనుమతించాలని నిర్ణయించింది . □

వారఫలం

13-2-1987 శుక్రవారం మొదలు
19-2-1987 గురువారం వరకు

★ **మేషం :** బాగా మతి మరపు అధికమయ్యే వారం. వృత్తియందు వికాసం కనిపించని వారం. విద్యా విధానాన పెంపు కనిపించని సమయం. ఉద్యోగరీత్యా బాగా శ్రమ కలుగు ననవచ్చు. స్త్రీలకు : ప్రయాణాలో చనలు, తద్వారా మేలు.

★ **వృషభం :** దరిదాపుల్లో నిశ్చిత కార్యం, నిరాటంకంగా నెరవేరుతుందనే ఆశలేదు అనవసర వ్యక్తులతో కాలక్షేపం చేయవలసి వస్తుంది. ఈ స్థితి కార్య భంగానికి తప్ప, మరో విధంగా లాభించదు మహోత్సాహంతో రాజకీయ రంగంలో దూకుతారుగాని పెద్దగా ఉపయోగంగాదు స్త్రీలకు : ఉత్సాహం, ఆనందం, సభా గౌరవాదులుంటాయి

★ **మిధునం :** ముందు వెనుకలు ఆలోచించి, చేసిన కార్యానికి ఎక్కడా విఘాతంరాదు ప్రతిభావ్యుత్పత్తులు ప్రకాశించు దినాలు. 'శని'గ్రహానుకూల్యత వలన, కొందరకు నూతనోద్యోగం, కొందరకు లావాదేవీలు తీర్మానించబడటం చెప్పదగిన ముఖ్యాంశాలు విరోధి వర్గమున్నది, గమనించాలి స్త్రీలకు వృత్తియందు ప్రగతి కనిపించదు

★ **కర్కాటకం :** ఒకానొక విషయం, ఎంతో కాలంగా తీర్మానం కాక, తటాయించు వ్యవహారమయితే, ఈ వారాంతంలో పరిష్కారం కాగలదు దూర భారాల నుండి, మిత్రబాంధవులు యింటికి రాగలరేమో? గ్రహించాలి స్త్రీలకు : 'ఉద్యోగ మందు హుషార్' అని హెచ్చరిక

★ **సింహం :** ప్రతి విషయంలో మీకు చొరవ ఏర్పడుట నిశ్చయమేగాని, ఆరోగ్యం మాత్రం అంతంత మాత్రం, నిశ్చయంగా జరిగిపోయిన దనుకొన్న వ్యవహారం వెనుకముందులకు దారి తీస్తుంది. విశిష్ట వ్యక్తుల పరిచయం లాభదాయకం.' స్త్రీలకు ; అధికారమందు వృద్ధి చెప్పదగిన అంశం.

★ **కన్య :** నూతనాంశాలు గ్రహిస్తారు. నూతన వ్యక్తుల పరిచయం లాభదాయకం. వృత్తియందు చెప్పదగినంత ప్రగతి ఏర్పడుతుంది. కొందరకు మాత్రం, అంటే, 'ఫ్యాక్టరీ'లు బాంకులందు ఉద్యోగించువారికి లాభదాయక వారం. స్త్రీలకు : రచనా శక్తి గల వారికి సర్వానుకూలదాయకం

★ **తుల :** ఆదాయ ముంటుంది. రాజకీయంగా పెద్దగా అనుకూలంగాదు. అలాంటి ప్రయత్నాలకు దిగటం నష్టానికి, కష్టానికి దారితీస్తుందని గ్రహించాలి. స్త్రీలకు : వస్తు విక్రేతలకు, భారీ వ్యాపారం చేసేవారికి ధనదాయక వారం. గ్రహించండి.

★ **వృశ్చికం :** అభిమానించే వారు మీకు దూరమవుతారు మిత్ర వర్గం కూడా దూరం కావటం గ్రహింపగలరు పాడిపంటలకు కూడా ఈ రాశివారికి కొంత విఘాతం కలుగుతుంది వ్యవసాయ రంగాన కొంత అభివృద్ధి చెప్పనయిన దినం స్త్రీలకు కృషిలోపం లేకుంటే, ఉద్యోగవృత్తులయందు ప్రగతి కనిపిస్తుంది.

★ **ధనుస్సు :** దూర భారాల నుండి బంధువులో మిత్రులో, తుదకు పరిచితులో యింటికి రానున్నారు అధిక వ్యయ సూచక వారం 'శని' రాశికి వ్యయస్థితుడు మరి, అనవసర వ్యయం కాక మరేమున్నది స్త్రీలకు పెండ్లి పేరంటాల చర్చ, నగలు కొనుగోలు చేయుటకు అవకాశమున్నది గ్రహించండి

★ **మకరం :** ఈ రాశిజాతకులకు వారమంతా శుభప్రదం అన్నిరంగాలలో చక్కని అవకాశాలు లభిస్తాయి ధనాదాయానికి లోటులేదు చాలమంది ప్రసిద్ధులనో, ధనాఢ్యులనో కలసికోగలరు నూతన సంస్థను స్థాపించాలని కొందరి ఆకాంక్ష స్త్రీలకు వృత్తియందు వికాసం కనిపిస్తుంది


★ **కుంభం :** కొందరకు సభాగౌరవం, మరి కొందరకు పత్రికా గౌరవం, ఉద్యోగంలో 'ప్రమోషన్' ఎదురు చూచే వారికి అనుకూలదాయకం వ్యాపారం చేసే లారైతే మరీ ఉపయోగదాయకం పత్రికా రంగానికి, రంగస్థలానికి సంబంధించిన వారైతే మెరుగే. స్త్రీలకు : కళారంగాన మేలు సభా గౌరవం కొందరకు

★ **మీనం :** ఇది విశిష్ట వారం. నాలుగు విధాలా మీకు మేలు సమకూడే వారం ఏదో శుభ కార్యం నిమిత్తం బంధువులో, మిత్రులో పరిచితులో యింటికి వస్తారు. ధనాదాయమున్నది స్త్రీలకు : కళా సాహితీ రంగాన సదవకాశాలు లభిస్తాయి గ్రహించండి.

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



దొంగమొగుళ్ళు
వ్యంగ్య చిత్రావళి
-బాపు
వ్యాపారానికి డబ్బవసరమన్జెప్పి నా నెక్లెస్ నిన్నపట్టుకెళ్లారు కదా! ఇవాళ దీని మెళ్లో కెట్లా వచ్చిందీ?!
ఏవమ్మోయ్! తేతో!! నీ మొగుడొచ్చాడు!
ఇది మా ఇల్లేనమ్మా బాబూ! ఆలెస్సంగా వచ్చానని మా ఆవిడ లోపల గడియ పెట్టేసుకుంది!
మీ నాన కట్నం మానానకిచ్చాడు గానీ- నాకిచ్చాడా? -షోషో!! నాకు కట్నం తీసుకుర్రా!
మొగాడన్న తర్వాత దొంగతనం చేసైనా సరే, పెళ్లాం బిడ్డల్ని పోషించాలని పెద్దలు చెప్పారు- అందుకోసం చేసాను!
మా ఆవిడకు తెలీకుండా మంచినీళ్ల బిందెల్లోను కొబ్బరినూనె సీసా, ఆవకాయ జాడీ మీద తలుపులు కిటికీల మీద కాసింత బ్రాందీ చల్లేస్తాను! దాంతో నేను తాగిన కూడా తను కనిపెట్టలేదు!



ఉత్తుంగ సముద్ర తరంగాలవలె – గుబుళ్ళు ఉసుళ్ళయి మనస్సును కలగ బారగొడుతాయి మనిషిని మనిషిగా వుండనీయవు నవరంధ్రాల్ని మూసి వేసినట్టు యమబాధలకి గురి చేస్తాయి ప్రస్తుతం, అటువంటి అవస్థకి లోనయి వున్నారు తాతయ్య.

అస్తిత్వం అంచున

పాలడుగు వెంకటేశ్వర రావు

తాతయ్య తలవంచుకుని నడుస్తున్నాడు. ఆ నడకలో నిశ్చితత్వం లేదు నేవళంలేదు అతని బుర్ర నిండా ఆలోచనలే గుండెనిండా గుబుళ్ళే మనసు మనసులో లేదు. బుర్ర గిర్రున తిరుగుతూవున్నది ఆలోచనలు ఆలోచనల్లాగాలేవు సుడిగాలుల్లాగ ఇట్టే వస్తాయి సంచలనం సృష్టిస్తాయి

ఈ బ్రతుకుబాటలో పయనిస్తూ వుండిన మనిషికి- అవస్థలు తప్పవు. బాధల బరువుల్ని మోసుకుంటూనే గతుకులదారి వెంబడి సాగిపోక తప్పదు. ఏ జీవికి, సంఘటనలు రకరకాల అనుభూతుల్ని అందిస్తాయి. కొన్ని తీపి గుర్తులు, మరెన్నో చేదుమాత్రలు బాధల్లో మునిగి వున్నప్పుడు, గుండెల్ని ఆనందంతో వూపివేసిన గతానుగతిక సంఘటనలు మనిషికి గుర్తురావు రక్తి జగిరిపోయి విరక్తి చోటు చేసుకుంటుంది ఈతిబాధలు చేసిన గాయాలు

భుజం మీద కత్తిపెట్టి గీరినట్టు నొప్పిగ అన్పించింది, నడుస్తున్న తాతయ్యకి

కసిగా తన్నిన ఒక కావూ, తపతపమని రెక్కల చప్పుడున్నా

'కా, కా- అన్న 'కాకిగోల' చేసుకుంటూ- ఒక కాకి ఎగురుకుంటూ వెళ్ళి మర్రి చెట్టు కొమ్మని ఎక్కి కూర్చుంది తల ఒరిగించి కళ్ళు తిప్పింది. వెక్కిరిస్తున్నట్టుగ

'అమ్మా! నీయమ్మ!' అనుకుంటూ బుజం మీద తడిమి చూసుకున్నాడు తాతయ్య ఎర్రగా రక్తం చేతికంటింది చురచురమంట ఒక పెద్దమనిషి లాగా తను తనదార్ని తలవంచుకుని నడిచి పోతూ వున్నాడుగదా! ఈ కాకి కావాలని కసిగా ఇట్లాతన్ని గాయం ఎందుకు చేసినట్టు?' అన్నిటికీ కారణాలు అవగతం కావు

'కా, కా' కాకి అరుస్తూ వుంది దాని కొంప కూలినట్టు పెరపెరలాడుతూ వుంది చురచుర చూస్తూ అడావుడి చేస్తూ వుంది గోల కాకిగోల

తను మర్చిపోయాడు, అవును

ఈ కాకే- గత నాల్గు దినాల్నుండి తన మీద దాడి చేస్తూ వుంది ఏ మూలనుండో ఎగిరివచ్చి తన్నుతుంది నెత్తిమీదో బుజంమీదనో ఒక పోటు పొడిచి పారిపోతుంది. ఇల్లు వదలి తను ఎక్కడికో పోవాలని దానివుద్దేశ్యంలాగుంది.

ఈ ఇల్లు తనది. తాత తండ్రాదులు ఇచ్చి పోయారు ఇంటి ముందు పెద్ద మర్రి చెట్టు దాని ప్రక్కనే వేపచెట్టు. రెండూ మానుల్లాగా అయి ఎత్తుగా ఎదిగి ఆకాశాన్నంటుతూ వుంటాయి. వాటి ప్రక్కనే పాతకాలంనాటి జామిచెట్టు వుంది కొమ్మలకి రెమ్మలు తొడిగి నిండుగా తెల్లని పూలు

పూస్తుంది ఆ పూలు నుండి గుత్తులు గుత్తులుగా జామికాయలు వస్తాయి రోజా పోయేటప్పుడో లేక పొలంనుండి తిరిగి వచ్చినప్పుడో ఆ చెట్ల మధ్యన కాసేపు కాలక్షేపం చేస్తాడు ఆ ప్రక్కన వున్న దానిమ్మ చెట్టునిండా గుత్తులు గుత్తులుగా దానిమ్మకాయలు, పళ్లోలు త్రవ్వి, ఎరువువేసి నీళ్లు పెడతాడు ప్రతీ పువ్వునీ, పిందెనీ రోజా చూపుల్తో తడివి ఆశీర్వదిస్తాడు అవి పెరిగి పెద్దవయి పక్వానికి రావాలని ఆశిస్తాడు ఆ ప్రక్కనే జాగావుంటే మడులుకట్టి టమాటా మొక్కలు నాటాడు రెపరెపలాడుస్తూ ఏపుగా ఎదిగి వచ్చి అవీ కాయలు కాసాయంటే మొక్కల మధ్యనా, చెట్ల క్రిందా పని చేస్తున్నప్పుడు అనిర్వచనీయ మయిన ఆనందానికి లోనవుతాడు తాతయ్య

మర్రి చెట్టుపైన, వేప వృక్షము మీదా రక రకాల పక్షులు తిష్ట వేసాయి చిలకలు, కాకులు, వడ్రంగి పిట్టలు, పిచికలు చేరి కల కలారావాలు చేస్తాయి ఉడుతలు చెంగు చెంగున కొమ్మమీద నుండి కొమ్మమీదికి గెంతుతూ కీచు కీచుమని ధ్వనులు చేస్తాయి అంతవరకూ బాగానే వుంది కాని, వాటి ముదనష్టపు పనులే తాతయ్యకి తలనొప్పిని తెచ్చిపెట్టాయి

బాగా తయారయినాక బుట్టెడు జామికాయల్నీ, తట్టెడు దానిమ్మ పళ్ళనీ, మూటెడు రకరకాలయిన కూరగాయల్నీ మోసుకుని వెళ్లి పట్నంలో కాపురం వుంటున్న కూతురికి ఇచ్చి రావాలన్న- తాతయ్య కోరిక భగ్న మయినప్పుడే- బాధ అన్పిస్తుంది. ఆపేక్షలు ఆక్రోశిస్తాయి, భంగపడినప్పుడు కొన్ని సంవత్సరాలుగా ఇది ఇట్లాగే కొనసాగుతూ వస్తున్నది విధ్వంసకాండ!

జామిపిందెలు గుట్టలు గుట్టలుగా రాలి నేలమీద రాసులవుతున్నాయి. అంతకాదు చెట్టుని వున్న జామికాయలు దానిమ్మ పండ్లూ- అన్నింటికీ తొర్రలే 'చిలకలు వూరుకోవు' చిక్కుడు పాదుకి పూసిన తెల్లని పూత కర్కశంగా త్రెంపివేయబడి నేలపాలవుతుంది వుడతలు ఆ వెధవపని చేసి ఏం పొముకుంటాయో తెలీదు ఎర్రరంగు వచ్చిన టమాటాల్ని బ్రతకనీవు ముంచులు పాదుల్ని కాయల్ని కొరికి పెడతాయి

'ఈటిమ్మా కడుపుమాడ! ఏమొచ్చిందీ వీటికి!' అని తిట్టుకుంటాడు అరిష్టం మాత్రం ఆగదు సాగిపోతూనే వుంటుంది బాధగాఅన్పిస్తుంది

'ఏయ్! ఏయ్!' అదిలిస్తాడు

వుడతలు బర్రు బర్రున పాకి వేపకొమ్మల చివర్లకు చేరి దొంగ చూపులు చూస్తాయి పక్షులు రెక్కల్ని టపటపలాడిస్తూ ఎగిరి పారిపోతాయి కాని ఏం లాభం? కొన్ని నిముషాల్లోనే మరల తిరిగివస్తాయి అంతామామూలే! విధ్వంసకాండ ఆగదు!!

'కా! కా- గొంతు అర్చుకు పోయేటట్లు అరుస్తూనే వుంది

వీపు మంటగా వుంది చర్మం పొడిచిన కాడ చిమచిమ అంటూ వుంది

'నీయమ్మ!'- వంగి రాయి తీసుకుని విసిరాడు ఎగిరి అంతదూరం వెళ్లి- వెంటనే తిరిగివచ్చి యధాస్థానంలో వాలి, అరిచి గీపెట్టసాగింది, కాకి

'ఎందుకునాన్నా? వాటితో నీకు గొడవ?'- అనేది కూతురు, కాపురానికి వెళ్ళక ముందు 'పాపం! దిక్కులేని పక్షులుగదా' అని జాలిపడేది వాటిమీద

'దిక్కులేని పక్షులేగాని నా ప్రాణానికి రాక్షసుల్లాగా దాపురించాయి '- గొణిగేవాడు, తాతయ్య

'నాన్నా' నోరులేని జీవుల్ని దయగా చూడాలి మనం అని వాదించేది

'అమ్మా చూడు పూతల్ని తెంపేస్తున్నాయి పిందెల్ని రాల్చి పారేస్తున్నాయి మొక్కల్ని కొరికి వాట్ని చంపేస్తున్నాయి ఇవేం జీవులే బాబూ? ఇవన్నీ పూర్వ జన్మలో రాక్షసులయి వుండాలి'

'పోన్లే నాన్నా! వాటికి ఆకలి వుంటుందిగదా! ఆ మిగిలిందే మనది ఏం చేస్తాం?'

ఇట్లా ప్రతీదానికీ వాట్ని వెనకేసుకుని వచ్చేది కూతురు తను చిందులు వేసేవాడు వాదనలు చేసేవాడు కానీ- చిట్టితల్లి వాదనలని లోలోపల్నే మనస్ఫూర్తిగా ఆమోదించేవాడు-ఆనందించేవాడు పిచ్చువాదనలు పైపైనే

బిడ్డ అల్లారు ముద్దుగాపెరిగింది కళ్ళల్లో పెట్టి పెంచుకున్నారు ఇంటికి ఎన్నో కళా కాంతులు తెచ్చింది పదహారేళ్ళపాటు ఇంటిల్లిపాదికీ ఆనందం పంచిపెట్టి, పెళ్లి చేసుకుని నిర్దయగా అత్తవారింటికి తరలి వెళ్లింది ఆ తర్వాత పుట్టుకుని వచ్చాడు వంశోద్ధారకుడు వాడు చిచ్చురపిడుగు ఒకచోట కాల్నిలవడు మాటలు కోటలు దాటుతాయి అంతా తాత పోలిక

కూతురు అత్త మామలు మంచివారే కాని- అతనే! అతని బుద్ధి మంచిదిగాదని వార్తలు వచ్చాయి తర్వాత- అందువలన ఆదోళ ఆందోళన తన కష్ట సుఖాల్ని ఎవరితోనూ, చెప్పుకోదు కూతురు అడిగినా పెదవివిప్పి బయట పడదు భూదేవిని తలుపుకు తెస్తుంది వాళ్ళ ద్వారా వీళ్ళద్వారా విని- గుండెలు మండి సెగలు గ్రక్కుతాయి అతను- ఏ నాడూ ఎవరికీ బయపడిందిలేదు దేనిగురించి బాధకి లోనయింది లేదుకాని ఈనాడు కూతురు గురించి-

'నాకేమిటి తక్కువ? నా అంతటివాడు ఎవడు?'- అని విర్రవీగిన అతని ఉక్కు గుండె బీటలువారింది 'అతను రాక్షసుడు దేవతలాంటి కూతుర్ని తెలీక అతనికిచ్చి గొంతుకోశాము' అని ఏడ్చేది తాతయ్య భార్య గుండెల్ని కోసే బాధ


'వాడ్ని నరుకుతాను' అని శివాలు ఎత్తేవాడు తాతయ్య, వుగ్ర నరసింహమయి 'వాల్లె వూరుకోండి ఏమిటా మాటలు?! ఎవరన్నా వింటె నవ్వుతారు ' అని హెచ్చరించేది భార్య కడుపులో ప్రజ్వలించుతూవున్న అగ్ని పర్వతం లాగా గుడగుడ ఉడికి పోయేవాడు తాతయ్య బాధతో బరువుగా క్రుంగిపోయేవాడు కన్నపేగులు ఆర్తితో మెలిదిరిగి పోయేవి

ఆ మధ్య కూతుర్ని చూసివస్తానని వెళ్ళి ముసలావిడ- గుండెలు బాదుకుంటూ మర్నాటికి తిరిగి వచ్చేది లబలబలాడేది కన్నీరు కడవలుగా శోకించేది 'ఏమే! ఏమయిందే!' అని అడిగితే, పిచ్చిగా చూస్తూ,

'అమ్మాయిన్నూశారా?! అయ్యో! అయ్యో! అయ్యో' అని మెత్తుకునేది ముక్కు చీదుకునేది

'ఇక్కడ వుండి చచ్చి- నే నెట్లా చూసేదే?! వెళ్లి చూసి వచ్చిందానివి' నువ్వుగదా! అమ్మాయి ఎట్లావుందీ? బాగానే వుందిగదా! సుఖంగా కాపురం





చేసుకుంటూ వుందిగదా!?'

'ప్చ్! అస్థిపంజరం లాగా అయి పోయిందండి- అని ముక్కు చీదుకుంది ఆమె. శోకతప్త అయి కళ్ళ వెంట తడవలతో కన్నీరు కార్చింది. రెండు దినాలు మంచం పట్టింది. అన్నం నోట పెట్టలేదు. కట్టెలాగ పడివుంది.

'ఎందుకట్లాగయిందని నువ్వు అడగలా?! మనలోవం ఏమిటంట?!

'అడిగాను'

'మరి ఏమంది?'

'ఏమి చెప్పదు. చుట్టు ప్రక్కల వాళ్ళు చాటుగ మాటుగా చెప్పారు నాకు. అల్లుడు దాన్ని రాచి రంపాన పెడ్తాడట!- పుత్ర పుణ్యానికేనట ఇదేమన్నా న్యాయంగా వుందా?!'

'వాడు అదేం మనిషి!? వాడ్ని చంపుతాను-' కళ్ళు ఎర్రగా అయి రౌద్రమూర్తి అవుతాడు

'హవ్వ! చాల్లే వూరుకోండి ఆ నోరు ఏం నోరు? అవతలి మనిషి ఎవరనీ- మీరు మాట మాటకీ చంపుతా అని అంటారు?!'- అని తీక్షణంగా చూస్తుంది ఆమె. అతను చల్లబడి కూలబడవలసి వస్తుంది. కానీ- గుండెల్లో ఆక్రోశం ఎగసిపడుతుంది మనసు రంపపు కోతకి గురవుతుంది. చేతగానితనంతో, పిడికిళ్ళు బిగుసుకుంటాయి ఏదో చెయ్యాలని అనిపిస్తుంది ఏం చెయ్యాలో తోచదు. చెయ్యకుండా వుండాలన్నా మనసు వూరుకోక ఏం చెయ్యాల్నో తేలియదు విధి జీవితాల్తో ఆడే చెలగాటాలు, బ్రతుకు బాటలో భరించలేని గతుకులుగా తయారవ వచ్చుని- సులువుగా సాగే ప్రయాణం సమయంలో జీవుడి కన్పించదు గాలిలో చల్లని పిల్ల తెమ్మెర తేలివచ్చింది. ఎంతదయ!

వ్యధిత మనస్సు నేలని, పులకింప జేస్తూ చిరుజల్లు రాలింది. ఎంత ప్రేమ!- చల్లని వార్త!' కూతురు నీళ్ళు పోసుకుందని కబురువచ్చింది ముసలామె వెళ్ళి అత్తవారింటి దగ్గర్నుంచి

అస్తిత్వం అంచున

కూతుర్ని తీసుకుని వచ్చింది ఇంటికి కళ వచ్చింద- బ్రతుకులో వసంతం తొంగిచూసినట్లు ముసలామె సంబరం చెప్పనలవికాదు బండి గట్టుకుని- పట్నం డాక్టరు దగ్గరికి తీసికెళ్ళి చూపించారు బాగా ఖర్చుపెట్టి మందులూ టానిక్కులూ, పళ్ళూ, ఫలాలూ కొన్నారు. కళ్ళల్లో పెట్టుకుని చూసుకున్నారు కూతురు తమ కళ్ళ ఎదుటవుంటే అదే పదివేలు. మరల బ్రతికి బట్టగట్టిన బ్రతుకు తీపి పది దినాలకే కూతురు వళ్ళు చేసింది. నిగ నిగలాడింది. లక్ష్మిలాగ ఇంటికి సందడనం తీసుకుని వచ్చింది. ఇంట్లో సంతోషం పండించింది. ముసలామెను పట్టుకోవటానికి పగ్గాలే లేవు కొడుకు ఆనందంతో చిందులువేస్తూ ఇంట్లోనూ బయటా, తిరిగాడు తాతయ్య సంగతి చెప్పనే పనిలేదు! కూతుర్ని వదిలిపెట్టడు

ఒకరోజు రాత్రివేళ అతన్ని- భార్య నిద్ర లేపింది. ఆదుర్దాపడూ

'లేవండి లేవండి మిమ్మల్నే-'

'ఏమిటే?!'

'త్వరగా లేవండి' అమ్మాయికి నొప్పులు వస్తున్నాయండి

పాపకి నొప్పులు వస్తున్నాయా?!'- చివ్వున లేచాడు

'అవును వెంటనే పట్నం తీసుకెళ్ళాలి. తమ్ముడికి కబురంపాను మీరు వెళ్ళి జీతగాడ్ని తోలుకురాండి' చెప్పింది. వెళ్ళండి, ఆమె తరిమింది అతను పరుగులు పెట్టి, చీకట్లో పోయి, జీతగాడ్ని పిల్చుకువచ్చాడు బావమర్ది, భార్యా కలిసి, బండిమీద అమ్మాయిని డాక్టరుదగ్గరకి పట్నం తీసుకు వెళ్ళారు నేనూ వస్తానని గొడవపెట్టి కొడుకూ వాళ్ళతో పోయాడు చిచ్చరపిడుగు. అక్కుంటే ఎంతాపేక్షో

అది జరిగి పది దినాలయింది ఆందోళన తల్లడిల్లింపులు! ఏమవుతుందో?' కూతుర్ని హాస్పిటల్లో చేర్చారట తొలికాన్పు. వస్తూ పోతూ వుండే నొప్పులు కాన్పు అయ్యేదాకా అక్కడ్నే వుంచమన్నారట డబ్బుకావాలని బావమర్ది వచ్చాడు అప్పుచేసి అతనికి డబ్బు ఇచ్చి పంపాడు ఎంత ఖర్చయినా ఫర్వాలేదు తల్లీ బిడ్డా క్షేమంగా గండం గడిచి బయటపడ్తే అదే పదివేలు- క్షేమంగా ఇల్లు చేరితే అంతకంటే ఇంకా ఏం గావాలీ?

చట్టున ఎగిరివచ్చి నెత్తిమీద ఒక్కపోటు పొడిచింది, పొడిచి, ఎగిరి పారిపోయి చెట్టు ఎక్కింది కాకి.

'అమ్మ దీనమ్మ!' నెత్తిమీద తడుముకున్నాడు తాతయ్య నొప్పి

దీనికి బుర్రలేదు బుద్ధిలేదు ఎందుకు ఇట్లా తన వెనకాల్ని పడి బాధపెడూ వుంది? దానికి తనేం అపకారం చేశాడు!? అకారణమయిన ఈ దీనిదుష్ట చేష్టలకి, బ్రతుకులో విషాదాన్ని నింపే విధి చెయిదాలకీ, కారణాలు కనుక్కునే కథానాయకు డెవరు? విప్పి చెప్పగల వేదాంతి ఎక్కడ? దుర్వార్తని పట్టుకుని మొన్న ప్రొద్దు పోయాక తాతయ్యని వెదుక్కుంటూ, కూతురు అత్తవారింటి నుండి మనిషి వచ్చాడు ఆ వూర్లో ఎన్నో తగాదాలు ముఠాల్లు అనేక కక్షలు ఘర్షణ జరిగిందట వాళ్ళూ వీళ్ళూ ఎగబడి కొట్టుకున్నారట. కర్రలతో బరిసెలతో బాదుకుని, పొడుచుకున్నారట. ఆ దెబ్బలాటలో- ముందు నిలబడి పోరాడిన- అల్లుడు దారుణంగా పొడిచి చంపబడ్డాడట! తాతయ్య నెత్తిమీద పిడుగుపడింది. నెత్తి నోరూ కొట్టుకుంటూ ఆ మనిషి వెంటపడి వెళ్ళాడు. దహన సంస్కారాలు అయ్యేవరకూ వుండి, నెత్తిమీద తుండుగుడ్డ వేసుకుని నీరసంగా తిరిగివచ్చాడు నడుం విరిగినట్లయింది. ఇంకా ఎందుకు ఈ బ్రతుకు? అయిపోయింది. అంతా అయిపోయింది ఇది ఇట్లా ఎందుకు జరుగుతున్నదో తెలుసు 'కుంటానికి బుర్రబద్దలుగొట్టుకున్నంత లోపల్నే అంతా జరిగిపోయింది కూతురు పసుపు కుంకు మలు మాసిపోయాయి

ఆమె- చావు బ్రతుకుల్లో పట్నంలో పడివుంది ఈ విషయం ముసలామెకి తెలీదు తెలిస్తే, కడుపు చెరువయిపోయి, గుండెలు పగిలి పోగా, మూర్ఛపోతుంది, చచ్చి పోతానంటుంది. ఎందులో నన్నా దూకి చచ్చిపోవాలనే- తన ప్రయత్నం- ఆలోచన, ఇప్పటి పరిస్థితి ఇదీ తాతయ్యకి జీవితంలో ఇటువంటి పరిస్థితి ఎదురుకాలేదు అంత క్రితం ఇల్లు చేరి- ఎన్నడూలేనిది- చిన్న పిల్లవాడిలాగా వలవలా ఏడ్చాడు కంటికి తల ఒక కడివెడుగా కన్నీరు కారింది. గుండెలు రగిలి అగ్ని పర్వతపు సెగల్ని పొగలనీ వెలిగ్రక్కాయి మనసు ముక్కలూ చెక్కలు అయి ఛిన్నాభిన్నమయింది నవరంధ్రాలు మూసి వేసినట్లు గిలగిలలాడాడు ఆకలి దప్పులు మరిచి పోయి పిచ్చివాడిలాగా ఇంటి చుట్టూరా పొలాల వెంబడీ తిరిగాడు చచ్చిపోవాలని చాలా చాలా ఆలోచనలు చేసాడు కాని చావటం చేత నవలేదు

ఇంకా ఆ ఆలో చనా చావలేదు.

కస్సుమని- మరలా కసిగా పొడిచి ఎగిరిపోయింది కాకి ఆటగా వున్నట్టుంది దానికి నెత్తి మీదా, బుజాల మీదా కాకి చేసిన ఎన్నో గాయాలు ఆ పోటులకి వళ్ళు పచ్చి పుండులాగ అయింది నొప్పులు

పళ్ళు కొరుకుతూ కసిగా తలఎత్తి చూసాడు తాతయ్య పరీక్షగా పదే పదే చూసాడు ఎత్తున, వేపచెట్టు కొమ్మల సందున- ఎండుపుల్లలతో కాకి కట్టిన గూడు- అతని కళ్ళబడింది

'ఓహో ఇదా సంగతీ! ఇప్పుడు దీని అంతు చూస్తాను అనుకుని- ఇంట్లోకి పోయి పొడవాటి కర్ర చేతికి తీసుకున్నాడు ఆ గూడుని కూల్చివేస్తే- దిక్కులేని పక్షిలాగ అయి అదే వేరే చోటు చూసుకుంటుంది తిక్కకుదిరి- చెట్టు చేమల్ని పట్టుకుని అదే పోతుంది- అన్న నిర్ణయాన్కి వచ్చి వేపచెట్టుని పట్టుకుని పైకి ఎగబ్రాకాడు కోతిలాగా

'కాకా' కాకి, గోల బెట్టూ- అతని చుట్టూ ఎగురసాగింది ముక్కుతో. గోళ్ళతో- అతన్ని పొడవాలనీ. గీకాలనీ, గిచ్చాలనీ ప్రయత్నించింది కర్రతిప్పుతూ- మొండి పట్టుదలతో- కొమ్మలపైకి ఎగబ్రాకాడు తాతయ్య కళ్ళు కోపంతో ఎర్రగా అయ్యాయి నరాలు కసితో బిగుసుకున్నాయి పట్టుదలతో పైకిపాకి వెళ్ళాడు కర్ణ కఠోరంగా అరుస్తూ- కాకి ఎగిరివచ్చి నెత్తిమీద తన్ని పోయింది

'ఇవ్వాళ నీ అంతు చూస్తానే లం. ద' అని పళ్ళు పట పటా కొరికాడు తాతయ్య ,

కాకి అతన్ని వదిలిపెట్టలేదు గోలగోలగా అరిచి గీపెడ్తూ అతని చుట్టూ తిరుగుతూ వుంది తాతయ్య- తన పట్టుదలను వదిలిపెట్టలేదు వేపకొమ్మల్ని పట్టుకుని కోతిలాగా ప్రాకుతూ పైకివెళ్ళి కాకిగూడుని సమీపించాడు కర్రను ఎత్తి పట్టుకుని- కొమ్మల సందున కూర్చుని- గూడును కూలద్రోయటానికి వుపక్రమించాడు. రెండు చేతులోనూ, కర్రని ఎత్తి పట్టుకుని- బలం అంతా కూడతీసుకుని-

అతని చూపు గూడుమీద పడింది, ఆ క్షణంలో

ఆ గూట్లో ఆ పుల్లల సందున కాకారవాలు చేస్తూ రెండు కాకిపిల్లలు చిన్ని చిన్ని పిల్లలు! ఇంకా రెక్కలు సరిగా విచ్చుకున్నట్టులేదు! నల్లగా చిన్ని ముండలు! పాపం! ఇప్పుడు గూడుని కూలగొడితే-! అది రాలి నేలనుబడితే!-

అంతెత్తు మించి ఆ పసికూనలు క్రిందపడి- ప్రాణాలు పోతాయ్ గిలగిల్లాడి చస్తయ్

'అయ్యో! వద్దు నాన్నా! పాపం!'- కూతురు. చెవిలో చెప్పినట్లయింది, బ్రతిమాల్తూ. ఆశ్చర్యంగా అటూ ఇటూ చూసాడు ఎవ్వరూలేరు అంతా తన భ్రమ! చక్రంలాగ ఈ ప్రపంచం క్షణ క్షణమూ తిరుగుతూ మార్పులకి లోనవుతూ వుంది! అందువలన ఇక్కడ ఎట్టిదీ ఏదీ శాశ్వతంకాదు జీవుల్ని భ్రమల్లోముంచి, సుఖదుఃఖానుభూతుల్ని విదిగా పంచటం- ప్రపంచ రంగ స్థలి మీద విధి ఆడిస్తున్న నాటకం 'నేను' అన్నది అసలు నీవుగాదు 'నాది' అన్నది నీదిగాదు వాస్తవ మిట్లా వుండగా- ఒక అర్భకపు తెలివిలేని పక్షిమీద నీకీ పంతమేల? కార్పణ్యంతో, పట్టుదలతో గూడును కూల్చి- నువ్వు ఏమి సాధించదలచినట్టు?- అని ఎవరో ప్రశ్నించినట్టు అన్పించింది

'కాకా'- కాకి గిజగిజలాడ్తూ, గింగరాలు తిరుగుతూ, గోలగోల చేస్తూ అతని చుట్టూ ఎగురుతూవుంది భయంగా, ఆర్తిగా, నిస్సహాయముగా, వడుపుచూసి, బలంగా కర్రతో ఒక్కబాదు బాదాడు రాక్షసంగా అది గురితప్పి, ఆ వేపకొమ్మమీద, జరుగుతూ, గూడుని సమీపిస్తూ- పిల్లల్ని మ్రింగివేయాలన్న ఆనందాతిశయంతో, జరజరా పాకుతూ వున్న పాముతల మీద ఆ వేటుపడి విషజీవి అయిన సర్పం ఉంగలు చుట్టుకుని నేలమీద పడింది గిలగిలా కొట్టుకుంటూ. ఇతన్కి ఏదో తెల్సినట్లయింది ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టి- కాసేపు అలాగే చూసి- లజ్జితుడై తలవంచుకుని చెట్టు క్రిందకి వచ్చాడు తాతయ్య గిలగిల్లాడి చచ్చింది పాము

సర్ప కళేబరాన్ని కర్రతో ఎత్తి దూరాన్కి విసరివేసాడు

'కాకా'

చెట్టుకొమ్మ మీద కూర్చుని గోల పెట్టూవున్న



పగలు రేయి మఱచి భావంబు ఘుఱచియు
తాను నేననియెడ తలపు మఱచి
యుండు నట్టివాడె యుత్తమ యోగియౌ
విశ్వదాభిరామ వినురవేమ

కాకి గొంతులో- కృతజ్ఞత నిండివున్నట్టు అన్పించింది బుద్ధి కర్మానుసారిణీ కార్యకారణ సంబంధాలు సాపేక్షకాలే అయినా ప్రయత్నంలేని అవలోకన వివరంగా అన్పించదు విశదముకాదు విషయం. కృషి కొరవడినప్పుడు.

'కాకా అని- టాటా చెప్తున్నట్టుగ అరిచి- కాకి ఎటో గాని ఎగిరిపోయింది. జామిచెట్టు క్రింద నేల మీద గుట్టలు గుట్టలుగా- పండెలు కొరికివేసిన కాయలూ దానిమ్మ చెట్టునవున్న కాయల్నిండా తొర్రలు! వుడుతల అగడాలకి రాలి నేలపాలయిన టమాటా పిందెలు, పాదుల మొదళ్ళల్లో పందికొక్కులు త్రవ్విన కలుగులు త్రెంపిన మొదళ్ళు, ఆకులూ అక్కడ్నే నిలబడి- ఆ విధ్వంసకాండని గమనిస్తూ కొన్ని నిముషాలు

అస్తిత్వం అంచున

నిస్సహాయంగా చూసాడు నలువయిపులా- తాతయ్య నిట్టూర్చాడు

నాన్నోయ్! నాన్నా' నేను వచ్చేశానే!' గావుకేక

గేటు తీసుకుని కుర్రాడు బాణంలాగ వచ్చాడు కొడుకుని చూసి- తాతయ్య ప్రాణం లేచివచ్చి నట్లయింది! అతని చూపుల్లో జీవం- తిరిగి తొంగిచూసింది. చెదిరిన జుట్టుతో లాగుపైకి ఎగలాక్కుంటు నిలబడ్డ కొడుకు నెత్తిని అప్యాయంగా స్పృశించి-

'ఏంట్రా బాబూ! ఎట్లా వచ్చావు?'- అని అడిగాడు తాతయ్య.

'నేనా?! నడిచే వచ్చేశాను'

'నాన్నా' అక్కకి ఎట్లా వుందిరా? అమ్మ ఏమందీ? మామయ్య ఎప్పుడు వస్తాడూ?

'అది తర్వాత చెపుతాలే నాకొక్క అయిదు రూపాయలివ్వవా? సినిమా చూస్తానూ-'

'అక్కకి పురుడయిందా? అక్కడ అంతా ఎట్లా వున్నారు?!'

'అమ్మో! నేన్చెప్పకే! నా కయిదు రూపాయలివ్వందే నేనెందుకు చెప్పతానూ' ఎలుకకి చెలగాటం పిల్లికి ప్రాణ సంకటం! రెండూ భ్రమకి లోనయిన జీవులే! అవసరాలకి బానిసలయి విధ్వంసనకుపక్రమించ గలిగినవే, వీలునిబట్టి.

'వెధవా! ఈబ్బగల గొడతాను చెప్తుతావా, చెప్పవా?'- గర్జించాడు.

వాడు ఏడ్పు లంకించుకున్నాడు.

'మరో అక్కకి బాబు పుట్టాడు ఈ సంగతి నాన్నకి చెప్పి నాన్నని వెంటనే తీసుకురారా- అని అమ్మ పంపితే కష్టపడి నడిచివస్తే- కొడతానంటావా, నాన్నా? ఏపి'

'అక్కా బాబూ కులాసా వున్నారా?'- స్వరంలో రుద్ధత తాతయ్య కరిగిపోయాడు.

'కులాసాగానే వున్నారని చెప్పమందిలే అమ్మ. ఆ ఆ . . '

'సర్లే- అట్లాగే ఇస్తాగాని వూర్కోరా మా నాన్నగదూ నీళ్ళు పోసుకుని నువ్వు బట్టలు మార్చుకో ఈలోగా నేను అన్నం వండుతాను. అన్నందినీ- అక్కదగ్గరకి పోదాం'

'నాకు అయిదు రూపాయలివ్వాలి మరీ'...

'అట్లాగే లేరా ఇస్తానన్నానుగా.

'నిజంగా ఇవ్వాలీ- వుత్తిగకాదూ. .

తాతయ్యకి నవ్వు వచ్చింది.

'నిజంగా ఇస్తాలేరా. బుడ్డాడివి . కష్టపడి అంతదూరం నడిచి- మంచి కబురు తెచ్చావుగదా' అని- కొడకుని చెయ్యి పట్టుకుని లోపలికి నడిపించాడు. కొన్ని గంటల క్రితం చచ్చిపోదామను కున్నాడు తను చస్తే వీడి గతేంగాను?

చల్లని గాలి తెమ్మెర వీచింది

'కాకా ఎక్కడినుంచో ఆహారం తీసుకునివచ్చి నోటికి అందిస్తూవున్న తల్లి కాకిని చూసి ఆనందంతో కాకి పిల్లలు హడావుడి చేస్తున్నాయి

అతని మనస్సు తేలికగా అయింది సంతోషపు చిగుళ్ళు వేసింది

అందివచ్చిన తాత్కాలికమయిన ఆనంద తరంగాలలో మునిగిపోయి వుబ్బితబ్బిబ్బయిన అతని మనస్సు- ముందు ముందు ఎదుర్కొనవలసి వున్న కఠోర సమస్యల అస్తిత్వాన్ని విస్మరించింది. తత్క్షణాన.

చేదు గతాన్ని లోతుల్లో పాతి- అయోమయంగా అన్పించగా, విషమ భవిష్యాన్ని విస్మరించి- అగమ్య గోచరమయినందున, కొద్ది ఆనందాన్ని అందించిన వర్తమానాన్నే స్మరించుకుంటూ పట్నానికి, ప్రయాణ సన్నాహాలు చేసుకోనటాన్కిగాను వుపక్రమించాడు అతను! □



కరకరలాడే రుచికి
పాల సత్తువను పెంచే
న్యూట్రిన్ మిల్క్ బిస్కెట్స్
nutrine
BISCUITS
MILK
nutrine
భారతదేశంలో అత్యధికంగా
అమ్మకమౌతున్న మిఠాయిలను
తయారుచేయువారు
ACIL/009/86 Tel



(గత సంచిక తరువాయి)

"ట్రింగ్ . ట్రింగ్ "

ఫోనెత్తాడు ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్.

"హలో! ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ స్పీకింగ్"

అవతలి వ్యక్తి చెప్పేది విని జస్టే మినిట్ అంటూ పెన్ తీసుకొని పేపర్‌పై నోట్ చేసుకొంటూ ఆ ఇప్పుడు చెప్పండి అన్నాడు విజయ్

అవతలి వ్యక్తి చెప్పేది వింటుంటే అతని మొఖంలో రంగులు మారాయి

'ఓ కే మీరెవరు" అడిగాడు విజయ్

సమాధానం చెప్పకుండా ఫోన్ పెట్టేశాడు అవతలి వ్యక్తి

హలో హలో' అంటూ ప్రయత్నించాడు విజయ్ కాని లాభం లేకపోయింది

కానిస్టేబుల్స్' ?

'యస్ సర్' అంటూ వచ్చారు 420, 304 లు

"అర్జంటుగా హోటల్ అశోకాకు వెళ్ళాలి జీపు సిద్ధం చేయండి అన్నాడు విజయ్

"యస్ సర్ '

క్షణాల్లో జీప్ రయ్యిన దూసుకుంటూ హోటల్ అశోకాదిశగా వెళ్ళింది.

10 నిమిషాలలో హోటల్ అశోకా ముందు ఆగింది జీప్

జీప్ ఆగకుండానే దాంట్లోంచి క్రిందకు దూకి ముందుకు పరుగెత్తాడు విజయ్

జీపును ఆపి విజయ్‌ను అనుసరించారు కానిస్టేబుల్స్

ఆ హోటల్‌లో లిఫ్ట్ పద్ధతి లేదు

అందుకని మెట్లను అడుగుకు రెండు చొప్పున ఎక్కుతూ సెకండ్ ఫ్లోర్ చేరాడు విజయ్

హోటల్ కౌంటర్‌లోని వ్యక్తి, మరియు మిగతా కస్టమర్స్ అంతా తెల్లబోయి వీరి వైపే చూడసాగారు

విజయ్ హడావిడిగా ఒక్కో గది నెంబరు చూస్తూ 35 వ గది ముందు ఆగాడు.

జరిగిన కథ –4 : సలీం, జావేద్ అనే ఆగంతకులు గణేష్ ఇంట్లో జొరబడి ఆయనను చంపేస్తారు. విజయ్ ఎస్. ఐ. గా నియమితుడవుతాడు – విజయ్ తమ్ముడు రాజేష్ కాలేజి ఎన్నికల్లో పేరు మోసిన రౌడీ రంగాపై పోటీ చేసి గెలుస్తాడు. సలీం, జావేద్‌లతో వాళ్ళ బాస్ ఒక బ్యాంకు దోపిడీ చేయిస్తాడు. ఈ కేసు దర్యాప్తు చేసే అవకాశం తనకిమ్మని విజయ్ కోరుతాడు.

కీ హోల్‌లో నుంచి లోపలికి చూశాడు విజయ్

ఎవరో వ్యక్తి అటు వైపుకు తిరిగి కుర్చీలో కూర్చొని సిగరెట్ త్రాగుతూ ఉన్నాడు.

కాలింగ్ బెల్ నొక్కాడు విజయ్

తలుపు తీస్తున్న చప్పుడయింది

ఎవరూ? అంటూ తలుపు తీశాడు ఆ వ్యక్తి

తలుపు తీసిన ఆ వ్యక్తిని ఒక్క నిముషం రెప్పార్పకుండా చూశాడు విజయ్

'హల్లో విజయ్ హౌ ఆర్ యూ? ప్రశ్నించాడు ఆ వ్యక్తి ఆనందంగా

' అరె ఆనంద్ నువ్వా? ఇక్కడ నువ్వు?

అవున్రా మధ్యాహ్నమే ఈ ఊరొచ్చాను నువ్వు ఇప్పుడెక్కడున్నావు ఈ ఊర్లోనే పని చేస్తున్నావా?" ప్రశ్నించాడు ఆనంద్

మిస్టర్ ఆనంద్ పరిచయాలు, పలకరింపులు తర్వాత చేసుకొందాం నేనిప్పుడు నీ ఫ్రెండ్ విజయ్‌కుమార్‌గా రాలేదు ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్‌గా వచ్చాను అన్నాడు విజయ్

'సరే ఎందుకొచ్చారిక్కడికి?'

"ఈ రూములో వజ్రాలున్నాయని, నువ్వు వజ్రాలు స్మగుల్ చేస్తున్నావని మాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది అందుకని నిన్ను, నీ రూమ్‌ను చెక్ చేయటానికొచ్చాను అన్నాడు విజయ్

సరే నీకంతగా అనుమానముంటే చెక్ చేసుకోండి అన్నాడు ఆనంద్

కానిస్టేబుల్స్' రూమంతా అంగుళం అంగుళం వెదకండి" అన్నాడు విజయ్.

ఆనంద్ సూట్‌కేస్ చెక్ చేశాడు విజయ్ కాని ఏమీ దొరకలేదు.

సిగరెట్ పాకెట్ తీసి సిగరెట్ అంటించుకొన్నాడు ఆనంద్

"డుయు వాంట్ ఎ సిగరెట్? అందించబోయాడు పాకెట్‌ను ఆనంద్

'నో థాంక్స్

"ఓ! సారీ డ్యూటీలో ఉన్నావు కదూ?' గుర్తు చేశాడు ఆనంద్

'నో మామూలుగానే నేను సిగరెట్స్ త్రాగను అన్నాడు విజయ్

'చదువుకొనేటప్పుడే కాదు ఇప్పటికీ అలవాటు కాలేదన్నమాట సిగరెట్. దట్స్ ఫైన్ అన్నాడు ఆనంద్ అభినందనగా.

'థాంక్యూ ఇప్పుడు నిన్ను చెక్ చేయాలి' అన్నాడు విజయ్

"ష్యూర్ '

సర్ అంతా వెతికాము ఎక్కడా ఏమీ లేదు సర్' అంటూ వచ్చారు కానిస్టేబుల్స్

'ఉంటే గదా అసలు దొరకటానికి అన్నాడు ఆనంద్ నవ్వుతూ

'ఆనంద్ నీ దగ్గర ఆ వజ్రాలు లేకుంటే నీ కన్నా నేనే ఎక్కువగా సంతోషపడతాను" అన్నాడు విజయ్ ఆనంద్ పాకెట్స్ చెక్ చేస్తూ కాని ఏమీ దొరకలేదు.

సారీ ఫర్ ది డిస్టబెన్స్' అని 'సాయంత్రం ఇంటికి రా' అంటూ అడ్రస్ చెప్పాడు విజయ్

'సారీ విజయ్, నువ్వు వచ్చిన పని నెరవేరలేదు ఎవరో నీకు తప్పుడు ఇన్ఫర్మేషన్ ఇచ్చారు' అన్నాడు ఆనంద్

విజయ్, కానిస్టేబుల్స్ వెళ్ళిపోయారు

ఆనంద్ కుర్చీలో కూర్చొని సిగరెట్ పొగ పీలుస్తున్నాడు

అంతలో బజ్జ్ మని కాలింగ్ బెల్ మ్రోగింది.

యస్ కమిన్ అన్నాడు ఆనంద్

ఇద్దరు వ్యక్తులు తలుపు తీసుకొని లోపలికి వచ్చారు

హలో గుడ్మార్నింగ్ ఆనంద్ జీ అంటూ పలకరించాడు వారిలో ఒకతను

గుడ్మార్నింగ్ చిదానందం. మీరు చెప్పిన టైంకు రెండు నిముషాలు లేటుగా వచ్చారు '

సారీ ఫర్ ది లేట్ ఆనంద్‌జీ దారిలో కారు ట్రబులిచ్చి లేటయింది '

"ఒకే ఒకే మన ఫీల్డులో పంక్చువాలిటీ మెయింటైన్ చేయాలి. ఒక్క క్షణం లేటయినా పరిస్థితులు తారుమారు అవుతాయి. కూర్చోండి అన్నాడు ఆనంద్

'ఆనంద్, ఇటు వైపు ఎచ్చి పది నిముషాల క్రిందట ఇన్స్పెక్టర్ వెళ్ళటం గమనించాము ఎక్కడ నుంచి ప్రశ్నించాడు చిదానందం

ఒక్క క్షణం వారి మొఖంలో నిశి పరిశీలనగా చూశాడు ఆనంద్

'నా రూం నుంచే వెళ్ళాడు ఎవరో నా దగ్గర వజ్రాలున్నాయని ఫోన్ చేశారంట అందుకని చెక్ చేయటానికి వచ్చాడు అన్నాడు తాపీగా ఆనంద్

ఉలిక్కి పడ్డాడు చిదానందం

ఇంతకీ వజ్రాలు

"అంత తేలిగ్గా దొరకవు చిదానందం అంత తేలిగ్గా దొరికే పనయితే నేనింత వాడిని అయ్యే వాడిని కాదు నా దగ్గరకు మీరు చేరానికి వచ్చే వారు కాదు

ఏదీ కాష్ ఎక్కడ "

బ్రీఫ్ కేస్ అందిచ్చాడు చిదానందం

వజ్రాలివిగో అంటూ సిగరెట్ పాకెట్ అందిచ్చాడు ఆనంద్.

పేకెట్ అందుకొని తెరచి చూశాడు చిదానందం

సిగరెట్స్ తప్ప వజ్రాలు అందులో కనపడలేదు సిగరెట్ పాకెట్ అటూ, ఇటూ త్రిప్పి చూశాడు చిదానందం

నవ్వుకొంటూ ఒక సిగరెట్ సగానికి త్రుంచి చూపాడు ఆనంద్.

సిగరెట్ మధ్యలో పొగాకు పొడి తీసి వేసి వజ్రాలు నింపి ఉంచాడు

'ఫెంటాస్టిక్ చిన్నగా అరచాడు చిదానందం సంతోషం పట్టలేక

'ఆనంద్‌జీ నిజంగా మీరు, మీ తెలివితేటలు అద్భుతం. మీ ముందు మేము ఎందుకూ పనికిరాము" అన్నాడు చిదానందం అభినందిస్తూ.

"అప్పుడే ఏం చూశావు చిదానందం నా తెలివితేటలు. ఇంకా ముందు ముందు చూస్తావు" అన్నాడు ఆనంద్

ఆనంద్‌జీ మీరేమనుకోనంటే ఓ మాట చెబుతాను" అన్నాడు చిదానందం.

"ఏమిటో చెప్పండి?!"

"మీరు ఎంత కాలమని ఇండివిడ్యువల్‌గా స్మగ్లింగ్ చేస్తారు. నాతో చేతులు కలపండి. మనిద్దరం ఒకటైతే ఈ రంగంలో మనకిక ఎదురే ఉండదు నాకూ ఓ గ్యాంగ్ ఉంది" అన్నాడు చిదానందం.

"చిదానందం ఒకరి క్రింద పని చేసే అలవాటు నాకు లేదు నాకు ఇష్టమైనప్పుడే పని చేస్తాను ఇష్టం లేనప్పుడు ఊరకనే ఉంటాను నేను ఒకరికి ఆజ్ఞలిస్తాను కాని ఒకరి ఆజ్ఞలు నేను పాటించను" అన్నాడు ఆనంద్

'ఆనంద్‌జీ, ఇక్కడ మీ కెవ్వరూ ఆజ్ఞలు ఇచ్చేవారు లేరు. నాతో పాటే మీరూ మన గాంగ్‌కు బాసు అవుతారు. ప్లీజ్ ఒప్పుకోండి, వచ్చే రాబడిలో ఫిఫ్టీ, ఫిఫ్టీ" అన్నాడు చిదానందం.

ఓ కే అంగీకరించాడు ఆనంద్

* * * *



ఆశయం

సాయంత్రం 6 గంటలయ్యింది

ఆనంద్ ట్రిమ్‌గా తయారయి విజయ్ ఇంటికి బయలుదేరాడు

అడ్రస్ క్లియర్‌గా రాసి ఇచ్చాడు కనుక పెద్ద కష్టం కాలేదు అడ్రస్ కనుక్కోవటానికి ఆనంద్‌కి

ఆనంద్ వెళ్ళేసరికి విజయ్ ఇంటి దగ్గరే ఉన్నాడు ఆనంద్ రాకకై ఎదురు చూస్తూ

'ఇంక రావేమో అనుకున్నాను రా" అన్నాడు విజయ్ ఆనంద్‌ను చూడగానే ఎదురు వస్తూ

చా అంత మాట అనకురా చాలా రోజులకు కన్పించిన ఒక్కగానొక్క ప్రాణమిత్రుడవు నేను నీ ఇంటికి రాకపోవటమేమిటి అన్నాడు ఆనంద్

ఇంతకీ ఏం చేస్తున్నావురా నువ్వు? అడిగాడు విజయ్ ఆనంద్‌ని ఇంకా అతనికి మధ్యాహ్నం జరిగిన సంఘటనే గుర్తొస్తోంది

గతుక్కుమన్నాడు ఆనంద్ ఏం చెప్పాలో ఒక్క క్షణం అర్థం కాలేదు ఢిల్లీలో బిజినెస్ చేస్తున్నాను అన్నాడు

"ఇంతకీ ఉదయం నాకు ఫోన్ చేసింది ఎవరంటావు?' అడిగాడు విజయ్

ఏమో? ఎవరో నిన్ను ఫూల్‌ని చేయటానికి అలా ఫోన్ చేశారేమో? అన్నాడు ఆనంద్

అంతే ననుకొన్నాడు విజయ్ ఈ మధ్య అందరికీ పోలీస్ డిపార్ట్‌మెంటంటే, ప్రభుత్వమంటే చులకనయి పోయింది" అనుకొన్నాడు విజయ్

సుందరమ్మని, రాజేష్‌ని, సుమతిని ఆనంద్‌కు పరిచయం చేశాడు విజయ్

అంతలో .

అక్కడికి నర్మద వచ్చింది

"రా నర్మదా రా" సమయానికి వచ్చావు "ఆనంద్ ఈవిడే నర్మదా ఎం ఎ నా ఫియాన్సీ' పరిచయం చేశాడు విజయ్

"నర్మదా నేను అప్పుడప్పుడు చెబుతుంటానే వీడే వాడు' అంటూ పరిచయం చేశాడు విజయ్

'నమస్కారం అన్నయ్యా' అంది నర్మద నమస్కారం చేస్తూ-

నమస్కారమమ్మా అన్నాడు ఆనంద్ నర్మద వైపే చూస్తూ

అన్నయ్యా అన్న ఆ పిలుపు అతని జ్ఞాపకాల పొరలను కదల్చి వేసింది

గతమంతా అతని మెదడులో రివ్వున తిరిగింది. కళ్ళ వెంబడి నీళ్ళు కారసాగాయి

ఒరేయ్ ఆనంద్ ఇంతలోనే నీకేమైందిరా అంటూ తట్టాడు విజయ్ ఆనంద్‌ని

ఉలిక్కిపడ్డాడు ఆనంద్

ఏం లేదు ఏం లేదు . అంటూ తప్పించుకోబోయాడు ఆనంద్

"రేయ్, ఆత్మీయులతో కన్నీటిని పంచుకొంటే భారం తగ్గుతుందంటారు ఏం జరిగిందో చెప్పరా? అన్నాడు విజయ్

'విజయ్' నీకు తెలుసు నాకు తల్లి లేదని నేను ఎం. ఎ. పరీక్షలు రాసి ఇంటి కెళ్ళిన రెండు రోజులకు మా నాన్నగారు పొలంలో నుంచి వస్తుంటే పాము కరిచి చనిపోయారు నాకు ఒక్కగానొక్క చెల్లెలు ఉండేది మా నాన్న తన దగ్గర అప్పు చేశాడని, అదింకా తీర్చలేదనే నెపంతో మా ఆస్తినంతా కాజేశాడు మా చిన్నాన్న

అంతలో నేను ఎం ఎ పాస్ అయినట్లు రిజల్ట్స్ వచ్చాయి. పేపర్లో పడిన ఒక ప్రకటన చూసి నేను అప్లై చేశాను. వారి దగ్గర నుంచి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది

నా చెల్లెల్ని ఇంటి దగ్గరే విడచి నేను ఇంటర్వ్యూకని వెళ్ళాను సాయంత్రం ఇంటికి తిరిగొచ్చాను కాని అప్పటికే జరగవలసిన ఘోరం జరిగిపోయింది' అంటూ మొఖాన్ని అరచేతుల్లో కప్పుకున్నాడు ఆనంద్

'ప్లీజ్ ఆనంద్ రిలాక్స్ తరువాత ఏం జరిగిందో చెప్పు," ఓదార్చాడు విజయ్.

నేను తలుపు తెరచి ఇంట్లోకి అడుగు పెట్టేసరికి ఎదురుగా నా చెల్లెలు ఉరివేసుకొని వేలాడుతోంది అది చూసిన నేను స్థంభించిపోయాను నా చెల్లెలుకు ఉరి వేసుకోవలసిన అగత్యం ఏమిటో నా కర్థం కాలేదు ఉదయం నవ్వుతూ నన్ను సాగనంపిన నా చెల్లెలు సాయంత్రమయ్యేసరికి అస్తమించింది నా చెల్లెలు ఆత్మహత్యలో ఏదో జరిగి ఉంటుందని అనుమానం నాకు వచ్చింది ప్రక్కింటి వాళ్ళను వాకబు చేశాను

ఎంతో బ్రతిమిలాడిన తర్వాత మా పక్కింట్లో ఉండే ముసలామె అసలు విషయం చెప్పింది

మధ్యాహ్నం మా ఇంట్లో ఏదో ఘర్షణ వినిపించి అది ఏమిటో నని చూసేసరికి మా ఊరి మునసబు కొడుకు నా చెల్లెలిని బలాత్కరిస్తూ కనిపించాడంట

మునసబ్ అంటే మా ఊర్లో వారందరికి హడల్! అందుకని ఏమి నోరు మెదపలేక చూస్తూ ఊరకనే ఉండి పోయింది ఆమె


ఆ అఘాయిత్యం నుంచి తట్టుకోలేక నా చెల్లెలు ఉరిపోసుకుని చనిపోయింది


అంతే

ఆ మాటలు విన్న నాలో ఆవేశం పెల్లుబికి పోయింది నా చెల్లెలిని పొట్టన పెట్టుకొన్న వాడిని ప్రాణాలతో వదలకూడదు

ఇంట్లో ఓ మూల గొడ్డలి కనిపించింది అపర పరశురాముడిలా గొడ్డలి చేత పట్టుకొని మునసబ్ ఇంటి వైపుగా వెళ్ళాను

తప్పు చేసిందని కన్న తల్లినే నరకటానికి పొయ్యాడు ఆ పరశురాముడు తల్లిప్రేమ నందించిన చెల్లెలి చావుకు కారణ మయిన వాడిని నరకటానికి నేను బయలు దేరాను







"ఏ వ్యక్తి అయినా
తన కుటుంబానికి
సంపూర్ణ రక్షణ నివ్వగలిగేది
యుఎల్ఐపి
ద్వారా మాత్రమే"

శ్రీమతి పుష్పాపిళ్ళై-గృహిణి

—ఇతర వివరాలకు ఈ కూపను పోస్టుచేయండి.

Unit Trust of India, Post Bag 5063, Madras – 600 001.
Please send me the free ULIP brochure

Name: ____________________

Address: ____________________

19

యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాను మీకు రూ. 3,000 నుండి 40,000 దాకా పెట్టుబడి పెట్టే అవకాశాన్నీ, ప్రమాదాలనుంచీ భీమా, జీవిత భీమా రక్షణనూ, కాలపరిమితి ముగిసిన తరువాత 7.5% వరకూ బోనస్‌నూ, ఇంకా ఐటి అక్టు 80C ప్రకారము పూర్తి ఆదాయపు పన్ను మినహాయింపును కలుగజేస్తుంది.

10 సంవత్సరాల ప్లానుకు వయసు అర్హత 50 సంవత్సరాలకు పెంచబడింది.

రూ. 40,000 టార్గెట్ మొత్తమునకు ఏటా రూ. 4,000 కట్టటంద్వారా, 10 సంవత్సరాల తరువాత రూ. 69,000 నుండి రూ. 72,000 వరకు పొందగలరు.

యుఎల్ఐపి మీ కుటుంబానికి రక్షణ కల్పిస్తే, యుఎల్ఐపి వెనుకనున్న యుటిఐ మీ పెట్టుబడి మొత్తమునకు రక్షణ కల్పిస్తుంది.

అందుకే సరైన నిర్ణయంతీసుకోండి. ఈ రోజే మీకు దగ్గరలో ఉన్న ఏ కెనరా బ్యాంకు శాఖ వారినిగాని లేదా యూనిట్ ట్రస్టు ఏజెంటు లేదా ముఖ్య ప్రతినిధులను కలవండి.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

హెచ్.ఓ. బొంబాయి–400 020.
(ఒక పబ్లిక్ సెక్టార్ ఆర్థిక సంస్థ)

రీజనల్ ఆఫీసు: రెజినామాన్షన్, 46, 2వ లైను బీచి, మద్రాసు-600 001 ఫోను: 27433, 24146

విజయవాడ ఆఫీసు: 27-11-6బి మేర్‌స్ట్రీట్, గవర్నరుపేట విజయవాడ-520 002. ఫోను: 63964

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య ప్రతినిధులు:

శ్రీ కె.బి. తిలక్, గుంటూరు. ఫోను: 24964, 31839 ● శ్రీ వై. సోమసుందరరావు, తణుకు. ఫోను: 2440 ● శ్రీ సి. నారాయణస్వామి, విశాఖపట్టణం. ● శ్రీ ఎస్. వీరరాఘవులు, గుంటకల్లు. ఫోను: 579 ● శ్రీ వి.ఆర్. కృష్ణారెడ్డి, కడప. ఫోను: 2766 ● శ్రీ కె.వి. కోటవీరయ్య, తిరుపతి ఫోను: 3004 శ్రీ పి. వెంకటరమణ, కాకినాడ. ● శ్రీ ఎ. సత్యనారాయణ, నెల్లూరు.

యుఎల్ఐపి సకలమూ ఉన్న పథకం

Sista's – UTI.640.86 TE A R

ఆశయం

మునసబ్ గారిల్లు అల్లంత దూరాన ఉండగనే మునసబ్ ఇంటిముందు పెద్ద గుంపు కనిపించింది. ఆ గుంపులో నుంచి ఏడుపులు కూడా వినిపించాయి

అక్కడికెళ్ళి చూసేసరికి మునసబ్ కొడుకు చచ్చి పడున్నాడు. వాడి తల్లి, భార్య బిడ్డలు ఏడుస్తూ కనిపించారు.

మా ఊర్లో నేల బావులు ఎక్కువగా ఉండేవి కాలుజారి పొరపాటున అటువంటి బావిలో పడ్డాడు మునసబ్ కొడుకు ఈతరాక గిల గిలా కొట్టుకొని చనిపోయాడు. నా చెల్లెలును చిత్రహింసలపాలు చేసినందుకు భగవంతుడే వాడిని శిక్షించాడు.

అప్పటి నుంచి ఆ ఊర్లో ఉంటే నా చెల్లెలు జ్ఞాపకాలు వెంటాడుతుండే సరికి అక్కడ మిగిలిన ఆస్తి పాస్తులన్ని అమ్మేసి ఇలా వ్యాపారాల మీద తిరుగుతున్నాను" అన్నాడు ఆనంద్.

"అయామ్ సారీ అండి. మిమ్మల్ని అనవసరంగా బాధపెట్టాను" అన్నది నర్మద.

"ఇందులో నువ్వు చేసిందేముందమ్మా? నా చెల్లెలు చనిపోయిన తరువాత నన్ను అన్నయ్యా అని పిలిచింది నువ్వే. నువ్వు ఆ పిలుపు పిలిచేసరికి నాకు నా చనిపోయిన నా చెల్లెలు గుర్తుకొచ్చింది", అన్నాడు ఆనంద్.

అంతలో ....

అక్కడి వారందరికీ కాఫీ తీసుకొచ్చింది సుమతి.

కాఫీ తీసుకోరా అన్నాడు విజయ్.

తరువాత అందరూ కబుర్లలో పడ్డారు.

* * * * * * * * * *

కాలేజికి బయలు దేరాడు రాజేష్.

కాలేజికి వెళ్ళేసరికి కాలేజి గేటు మూసి ఉంది. ఎదురుగా రంగా, నాగరాజు ఇంకా చాలామంది కాలేజి విద్యార్థులు నిలబడి వున్నారు రంగా, నాగరాజు, ఇంకా అతని అనుచరుల చేతిలో ఏవేవో బాడ్జీలు కనిపిస్తున్నాయి.

రాజేష్ అక్కడికి ప్రవేశించి 'ఎవరు గేటు మూసి వేసింది"? అడిగాడు రాజేష్.

"నేనే" .. ముందు కొచ్చాడు రంగా.

'ఎందుకు!

"ఈ రోజు కాలేజి విద్యార్థులందరం స్ట్రైకు చేస్తున్నాం కాబట్టి "

స్ట్రైకా?"

అవును ప్రభుత్వము హోటలు రేట్లు పెంచింది అందుకు నిరసనగా స్ట్రైకు చేస్తున్నాము అందుకు అందరూ సహకరించాలి

'ప్రభుత్వము రేట్లు పెంచితే ఆ విషయం పట్టించు కోవటానికి ప్రతి పక్షాలున్నాయి ప్రజలున్నారు విద్యార్థులం మన కెందుకు ఆ గొడవలన్నీ గేటు తెరవండి నేను క్లాసుకు పోవాలి" అన్నాడు రాజేష్

ఈస్ట్రైకు రంగా చేస్తున్నాడంటే, దానికి కారణం-చిదానందం ప్రోద్భలమే చిదానందం బావమరది ప్రతిపక్షం పార్టీ ఎం. ఎల్. ఎ. అధికార పార్టీని ఏవిధంగానైనా అల్లరి పాలు చేయాలని, అందుకు స్ట్రైకు, గొడవలు రేకెత్తించి నగరాన్ని అల్లకల్లోల పరచాలని చిదానందం, అతని బావమరది ప్లాన్ వేశారు. అందుకు పావుగా రంగాను వాడుకొంటున్నారు విద్యార్థులను రెచ్చగొడితే వారు ఏపనైనా చేస్తారని చిదానందంకు బాగా తెలుసు.

అందుకే రంగా ఈ స్ట్రైకు తలబెట్టాడు.

కాని రాజేష్ ఈ స్ట్రైకును అంగీకరించలేదు.

"చూడు రంగా. మనకు కాలేజీ జరిగేదే అంతంత మాత్రం. ఎప్పుడూ సెలవలతో సరిపోతుంది. అనవసరంగా మనం స్ట్రైకులో పాల్గొని మన చదువు నాశనం చేసుకోవటం నాకిష్టం లేదు" అన్నాడు రాజేష్.

ఆనాడు ఎలక్షన్లలో ఓడిపోయి నప్పటినుంచి రాజేష్ అంటే విపరీతమైన కోపంగా ఉంది రంగాకు.

అదేగాక ఇప్పుడు తను చేస్తున్న స్ట్రైకుకు రాజేష్ అంగీకరించటం లేదు. ఫ్రెండ్స్ ముందు చాలా చిన్నతనం అనిపించింది రంగాకు. మాటలతో చెప్పి లాభం లేదనుకొన్నాడు రంగా.

"రాజేష్! మర్యాదగా చెబుతున్నాను. ఇక్కడి నుంచి తప్పుకో" హెచ్చరించాడు రంగా.

"రంగా. నా కంఠములో ప్రాణముండగా నేను తిరిగి వెళ్ళను" అన్నాడు రాజేష్ పట్టుదలగా.

"అయితే నీ ప్రాణాలే తీసి స్ట్రైకును విజయవంతం చేస్తాను" అన్నాడు రంగా రాజేష్‌కి దగ్గరగా వస్తూ.

"ఏం బెదిరిస్తున్నావా?"

"చెప్పటం నా కలవాటు లేదు చేసి చూపిస్తా" అంటూ చటుక్కున పాంటు జేబులో నుంచి చాకు తీసి రాజేష్ పొట్టలో పొడిచాడు

"అబ్బా" అంటూ అరచాడు రాజేష్ పెద్దగా.

"నాతో పెట్టుకున్నందుకు ఇదే నీకు తగిన శిక్ష" అంటూ మళ్ళీ మళ్ళీ పొడిచాడు రంగా.

"అమ్మా" అంటూ కుప్పకూలి పోయాడు రాజేష్

అక్కడి విదార్థులందరూ భయంతో గుడ్లప్పగించి చూస్తున్నారు

"రేయ్, ఎవరైనా దీనికి సాక్ష్యం చెప్పారో మీ ప్రాణాలు మీవికావు ఇక్కడ చూసిందంతా మర్చిపోండి. ఖబడ్దార్" అన్నాడు చాకు చూపిస్తూ.

దాంతో ఎక్కడి వారక్కడ చెల్లా చెదురైపోయారు

అదంతా చూస్తున్న కాలేజి ప్రిన్సిపాల్ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశాడు

క్షణాల్లో పోలీస్ జీప్ వచ్చి ఆగింది

జీప్‌లో నుంచి దిగాడు విజయ్

క్రింద నెత్తురు మడుగులో శవంలా పడున్న రాజేష్‌ను చూసి అలాగే ఉండి పోయాడు విజయ్.

ఫోటో గ్రాఫర్స్ ఫోటో లు తీశారు. శవాన్ని పోస్టు మార్టమ్‌కు పంపారు

విజయ్ ప్రిన్సి పాల్‌ను కలుసుకొన్నాడు


ప్రిన్సిపాల్ జరిగిందంతా చెప్పాడు.

"సర్, అవసరమైతే మిమ్మల్ని కోర్టుకు పిలుస్తాం. న్యాయస్థానంలో నిజం చెప్పండి."

"ఓకే".

"థాంక్యూ సర్" అంటూ రంగాను అరెస్టు చేయటానికి బయలు దేరాడు విజయ్.

(ఇంకావుంది)



"గురుదేవోభవ"

రాళ్ళబండి నరసింహారావు

రామాపురం మా వూరు- చిన్న పల్లెటూరు. వచ్చటి పంట పొలాలు. శోభాయమానమైన మామిడి తోటలు, తళ తళలాడే నీళ్ళ చెఱువు- రక రకాల దేవాలయాలు మా వూరి అందాన్ని యినుమడింప చేశాయి. చిన్నతనం నుంచీ నాకు చదువు మీద శ్రద్ధ తక్కువ. మా నాన్న రెడ్డిగారి పొలం కౌలుకు తీసుకుని పంటలు పండిస్తూ వుండేవాడు. పేదరికం, అజ్ఞానం, మా జీవితాల్లో దోబూచులాడుతూండేవి. అయినా వూరు నిండా ఆప్యాయతే! ఆదరణే! అతిథి మర్యాదలే-రాజకీయాలు యింకా వూరిని కలుషితం చేయలేదు.

పరంధా మయ్య మేస్టారు మా వూళ్ళో ఏకైక అధ్యాపకులు. మేస్టారికి మా నాన్న చిన్న చిన్న పనులు చేసి పెడుతూ వుండేవాడు ఆయనంటే పెద్దలకు గౌరవం చిన్న పిల్లలకు భయం.

చదువు లేకుండా, పశువులు మేపుకుంటూ,, పొలాల గట్ల మీద తిరుగుతూ, వూరి చెఱువులో యీదుతూ, చుట్టు పక్కల తోటలు పాడు చేస్తూ, లొల్లాయి పదాలు పాడుకుంటూ, తోటి పిల్లలను కొడుతూ, తిడుతూ, తిట్లు తన్నులు తింటూ, కాలం చాలా హాయిగా గడిపేసే వాణ్ని. ఆ రోజులు ఎంతో హాయిగా, మధురంగా వుండేవి.

నా అల్లరి పడలేక, ఒకే కొడుకు నవడం వల్ల గారాబం వల్ల నన్నేమి అనలేక, మా వూళ్ళో వాళ్ళ మాటలు పడలేక నాన్న యిబ్బంది పడేవాడు. నా చిన్న తనంలో నే అమ్మ పోయింది. మా నాయనమ్మ, ముసల్ది యింట్లో వుండేది ఆమెకు ఓపిక తక్కువ, కోపం ఎక్కువ. నేను చేసే అల్లరి భరించలేక కొట్టబోతే పారిపోయి ఆవిణ్ని వెక్కిరించే వాణ్ని. ఆవిడ నన్ను తిట్టేది పక పకా నవ్వేవాణ్ని ఆవిడికి యింకా కోపం వచ్చేది. ఇంట్లో పాత లాంతర్లు, యితర చిన్న చిన్న వస్తువుల్ని విరగ్గొట్టేవాణ్ని. రోడ్డు మీద పిల్లి మొగ్గల పందేలు వేసుకొనేవాళ్ళం. నేనూ సూరిగాడు, నారిగాడు.

నా బాధ పడలేక మా నాన్న నన్ను ఓ రోజు పరంధామయ్యగారింటికి తీసికెళ్ళాడు నన్ను ఆయనకి అప్పగించి చదువు చెప్పమన్నాడు. ఆయనంటే మా పిల్లలందరికి హడల్ ఇరవై, ముప్పై మంది పిల్లల్ని వీధి అరుగు మీద కూర్చోబెట్టుకుని చదువు చెప్పేవాడాయన- సరిగ్గా చదవకపోతే పిడి గుద్దులు గుద్దేవాడు, గోడ కుర్చీ వేయించేవాడు ఎండలో నిలబెట్టేవాడు, సరదాగా నవ్వుతూ ఏదో అనేవాడాయన. మేము నవ్వే వాళ్ళం, నవ్వినందుకు



గురుదేవో భవ

బెత్తం తీసుకుని వీపులు పగలగొట్టేవాడు- నవ్వక పోతే "వెధవల్లారా? నేను హాస్యమాడితే నవ్వర్రా? ఎంత పొగర్రా మీకు?" అని దంచేవాడు ప్రొద్దున్నే లేపేవారు- చిన్న చిన్న గోచీలు పెట్టుకుని మేము స్నానాలకు బయలుదేరే వాళ్ళం. ఆయనే బావిలోంచి నీళ్ళు తోడి మా మీద పోసేవాడు- చద్దన్నం, ప్రొద్దున్నే తినే వాళ్ళం మధ్యాహ్నం దాకా చదువు- మళ్ళీ భోజనం- గడ్డ పెరుగు, ఆవకాయ, ముద్ద పప్పు, కమ్మని నెయ్యి వేసి అన్నం పెట్టేవారు మేస్టారిగారి భార్య పార్వతమ్మగారు

అట్లతద్దె వస్తే మా ఆగడాలకు అంతు వుండేది కాదు- నాలుగ్గంటలకే లేచి "అట్ల తద్దోయ్! ఆరట్లోయ్! ముద్ద పప్పోయ్! మూడట్లోయ్!" అని పాటలు పాడుకుంటూ మా పల్లెటూళ్ళో అమ్మాయిలు తిరిగే వాళ్ళు రోడ్ల మీద పల్లేరు కాయలు జల్లేవాళ్ళం అట్లతద్ది నాడు చెఱువుకెళ్ళే అమ్మాయిల కాళ్ళకు ముళ్ళు గుచ్చుకొని, వాళ్ళు మమ్మల్ని తిట్టేవారు వాళ్ళ అవస్థ చూసి నవ్వే- వాళ్ళం వాళ్ళు మేస్టారికి రిపోర్ట్ యిచ్చేవారు. ఆయన మమ్మల్ని "చాకి రేవు" పెట్టేవారు పార్వతమ్మగారు దొడ్డ యిల్లాలు. "వాళ్ళు కుర్ర వెధవలు, కొట్టమాకండి! మీరు మాత్రం తక్కువా! చిన్నతనంలో యింతకన్న ఎక్కువ అల్లరి చేసే వారట- మా అత్తగారు (పోయి ఏ లోకంలో వుందీ గాని) నాతో అంటూ వుండేవారు" అనేదావిడ నవ్వుతూ- మేస్టారు గుర్రుగా చూసేవారు ఆవిణ్ణి- లోపలికి పొమ్మని కసురుకొనేవారు

భోగి పండుగకి తోటల్లో పడి యిక్కడ, అక్కడ చిల్లరగా దొంగిలించి పెద్ద పెద్ద కట్టెలు, చితుకులు, బొంగులు తెచ్చేవాళ్ళం భోగిమంట పెద్దది వేసేవాళ్ళం మేస్టారి యింటి ముందు వెలిగించిన ఆ భోగిమంట మా వూళ్ళోకల్లా పెద్దదిగా వుండేది. పిడకలతో చేసిన దండలు (గారెల్లా వుండేవి) తీసుకొచ్చి ఆ మంటల్లో వేసే వాళ్ళం, మేస్టారుగారి అమ్మాయిలు- సావిత్రి, దమయంతి- మేమంతా గోచీలు పెట్టుకుని ఆ మంట చుట్టూ ఎగిరే వాళ్ళం మాకు వళ్ళు కాలుతుందేమోనని పార్వతమ్మగారు మమ్మల్ని లోపలికి పిలిచేవాళ్ళు- ఆవిడ ఎన్నిసార్లు పిలిచినా వెళ్ళేవాళ్ళం కాదు- "మిఠాయి పెడుతుంది అమ్మ రండి" అని పిలిచేది సావిత్రి- లోపలికి వెడితే మమ్మల్ని పట్టుకొని మేస్టారు వుతికేశేవారు- మేస్టారిగారి మీద పీకలదాకా కోపం వుండేది నాకు అప్పుడు

ఓ రోజు మేస్టారికి క్షవరం చేయడానికి మంగలి వీరన్న వచ్చాడు- వాడికి ఓ పావలా యిచ్చి మేస్టారు గుండుకి నెత్తురొచ్చేటట్లు కత్తితో గీయమన్నాం వాడు 'సరే' అని పావలా తీసుకొని జేబులో వేసుకున్నాడు- మేస్టారి చిన్న గావంచా గుడ్డ కట్టుకొని, పీట వేసుకుని కూర్చొన్నారు ఆయన తలకి చన్నీళ్ళు పట్టించి క్షవరం మొదలు పెడుతూ వీరన్న ఆయనకి మా చిన్న కోరిక విన్నవించాడు, మిసాల చాటు నుంచి నవ్వుకుంటూ- మధ్యలో లేచి వచ్చి మమ్మల్ని పట్టుకొని వీపులు బద్దలు కొట్టాడాయన

రెండు, మూడుసార్లు పదో తరగతి తప్పి, ఎలాగో పరీక్ష పాస్ అయ్యాను మేస్టారు నన్ను తీసుకుని టౌనుకి తీసికెళ్ళి కాలేజీలో చేర్చారు- మేస్టారంటే నాకు చాలా కోపం ఆయన తంతూంటే వళ్ళు మండిపోయేది మా నాయన, నాయనమ్మ కూడా నన్ను ఎప్పుడూ తన్నలేదు. ఈయనేమో యిష్టం వచ్చినట్లు 'మద్దెల' వాయించేస్తున్నాడు- అనిపించేది "ఆయన చచ్చిపోతే పీడ విరగడౌతుంది' అని అనిపించేది ఆయన పోతే వేణుగోపాలస్వామి వారికి కొబ్బరికాయ కొడతామని మొక్కుకునేవాళ్ళం చిన్నతనంలో ఆయన కొట్టిన దెబ్బలు, తిట్టిన తిట్లు గుండెల్లో నిలిచిపోయాయి- ఆయన మీద కోపం, పగ- నిలువెత్తున విజృంభించేవి- "నా మేలు కోసమే ఆయన తిడుతున్నాడు, కొడుతున్నాడు" అనే జ్ఞానం వుండేది కాదు "నిందు మనంబు నవ్య నవనీత సమానము పల్కు దారుణా ఖండల శస్త్రతుల్యము విప్రులందు" అనే సంగతి తెలిసేది కాదు

'గణపతి'లా, "చదువు, సంధ్యా రాకపోయినా ఫరవాలేదు- భయం, భక్తి వస్తాయి నా దగ్గర" అనే- వాడాయన- వూళ్ళోని పెద్ద వాళ్ళతో- "అవును- అయ్యగోరూ!" అనే వాగిరెద్దుల్లా తలలాడించే వారు భక్తి ప్రవత్తులతో నాకు విపరీతమైన కోపం వచ్చేది వాళ్ళ మీద, ఆయన మీద.

కాల చక్రం ఎవరి కోసం ఆగదు- నేను బి ఎ. పూర్తి చేసుకున్నా ఎకౌంటెంట్ జనరల్ ఆఫీసు, హైదరాబాద్‌లో వుద్యోగం దొరికింది మా నాన్న పోయాడు- ఎప్పుడో ఒకసారి మా వూరు వెళ్ళేవాణ్ణి వూరంతా మారిపోయింది "ఆధునిక నాగరికత పల్లెటూళ్ళ అందాల్ని కూడా దోచేస్తున్నది" అనిపించింది, వూరు చూస్తే పెద్ద పెద్ద మేడలు, కాఫీ హొటళ్ళు, సినిమా హాల్స్ పల్లెటూళ్ళను కూడా ఆక్రమించుకొంటున్నాయి వూరి చెఱువులో నీళ్ళు లేవు- మామిడి తోట లేదు అందులో ఎవరో యిళ్ళ స్థలాలు కేటాయించారు అక్కడో హవుసింగ్ కోలనీ వస్తుందిట మేస్టారింటికి వెళ్ళాను, వెళ్ళాలని లేకపోయినా పాడైపోయిన పెంకుటిల్లు మేము కూర్చుని చదువుకొనే వరండా బోసిపోయి, బీటలు వారి వుంది కాసేపు ఆగి "మేస్టారూ!" అని పిలిచాను లోపలి నుంచి ఎవరివో గొంతుకలు నెమ్మదిగా వినిపిస్తున్నాయి మేస్టారు బయటికి వచ్చారు. బాగా మారిపోయారు అకాల వృద్ధాప్యం కనిపిస్తూంది ముఖంలో. అయినా నన్ను గుర్తు పట్టి, కౌగలించుకొని లోపలికి తీసికెళ్ళారు. పార్వతమ్మగారు మంచాన పడ్డారు- ఆవిడకు పక్షవాతం- ఆడపిల్లలు కనిపించలేదు- వాళ్ళను గురించి ఆయన్ని అడిగాను ఆయన వదనం వాడిపోయింది "లేరు" అన్నారు ముక్తసరిగా నాకు అర్థం కాలేదు- మళ్ళీ అడిగితే బావుండదని వూరుకున్నాను నిశ్శబ్దం, వుక్కపోత భరించలేనట్లున్నాయి బూజు పట్టి బీటలు వారిన గోడలు, విరిగిన మంచాలు, వస్తువులు, యిల్లు కళా హీనంగా వున్నది. వస్తానని చెప్పి తిరిగి వచ్చేశాను. "మమ్మల్ని చిన్నతనంలో హింసించినందుకు భగవంతుడు మీకు మంచి శిక్ష వేశాడు మేస్టారూ!" అనుకొన్నాను వూళ్ళో కనుక్కొంటే తెలిసింది 'తండ్రి పెళ్ళి చేయలేదని తెలిసి సావిత్రి పక్క యింటి దర్జీ కుర్రాడితో లేచిపోయిందిట- మరో ఆరు నెలలకి దమయంతికి మశూచి జ్వరం వచ్చి చచ్చిపోయిందిట ఆయనకి మగ పిల్లలు లేరు. "మా బాగా అయింది" అనుకున్నాను ఏ మాత్రం జాలి, కరుణ, ఆప్యాయత నాకు కలగలేదు ఆయనఎడల రాక్షసత్వం, క్రౌర్యం, ప్రతీకారం ఏదో విధంగా తీరిన మానసిక తృప్తి మనస్సులో చోటు చేసుకొన్నాయి. ఆ వూళ్ళో వుండాలనిపించలేదు- ఎవరున్నారు నాకు మాత్రం ఈ వూళ్ళో నాన్న, నాయనమ్మా పోయారు. వున్న చిన్న యిల్లు అక్కడి వాళ్ళకే అమ్మేసి డబ్బు తీసుకొని హైదరాబాద్ బయలుదేరాను.



వచ్చేటప్పుడు మేస్టారిగార్ని చూడాలనిపించలేదు-

మరో అయిదేళ్ళు గడిచిపోయాయి చక చకా నాకు పెళ్ళయింది సుగుణతో- ప్రేమ వివాహం కాకపోయినా మాది అన్యోన్య దాంపత్యం మరో ఏడాదికి 'నాని'గాడు పుట్టాడు. పొదుపుగా సంసారం చేసుకుంటుంది సుగుణ- పరిమిత కుటుంబం. ఇంటికి కావలసిన వస్తువులన్నీ కొన్నాను మెహదీపట్నంలో 'సైట్' తీసుకున్నాను. చిన్న ఇల్లు కట్టాలనే కోరిక- బేంక్‌లో సుమారుగా పాతిక వేలు వేశాను-

మధ్య మధ్య మేస్టారు నా ఆఫీసుకొచ్చేవారు పూర్వం కోపం లేకపోయినా ఆయన్ని ప్రేమగా పలకరించలేకపోయే వాణ్ణి- పెద్ద వాణ్ణయినా చిన్నప్పటి భయం పోలేదు అప్పుడప్పుడు నవ్వు కూడా వచ్చేది నాకు ఆయనంటే ఎందుకు భయపడాలని- కాని కారణం తెలిసేది కాదు ఆయనకి ఆర్థిక సహాయం చేయాలని మనస్సులో వుండేది కాదు- అయినా పైకి "ఏమైనా డబ్బు కావాలా! మేస్టారూ!" అని అడిగేవాణ్ణి ఆయన చిరు నవ్వు నవ్వి, నా భుజం తట్టి "కావాలంటే నిన్ను కాక మరెవర్ని అడుగుతానురా, ప్రస్తుతం అవసరం లేదు" అనేవారు

తర్వాత ఏడాదికి మేస్టారు దగ్గర నుంచి టెలిగ్రాం వచ్చింది అర్జంటుగా ఎంతో కొంత డబ్బు పంపమని చాలా అవసరంలో వున్నానని పంపాలా? వద్దా? అని ఆలోచించి పంపకుండానే వూరుకొన్నాను ఆయనకి సమాధానం కూడా రాయలేదు- సుగుణతో కూడా చెప్పలేదు

ఓ రోజు సాయంత్రం ఆఫీసు నుంచి వస్తున్నాను స్కూటరు మీద. ఏ జి ఆఫీసుటర్నింగ్ దగ్గర ఓ లారీ నన్ను గుద్దేసింది -తర్వాత ఏం జరిగిందో నాకు తెలియలేదు

నాకు మూడ్రోజుల తర్వాత ఉస్మానియా ఆస్పత్రి 'ఇంటెన్సివ్ కేర్ యూనిట్'లో మెలుకువ వచ్చిందిట- ఒళ్ళంతా చెప్పలేని బాధ- నీరసంగా కళ్ళు తెరవబోయాను కళ్ళు తెరుచుకోలేదు భయంతో తడుముకున్నాను కళ్ళకు బ్యాండేజ్ హాస్పటల్‌లో సిస్టర్స్ ఎవరో నెమ్మదిగా మాట్లాడుకుంటున్న మాటలు చెవినబడ్డాయి

"ఇతను ఎవరో చాలా అదృష్టవంతుడు అంత సీరియస్ ఏక్సిడెంట్‌లో ప్రాణం పోలేదు కళ్ళు మాత్రం దెబ్బ తిన్నాయి" నా గుండె లయ తప్పింది "ఏమిటీ! నాకు కళ్ళు పోయాయా? ఈ ప్రపంచం నాకింక కనిపించదా? హే భగవాన్! ఏమిటీ శిక్ష నాకు" మనస్సులో ఆవేదన- క్షోభ- ఈ జీవితం యింక ఎలా గడుస్తుంది? ఉద్యోగం పోతుందా? సంసారం ఎలా చేసుకోవాలి? జీవితం ఎలా గడపాలి?" అన్నీ ప్రశ్నలే మనసు మూగవోయింది సుగుణ నా దగ్గరే కూర్చుని, ఓదార్పుగా నా చేతులు పట్టుకుంది ఆమె ముఖం దుఃఖ భారంలో ఎలా వుందో వూహించు కుంటేనే నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోయాను

సుగుణ నాకు ధైర్యం చెప్పింది "ఫరవాలేదండీ! భగవంతుడు దయామయుడు మీ ప్రాణాలు కాపాడాడు అదే నాకు పదివేలండీ రెండు, మూడు నెలల్లో మీకు కళ్ళకు ఆపరేషన్ చేస్తారుట బాధ పడకండీ... మీరు బాధ పడితే నేను తట్టుకోలేను" అంది డగ్గుత్తికతో-

రోజులు భారంగా గడుస్తున్నాయి ఆపరేషన్ రోజు దగ్గర పడింది. ఆపరేషన్ తర్వాత కళ్ళు వస్తాయో లేదో తెలియని పరిస్థితి


ఆపరేషన్ రూమ్‌లోకి తీసుకెళ్ళారు నన్ను. డాక్టర్లు ధైర్యం చెప్పారు కాని ఏం జరుగుతుందో అని ఆందోళన. ఆపరేషన్ అయిపోయింది రెండు రోజుల్లో కుట్లు తీసేస్తామన్నారు డాక్టర్లు నిముషం ఒక్క యుగంతో గడుస్తోంది. అన్న సమయానికి కట్లు తీశారు .

నెమ్మదిగా

జాగ్రత్తగా

కళ్ళు జాగ్రత్తగా తెరవమన్నారు డాక్టర్లు-

ప్రయత్నం- భయం- ఆందోళన-



కళ్ళు తెరిచాను ముందు మసక మసకగా, తర్వాత నెమ్మదిగా సరిగ్గా కళ్ళు కనిపిస్తున్నాయి డాక్టర్లు, సుగుణా, హాసిటల్ సిబ్బంది పరిసరాలు అన్నీ కనిపిస్తున్నాయి "ఓ గాడ్! థేంక్ యు వెరీమచ్ యు గేవి మి ఏ న్యూ లీజ్ ఆఫ్ లైఫ్"- సంతోషం పట్టలేనంత

సుగుణ కూడా చాలా హేపీగా వుంది

డాక్టర్‌గారు వచ్చి నా చేతిలో ఒక కవర్ పెట్టారు ఇది మీ పేర వచ్చింది "ఎవరో పుణ్యాత్ములు మీకు కళ్ళు డొనేట్ చేశారు లేకపోతే మీకు కళ్ళు వచ్చి వుండేవి కావు ఎనీ హవ్ యూ ఆర్ లక్కీ" అన్నాడాయన.

ఉత్తరం తెరిచాను వణికే చేతులతో

ప్రియమైన అబ్బాయికి.

"బాబూ! ఈ వుత్తరం నువ్వు అందుకునే సరికి నేను ఎక్కడ వుంటానో తెలీదు కాని సుదూరంలో, మాత్రం వుంటాను నీకు ఏక్సిడెంట్ అయిన సంగతి నాకు తెలిసింది నేను చాలా పెద్దవాణ్ణయ్యాను మీ అమ్మ (నా భార్య) మరణించింది పక్షవాతంతో అప్పుడే నీకు డబ్బు పంపమని వ్రాశాను ఏదో కష్టాల వల్ల ఆర్థిక యిబ్బందుల వల్ల పంపి వుండవు- అయినా అది బ్రతికే యోగం లేదు బ్రతికినా అది మరణ సదృశమే! నేనూ వృద్ధుణ్ణయ్యాను ఇంక ఎంతో కాలం బ్రతకనని తెలుసు నా కళ్ళు మాత్రం బాగా వున్నాయి అవి నీకు తోడ్పడాలని నా అభిలాష. చివరి కోరిక అందుకే అది నీకు చేరేటట్లు ముందుగా ఏర్పాట్లు చేశాను జీవితంలో చరమాంకాన వున్నా నా కన్నా, అవి నీకు ఎక్కువ ఉపయోగం అవి నీకు త్వరగా అందాలని, నేను మీ అమ్మను తొందరగా చేరుకోవాలనే ఆకాంక్షతో ఈ నాపనికిరాని జీవితానికి ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నాను నువ్వు బాధపడక సుగుణ, నువ్వు హాయిగా కలకాలం పిల్లా పాపలతో సుఖంగా వర్ధిల్లాలి చిన్నతనంలో అధ్యాపకుడిగా, నీ మేలు కోరి నిన్ను శిక్షించాను కోపంతో కాదు, ఆప్యాయతతో నీ అభివృద్ధి కోరి అయినా నీ మనస్సులో నా మీద కోపం వుందని తెలుసుకోలేననుకున్నావా? వీలయితే నన్ను క్షమించు ఎప్పుడైనా ఈ బీద మేస్టార్ని తలుచుకో- అదే నా ఆత్మకు శాంతి కలిగిస్తుంది మీ అందరికీ నా ఆశీస్సులు "

నీ

పరంధామయ్య

ఉత్తరం చదువుతున్నా, కళ్ళలోంచి ధారా పాతంగా కన్నీళ్ళు- అక్షరాలు అలుక్కుపోతున్నాయి. గుండె భావోద్రేకంతో ఎగసిగసి పడుతూంది ఆ పవిత్రమైన కళ్ళను, నా పాపిష్ఠి చేతులతో ముట్టుకుని పెదవుల పైన గుండెల పైన ఆనించు కున్నాను పదే పదే

"నా కనులు నీవిగా చేసికొని చదు" అని ఘంటసాల పాట శ్రావ్యంగా రేడియోలో వినిపిస్తున్నది

"గురుదేవో భవ!" అని హృదయం నినదిస్తున్నది. □

క్లిప్పులు! క్లిప్పులు! క్లిప్పులొచ్చినయ్!!



ప్రణీత పదో క్లాసు చదువుతోంది. స్వతహాగా తెలివైనదే- దానికి తోడు చెప్పలేని కృషి వుండడం మూలాన క్లాసులో టీచర్ అడిగే ప్రశ్నలకు మరో ఆలోచన లేకుండా, ఆలస్యం కాకుండా తక్కున సమాధానాలు చెబుతుండేది అలాంటిది ఓ శుభోదయాన- ఫస్ట్ పిరియడ్‌లో క్లాసు టీచర్ అడిగిన ప్రశ్నలకు ఏ ఒక్క దానికి సమాధానం చెప్పకుండా మూగ నోము పట్టింది ఈ అమ్మాయి ప్రవర్తనకు ఆ టీచర్ మొదటి సారిగా ఆశ్చర్యానికి గురి అయింది- ఆ తర్వాత కించిత్ బాధ పడింది కూడ! ఆ తర్వాత ఆమె స్కూల్ కాంటిన్‌లో కూడ ఆఖరు టేబుల్ సెలక్ట్ చేసుకొని కూర్చోవడం మొదలు పెట్టింది

తన ప్రాణ మిత్రురాలు ప్రసూన, ప్రణీత ప్రవర్తనలో ఏదో నిగూఢ రహస్యం దాగి వుందని వూహించి, ఆమెను బుజ్జగించి, మంచి మాటలతో మచ్చిక చేసుకొని, కారణం అడిగినప్పుడు – ప్రణీత నోటికి అడ్డం పెట్టుకొన్న ఆ చేయి కాస్త క్రిందికి దించితేనే గాని అర్ధమయింది కాదు ఆమె క్లిప్పులు ధరిస్తోందని ప్రణీత ధరిస్తున్న క్లిప్పులు బ్రేసెస్' అని, అప్లియాన్సెస్' అని కూడా అంటారు

అయితే, ఆమె క్లిప్పులను ధరించడం మంచి దయిందని, తన ఫ్యామిలి దంత వైద్యుని సలహా మేరకు క్లిప్పులను వాడడం వల్ల భవిష్యత్తులో చక్కని పలు వరుసతో నమ్మకమయిన నవ్వుతో సహజ దంత సౌందర్యాన్ని పొంద గలుగు తోందని సంతోషించడం మాని, సిగ్గు పడుతోంది- ప్రణీత ప్రణీత లాంటి ఎంతో మంది అమ్మాయిలు క్లిప్పులు వేయించుకో లేని ఆర్ధిక పరిస్థితులతో సతమత మవుతుంటే క్లిప్పులు వాడడానికి ప్రణీత సంతోష పడాలి గాని, సిగ్గుపడ కూడదు మరి!

ఎత్తు పళ్ళను, ఎగుడు దిగుడు పళ్ళను సరిచేసి, దవుడ ఎముకలు సైతం మార్పులు తెచ్చి, సహజ దంత సౌందర్యాన్ని పున రుద్ధరించే విధానాలను తెలియ చెప్పే శాస్త్రాన్ని "ఆర్థో డాంటిక్స్" అంటారు ఈ చికిత్సను చేసే దంత వైద్యుని ఆర్థో డాంటిస్ట్" అంటారు.

అనుభవజ్ఞులైన ఆర్థో డాంటిస్టుల అంచనాల ప్రకారం, మన జనాభాలో నూటికి నలభయి మంది ప్రజలకి ఆర్థో డాంటిక్ చికిత్స అవసరం అని తేలింది అయితే, క్లిప్పులు ఎవరికి అవసరం? అన్న విషయాన్ని తెలుసుకోవడం ఎలా? వాడుక భాషలో యీ చికిత్స కొరకు వుపయోగించే క్లిప్పులకు "బ్రెసెస్' అని, శాస్త్రీయ భాషలో అప్లియాన్సులు" అని అంటారు

దంత వైద్య పరి భాషలో ఎగుడు దిగుడు పళ్ళను, వంకర టింకర పళ్ళను, ఎత్తు పళ్ళను కలిగి వుండడాన్ని మాల్ అక్లూజన్' అని అంటారు దీన్ని సంక్షిప్తంగా చెప్పాలంటే, నోరు దవుడలతో సహా మూసుకొన్నప్పుడు, పై దవుడ దంతాలు క్రింది దవుడ దంతాలు కలుసుకొన వలసిన రీతిలో కలుసు కొనక పోవడాన్ని "మాల్ అక్లూజన్" అంటారు.


డా. చార్లెస్ బర్స్టన్, ప్రకారం శస్త్ర చికిత్స ప్రమేయం లేకుండా, దంతాలను స్థాన చలనం గావించి, దవుడ ఎముకను సరిచేసి, ముఖం లోని అవకతవకలను దంతాల అస్తవ్యస్త నిర్మాణాన్ని తొలగించి దంతాల అసక్రమ విధుల నుండి, సక్రమ విధులకు మార్చే పద్ధతులను తెలియ జెప్పే శాస్త్రాన్ని "ఆర్థో డాంటిక్స్" అంటారు.

ఆర్థో డాంటిక్ చికిత్సా పద్ధతుల వల్ల కష్టపడ వలసిన పనిగాని, నొప్పిగాని వుండనే వుండదు మరయితే, క్లిప్పులు అవసరం అయినది, లేనిది తెలుసు కోవటం ఎట్లా? ఇది చాల సులభం!

ఓ అయిదు నిముషాల సేపు అద్దం ముందు కూర్చుంటే చాలు- పలు వరుస సక్రమంగా వున్నదా? లేదా? దంతాలు మామూలుగా కాక, గుంపులు గుంపులుగా వున్నాయా? నిటారుగా వున్నాయా? ఎత్తుగా వున్నాయా? నోరు మూసు కొన్నప్పుడు దంతాలు సక్రమంగా కలుసు కొంటున్నాయా? లేదా? పంటికి – పంటికి మధ్య ఖాళీ అధికంగా వుందా? నోరు తెరచి ఎవరికి వారు ప్రశ్నించు కొంటే చాలు, సమాధానం మనకే తెలుస్తుంది పై పరిస్థితులలో యేది అనుమానంగా వున్నా తక్షణం దంత వైద్యుని సంప్ర-దించాల్సి వుంటుంది అయితే, పై పరిస్థితులను అశ్రద్ధ చేస్తే, యేమయినా అనర్ధాలు కలుగు తాయా? అంటే, తప్పక అనర్ధాలు జరుగుతాయని తెలుసుకోవాలి ఎందుచేత నంటే ఆర్థో డాంటిక్ వైద్యం, పిల్లల ఎదుగుదల సమయంలో చేయించు కున్నప్పుడు మాత్రమే త్వరిత మయిన చక్కని ఫలితాల నిస్తుంది

ఆర్థో డాంటిక్ చికిత్సకు సంబంధించి రెండు ముఖ్యమైన చికిత్సా పద్ధతులున్నాయి మొదటి పద్ధతిలో వుపయోగించే క్లిప్పులను రిమువబుల్ అప్లియాన్స్" అని రెండవ పద్ధతి ప్రకారం వుపయో గించే క్లిప్పులను "ఫిక్స్‌డ్ అప్లియాన్సెస్" అని అంటారు. అంటే మొదటి పద్ధతయిన క్లిప్పులను ఎప్పటి కప్పుడు తీసుకొని మళ్ళి పెట్టు కొనే సౌకర్యం వుంటుంది. అయితే, రెండవ పద్ధతిలో యీ సౌకర్యం వుండదు. ఏ పద్ధతి ప్రకారం చికిత్స చేయాలనే విషయం దంత వైద్యులు మాత్రం నిర్ణయిస్తారు. అయితే, అవసరాన్ని బట్టి చికిత్సకు ముందు చికిత్స రీత్యా కొన్ని పళ్ళను తీయవలసి రావచ్చును. దౌ తలలో పళ్ళ పరిస్థితిని బట్టి పళ్ళు తీయవలసింది – లేనిది తెలుసుకోవచ్చు.

చికిత్స పూర్తి కావడానికి ఎంత సమయం పట్ట వచ్చునన్న అనుమానం చికిత్సను గురించి ఆలో చించే ప్రతి ఒక్కరికి రాక తప్పదు. అయితే, అందరికీ ఒక రకమయిన చికిత్సా సమయం వుండదు. కొన్ని చిన్న చిన్న చికిత్సలు కొన్ని నెలల లోనే పూర్తయితే, క్లిష్టమయిన చికిత్సలు ఒకటిన్నర సంవత్సరాల నుండి రెండు సంవత్సరాల కాలం కూడ పట్టవచ్చు. అయితే, చికిత్సను పొంద గోరే వారు కొన్ని



ఊబకాయం రాకుండా ఉండాలంటే...?

చీకూ చింతా లేకుండటం, తిండి పుష్టి, మితిమీరిన నిద్రా, నిత్య నూతనోత్సాహం - ఇవి యుంటే వొళ్ళు తెగ బలిసిపోయే ప్రమాదముంది.

వొళ్ళు బలిసిపోకుండా యుండాలి అంటే-



1. ఆహారంలో బియ్యం, గోధుమలను తగ్గించి రాగులు, జొన్నలు, వెదురు బియ్యం వీనిని వాడాలి.

2. పప్పు దినుసులలో కందిపప్పు, పెరలపప్పుకు బదులుగా శనగపప్పు, ఉలవలు వాడాలి. ఉలవలను ఉడికించి, నీళ్ళు వంచి వేసి తిరగమోతబెట్టి గుగ్గిళ్ళుగాకూడా చేసితినవచ్చును. వేయించి పచ్చడిగా కూడా వాడొచ్చు.

3. కూరగాయలలో చేదు వగరు రసాలుగల కాకరకాయలాంటి కూరగాయలను వాడాలి.

4. నూనెల్లో ఆవనూనె, ఆముదం, వంటకు వాడుకోవాలి.

5. పూర్తిగా వెన్నను తీసివేసిన పలచటి మజ్జిగను ఎక్కువగా వాడాలి.

6. భోజనానికి కూర్చొనే ముందు ఒక గ్లాసు మంచినీళ్ళు త్రాగి భోజనానికి కూర్చోవాలి.

7. పాలు, పెరుగు, మాంసం, చేపలు, గ్రుడ్లు, మొదలగు క్రొవ్వు పదార్థాల నెక్కువగా వాడకూడదు.

8. భోంచేసిన వెంటనే మంచినీళ్లను త్రాగకూడదు.

9. పగలు నిద్రపోకూడదు, రాత్రి కూడా ఎక్కువసేపు నిద్రపోరాదు.

10. వారానికొక రోజున ఉపవాసముండవచ్చు.


11. కొంచెం దూరం నడవడం, తేలికైన వ్యాయామం చేయాలి. వొళ్ళు పట్టించుకోవచ్చు.

12. ఏదో ఒక ధర్మచింతను కల్పించుకోవచ్చును.

13. దాంపత్య సుఖానుభవం గూడా శరీరాన్ని బలిసిపోనివ్వదు.

14. ఔషధంగా - తిప్పతీగె, తుంగ ముస్తబ సమంగా గ్రహించి చూర్ణం చేసి 1 - 2 గ్రా. తేనెతో రెండు పూటలూ సేవించవచ్చును. లేక తేనె లేకుండా పొడిని మాత్రమే కాప్స్యూల్‌లో వేసి మింగవచ్చు. అర ఔన్సును తేనెను కొంచెం నీళ్లలో గలిపి రెండు పూటలా త్రాగవచ్చును.

15. అప్పుడప్పుడూ విరేచనాని కి పుచ్చుకోవడం కూడా అవసరమే.



ఊబశరీరం ఏర్పడినవారు కూడా ఊబశరీరం తగ్గడానికి వీనిని కొంత తీవ్రంగా పాటిస్తే ఊబశరీరంతగ్గే అవకాశం గలదు.

– ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ


ముఖ్యమయిన జాగ్రత్తలను పాటించాల్సి వుంటుంది.

1. నోటి పరిశుభ్రతకు సంబంధించి చాల జాగ్రత్తగా వుండాలి. క్లిప్పుల వెనుక ఆహార పదార్థాలు చిక్కుకొని పోవచ్చును. ఇవి పంటికి రంధ్రాలను యేర్పరచి పిప్పి పన్ను వ్యాధి రావడానికి కారణం అవుతుంది. అందుచేత మెత్తని కుచ్చు గల బ్రష్‌తో రోజుకు రెండు సార్లయినా బ్రష్ చేసుకోవాలి.

2. ఆహారం తీసుకొనేటప్పుడు నమిలి మింగేటప్పుడు చాల చాల జాగరూకతతో వ్యవహరించాలి. గట్టి పదార్థాలను నమలడానికి ప్రయత్నించడం వల్ల క్లిప్పులు వూడి పోవడం గాని, వదులు కావడం గాని జరుగుతుంది.

3. ఆహారం తీసుకొన్న తరువాత ఒకటికి రెండు సార్లు మంచి నీటితో నోరు పుక్కిలించాలి.

4. చికిత్సా నంతరం కనీసం ఒక్క సంవత్సరం పాటు "రిటైనర్ క్లిప్పులు" వాడాల్సి వుంటుంది. దీనిని రాత్రి పూట మాత్రం వాడితే చాలు. మార్పు చెందిన పలువరుస లోని పళ్ళు స్థిరత్వాన్ని యేర్పరచు కొంటాయి.



ఆర్థో డాంటిక్ చికిత్సను చెయించు కొన గోరె వారు, మంచి అనుభవజ్ఞు లైన దంత వైద్యులను ఎన్నుకోవలసి వుంటుంది. అలాగే ఆర్థో డాంటిక్ చికిత్సను చేయించు కోకముందు , ఒకటికి రెండు సార్లు, చికిత్స అవసరమా? లేదా? అన్నది నిర్ణయించు కోవాలి. ఎందు చేత నంటే అవసరం లేకున్నా క్లిప్పులను ధరించే ఆడపిల్లలు చాల మంది మనకు కన్పిస్తుంటారు. చికిత్స చాల సున్నిత మయినది. వ్యయ ప్రయాసలతో కూడు కొన్నది కనుక వైద్యుల ఆదేశాల మేరకు సలహాలకు సంబంధించి క్రమ శిక్షణతో ప్రవర్తించి నట్లయితే, చికిత్స సులభ తరమయి చక్కని సత్ఫలితాల నిస్తుంది.

క్లిప్పులను ఉచితంగా వెయించు కొనగోరె వారు యీ క్రింది అడ్రసును సంప్రదించ వచ్చు.

గౌ. ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్
ఆర్థో డాంటిక్స్ విభాగము
ప్రభుత్వ దంత వైద్య కళాశాల
అఫ్జల్‌గంజ్
హైదరాబాద్ – 500012.(ఆం. ప్ర)

–డా. కె. ఎల్. వి. ప్రసాద్

క్షణం...క్షణం...భయం...భయం

డి.వి. రత్నమాణిక్యం

అర్ధరాత్రి 12 గం. – దూరాన వీధి కుక్కలు భయం గొలిపేలా మొరుగుతున్నాయి. "టిక్... టిక్ టిక్..." అలారం పీస్‌లోని సెకండ్‌ముల్లు నెమ్మదిగా కదులుతుంది. దాని శబ్దం సీలింగ్ ఫ్యాన్ చప్పుడులో కలిసిపోతుంది. జీరో క్యాండిల్ బల్బు తాలుకూ నీలం కాంతి – గది అంతా పరుచుకుంది. నీరజ గాఢ నిద్రలో ఉంది. నిద్రలో కూడా అలసటవల్ల వచ్చిన బలహీనత ఆమె అందమైన మోములో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఆ రోజే క్రొత్తగా అద్దెకు దిగారు. లంకంత ఇల్లు. పగలంతా ఇంట్లోసామాను సర్దుకోవడంతో సరిపోయింది. ఇంకా సర్దవలసిన సామాగ్రి తాలుకూ ప్యాక్‌లు అలానే పడి ఉన్నాయి. పగలంతా ఎంతో పనితో అలసిన ఆమె శరీరం "క్రొత్త ప్రదేశం" అయినా గాఢ నిద్రలోకి జారుకుంది, ఊరికి దూరంగా ఒంటరిగా విసిరివేయబడ్డట్లు ఉన్న బంగళా! హఠాత్తుగా గదిలో బల్బు ఆరిపోయింది. గది అంతా చీకటి ఆవరించింది. మరి రెండు నిమిషాలకు ఫ్యాన్ కూడా నెమ్మదిగా ఆగిపోయింది. ఫ్యాన్ ఆగడంతో గాలిఆడక నీరజకు మెలుకువ వచ్చింది. ఆమె కళ్ళు విప్పింది. చిక్కటి చీకటిలో ఆమె కళ్ళకు ఏమీ కనిపించలేదు. భీకరమైన కుక్కల మెరుగు ఉందీ – ఉందీ వినిపించసాగింది. అలారం పీస్‌లోని సెకండ్ ముల్లు చప్పుడు లయబద్ధంగా వినిపిస్తుంది. అప్పుడు గుర్తు వచ్చాడు భర్త! క్రొత్తగా చేరినరోజే అర్జంటు వ్యవహారం అంటూ ఒంటరిగా వదిలి వెళ్ళిన భర్తపై విపరీతమైన కోపం వచ్చింది. అలసట కలిగించిన గాఢ నిద్ర ఇంతవరకు ఒంటరితనాన్ని మరిపించింది. ఇప్పుడిప్పుడే "క్రొత్త ప్రదేశంలో ఉన్నానన్న" అనుభూతి ఆమెలో చోటు చేసుకోసాగింది. గాలి ఆడక ఒళ్లంతా చమట పట్టసాగింది. కరెంటు వస్తే ఎంత బాగుండు?మనసులో అనుకుంది. కోరిక తీరుస్తున్నట్లుగా బల్బు వెలిగింది. ఫ్యాన్ నెమ్మదిగా స్పీడ్ అందుకోసాగింది. "హమ్మయ్య... గుండెల మీద చెయ్యివేసుకుంది నీరజ. వెంటనే కరెంట్టు వచ్చినందుకు ఎంతో సంతోషం వేసింది ఆమెకు! కాని అది ఎంతోసేపు నిలువలేదు.


"గుర్ర్... గుర్ర్... గుర్ర్... ర్ర్... ర్ర్..." లోపల గదులనుండి మంద్రస్థాయిలో వినిపించసాగింది. ఆగి... ఆగి... వస్తుంది చప్పుడు... భయం తిరిగి ఆవహించసాగింది ఆమెను. తక్కువ అద్దెకు ఇంత విశాలమైన ఇల్లు... ఊరికి కాస్త దూరమైనా... ... దొరికినందుకు ఎంతో సంతోషించింది. ఇప్పుడు "తక్కువ అద్దె"లోని పరమార్థం అర్థంకాసాగింది నీరజకు. రానూ రానూ లోపల గదులలో అరుపులు ఎక్కువ కాసాగాయి. ఇంట్లో దయ్యం తిరగడం లేదుగా? ఆ ఆలోచనే ఆమెను భీతావహం చేసింది. ఫ్యాన్ తిరుగుతున్నా చమటతో ముద్దయిపోయింది. ఆమె గుండె చప్పుడు ఆమెకే స్పష్టంగా వినిపించసాగింది. బయట లాన్‌లో కీచురాళ్ల రణగొణ ధ్వని చెవులు తూట్లు పడేలా ఉంది. దడ్... దడ్... దడ్... డ్... డ్..మోటూరుసైకిల్ ఇంటిముందు ఆగినచప్పుడు. దానితో నీరజకు ప్రాణం లేచివచ్చినట్లయింది. బిక్కు బిక్కు మనుకుంటూ తాళం తీసి గేటు తెరిచింది.



"హాయ్... య్..." అంటూ ఒక యువకుడు నీరజను నెట్టుకుంటూ లోపలికి వచ్చాడు. అంత భయంలోనూ ఆమెకు విపరీతమైన కోపం వచ్చింది.

"వాట్ నీరూ... వాట్ హ్యాపెండ్... నిద్రపట్టలేదా? సారీ! తప్పనిసరి అయి నిన్ను వదిలివెళ్ళవలసి వచ్చింది.... నొచ్చుకుంటూ అన్నాడు ఆమెభర్త. అంతే! లతలా అల్లుకుపోయింది" అతడిని. "ద్రు... ద్రు... డర్ర్..." ఈసారి వినిపించింది లోపలనుండి "ద... ద... దయ్యం..." కంపిస్తున్న కంఠంతో చెప్పింది భర్తకు. "నీ తలకాయ్... నన్ను చూడనీ..."...." ఆమె చేతిలోని తాళంగుత్తి అందుకున్నాడు. నీరజ వద్దని వారిస్తున్నా లోపల గది తాళం తీసాడు. నెమ్మదిగా తలుపు తెరిచాడు. అతడి వెనకాలే ఉన్న ఆమె భయంతో కళ్ళు మూసుకుంది. ఫక్కుమని నవ్విన అతడి నవ్వుకు కళ్ళు తెరిచింది. ఎదురుగా టేబుల్‌మీద రేడియో? ప్రోగ్రామ్స్ అయిపోయినా స్విచ్ కట్టివేయని రేడియో!

"ఇదిగో.... ఇదే దయ్యం...." నవ్వుతూ నీరజను కౌగిలిలోకి తీసుకున్నాడు అతడు. □



మంగళ సౌభాగ్య చిహ్నం
ఐటెక్స్
DELUXE KUMKUM
SHAKE WELL
EYETEX
ఐటెక్స్
48 సంవత్సరములుగ మీ
నమ్మకానికి పాత్రమైన
ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600033
Imageads 2371 T&L



అభినేత్రి భానుప్రియ సమాధానాలు

కె. తాతరాజు, కాకినాడ

'మంచి మనసులు' చిత్రంలో కథకు ప్రాముఖ్యత ఇచ్చారా? పాత్రకు ప్రాముఖ్యత ఇచ్చారా? చెప్పండి.

రెండింటికీ !

జి. మునుస్వామి, గూడూరు (పోస్ట్), కర్నూలు జిల్లా

జీవితమంటే పరుగులురా... ఆగావంటే పడుదువురా..... ఈ ప్రశ్నకు సమాధానం కావాలి అక్కయ్యా

ఎందుకని?

నారాయణం రాధాకృష్ణ, సుబ్బారెడ్డి పాళెం

అభినేత్రిగారూ! నేను సుహాసినిగారిని హృదయంలా, విజయశాంతిని కుడి నేత్రంగా, మిమ్మల్ని ఎడమ నేత్రంలాగా భావించి అభిమానిస్తాను. ఒప్పుకుంటారా?

ఒప్పుకుంటాను

ఆర్. రాజేంద్రరావు, శ్రీకాకుళం

అక్కా! 'పవిత్ర'లో మీ పాత్ర నాకు బాగా నచ్చింది అదే నిజ జీవితంలో జరిగితే మీరేమని సలహా ఇస్తారు!

జరగకూడదంటాను.

కె. సరస్వతి, విస్సాకోడేరు

నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి సినిమాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?

చాలా వరకు.

జి. సాయి శ్రీనివాస్, గజ్జరం

గ్లామర్ తాత్కాలికం, టాలెంట్ శాశ్వతం అని తెలిసి కూడా మన హీరోయిన్లు గ్లామర్ పాత్రలకే ప్రాధాన్యత ఇచ్చి, తమ కెరీర్ పాడు చేసుకుంటారెందుకు?

ఎవరు పాడు చేసుకున్నారు ?

పి. గీతారాణి, నిజామాబాద్

ఇప్పుడిప్పుడే తెలుగు చిత్రసీమలో పైకి వస్తున్న తరుణంలో మీరు హిందీ చిత్రసీమలో ప్రవేశించడము సరియైన నిర్ణయమేనా?

అనే నేననుకుంటున్నాను.

ఎ. కృష్ణకుమారి, మచిలీపట్నం

తరచు ఆడవారి గురించి చెడుగా విమర్శించడమేనా మగవారి పని? దీనిపై మీ అభిప్రాయం?

తరచు మగవాళ్ళని కూడా చెడుగా విమర్శించే ఆడవాళ్ళు లేకపోలేదు.

ఉత్తమ ప్రశ్న

ఎం. వి. జి. ఎస్. వరప్రసాద్, రాయఘడ

సమాజంలో మార్పును తేవడానికి సినిమాలు ఎంత వరకు ఉపయోగపడతాయి? సమాజ శ్రేయస్సును కోరే మీరింత వరకు సినిమాలలో నటించారా?

సమాజ శ్రేయస్సుకోసం ఎవ్వరూ సినిమాల్లో నటించరు.

ప్రదీప్‌కుమార్, సంగారెడ్డి

వృత్తి పట్ల బాధ్యతను ఎలా పెంచుకోవాలి అక్కయ్యా! అదేదో మీరూ చేసి జాతీయ అవార్డు కొరకు ప్రయత్నించకూడదూ?

వృత్తి పట్ల బాధ్యత పెంచుకున్నంత మాత్రాన జాతీయ అవార్డు రాదు తమ్ముడూ!

కొప్పర్తి రమేష్, భీమవరం

చూడండి భానుప్రియగారూ! ఎరుపు అంటే డేంజర్ అంటారు. మరి ఆడది ఎరుపుబొట్టు ఎందుకు పెట్టుకుంటుంది ?

వెర్రి వేషాలేసే వాళ్ళకు 'డేంజర్' సుమా అని చెప్పడానికి.

స. హెచ్. రాంబాబు, పర్చూరు

మీరు సంపాదించే డబ్బుకు మీరు సినిమాలలో చేసే నటనకు సరిపోతుందని భావిస్తారా?

సరిపోతుందని భావిస్తాను.

కె. ఉమామహేశ్వరరావు, [illegible]ధిర

ఉత్తమ నటి అత్యుత్తమ నటనకు అవార్డులిచ్చి సత్కరిస్తున్నారు. మరి ఉత్తమ నటి అత్యుత్తమ అభిమానినైన నాకు ఏమిచ్చి సత్కరిస్తారు ?

'మహోత్తమ అభిమాని' అనే బిరుదిచ్చి.

పి. కె. సూర్యారావు, శ్రీకాకుళం

భానుప్రియగారూ! మీకు అతి తక్కువ కాలములో మంచి పేరు వచ్చిందికదా? ముఖ్యంగా ఆ పేరు ఏ సినిమాలో వచ్చింది?

అన్ని సినిమాల్లోనూ

కటికాల కృష్ణమూర్తి, వెంకటగిరి టౌన్

మీరు ప్రముఖ సినిమా తారగా డబ్బు, కీర్తి ఆర్జించారు కాని, స్వేచ్ఛగా ప్రజల మధ్యకు రాలేరు ఈ విధమైన జీవితం మీకు బోర్ కలిగించదా?

కలిగించదు.

ఎన్. వరలక్ష్మి, చంద్రవరం

అక్కా! మీ చెల్లెలు రేఖను తెలుగు తెరకు మీరే పరిచయం చేస్తున్నారా?

నేను పరిచయం చెయ్యడంలేదు. □

కూపన్.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక భానుప్రియ సమాధానాలు

ప్రశ్న : ______________________________

____

____


పంపిన వారి పేరు ______________________________

పూర్తి చిరునామా ______________________________

____

అభిమాన తారలపై అభిప్రాయం

హీరో కృష్ణ నా అభిమాన హీరో. హీరో అన్న పదానికే నిర్వచనమైన హీరో సూపర్‌స్టార్. నూతనత్వం కోసం ఆరాటపడే హీరో, నిర్మాత, దర్శకులలో ఎప్పుడూ ముందడుగు కృష్ణదే. అందుకే కృష్ణ సమర్పించి నటించిన నాటి "మోసగాళ్ళకు మోసగాడు" దగ్గర నుంచి నేటి "నా పిలుపే ప్రభంజనం" వరకు కూడా నూతనత్వంతో నిర్మించినవే. ఇకమీదట నీరసం పాత్రలు చెయ్యకూడదని హీరో కృష్ణకు నా మనవి. కృష్ణ నటించి విడుదల కావలసిన తేనెమనసులు, జమదగ్ని, విశ్వనాథ నాయకుడు, సర్దార్




కృష్ణమనాయుడు తెలుగునాట విజయఢంకా మ్రోగించి 1987 సం.లో కృష్ణ ప్రభంజనం నిరూపించాలని ఆశ... ఆకాంక్ష.

-తాతా సుధాకరరావు,
శింగరాయకొండ

★ ★ ★

అందాల నటుడు సుమన్ నా అభిమాన నటుడు. "నేటి భారతం" చిత్రం చూసి అభిమాని నయ్యాను. "అమెరికా అల్లుడు", "దొంగల్లో దొర", "దేశంలో దొంగలు పడ్డారు", "కంచు కవచం", "శ్రీమతి కానుక" ఈ చిత్రాలలో సుమన్ నటన అద్భుతంగా వుంది. హాస్య చిత్రాలు, విప్లవాత్మక చిత్రాలలో సుమన్ ఎక్కువగా నటించాలి. సుమన్ డాన్స్ ప్రాక్టీస్ చేసి స్టెప్స్ ఇంకా బాగా వెయ్యాలని నా సలహా. అమాయకతను ప్రదర్శించే ఆ ముఖ బింబాన్ని ఇంకా చూడాలని అనిపిస్తుంది. కళ్ళలో




అనురాగాన్ని, నవ్వుల్లో అందాన్ని చిందించ గల నటుడు సుమన్. అతని అభిమానిగా నా విన్నపం ఏమిటంటే మంచి కథా చిత్రాలలో నటించాలని.

–ఏ. ఉషారాణి, కాలూరు, చిత్తూరు

★ ★ ★

నా ఏకైక అభిమాని చిరంజీవి. 1984 లో చిరంజీవి 30వ జన్మ దినోత్సవానికి మద్రాస్ వెళ్ళాను. అప్పుడు ఆయనగారు ఎంతో గౌరవించారు. మాతో 2 గంటలసేపు ముచ్చటించారు. శ్రమతో, కృషితో చిన్న చిన్న పాత్రలతో హీరో అయారు. మకుటంలేని మహారాజులా రాకెట్‌కంటే వేగంతో [illegible]





దూసుకు వెళ్ళుతూ తనకంటూ ఓ ప్రత్యేకత వుందని నిరూపిస్తూ ఆరు కోట్ల అభిమానుల హృదయాలలో చిరంజీవిలా నిలిచిన సుప్రీం హీరో చిరంజీవి.

-యం. పూర్ణచంద్రరావు (గౌడ్), ఖమ్మం

★ ★ ★

విక్రమ్ చిత్రం ద్వారా మన తెలుగు చిత్ర తెరకు పరిచయము అయిన అక్కినేని వారసుడు నాగార్జున నా అభిమాన నటుడు. తన తొలి చిత్రంతోనే విజయం సాధించి, సినీ రంగములో తన

కంటూ ఒక విశిష్ట స్థానము ఏర్పర్చుకొన్నారు. నాగార్జున నటించిన అరణ్యకాండ, సంకీర్తన, మజ్నూ చిత్రములు విజయవంతము కావాలని అతని అభిమానిగా కోరుకుంటున్నాను. నాగార్జున డైలాగ్స్ చెప్పటములో శ్రద్ధ వహిస్తే బాగుంటుందని ఆయన అభిమానిగా నా కోరిక.

-టి. శ్రీలక్ష్మి ప్రసన్న, పాత చీరాల, చీరాల.

★ ★ ★

''సితార''నే పంజరంలో 'బంగారు చిలుక'లా 'ఆలాపన' చేసి 'మంచి మనసు' కోసం 'అన్వేషణ' చేసి 'అమెరికా అబ్బాయి'ని 'ప్రేమించి పెళ్ళాడి' 'ఇల్లాలి దేవత'గా 'కుటుంబ బంధం'తో 'విజేత'గా





నిలిచిన 'భానుప్రియ' అంటే నాకు ప్రియం.

తక్కువ కాలంలోనే తన నటనా చాతుర్యంతో మంచి నటియన్న పేరు పొందిన ఆమెకి నా అభినందనలు. ఆమె ఎక్కువగా కుటుంబ కథా చిత్రాలలో నటించాలని నా కోరిక. నటభూషణ శోభన్‌బాబుగారి ప్రక్కన నటిస్తే చూడాలని నా అభిలాష.

-పూజారి లక్ష్మి, కొత్తగ్రహారం,
విజయనగరం.

★ ★ ★

విజయవంతంగా రాణించే "అభినయ తార– అభిమాన నటి" విజయశాంతి గారంటే నాకు చాలా యిష్టం. "ప్రతిఘటన"లో ఆమె నటన చెఱగని ముద్ర వేసింది. ఆమె ఏ చిత్రంలోనైనా తన పాత్రకి జీవం పోసి తన్మయించి నటిస్తారు. అందుకే ఆమె





నటించిన ఏ చిత్రంనైనా చూడడానికి ముందంజ వేస్తాను. హృదయాలను హత్తుకొనే కళాత్మక పాత్రలు (వందేమాతరం, నేటి భారతం, అరుణకిరణం) మరువలేనివి.

ఆమె ఈ గ్లామర్‌ని ఎన్నటికీ నిలబెట్టుకుంటారనే నా కోరిక.

– పి. జి. కె. పట్నాయక్,
బల్లిగూడ (ఒరిస్సా)

★ ★ ★

నాఅభిమాన నటుడు "రెబల్ స్టార్", ధృవతార, శ్రీ కృష్ణంరాజు. ఆనాటి "అమరదీపం" వారి నటనకు జీవం పోసినది. బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్ర పాపారాయుడు లాంటి ఉత్తమ చిత్రాలలో అద్వితీయంగా నటించి ...త్వరలో విడుదల కాబోతున్న "సర్దార్ ధర్మన్న", "బ్రహ్మనాయుడు", "మరణ శాసనం", చిత్రములలో కృష్ణంరాజు పాత్ర




ప్రేక్షకుల హృదయములలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించ వలెనని కోరుచున్నాను. క్రిందటి సంవత్సరం వరదల భీభత్సమునకు లోనయిన ప్రజలను ఆదరించి మంచి మనసున్న మనిషిగా పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల హృదయాలలో ధృవతారగా ఎదిగిన నా అభిమాన హీరోకు అభినందనలు తెలియచేయుచున్నాను.

–కె. చలపతిరావు, నిడదవోలు □

సినిమా

ఫిబ్రవరి ఆఖరున "ఇంటి దొంగ"


"కుటుంబాలలో కలతలు, కలహాలు, అశాంతిని సృష్టించే ఇంటి దొంగలు ఎంతో ప్రమాదకరమైనవారు. ఆ కుటుంబంలో అల్లకల్లోలం తొలగి, ప్రశాంతత మళ్ళీ నెలకొనాలంటే భగీరథ ప్రయత్నం చేయవలసిందే. ఈ ఇతివృత్తంతో రూపొందించబడిన చిత్రం. మలయాళ నటి లలితను పరిచయం చేస్తున్నాం, అన్నారు కోడిరామకృష్ణ. ఈయన కథ, స్క్రీన్ప్లే, దర్శకత్వంలో వాకాడ అప్పారావు, డాక్టర్ రామకృష్ణంరాజు నిర్మించిన శ్రీ లలిత కళాంజలి ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో కళ్యాణ చక్రవర్తి, అశ్విని, రావు గోపాలరావు, రాజా, గిరిబాబు, జె.వి. రెడ్డి, తలంబ్రాలు సుబ్బారావు, వై. విజయ, అన్నపూర్ణతో పాటు కోడిరామకృష్ణ డాక్టర్‌గా ఒక



"మకుటంలేని మహారాజు"లో శ్రీదేవి

-జి.వి.జి.

విశిష్టమైన పాత్రను నిర్వహించారు. గణేశ్‌పాత్రో సంభాషణలకర్త. కె. వి. మహదేవన్ స్వరకల్పనలో మల్లెమాల, సి. నారాయణరెడ్డి గీతాలు రాశారు. వి. లక్ష్మణ్ ఛాయ, సాహుల్ సాహసాలు, శివసుబ్రహ్మణ్యం- ప్రమీల నృత్యాలు, రామానుజం సహకార దర్శకత్వం, తాతా సురేష్ కూర్పు, వాకాడ తాతయ్య సారథ్యంలో బి. శ్రీధర్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. సూర్యకిరణ్ సమర్పణ.




"లాయర్ భారతీదేవి"లో శారద



"మరణశాసనం"లో శోభన, కృష్ణంరాజు

ఎం. బాలయ్య దర్శకత్వంలో తులసీరాం "యుద్ధకాండ"

"ఫిబ్రవరి, మార్చి నెలల్లో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు ఎం. బాలయ్య. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, సమర్పణలో అలవర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు నిర్మిస్తున్న అమృతా ఫిలిమ్స్ "యుద్ధకాండ" చిత్రంలో తులసీరాం, ఖుష్బూ, నూతన్‌ప్రసాద్, ప్రసాద్‌బాబు, బెనర్జీ, మల్లికార్జునరావు, త్యాగరాజు, సాక్షి రంగారావు ప్రభృతులు నటిస్తున్నారు. సత్యమూర్తి మాటలు, జాలాది పాటలు, రాజ్-కోటి సంగీతం, ఎం. జి. ఎస్. మణి, ఛాయ: కె. ఎల్. ధర్ శిల్పం, శివశంకర్ నృత్యాలు, సాహుల్ సాహసాలు, ఎ. నాగేశ్వరరావు, సహకార దర్శకత్వం, ఎస్. ఏ. ఎస్. వీరప్ప కూర్పుతో కె. రవికుమార్ ప్రొడక్షన్ కంట్రోలర్.



"దొంగోడొచ్చాడు"లో కృష్ణ, గొల్లపూడి



"సామ్రాట్"లో రమేష్, నూతన నాయిక

అర్జున్ "ప్రతిస్పందన"

సోషల్ హీరోగా అర్జున్‌కు ఈ చిత్రం ఎక్కువ మార్కులు తెస్తుంది అన్నారు అనిల్ కుమార్. ఈయన దర్శకత్వంలో డి పార్థసారథి నిర్మించిన చంద్రోదయా మూవీ క్రియేషన్స్ వారి పై చిత్రంలో అర్జున్ శోభన శరత్‌బాబు గొల్లపూడి, రాజేష్, సుమిత్ర హేమసుందర్ పొట్టిప్రసాద్, చలపతిరావు బేబీసీత ఒక ప్రత్యేక పాత్రలో రాజేంద్ర ప్రసాద్ నటించారు పూసల మాటలు, కృష్ణ- చక్ర సంగీతం శరత్ ఛాయ, రాంచంద్రసింగ్ శిల్పం, సాహుల్ సాహసాలు, ఆదుర్తి సాయిభాస్కర్ సంయుక్త దర్శకత్వం సత్యం- నాగేశ్వరరావు. కూర్పు ఎం రామారావు ప్రొడక్షన్‌తో డి. భాస్కరరావు నిర్వహణ బాధ్యతలు వహించారు.

డైరెక్టర్ శరత్ చిత్రాలు

అష్టలక్ష్మి వైభవం అనంతరం శ్రీ దత్త సచ్చిదానంద ప్రొడక్షన్స్ నిర్మించే "కులాల కురుక్షేత్రం సాంఘిక చిత్రానికి ఎం. వి. ఎస్. హరనాధరావు రచయిత

దొంగ మొగుడు అనంతరం మహేశ్వరీ మూవీస్ అధినేత ఎస్ పి వెంకన్నబాబు నిర్మించే చిత్రంలో అర్జున్ భానుప్రియ నాయకానాయికలు.

శోభన్‌బాబుతో శ్రీధర్ రెడ్డి వెంకటేశ్వర్లు నిర్మించే ఆర్ ఆర్ మూవీస్ తొలి చిత్రానికి సత్యమూర్తి. చక్రవర్తి సుధాకరరెడ్డి డి వెంకటరత్నం, మోహన్

సినిమా

ప్రభృత సాంకేతిక వర్గం.

సొంత బడ్జెట్ లేకుండా సినిమా తీద్దామన్న ఆలోచన వచ్చింది!



"భార్యా భర్తల భాగోతం"

మార్చి ఏప్రిల్ నెలల్లో జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు మహేష్‌కుమార్ ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో మరిపల్లి మహరత్నం గుప్త నిర్మించే గంగోత్రి పిక్చర్స్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్ చంద్రమోహన్ సుదాకర్ నూతన్‌ప్రసాద్ పి ఎల్ నారాయణ రాళ్ళపల్లి వేలు వీరభద్రరావు అశ్విని జీవిత వై విజయ వగైరా నటవర్గం తనికెళ్ళ భరణి సంబాషణలకర్త కృష్ణ- చక్ర స్వరకల్పనలో సీతారామశాస్త్రి జొన్నవిత్తుల గీతాలు రాశారు కస్తూరి ఛాయ బాబ్జి శిల్పం సురేఖా-ప్రకాష్ నృత్యాలు సాహుల్ సాహసాలు బి కృష్ణ- శీను ప్రొడక్షన్ రవీంద్ర గోపాల్ సహకార దర్శకత్వంతో ఎం ప్రకాషగుప్తా సహ నిర్మాత ఎన్ వెంకటేశంగౌడ్ సమర్పణ

శోభన్‌బాబు, రాధికలతో పద్మావతి ఫిలిమ్స్ డివిజన్ ద్వితీయ చిత్రం

ఫిబ్రవరి నుంచి షూటింగ్ వెన్నెలకంటి అనే కొత్త గీత రచయితను పరిచయం చేస్తున్నాం అన్నారు రవిరాజా పినిశెట్టి ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో వి ఎస్ సుబ్బారావు కె రవీంద్రబాబు నిర్మించే పద్మావతి ఫిలిమ్స్ డివిజన్ ద్వితీయ చిత్రంలో శోభన్‌బాబు రాధిక నాయకానాయికలు చక్రవర్తి సంగీత దర్శకుడు.


శ్రీమూవీస్
ఎస్.రామలింగేశ్వరరావు
సమర్పించు
దొంగోడొచ్చాడు
నిర్మాతలు
పెమ్మసాని జనార్ధనరావు
ఘట్టమనేని విజయలక్ష్మి
దర్శకత్వం
కోడి రామకృష్ణ
శ్రీనివాస చక్రవర్తి • సత్యానంద్ • చక్రవర్తి • వి.యస్.ఆర్.స్వామి
సత్యం-నాగేశ్వరరావు • రామచంద్రసింగ్ • సలీమ్ • సాహుల్
PADMALAYA PUBS


సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
Prem
THE REFRESHING SOAP
Wt. when packed 100 gms. TFM. 76% Min.
Max. Price Rs. 2.50 (Local Taxes Extra)
Mfd. by Jayalakshmi Oil And Chemical
Industries Ltd., Dokiparru Guntur Dt. A.P.
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు
"గులాబి మరియు ఆకుపచ్చ రంగులలో లభించును"
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads-2106 Tel

జంధ్యాల దర్శకత్వంలో లక్ష్మణ్‌గోరే చిత్రం "మందాకిని"

మార్చి నుంచి షూటింగ్ మల్లాది వెంకటకృష్ణమూర్తి నవల మందాకిని ఆధారం" అన్నారు ప్రముఖ ఛాయగ్రాహకుడు లక్ష్మణ్‌గోరే, రచన దర్శకత్వం జంధ్యాల

కోడి రామకృష్ణ దర్శకత్వంలో "కలెక్టరమ్మగారి అల్లుడు"

కలెక్టరమ్మగా శారద అల్లుడుగా కల్యాణ చక్రవర్తి నటిస్తారు అన్నారు డి ప్రతాప్‌రాజు ఈయన నవభారత్ ఆర్ట్స్ మూవీస్ బానర్‌లో నిర్మించే చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు

"రాక్షస సంహారం"

తండ్రి కొడుకుల బంధం అన్నా చెల్లెళ్ళ బంధం ప్రేమికుల బంధం వగైరా సెంటిమెంట్స్‌తో పాటు యాక్షన్ పుష్కలంగా ఉన్న చిత్రం అర్జున్ తొలిసారిగా ద్విపాత్రలు నిర్వహించడమేకాక తొలిసారిగా గుడ్డివాడుగా నటించడం విశేషం, అన్నారు రాఘవ ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో గాయత్రి ఆర్ట్స్ మూవీస్ అధినేత జి ఎ.




"ప్రతిస్పందన"లో అర్జున్, శోభన

సినిమా

ఆర్. రాజు నిర్మించిన పై చిత్రంలో కుష్బూ, సంయుక్త, డిస్కోశాంతి, నారాయణరావు, కన్నడ ప్రభాకర్, ప్రదీప్, వీరభద్రరావు, పుష్పలత నటించారు బాబూ రవీంద్ర మాటలు వేటూరి- సీతారామశాస్త్రి, పాటలు రాశారు చక్రవర్తి సంగీతం కబీర్‌లాల్ ఛాయ పేకేటి రంగా శిల్పం దిలీప్ సంయుక్త దర్శకత్వం వేమూరి రవి సహకార దర్శకత్వం గౌతంరాజు కూర్పు నిర్వహించారు

పరుచూరి సోదరుల దర్శకత్వంలో శారద సమర్పించే 'రేపటి స్వరాజ్యం"

అసలిప్పుడు ఉన్నది స్వరాజ్యమేనా? కాదా? ఉన్న పక్షంలో రేపటి స్వరాజ్యం ఎలా ఉంటుందనే డాట్‌తో అల్లబడిన కథ ఉద్దండులైన ఆరుగురు రంగస్థల చలన చిత్ర నటులు పాల్గొనడం మరో విశేషం అన్నారు పరుచూరి సోదరులు వీరి స్క్రీన్‌ప్లే మాటలు దర్శకత్వంలో నటీమణి శారద సమర్పించే శ్రీ శశిరేఖ నందిత కంబైన్స్ వారిపై చిత్రంలో శరత్‌బాబు రాజశేఖర్ రమణారెడ్డి, జీవిత రమాప్రభ పరుచూరి గోపాలకృష్ణ పాత్రదారులు చక్రవర్తి సంగీతం ఎం ఎ రఘు ఛాయ రఘు నృత్యాలు డి కోటేశ్వరరావు ప్రొడక్షన్ గౌతంరాజు కూర్పుతో కె ఐ ప్రసాద్ విజయనరసింహరాజు నిర్మాతలు



సినిమా



"కల్యాణ తాంబూలం లో శోభన్‌బాబు, కుయిలి

"సర్దార్ కృష్ణమనాయుడు"లో కృష్ణ, విజయశాంతి

శరత్‌బాబు సమర్పణలో "గాంధీ నగర్ సెకండ్ స్ట్రీట్"

పూర్తిగా ఒక కాలనీలో జరిగే ఇతివృత్తంతో ఇదే పేరుగల మలయాళ చిత్రం హిట్ అయింది. ఈ వినోదభరిత ప్రణయగాథకు జంధ్యాలగారు సంభాషణలు రాయడానికి అంగీకరించినందుకు వారికి ఎంతైనా కృతజ్ఞుణ్ని మార్చి ఏప్రిల్‌లో జరిగే రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు శరత్‌బాబు ఈయన సమర్పించే సుశీలా ఫిలిమ్సు వారిపై చిత్రంలో ఈయనతో పాటు రాజేంద్రప్రసాద్ చంద్రమోహన్ రాధిక, రమాప్రభ వేలు, వీరభద్రరావు వగైరా నటవర్గం జి రెడ్డిశేఖర్ జి గోపాల్‌రెడ్డి డి పార్థసారథిరెడ్డి నిర్మాతలు దర్శకత్వం ఎన్ రామచంద్రరావు □

తల్లిదండ్రులూ మారండి!



ఉమర్

దశరథరామయ్యగారు స్కూలుకు వెళ్ళేసరికి ఒక గొప్పవార్త అందింది అంతే – వెంటనే పట్టరాని ఆనందంతో తలమునకలౌతూ పరుగులాంటి నడకతో ఇంటికి చేరారు

"సుజాతా! ఒసే పిచ్చిమొద్దా ఎక్కడున్నావే? ఓసారి తొందరగా వస్తావూ?" అని గట్టిగా కేకపెట్టారు దశరథరామయ్యగారు

ప్రొద్దున వెళ్తే సాయంత్రంగాని రాని మనిషి వెళ్ళి వెళ్ళగనే వచ్చేశారేమిటా అని మనసులో భయపడుతూ వచ్చారు సుజాతమ్మగారు. కాని ఆయన్ని చూచిన తర్వాత మనసులోని భయాలు పటాపంచలైనాయి కారణం – ఆయన ముఖంలోని పట్టరాని ఆనందం

గభాల్న సుజాతమ్మ దగ్గరకు వచ్చి 'సుజాతా! నేను చెప్పలా! ఆ దేముడు మనల్ని కరుణిస్తాడని. సరిగ్గా అలాగే జరిగింది చూడు ఇవేంటో తెచ్చా!" అంటూ చేతిలోని పేపర్ను చూపించారు వగరుస్తూ

"అయ్యో రామా! ఇదేం చోద్యమండీ? అందులోని విషయాల్ని చెప్పకనే ఎలా తెలుస్తాయనుకున్నారు?' అన్నారు ఆశ్చర్యంగా సుజాతమ్మగారు

ఆమె ఎప్పుడూ అంతే దశరథరామయ్యగార్ని నిరుత్సాహ పరచి ఆనందించడం ఆమెకు ఒక సరదా

కాని రెట్టించిన ఆనందంతో 'ఆ' అవును గదూ' నేను ఉత్తమ ఉపాధ్యాయ బహుమతికి ఎన్నికైనానట నన్ను ఢిల్లీకి ఆహ్వానిస్తుందే ప్రభుత్వం పదివేల రూపాయల్ని బహుమతిగ ఇస్తుందట చూశావా ఎంత సంతోషకరమైన వార్తో" అని కొంచెం సేపు విశ్రాంతికని ఆగారు

తిరిగి అమ్మయ్య ఈ డబ్బుతో ఆ అప్పును కాస్త తీర్చేయవచ్చు " అని యింకా ఏదో చెప్పబోతుంటే "పోస్ట్!" అన్నకేక వినబడింది 'ఇదిగో సుజాతా! ఆ ఉత్తరాన్ని అందుకో. అబ్బాయిగాని వ్రాశాడేమో అన్నారేగాని ఆయనే ఆతృతగా ఎదురు వెళ్ళి ఆ ఉత్తరాన్ని లాక్కొన్నట్టుగ అందుకొని గబ గబా లోనికొచ్చి మడత కుర్చీలో కూర్చొని కళ్ళజోడు సర్దుకుంటూ లోలోపల చదవసాగారు. ఉత్తరం చదవడం ముగించిన ఆయన ముఖంలో నీలి మేఘాలు ఆవరించాయి సుజాతమ్మగారు మాటా మంతీ లేకుండా కూర్చున్న ఆయన చేతుల్లోంచి ఆ ఉత్తరాన్నందుకొని కంగారుగా చదవసాగారు.

"పూజ్యులైన నాన్నగారికి,

నమస్కారములు మీ రందరూ క్షేమమని తలుస్తాను మీరు వ్రాసిన ఉత్తరం అందింది. విషయాలు తెలిశాయి. కాకినాడ సంబంధం తాలూకు ఫొటో కూడ అందింది. అమ్మాయి నాకు నచ్చింది.

ఇకపోతే మీరు యీ విధంగా ఎందుకు మారారో అర్థం కావడంలేదు అక్కపెళ్ళికి ముందు స్త్రీ జనోద్ధరణ, కట్నాలను ద్వేషిస్తూ ఎంతలా ఉపన్యసించేవారు. హఠాత్తుగా యీ విధంగా ఎందుకు మారారో తెల్సుకోలేకపోతున్నా.

నాన్నా! అక్కపెళ్ళికి ముందు మీరన్నమాటలు జ్ఞాపకం తెచ్చుకోండి. "దేశంలో కట్నం లేకుండా

పెళ్లాడటానికి ముందుకు వచ్చే యువకులే లేరా?" అని ఎంతో ఆవేదనతో అన్నమాటలు యీనాటికి నా చెవుల్లో మ్రోగుతూనే ఉన్నాయి అటువంటిది తిరిగి మీరే కట్నాన్ని ఆశిస్తున్నారంటే నమ్మబుద్ధిగాలేదు సరిగదా చాలా ఆశ్చర్యంగ ఉంది

మీరు నన్ను కొన్ని ఆశయాలను పరిధిగా ఏర్పరచుకొని జీవించాల్రా" అంటూ సలహా లిచ్చేవారు. మీ మాటకు విలువనిచ్చి నా జీవితంలో కొన్ని ప్రిన్సిపుల్స్ ఏర్పరచుకొన్నాను. వాటిని చాలవరకు ఆచరించాను కూడ.

నాన్నా! నేను కట్నం తీసుకోను. నా ఆదర్శాలకు ఒక రూపాన్ని ప్రసాదించండి అక్క పెళ్లినాటి జ్ఞాపకాలు నన్ను మనిషిగ నిలబెట్టి ఆలోచింప జేశాయి ఆదర్శాలను చిగురింపజేశాయి ఆదర్శాలు చట్టు బండా అనికొట్టి పారేయక నన్నొక మనిషిగ సమాజంలో గుర్తింపు నివ్వండి. ఇదివేరే స్వార్థ బుద్ధితో వ్రాస్తున్నది కాదు ఆ చిగురించిన ఆదర్శాలు శాఖోప శాఖలుగ వ్యాప్తి చెందాలని ఆశిస్తున్నా, నాన్నా! మీరే నా ఆదర్శాలను తీర్చిదిద్దగల సమర్థులు.

నాన్నా! మీ మనసు మార్చుకోనట్లైతే మీరు చెప్పినట్లే నడచుకొంటాను. కాని ఆనాటినుండే నేను నాభార్య మనిషిని ఎందుకంటి ఆమె నన్నెంతో కష్టపడికొన్నది కాబట్టి ఆపై ఆమె యిష్టాలపైనే నడచుకొంటాను.

నాన్నా! నన్ను బలవంతంగా అమ్మ చూస్తున్నారు. ప్రాణమైనా యిస్తాగాని నా వ్యక్తిత్వాన్ని మాత్రం కోల్పోలేను. మీ కొడుకు భవిష్యత్తును మీరే కాపాడాలి. నా మనసు మీరు తెలుసుకుంటారని భావిస్తాను.

మీ కుమారుడు

అభిషేక్"

ఉత్తరాన్ని రెండుసార్లు చదివారు సుజాతమ్మ గారు పాపం ఆమెకు నీరస మావహించింది భర్తవైపు చూసారు. దశరథరామయ్యగారు కిటికీ లోంచి శూన్యంలోకి చూస్తున్నారు. ఇటు తిరిగి భార్యవైపు "చదవటమైందా?" అన్నట్లు చూశారు తలూపారు. సుజాతమ్మగారు ఉత్తరాన్ని మడచి యిచ్చేస్తూ. "ఏమిటండీ ఇది?" అన్నారు

"చూడు సుజాతా! పిల్లలు పెరిగి పెద్దవాళ్లవు తున్నారు వాళ్లు తమకంటూ కొన్ని అభిప్రాయాల నేర్పరచుకొంటున్నారు. వాళ్ల మనసులను కష్ట పెట్టకూడదు ఆ రంగనాథుడేమి చేయబూనాడో వేచి చూద్దాం' అన్నారు దశరథరామయ్యగారు.

"ఏమిటండి! అలాగని ఊరుకుంటె ఎలాగండి? మన శృతకీర్తి పెద్దదైంది. దాని పెళ్లి బాధ్యత కూడ మన మీదుందండి. అసలే పెద్దదాని పెళ్లి ఖర్చుల్లో పదివేలు అప్పుపడ్డామా? వీడు ఆదర్శాలంటూ కట్నం తీసుకోకపోతే చిన్నదాన్ని పెళ్లెట్టా జరిగేను? ఆ అప్పెలా తీరేను?మీరు చూస్తే రెండునెలల్లో రిటైరు కాబోతున్నారు' అంటూ కన్నీరు, పమిటకు తుడుచుకొని మళ్లీ నిశ్చలంగా యిలా అన్నారు – "వాణ్ణి పిచ్చి పిచ్చి ఆలోచనలు చేయవద్దని ఒక

ఇదే నా ప్రతిజ్ఞ

ఎదలోని భావాలు ఉక్కిరి బిక్కిరౌతుంటే
కళ్లలోని నీటి తెరలను అదంతొలగించుకొని
కంఠంలోని గాద్గదికత అధిక మౌతుంటే
ఎలుగెత్తి పాడాలనుకొన్నానుమధుర గీతి నీకై

వసంత ఋతువు వెళ్లిపోతోందని
కోకిల తనగళం మూయ బోతోందని
చెట్లు మోడులై శిశిర మాసన్న మౌతోందని
నీముందు వినమ్రతతో విన్నవించాలని

ఇన్నాళ్ల నీ జీవన రాగంలోని
అపశ్రుతులను సరిచేసి నీ మనస్సులో
నా రాగాన్ని ఆలపించి నీలోని కరినుణ్ణి
అమృత ప్రాయునిగా మార్చాలని

నిరాసక్తితో, నిర్లిప్తతతో నిర్విరామంగా
కడలిలోకి చొచ్చుకొనే నీ జీవిత నౌకను
నా తీరంలోకి నడిపించాలని, నీ నావకు
చుక్కానినై నీలో ఆశలు పెంపొందించాలని

నీ గంభీరాకృతి చూచిన తరుణంలో
వ్యథతో వ్రయ్యలైన నీ హృదయావశేషాలను
ఒకట చేర్చి ఎండిన ఆ లోతుల్లో శివగంగనై
చిందువేయాలని, ఎన్నెన్నో ఆశలల్లుకొన్నాను

నా హృదయం తత్తరపాటుతో వదలిన
ఈ చిరుపదాలనే రతనాల మూటలా కట్టి
నీ ముందు మురిపెంతో విప్పాలనుకొన్నాను
నీలోని తన్మయత్వాన్ని చూడాలనుకొన్నాను

నా ప్రయత్నం ఫలించలేదని, ఫలించదని ఎంచకు
ఈనాడు గాకుంటే మరేనాటికైన నీ కంచుకోటలో
నేను ప్రవేశించి, నీలోని పాషాణాన్ని కరగించి
నీ హృదయరాజ్ఞినైనిల్చి నారాగం విన్పిస్తా!
ఇదే నా ప్రతిజ్ఞ!

–రత్నమాల

తల్లిదండ్రులూ మారండి

ఉత్తరం ఘాటుగా వ్రాయండి వాడికి మీ మాటంటే మహా గురి

అందుకు నిర్వేదంగా నవ్వి " అవును సుజాతా! నీవు చెప్పింది నిజమే. వాడికి నా మాటంటె చాలా గురి ఉంది కాబట్టే వాడు అలా మారేడు మళ్లీ వాడి మనసు మార్చడం ఏమంత మంచి పద్ధతికాదని నా అభిప్రాయం. పరిస్థితంతా అయోమయంగా ఉంది. ముందే అంతా ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చి ఉత్తరం వ్రాసానా! అందుకు వాడి జవాబు చూసావుగా పైగా వాడు కట్నం తీసుకుంటె పెళ్లాం చెప్పు చేతల్లో ఉంటాడట అవును పార్వతీ! వాడు చెప్పినట్లే నేను మారాను. ముందు ఆశయాలంటూ ఎగిరేవాణ్ణి. కాని నేనే ఈ నీచపు పనికి పాల్పడ్డాను. ఇది క్రమార్గం కాదే. నాని నాకు బుద్ధి చెప్పాడు" అంటూ తల పంకించారు దశరథరామయ్యగారు.

"ఏమండీ! మీకేమైనా మతిపోతుందా? మనమీదున్న బరువుబాధ్యతల్ని మర్చిపోతున్నారా? అయినా దేశంలో కట్నం తీసుకునేది మన మొక్కరమే కాదుగదా? ఈరోజు వీడు కట్నం తీసుకోనట్లైతే కీర్తికూడా ఎవరన్నా కట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తారా? అయినా వాడికివన్నీ ఏం తెల్సంది పసి వెధవ ఏదో కూస్తాడు మనం సర్ది చెప్పాలిగాని ముందిది తీసుకొని వాడికి వ్రాయండి" అంటూ కార్డు నందించారు సుజాతమ్మగారు

దీర్ఘంగా నిట్టూర్చారు దశరథరామయ్యగారు "అవును సుజాతా! నీవు చెప్పిందీ నిజమే మనం కట్నాన్ని స్వార్థంతో తీసుకోవడంలేదు ఏదో కీర్తి పెళ్లికోసమేగా పైగా వాడికి బాధ్యతలు లేవు కాబట్టే వాడలా వ్రాయగలిగాడు ఆ విషయమే వాడికి వ్రాస్తాను" అన్నారు నిశ్చలంగా నుదిటికి పట్టిన చమట తుడుచుకుంటూ ఉత్తరం వ్రాయ సాగారు వ్రాయడం ముగించి చదవసాగారు–

"చిరంజీవి అభిషేక్‌కు

మీనాన్న వ్రాయునది క్షేమమా బాబూ! మా అందరి ఆరోగ్యాలు దేవుడి దయవల్ల బాగానే ఉన్నాయి. నీ జాబు అందింది మొదట చాల సంతోషించాము కాని మా మీదున్న బరువు బాధ్యతలు జ్ఞప్తికి వచ్చి చాల విచారించాము

బాబూ! ఇది చాలా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి వ్రాస్తున్న ఉత్తరం చదువుకొని అర్థం చేసుకో

నీ కట్నం విషయంలో మేం తీసుకున్న నిర్ణయం ఒకనాటిదికాదు చాలా రోజులు నిద్రాహారాలు మాని తీసుకున్న నిర్ణయం. ఇప్పటికే మేం ముసలివాళ్ల మయ్యాము మా మీ దింకా చాల బాధ్యత లున్నాయి. అవి గుర్తొచ్చి నప్పుడల్లా అన్నం సహించదు అవి నీకంతగా కష్టంగా తోచకపోవచ్చు కాని ముసలి వాళ్లమైన మాకు చాలభారం.

నీవు కట్నం తీసుకోనట్లైతే నీ చెల్లెలి భవిష్యత్తును ఒకసారి ఆలోచించు దానికి కట్నం క్రింద ఏమివ్వగలనో ఆలోచించు అప్పులు బాధ్యతలు తప్ప నాదగ్గరేమి లేవనే సంగతి నీకూడా తెలుసు కాబట్టే నీకట్న రూపేణ తీసుకునే యాభైవేలలో అప్పు తీసేయగా మిగిలే నలభైవేలతో నీ చెల్లెలి బాధ్యతను తీర్చుకుందా మనుకుంటు న్నాము మేము అందరి తల్లిదండ్రుల మాదిరిగనే ఆలోచించా ననుకొంటాము

నన్ను తీర్చిదిద్దు నాన్నా అంటున్నా నిన్ను పెడత్రోవ పట్టిస్తున్న మన పరిస్థితుల్ని అర్థం చేసుకో ఒక్క గా నొక్క కొడుకువైన నీపై ఎంతో ఆశతో ఉన్నాము. మా ఆశలను వమ్ముచేస్తూ ఏ నిర్ణయం తీసుకోనని మాటివ్వుబాబూ! నీ ఉత్తరం కోసం ఎదురు చూస్తుంటాను.

ఉంటాను బాబూ!

నీ

అభాగ్యపు తండ్రి

దశరథరామయ్య"

చదవడం ముగించి "ఎలా ఉంది?" అనడిగారు దశరథరామయ్యగారు. సంతృప్తిగా తలూపారు సుజాతమ్మగారు.

దశరథరామయ్యగారు ఒక బడిపంతులు. సుజాతమ్మ ఆయనకు తగిన యిల్లాలు. ఆయనకు ఇద్దరు కూతుళ్ళు ఒకే ఒక్క కొడుకు. పెద్దకూతురు పద్మ పెళ్ళి చేయగా ఆయన పదివేలు బాకీపడ్డారు. కొడుకు అభిషేక్ కట్నం ద్వారా అప్పు తీర్చేసి శృతకీర్తి పెళ్ళిచేసేద్దాం అనుకున్నారు. నిజానికాయనకు కూడా కట్నం తీసుకోవాలని లేదు. కాని పరిస్థితులకు తలవంచక తప్పలేదు.

అభిషేక్ దశరథరామయ్యగారి ఏకైక పుత్రుడు. ఎంతో కష్టపడి చదివి ఇంజనీరింగ్ సీటు తెచ్చుకొని చదివి చివరకి ఏదో కంపెనీలో ఇంజనీరుగా పనిచేస్తూ రెండువేలు నెలకు సంపాదిస్తున్నాడు. అతనికి ఆశయాలంటే తగని ప్రీతి. ఆదర్శంకోసం తన ప్రాణాన్ని కూడా లెఖ్ఖ చేయడు.

రోజులు భారంగా గడుస్తున్నాయి.

సరిగ్గానాల్గు రోజులకు కొడుకునుండి ఉత్తరాన్ని అందుకున్నారు దశరథరామయ్యగారు. ఉత్సాహంతో ఆసక్తితో చదవసారు.

"నాన్నగారికి నమస్కారములు నా నిర్ణయం మారదు. నన్ను క్షమించండి." అంతే! ఆయన ఉత్సాహం నీరుకారిపోయింది. మొఖం వెలవెలబోయింది. తిరిగి చదవసాగారు. "పోతే మీకొక శుభవార్త. మా ఆఫీసులోనే ప్రదీపనే స్నేహితుడు ఎ. ఇ. గ పనిచేస్తున్నాడు. అతను మీరు, శృతకీర్తి యిక్కడకు వచ్చినప్పుడు ఒకసారి చెల్లిని చూశాడట.

అప్పుడే చెల్లాయిని వివాహమాడాలని నిశ్చయించుకున్నాడట. అతని యింట్లో అందరూ ఒప్పుకున్నారట. నాతో చెప్దామనుకున్నాడట. కాని కుదరలేదట. నిన్ననే ఆ విషయం నాతో చెప్పాడు. కానీ కట్నం కూడా ఆశించబోడట. కారణం బాల్యం నుండి కష్టాల్లో పెరగటంవల్ల కట్నం పట్ల విముఖత చూపుతున్నట్లు నాతో చెప్పాడు. మొదట సంతోషించినమాట నిజమేగాని పైకి బెట్టుగా మా నాన్నగారి నడిగి వారి నిర్ణయం తెలుసుకొని చెప్తానని అతని ఫొటో తీసుకున్నాను. అది కూడా ఇందులో పంపుతున్నాను." వెంటనే కవర్‌లోపల ఉన్న ఫొటోను చూసి భార్యకిచ్చాడు. ఆయన ముఖం వెయ్యి క్యాండిల్ బల్బులా వెలిగిపోయింది. తిరిగి ఉత్తరంలోకి తలదూర్చి చదువసారు.

"ఫొటో చూశారనుకుంటాను శృతకీర్తికి తగినవరుడు. అందగాడే కాకుండా బుద్ధిమంతుడు కూడాను అన్నీ తెల్సుకొనే వ్రాశాను."

సుజాతమ్మగారు అప్పుడే అమ్మాయి పెళ్ళి బాధ్యత తీరినట్లుగ నవ్వుతూ ఆనందంగా వినసాగారు.

"ఇంతకీ అబ్బాయి వివరాలు చెప్పలేదనుకుంటాను. అబ్బాయికి మన కులం, గోత్రం, శాఖ అన్నీ కలిశాయి. చిన్నప్పుడే తండ్రిని కోల్పోవటంవల్ల చాల కష్టపడి చదువుకొని పైకి వచ్చాడు. వంశము కూడా గౌరవ ప్రదమైనదే."

భయాలన్నీ తీరిపోయాయి దశరథరామయ్యగారికి. "ఇకపోతే నా విషయం – నేను కట్నం తీసుకోనవసరం లేదనుకుంటా – ఎందుకంటె కీర్తి పెళ్ళి సులువైంది గదా. ఇకపోతే శృతకీర్తి పెళ్ళి ఖర్చులన్నీ నేనే భరిస్తాను."

"ఆనందం! ఇంకేం – నువ్వే భరిస్తానంటే నీ కట్నం విషయంలో ఇంకా ఆలోచనేమిటోయ్" మనసులో అనుకుంటూ పైకి అనేశారు దశరథరామయ్యగారు.

"చెల్లాయికి పెళ్ళి సందర్భంగా శుభాకాంక్షలు. ఇంతకీ మీకు, అమ్మకు, కీర్తికి ప్రదీప్ నచ్చాడనుకుంటాను.

మీ కుమారుడు

అభిషేక్"

"చూశావా సుజాతా! పసి వెధవనుకున్నామా! వాడి చేష్టలు చూశావుగా! చెల్లిలి పెళ్ళి బాధ్యత తనే వేసుకున్నాడు పైగా ఖర్చులు కూడా తనే చూసుకుంటాడట. ఎలాగైనా వాడు యీ కాలంలో పుట్టవలసినవాడు కాదే. అయినా వాడెవరి కొడుకనుకున్నావ్!" అన్నారు ఉత్తరం మడతాపెడుతూ కించిత్ గర్వంగా. సుజాతమ్మగారికి కూడ చాల ఆనందంగా ఉంది.

కిటికీచాటునుండి అంతా విన్న శృతకీర్తి మనసులోనే అన్నయ్యకు అభివాదం చేసింది. తన అదృష్టానికి తనే మురిసిపోయింది. సుజాతమ్మగారి

ధర్మపథం



జ్ఞాన, కర్మ మార్గాలు

ముక్తిని పొందుటకు భక్తి, జ్ఞాన, కర్మమార్గాలు తగిన సాధనాలు. వీటిలో ఏ పద్ధతినయినా మోక్షాన్ని సాధించవచ్చునని తత్త్వజ్ఞుల అభిప్రాయం. అయితే జ్ఞాన మార్గాన్ని అవలంభించే వారికి భక్తితో గాని, కర్మలతో గాని ప్రసక్తి లేదని అనుకోకూడదు. అవి అప్రధానాలుగా ఉంటాయి. భగవంతుని పాదాలు పట్టుకుని "త్వమేవ శరణం మమ" అను నిశ్చయ బుద్ధిగల భక్తులు తమకు జ్ఞానంతో గాని, కర్మలతో గాని నిమిత్తం లేదని భావించవచ్చును. ఆటవికులు మున్నగువారి మూఢ భక్తికి తృప్తిపడి వారిని భగవంతుడు అనుగ్రహించినట్లు పురాణగాథలు చెప్తున్నాయి. అలాటి సందర్భాలు చాలా అరుదుగా కానవస్తాయి.

కేవలం భక్తి మార్గాన్నే ఆధారంగా చేసుకోని వారు కర్మ మార్గాన్ని అవలంబిస్తారు. తమకు విహితాలైన కర్మలను యధావిధిగా ఆచరించడం వారి పద్ధతి. ఆ మార్గాన్ని అనుసరించినా, వారికి జ్ఞానంతో ప్రమేయం లేకపోలేదు. "బ్రహ్మ సత్యం, జగన్మిథ్యా" అని తెలుసుకొని ఆత్మను గురించి తగిన అవగాహన ఉన్నప్పుడే వారి కర్మాచరణ సక్రమంగా కొనసాగుతుంది. శ్రీకృష్ణభగవానుడు ఆత్మ తత్త్వాన్ని వివరణగా బోధించిన తర్వాతనే అర్జునుడు, దానిని బాగుగా గ్రహించి, భగవానుని ఆదేశానుసారం కర్మాచరణకు సంసిద్ధుడైనాడు. "నష్టో మోహః స్మృతిర్లబ్ధా" అని తన అజ్ఞానం నశించి తత్త్వం అవగాహన అయినదని తన గురుబంధు మిత్రుల నెదిరించి యుద్ధానికి పూనుకొని విజయం సాధించాడు.

"పక్షి బాగా ఎగరడానికి, దానికి రెండు పార్శ్వాలయందును రెక్కలు ఉంటాయి. రెండు రెక్కలూ సరిగా ఉన్నప్పుడే అది ఎగరగలదు. ఒక్క రెక్క మాత్రం ఉంటే ఎగరడం సాధ్యంకాదు. ఆ విధంగానే ముక్తిని పొందడానికి జ్ఞాన,కర్మ మార్గాలు రెండున్నూ అవసరమే" అని తత్త్వజ్ఞుల అభిప్రాయం. దీనిని గ్రహించి సంసార బంధ విముక్తికి పాటుపడేవారు తదనుగుణంగా నడుచుకోవలసి వుంటుంది.

–బులుసు వేంకట రమణయ్య

ముఖంలో కూడా తెలియని ఆనందం గోచరించింది. చివరికి తనే తేరుకొని" అమ్మాయ్! కీర్తి! ఇట్రా తల్లీ. ఈ ఫొటోలోని అబ్బాయి నచ్చాడో లేదో చెప్పు కొంచెం" అంటూ లాలనగా పిల్చారు.

నెమ్మదిగా అడుగులో అడుగువేసుకుంటూ తల్లివద్దకు వచ్చింది. ఆమె కళ్ళు సిగ్గుతో నేలవాలి ఉన్నాయి. అసలే అందంగా ఉండే కీర్తి సిగ్గుతో వాలిన కళ్లతో యింకా అందంగా కన్పించసాగిందాయన కళ్లకు. "కీర్తిని ఎదురు కట్నమిచ్చి మరీ చేసుకుంటామనే వారుకూడా వస్తారు. అంత అందమైంది మా అమ్మాయి" అని మనసులోనే దీవించారు దశరథరామయ్యగారు. "చూశారా! అమ్మాయి ముఖంలో అప్పుడే పెళ్లి కళ వచ్చేసింది" అంటూ నవ్వారు సుజాతమ్మగారు.

సిగ్గుపడుతూ తండ్రి చేతిలోని ఫొటో మ తీసుకొని లోపలికి పరుగెత్తింది

"ఏమిటో అమ్మాయి వరస? తన అభిప్రాయం చెప్పమంటే అలా పరుగెత్తిందేం?" అన్నారు ఆశ్చర్యంగా దశరథరామయ్యగారు. "లేకపోతే మీ ముందు సిగ్గువిడిచి ఎలా చెప్తుందనుకున్నారు

తల్లిదండ్రులూ మారండి

అది నాబిడ్డండోయ్" అంటూ అనుసరించారు సుజాతమ్మగారు

"అవును నువ్వు మహాసిగ్గరివిగదూ!" అని నవ్వుతూ మడత కుర్చీలోంచి లేచి ఎదురుగా గోడమీదున్న ఫొటో దగ్గర కెళ్లి నమ్రతగా చేతులు జోడించి "రంగనాథా! ఎక్కడో నది సముద్రంలో ఆదిశేషుడిపై పరుండి నీ భార్యచే కాళ్ళు పట్టించుకుంటూ అర్ధనిమీల నేత్రాలతో నాలాంటి దీనుల గాథలను చూస్తున్నావా స్వామి! దీనబాంధవా! కష్టాల కడలినుండి గట్టెక్కించి నా కథను కంచికి చేర్చావుగదా! నెకెలా కృతజ్ఞతలు తెల్పాలయ్యా? అలాగే కీర్తి పెళ్లికూడ చేశావంటే సుజాతతో సహా వచ్చి నీ దర్శనభాగ్యం చేసుకుంటాను స్వామి!" అని మనసులో భక్తిగా మొక్కుకున్నారు.

"ఏమండీ! అమ్మాయి ఒప్పుకుందండీ!" అంటూ సుడిగాలిగా వచ్చారు సుజాతమ్మగారు మహదానందంగా. "నిజమా సుజాతా! శుభం. ఇంకేం మన కీర్తి పెళ్లికూతురైనట్టే గదా మరి! కీర్తి పెళ్లికి ఎంత ఆందోళన చెందాము అసలౌతుందా? కాదా? అన్నంత సందిగ్ధంలో పడ్డామే అలాంటిది ఆ రంగనాథుని దయవల్ల ఇంత తొందరగా సమస్యల వలయంలోంచి బైటపడ్డాము." అని కొంచెం సేపు ఆగి తిరిగి మొదలెట్టారు

ఈ దేశంలో మన నానిలాంటి యువకులు చాలమంది ఉన్నారు సుజాతా! అందే యువత నిద్రించలేదు అలాంటి యువకులను ప్రోత్సహించాలిగాని నిరుత్సాహ పర్చరాదు వాళ్లది ఉడుకుతున్న రక్తమని, వాళ్ల నిర్ణయాలు క్షణికావేశంతో ఆలోచనా రహితమైనవిగా ఊహించి మనం కొట్టిపారేయకూడదు. ఇలాంటి యువకులను వెనక్కు మరల్చే ప్రయత్నం చేసే మనలాంటి తల్లిదండ్రులున్నంతకాలం యువత నిద్రించే యుంటుంది. అందుకే మారవలసింది యువత కాదు. ముందు తల్లిదండ్రుల మనస్తత్వాలు మారాలి. వారి ద్వారా యువత మార్పు చెందాలి. ఇంతకీ నేను చెప్పేదేమిటంటే "తల్లిదండ్రులూ మారండి!" అని చాల భావావేశంతో చెప్పి భార్యవైపు చూసారు దశరథరామయ్యగారు.

ఆమె సాభిప్రాయంగా తలూపారు. □

ఫాల్గుణి డైరీ

నిర్లక్ష్యానికి ఫలితం!


దేవీపట్నానికి చెందిన మంటూరు గ్రామంలో కొండ్ల రామిరెడ్డి అనే అతన్ని వో గేద తొక్కడంతో అతని కుడిచేతి ఎముక విరిగిందట. దీనికి నాటు వైద్యం చేయించి, వో పదిహేను రోజులు జాప్యం చేయడంతో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో అతనికి అతుడి చెయ్యి ముంజేతి వరకూ తీసేయ వలసి వచ్చిందట

ఇంటి మీద పడ్డ బందిపోట్లు!

తిరుపత్తూరుకు చెందిన వి అగరం అనే గ్రామానికి చెందిన కృష్ణమాచారి అనే ఆయన ఏదో పనిమీద పాండిచ్చేరి వెళ్ళాడట. ఆ రాత్రి ఆయన భార్యా, తలిదండ్రులూ, పిల్లలూ మాత్రమే యింట్లో వున్నారట. అర్ధరాత్రి తలుపు శబ్దమయ్యే సరికి కొడుకు వచ్చాడేమో నని అతని తల్లి వెళ్ళి తలుపు తీసిందట. తీసి తీయడంతోనే ముఖానికి ముసుగులు వేసుకున్న వో నలుగురు వ్యక్తులు తుపాకులతో బిలబిల లోపలకు ప్రవేశించి, పేల్చి చంపుతామని బెదిరించి నగానట్రా నగదూ గట్రా సుమారో 40 వేల కిమ్మత్తు చేసేవి ఎత్తుకు చక్కాపోయారట

కూతుర్ని చేసుకో లేదని కానిస్టేబుల్‌ని సస్పెండ్ చేసిన ఎస్. ఐ.!

తన కూతుర్ని పెళ్ళి చేసుకో లేదని భద్రాచలానికి చెందిన సబ్ ఇనస్పెక్టరు సాంబయ్య గారు తన వద్ద పని చేసే కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మీద ఏవేవో నేరాలు మోపి, సస్పెండు చేశారట. వెంకటేశ్వర్లుని తన కూతుర్ని పెళ్ళి చేసుకోమని బ్రతిమాలి, అలా చేసుకుంటే మంచి రికార్డు వ్రాసి, ప్రమోషను వచ్చేలా చేస్తానని ఆశ చూపాడటా సాంబయ్య గారు. అయినా ఆ వెంకటేశ్వర్లు వేరే సంబంధం చూసుకుని, వివాహం చేసుకునే సరికి సాంబయ్య గారు పగబట్టి అతన్ని సస్పెండు చేశారట- ఇదీ వరస.



ఆయుర్దాయం గట్టిదైతే.....!

నాగపూరుకు చెందిన 22 ఏళ్ళ తులిస్ బెనర్జీ అనె వుత్సాహ వతిని అదేవూరుకు చెందిన స్వరూప్ దత్ అనే యువకిశోరుడు ప్రేమించాడట. ఆ ప్రేమ నామె అంగీకరించక పోయే సరికి బోలెడు నిద్ర మాత్రలు మింగాడట. డాక్టర్లు హోరాహోరీ పోరాడి అతన్ని చావకుండా బ్రతికించారట. కోలుకున్నాక వో భవనం ఆరో అంతస్థు నుంచి ఎగిరి దూకాడట. చిన్న గాయాలతో చావు అతన్ని వొదిలేసి పోయిందట. ఫ ఇలాక్కాదని దబ్బాన్నర వార్నిష్ తాగాడట. మళ్ళ ఆసుపత్రి అతన్ని రక్షించిందట. ఆసుపత్రిలో కోలుకుంటున్న సమయంలో పమ్మి నాయర్ అనే వో మళయాళి నర్సును ప్రేమించి, తనకు సపర్యలు చేసిన ఆమెనే ఆనక పెళ్ళాడాడట.

హత్యకి దారి తీసిన అమ్మాయి తగాదా!

మద్రాసు తిరువళ్ళువర్ నగరుకు చెందిన 21 ఏళ్ళ ఢిల్లీ బాబు అనే కుర్రాడు రేషను షాపులో పని చేసే వాడట. ఒక రోజతను తన పనిలో వుండగా వో పది మంది ఆషాపుకు వెళ్ళి, అతన్ని బయటకు లాగి, కస కస పొడిచి చంపి, రికామిగా వెళ్ళిపోయారట. ఈ పని చేయించిన ఎతిరాజ్ అనే అతనికి, యీ ఢిల్లీ బాబుకూ వో అమ్మాయి విషయంగా విరోధం ఆరంభమయి, ఆనకది పెరిగి పెద్దదయి, యీ ఫలితాన్నిచ్చిందట.

హత్యకి దారితీసిన భూమి తగాదా!

పుంగనూరుకు చెందిన 45 ఏళ్ళ వై. శంకరయ్య అనే అతనికీ అవులబ్బ గురుమూర్తి అనే అతనికి పొలం సరిహద్దు తగాదా వచ్చి అది తార స్థాయి చేరి, మాటామాటా, పోట్లాటల మీదుగా హత్యకే దారి తీసిందట. గురుమూర్తి తన చేతనున్న కొడవలితో శంకరయ్య పీక తెగనరికాడట. ఈ కృత్యంలో అతనికి దేవుడు అనే వ్యక్తి సహాయం చేశాడట!

వ్యభిచారిణుల జబర్దస్తీ!

తిరునల్వేలి జిల్లాకు చెందిన విక్రమసింగపురంలో 22 ఏళ్ళ షేక్ రెండో ఆట సినిమా చూసి వస్తూండగా 28 ఏళ్ళ కమల, 21 ఏళ్ళ లక్ష్మి సరసాలాడి కామసుఖం పొందరారా అని సయ్యాటకు పిలిచారట. అతను తత్తరపడితే, మాకు డబ్బు కావాలి. అందుకుగాను మా వద్ద నుంచి కామ సుఖం తీసుకో. లేకపోతే నీ జేబులో వున్న డబ్బు మర్యాదగా యిచ్చిపో అని జబర్దస్తీ చేశారట- ఫలితంగా వారు సెంగోటయి పోలీసులకు అతిథులు అయ్యారట.

పెరిగిపోతున్న వ్యభిచారం!

వ్యభిచార మనేది యీ నాగరిక ప్రపంచంలో రానురానూ పెచ్చరిగి పోతోందని విజ్ఞులు గోలపెడ్తున్నారు. బొంబాయిలోని స్త్రీలలో కనీసం పదిశాతం వ్యభిచారం చేస్తున్నట్లు డాక్టర్ గిలాడి వో సర్వేలో కనుగొన్నట్లు పేర్కొన్నారు. ఈ వృత్తికే కేవలం అంకితమైన ఆడవారికన్నా వో లక్షకన్నా ఎక్కువున్నారట. ఇటీవల ఢిల్లీ యీ విషయంలో ముందంజ వేస్తోందట. బోర్డు కట్టుకొని వ్యభిచారిణులక్కడ పెచ్చరిగి పోతున్నారట. గృహిణులుగా చలామణి అయ్యేవారు హైక్లాసు హోటళ్ళలోని వారి కామదాహాన్ని చల్లార్చి బాగాహెచ్చు పారితోషికాలు పొందుతున్నారట.

స్కూటర్ కోసం అత్తింటి ఆరళ్ళు

ధర్మపురికి చెందిన రామయ్యపాడి అనే గ్రామంలో ప్రమీల అనే అమ్మాయికి 1981వ సంవత్సరం జనవరి 18వ తేదీన పెళ్ళయిందట! 21వ తేదీన శోభన ముహూర్తం నిర్ణయించారట. ఆ రోజు రాత్రి తనకు వో స్కూటరు కావాలని పెళ్ళి కొడుకు రాజమాణిక్యం మారాము చేశాడట. ఆ కోర్కెకు ఆడపెళ్ళివారు తూగలేనందువల్ల ఆ రోజు శుభకార్యం ఆగిపోయిందట. అది యీనాటివరకూ జరుగలేదట. ఆమెను ఆమె భర్త, అత్తింటివారూ నానా బాధలూ పెట్టి, చిత్రహింసలకు గురిచేసి, చివరికి విషం యిచ్చి చంపెయ్యడానికి కూడా ప్రయత్నించారట. ఇపుడామె అక్కణ్ణుంచి పారిపోయి పుట్టింటికి వచ్చేసి వుండిపోయిందట. □





సీరియల్

ఆరోహణ

శైలకుమార్

(గత సంచిక తరువాయి)

మరో మూడు నెలల కాలం గడిచింది

ఆ మూడు నెలల్లోనూ ఎన్నో చేదు అనుభవాలను రుచి చూశాడు చక్రవర్తి. ఆశ చూపిన వాళ్ళే కాని ఆదరించిన వాళ్ళు ఎవ్వరూ లేరు అతన్ని ఉపయోగించుకున్నారే తప్ప ఎవ్వరూ సహాయ పడలేదు నమ్మకాలు సడలి పోయి పట్టుదల బీటలు వారుతోంది చక్రవర్తిలో ధైర్యం సన్నగిల్లి పోతోంది

సినిమా రంగంలోని ఎందరినో కలిశాడు చక్రవర్తి. కొందరు ముఖం మీదే విమర్శించి పొమ్మన్నారు కొందరు అసలు మాట్లాడటానికే అవకాశం ఇవ్వలేదు కొందరు రేపు ఎల్లుండి అంటూ నెలల తరబడి తిప్పుకున్నారు అనుభవాలతో పండి పోయాడు, నిరాశతో ఎండి పోయాడు చక్రవర్తి

సినిమా రంగంలో రచయితగా పైకి వస్తానన్న ఆశ పూర్తిగా చచ్చి పోయింది చక్రవర్తిలో చేతిలోని డబ్బు కూడ అయిపోయింది ఆదాయం వచ్చే మార్గం లేక పోవటంతో బ్రతుకు సమస్య అయి కూర్చుంది చక్రవర్తికి

చక్రవర్తి దగ్గర డబ్బు అయిపోయిందని తెలుసుకున్న శశాంక ఒక రోజు హఠాత్తుగా రూము నుంచి మాయమయ్యాడు వెళ్ళి పోతూ అన్ని రోజులు పోషించిన చక్రవర్తి పట్ల కృతజ్ఞత కూడ లేకుండ అతని మంచి బట్టలు కూడా తీసుకెళ్ళాడు

చేతిలో డబ్బు, వేసుకోవటానికి బట్టలు లేక పోవటంతో దుర్భరం అయింది చక్రవర్తికి జీవితం ప్రభాకరుకు ఉత్తరం రాయాలనిపించింది ఎన్నో సార్లు కాని తన కష్టాలు తానే భరించాలని రాయలేక పోయాడు

అగ్గి పెట్టె లాంటి ఆ గదిలో ఒంటరితనాన్ని అనుభవిస్తూ చాప మీద పడుకున్నాడు చక్రవర్తి అప్పటికి అతను భోజనం చేసి రెండు రోజులు దాటింది ఆకలి కూడ చచ్చి పోతున్నట్లు అనిపిస్తోంది అతనికి సిగరెట్లు కొనుక్కోవటానికి కూడ డబ్బు లేని స్థితి

చిక్కిన శరీరంతో పెరిగిన గడ్డంతో దీర్ఘ రోగిలా వున్నాడు చక్రవర్తి

నీరసంగా లేచి కూజాలోని నీళ్ళు పంచుకుని తాగాడు సిగరెట్టు కాల్చాలని వుంది అలవాటైన ప్రాణం ఆగలేక పోతోంది

జరిగిన కథ – 10: నీలిమ ఎడబాటు వల్ల కలిగిన నిరాశతో కవి చక్రవర్తి తిరుపతి వదిలి మద్రాసు చేరుకుంటాడు కొత్త వారికి స్థానం ఇస్తానని ప్రకటించిన సత్యం వంటి డైరెక్టర్ దగ్గర కూడ ఆయనకు ఆశాభంగమవుతుంది శశాంక పరిచయమవుతాడు ఏ పనీ లేకపోయినా అందరితో పరిచయాలమీద బతికేస్తున్న శశాంక తాను కాబోయే డైరెక్టర్‌నని, తన సినిమాలో స్థానం ఇస్తానని భ్రమింపజేసి చక్రవర్తిని తన గదిలో చేర్చుకుంటాడు ఒక ప్రొడ్యూసర్ ఆఫీసులో అవకాశం కోసం అర్థించి అవమానపడి వెనక్కి తిరిగి వస్తున్న చక్రవర్తిని మరో నిర్మాత రాంబాబు పిలిపించి ఒక పాటకు అవకాశం ఇస్తాడు తన పాట మరొకరి పేరు మీద తెర కెక్కడం చూసి చక్రవర్తి ఉద్రేక పడతాడు కొత్త స్నేహితుడు కిరీటి ఆ ఉద్రేకాన్ని ఎందుకు ఆపుకోవాలో చెపుతాడు కిరీటి ద్వారా శశాంక అసలు వృత్తి తార్చడం అని తెలుసుకొని విస్తుపోతాడు చక్రవర్తి

కాల్చి పారేసిన పీకలైనా దొరుకు తాయేమోనని గదంతా వెతికాడు చక్రవర్తి రూము నిండా పీకలు పడి వున్నాయి కాని ఏదీ కాల్చ గలిగే స్థితిలో లేదు కోపం, బాధ కలిగాయి తన మీద తనకే

గదిలో ఓ మూలగా పడివున్న తన రచనల మీద పడింది చక్రవర్తి దృష్టి ఆ రచన లన్నిటినీ కాల్చేసి శైలు క్రింద పడి పోవాలనిపించింది ఆ క్షణం

ఔను తను బ్రతికి మాత్రం ఏం ప్రయోజనం ఏమి సాధించానని? ఏ గుర్తింపూ లేని బ్రతుకు మరణించినా ఆ మహానగరంలో ఎవరూ పట్టించుకోరు ఎవరూ ఓ రెండు కన్నీటి చుక్కలు రాల్చరు ఎవ్వరూ లేని తాను ఏమైతేనేం, ఎలా మరణిస్తేనేం నీలిమా, నిన్ను కోరుకున్న మనిషి జీవితం ఇలా ముగుస్తోంది

నిర్ణయానికి వచ్చాడు చక్రవర్తి తన రచనలన్నిటినీ గది మధ్యలో కుప్పగా పోశాడు వాటి పంక మరోసారి చూసుకుని అగ్గి పెట్టె చేతిలోకి తీసుకున్నాడు

అగ్గిపెట్టె తెరిచాడు చక్రవర్తి ఖాళీగా వుంది అది. రూమంతా గాలించాడు అగ్గిపుల్ల కోసం ఒకే ఒక్క అగ్గి పుల్ల అతనికి కావలసింది. ఒకే ఒక్క అగ్గిపుల్ల చాలు అతని జీవితపు చివరి నిర్ణయాన్ని ఆచరణలో పెట్టటానికి

ఎంత వెతికినా దొరక లేదు విసుగేసింది చక్రవర్తికి ఒక్క అగ్గి పుల్లకు కూడా నోచుకోని బ్రతుకు

ఉక్రోషంతో, బాధతో నీరసంగా అడుగులు వేసుకుంటూ పాండీ బజారు చేరుకున్నాడు చక్రవర్తి హమీదియా హోటలు చేరుకునే సరికి నడవలేని స్థితికి వచ్చాడు ముందుకు అడుగు వేయటానికి శక్తి లేక ఆ హోటలు అరుగు మీద కూర్చున్నాడు అంతులేని ఆకలి సిగరెట్ తాగాలన్న కోరిక

ఎన్నో కార్లు వెళుతున్నాయి ఎందరో మనుషులు పోతున్నారు ఆ రోడ్డుమీద ఎవ్వరూ పట్టించుకోలేదు చక్రవర్తిని ఎవ్వరికీ అవసరం లేదు ఆ చక్రవర్తితో

ఒక కారు వచ్చి హమీదియా ముందు ఆగింది సగం తాగిన సిగరెట్‌ను బయటికి విసిరేశాడు కారులోని వ్యక్తి కాలుతూ రోడ్డు మీద పడింది ఆ సిగరెట్టు.

ఆ కాలుతున్న సిగరెట్‌ను వెళ్ళి తెచ్చుకుందామనుకున్నాడు చక్రవర్తి

ఎవరైనా చూస్తున్నారేమో నని అటూ ఇటూ చూశాడు. బలహీనత జయించింది మనసును లేచాడు చక్రవర్తి సరిగ్గా ఆ సమయంలో కారులోని వ్యక్తి దిగి సిగరెట్‌ను బూటుకాలితో నలిపేశాడు నిరాశ ఆవరించింది చక్రవర్తిని

బయటకి వచ్చిన సర్వరుకు కావలసిన తినుబండారాలు చెప్పాడు కారులోని వ్యక్తి రాత్రిపూట రోడ్డు మీద నిలచిన కారుల దగ్గరికే తిను బండారాలను సప్లయి చేస్తారు ఆ హోటలు వాళ్ళు

కారులో కూర్చుని తింటూ యధాలాపంగా ఆ వ్యక్తి చక్రవర్తిని చూశాడు ఏదో గుర్తుకొచ్చిన వాడిలా మరింత పరిశీలనగా చూశాడు చక్రవర్తిని కారు దిగి చక్రవర్తి దగ్గరికి వచ్చాడు అతను తన దగ్గరికి వస్తున్న ఆ వ్యక్తిని ఆశ్చర్యంగా చూశాడు చక్రవర్తి

'మీ పేరు చక్రవర్తి అనుకుంటాను అడిగాడు ఆ వ్యక్తి

తన పేరు అతనికి ఎలా తెలుసో! అని ఆశ్చర్య పోయాడు చక్రవర్తి

ఔను అన్నాడు నెమ్మదిగా

తిరుపతి కదూ మీది

ఆశ్చర్యం నుంచి తేరుకోకుండానే ఆ వ్యక్తి మొహంలోకి చూస్తూ తల ఆడించాడు చక్రవర్తి

మీరిక్కడ ఈవిధంగా ఏం జరిగింది సార్' ఎంతో ఆత్రుతగా అడిగాడు ఆ వ్యక్తి

అతను ఎవరా అనుకుంటూ అయోమయంగా చూశాడు చక్రవర్తి

'నన్ను గుర్తు పట్టలేదా నేను సార్ రవిని

వెంటనే గుర్తు కొచ్చింది చక్రవర్తికి ఒకనాడు రోడ్డు మీద బొమ్మలు వేసుకున్న వ్యక్తి ఈ నాడు ఈవిధంగా కనిపించటం ఆనందమూ, ఆశ్చర్యమూ కలిగాయి చక్రవర్తిలో

రవీ నువ్వా

రండిసార్ ముందు కార్లో కూర్చోండి చక్రవర్తిని కారులో కూర్చో పెట్టాడు రవి

ఏం జరిగింది సార్ ప్రశ్నించాడు

రవి మొహంలోకి చూడ లేక తల దించుకున్నాడు చక్రవర్తి

రవీ బాగా ఆకలేస్తోంది తింటానికి ఏమైనా

రవి కళ్ళ నిండా నీళ్ళు తిరిగాయి మరో ప్రశ్న వేయకుండా రకరకాల పదార్థాలు తెప్పించాడు చాలా రోజుల తరువాత తృప్తిగా తిన్నాడు చక్రవర్తి సిగరెట్ వెలిగించి గుండెల నిండా పీల్చాడు

మిమ్మల్ని ఇలా చూస్తాననుకోలేదు సార్"

అనుకోనివి ఎన్నో జరుగుతాయి రవీ' విషాదంగా నవ్వాడు

తాను మద్రాసుకు బయలుదేరి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని విషయాలూ పూస గుచ్చినట్లు విపులంగా చెప్పాడు చక్రవర్తి తాను పడ్డ కష్టాలు, అవమానాలు అన్నీ వివరించాడు. అంతావిని నిట్టూర్చాడు రవి.

"సినీ ఫీల్డులో చెడ్డ వాళ్ళే కాదు సార్ ఎందరో మంచి వాళ్ళూ వున్నారు."

"ఆ నమ్మకం పోయింది రవీ నాకు"

మీరే అలా అంటే నేనేం చెప్పగలను సార్. నన్నే తీసుకోండి. . మీరు చెప్పిన ధైర్యంతో, మీ మాటలు ఇచ్చిన నమ్మకంతో ఇక్కడికి వచ్చాను మొదట్లో కష్టాలు పడినా ఇప్పుడు కాస్త స్థిరపడ్డాను"

గతాన్ని తలచుకుంటూ అన్నాడు రవి

'ఏం చేస్తున్నావు రవీ ఇక్కడ"

"ఆర్ట్ డైరక్టర్ని"

'చాలా సంతోషం'

'మా ప్రొడ్యూసరును మీకు పరిచయం చేస్తాను సార్ ఆయన తప్పకుండా మీతో వ్రాయించు కుంటాడు"

అవసరానికి వాడుకున్న వాళ్ళే తప్ప ఆదరించిన వాళ్ళు లేరు రవీ"

"రోడ్డు మీద అడుక్కుంటున్న నాలాంటి వాడికి ఎంతో ధైర్యం చెప్పిన మీరే ఇంత నిరాశ పడితే ఎలా సార్

ఆశించటానికి ఏమీ మిగల్లేదు రవీ"

'ఇంటికి వెళదాం పదండి కారు స్టార్ట్ చేశాడు రవి.

ఎందుకు రవీ నన్ను రూము దగ్గర వదిలెయ్"

"మీరు స్థిరపడిందాకా ఇక నా ఇంట్లోనే వుండాలి" కారు ముందుకు పోనిస్తూ అన్నాడు రవి

"వద్దు రవీ నా భారం నీకెందుకు మొహమాటంగా అన్నాడు.

"అంతమాట అనకండి" నొచ్చుకుంటూ అన్నాడు రవి

రవి ఇల్లు చేరుకున్నారు కారు పార్కు చేసి ఇంటి తాళం తీస్తున్న రవిని అడిగాడు చక్రవర్తి-

"ఇంట్లో ఎవ్వరూ లేరా రవీ".

"ఇంకా నేను ఏకాకినే సార్" నవ్వుతూ సమాధానం చెప్పాడు రవి.



ఆరోహణ

చక్రవర్తికి ప్రత్యేకంగా ఒక గదిని చూపించాడు రవి. అన్ని సదుపాయాలు వున్నాయి ఆ గదిలో.

స్నానం చేసి హాయిగా నిద్రపోయాడు చక్రవర్తి ఆ రాత్రి

మరుసటి రోజు రూముకు బకాయి వున్న అద్దెను కట్టేసి చక్రవర్తి సామాన్లు తెప్పించాడు రవి అతను చూపిస్తున్న ఆప్యాయతకు, అనురాగానికి ఎంతో కరిగి పోయాడు చక్రవర్తి ఒక రోజు క్రితం వరకూ రవి లాంటి వ్యక్తి సినిమా రంగంలో వుంటాడు అంటే నమ్మేవాడు కాదేమో

'ఇల్లెలా వుందిసార్" కాఫీ అందిస్తూ అడిగాడు రవి

"ఎటు చూసినా నీ అప్యాయత కనిపిస్తోంది' నిజాయితీగ అన్నాడు చక్రవర్తి

"పెద్దవాళ్ళు మీరలా మాట్లాడకూడదు'

"పెద్దతనం వయసునుబట్టి కాదు రవీ మనసును బట్టి వస్తుంది"

సిగరెట్ వెలిగించాడు చక్రవర్తి ఒక రోజులో నే అంత మార్పు వస్తుందని అతడు ఊహించలేదు. నమ్మశక్యం కావటం లేదు అతనికి

"రేపో ఎల్లుండో మీకు మా ప్రొడ్యూసర్ని పరిచయం చేస్తాను"

'ఎవరు రవీ ఆయన" అనుమానంగా అడిగాడు

పార్థసారథి గారని సిద్ధార్థా మూవీ మేకర్స్, గౌతమ్ ఆర్ట్‌క్రియేషన్స్, కృష్ణా అవుట్ డోర్ యూనిట్, శిల్పా ప్రివ్యూ థియేటర్ అన్నీ ఆయనవే. హిందీలో కూడ ఈమధ్య తీస్తున్నాడు'

పార్థసారథి పేరు అంతకు ముందే విని వున్నాడు చక్రవర్తి చాలా పెద్ద ప్రొడ్యూసరు ఆయన. సినిమా రంగంలో ఆయనకు చాలా పలుకుబడి వుంది అంతకు ముందే ఆయనను కలుసుకోవాలని చక్రవర్తికి అనిపించింది. కాని చిన్న వాళ్ళే ఆదరించనపుడు అంత పెద్ద వ్యక్తి గుర్తిస్తాడా అని కలుసుకోలేదు.

"అంత పెద్ద వ్యక్తి నాతో వ్రాయించుకుంటాడా" అనుమానంగా అడిగాడు చక్రవర్తి.

'ప్రయత్నిద్దాం సార్ నచ్చితే తప్పకుండా ఒప్పుకుని ఎంతో సహాయం చేసే వ్యక్తి ఆయన"

మనసులో నే సమాధి చేయ బడిన ఆశకు ఎక్కడో ఏదో కదలిక చక్రవర్తిలో

ఆర్ద్రమైన మనసుతో రవివైపు చూశాడు చక్రవర్తి ఏవిధంగా రవికి కృతజ్ఞత చెప్పుకోవాలో అర్థం కావటం లేదు అతనికి

'మీరు రెస్టు తీసుకోండిసార్ నేను భరణి దాకా వెళ్ళొస్తాను" అని వెళ్ళి పోయాడు రవి

రెండు రోజుల తరువాత, రవీ చక్రవర్తీ పార్థసారథి దగ్గరికి బయలు దేరారు బజార్హా రోడ్డులోని అతి పెద్ద అధునాతనమైన బంగళాముందు ఆగింది వారి కారు

విశాల మైన ఏర్‌కండీషన్డు గదిలో ఏవో ఫైల్సు చూసుకుంటున్న పార్థసారథి సాదరంగా ఆహ్వానించాడు వారిద్దరినీ.

'సార్ నేను చెప్పానే చక్రవర్తి అని" పరిచయం చేశాడు చక్రవర్తిని రవి నమస్కారం చేశాడు చక్రవర్తి ప్రతి నమస్కారం చేసి ఎంతో మర్యాదగా కూర్చో మన్నాడు వాళ్ళను పార్థసారథి

"ఏం చేసే వారు మీరింతకు ముందు" అడిగాడాయన చక్రవర్తిని చెప్పాడు చక్రవర్తి.

'సినిమాల కోసం పర్మినెంటు ఉద్యోగాన్ని వదలి వచ్చే సారన్న మాట" నవ్వుతూ అన్నాడాయన.

"పరిస్థితులు అలా వచ్చాయండి."

"నిజమే లెండి బలీయమైన తపన మనిషిని నిద్ర పోనివ్వదు అందుకే గదా కళాతృష్ణ తీరదంటారు "

ఎంతో సంస్కారవంతంగా ఆయన మాట్లాడుతున్న తీరు, ఎదుటి మనిషికి

ఆయన ఇస్తున్న గౌరవం చాలా నచ్చాయి చక్రవర్తికి.

"మీ నవల 'మానస వీణ' అక్కడక్కడా చదివాను మీ శైలి బావుంది' అన్నాడు చక్రవర్తిని మెచ్చుకుంటూ పార్థసారథి

"థాంక్సండి ఇన్ని రకాల వ్యాపారాలు నిర్వహిస్తూ కూడ మీరు చదవగలుగుతున్నారు అంటే మీ అబిరుచి గొప్పది" నిజాయితీగ అన్నాడు చక్రవర్తి

"ఆసక్తి వుండాలే కాని మార్గం మనసే చూపుతుంది'

"చక్రవర్తి గారికి మీరు తప్పకుండా అవకాశం ఇవ్వాలండీ" అభ్యర్థించాడు రవి.

"చూద్దాం" అన్నాడు పార్థసారథి నవ్వుతూ

తిరిగి చక్రవర్తి వైపు తిరిగాడు పార్థసారథి

"చక్రవర్తి గారూ సినిమా రచనలో సాహిత్యం కన్నా టెక్నిక్ చాలా ముఖ్యం సామాన్య ప్రేక్షకుడికి అందేలా వుండాలిడైలాగ్. డైలాగులు థియేటరులో పేలినపుడే సినిమా ఆడుతుంది. రచయితకూ పేరు వస్తుంది ఇదంతా మీకు తెలీదని కాదు"

"మాకు తెలిసింది చాలా తక్కువ మీ అనుభవం ముందు మేమెంత" అన్నాడు చక్రవర్తి నిజాయితీగ

"అలా అనకండి ఎవరి అనుభవం వారిది"

ఫోన్ మ్రోగింది అందుకుని మాట్లాడాడు పార్థసారథి. ఈ లోపల తన రచనల ఫైలు తీసి టేబులు మీద పెట్టాడు చక్రవర్తి "ఇవన్నీ నా రచనలు మీకు వీలున్నపుడు చదివి అభిప్రాయం చెప్పండి"

"సాయంత్రం ఫ్లైటుకు బొంబే వెళుతున్నాను రెండు రోజుల్లో మళ్ళీ వస్తాను. దారిలో చదువుతాను మీ రచనలు" ఫైలు తీసుకున్నాడు పార్థసారథి

చాలా తృప్తి కలిగింది చక్రవర్తికి

"చక్రవర్తి గారూ మీకు వీలైతే నేను వచ్చేటప్పటికి ఒక సబ్జెక్టు తయారు చేసి వుంచండి. రాగానే డిస్కషన్‌కు కూచుందాం"

"ఆర్టిస్టులు ఎవరండి" అడిగాడు చక్రవర్తి

సాధారణంగా పెద్ద కంపెనీలు, పెద్ద డైరక్టర్లు ముందుగా తారలను ఎన్నుకుని వాళ్ళకు అనుగుణంగా కథను తయారు చేసుకుంటారు ఆ అనుమానంతో అడిగాడు చక్రవర్తి

"మనకు కథే ఆర్టిస్టు కథనచ్చితే దాన్ని అనుసరించి ఆర్టిస్టులను ఎన్నుకుందాం" నవ్వుతూ చెప్పాడాయన

"అలాగే సార్ మీరు వచ్చేసరికి తయారు చేస్తాను" నమ్మకంగా చెప్పాడు చక్రవర్తి.

పార్థసారథి కోసం ఎవరో వచ్చి బయట వున్నారని చెప్పాడు బాయ్

"బొంబేనుంచి రాగానే మనం కలుసుకుందాం"

ఇద్దరూ లేచి బయటికొచ్చారు కారు స్టార్టు చేసి ముందుకు పోనిచ్చాడు రవి.

"ఆయన వయసు చెప్పగలవా" అడిగాడు రవి

"నలభై వుండచ్చు.'

"అలా కనిపిస్తాడు కాని యాభై దాటింది ఆయనకు సినిమా రంగంలోకి ఆయన ఒక ప్రొడక్షన్ బాయ్‌గా ప్రవేశించి ఈ రోజుకు ఈ స్థాయికి ఎదిగాడు".

"అందుకే కష్ట సుఖాలు అంత చక్కగా మాట్లాడుతున్నాడు"

ఇంటికి చేరుకున్నారు ఇద్దరూ ఆక్షణం నుంచే కథను తయారు చేయటంలో మునిగి పోయాడు చక్రవర్తి పార్థసారథి మెచ్చుకునేలా, ఒప్పుకునేటట్టుగా కథ తయారు చెయ్యాలన్న పట్టుదల అతనిలో ఈ అవకాశం పోతే మళ్ళీ రాదు. పార్థ సారథి లాంటి వ్యక్తిని మెప్పించగలిగితే తప్పకుండా అవకాశం ఇస్తాడు.

రెండు రోజుల పాటు నిద్రాహారాలు మాని రాత్రీ పగలూ శ్రమించి అకుంఠితమైన దీక్షతో ఒక కథ తయారు చేశాడు చక్రవర్తి. ప్రతి సన్నివేశమూ రవికి వినిపించి అతని సలహాలు కూడ తీసుకున్నాడు ఒకటికి పదిసార్లు ఆలోచించి పటిష్ఠంగా తయారు చేశాడు కథను.

కథ పూర్తవగానే పార్థ సారథి ఆఫీసుకు ఫోన్ చేశాడు రవి. ఆయన ఇంకా బొంబే నుంచి రాలేదని సమాధానం వచ్చింది

(ఇంకా ఉంది)



పి. ఎస్. ఆర్. చేబ్రోలు

★ పత్రిక రాగానే నేను చదివేది మీ ప్రశ్నావళి శీర్షికనే- రాజకీయ నాయకులు పాపాలకు ఫలితాలు అనుభవించేది ఎప్పుడు?

● ఎన్నికల్లో డిపాజిట్లు పోగొట్టుకున్నప్పుడే- ప్రారంభం అవుతుంది, ఒక్కొక్కప్పుడు పదవి పోగొట్టుకోవడంతో కూడా – ప్రారంభం కావచ్చు!

ఎస్. కాశీబుగ్గ

★ స్త్రీ తారలు అసలు పెళ్లి చేసుకో కూడదంది ఒక తార. దీనిపైమీ అభిప్రాయం?

● ఇంకో స్త్రీ భర్తలని పెళ్లి చేసుకో కూడదని- అనబోయి- అలా ఉవాచించిందేమో ఆ తార!

★ సృష్టిలో తీయనిది స్నేహమే నంటారు నాకు మీతో స్నేహం చేయాలని వుంది

● అలా నాకూ వుండాలి కద!!

★ సినిమాలో స్త్రీలు ధరించే నగలు అసలు బంగారానివా? నకిలీవా?

● నకిలీవే? అసలు వైతే యీపాటికి లెక్కలు తెలక తలలు బద్దలు కొట్టుకుంటూ వుంటారు నిర్మాతలు

ఎమ్. ఎస్. ఎన్. అన్నవరం

★ ఈ కులమత బేధాలు ఎప్పటికి నశిస్తాయి?

● రాజకీయవాదులు వీటిని పట్టుకు పైకి ఎగబాకడానికి చూస్తున్నంత వరకూ- ఇవి నశించవు ఓటుకి ఒ పక్క కులం- ఓ పక్క మతం వున్నన్నాళ్లూ ఇవి ప్రాధాన్యత కోల్పోవు మనలాంటి సామాన్యులం వాటికి ప్రాముఖ్యం యివ్వక పోయినా- అవకాశవాద రాజకీయాలు వాటి నెగసన దోస్తాయి?

ఎల్. ఎమ్. ఆర్. కోటబొమ్మాళి

★ ప్రేమలేని పెళ్లి పరిమళంలేని పువ్వులాంటి దంటాను మీరేమంటారు?

● ఈ రోజుల్లో అబ్బాయిలు- పెళ్లిని కట్నంతో కొలవడానికి వెనుకాడ్డంలేదు వీరికి ప్రేమెలా వస్తుంది పెపర్ ఫ్లవర్స్ అందంగా అలంకరించడానికి- బాగుంటాయనుకుంటున్నారేమో! తెలియదు

ఎమ్. ఎస్. ఆర్. కాజ

★ నాకు రచయిత కావాలని వుంది త్వరగా గుర్తింపు పొందాలంటే ముందేం రాయాలి?

● థ్రిల్లింగ్ సెక్సు సాడిస్టిక్ అబ్‌సీన్ సీరియల్ ఒకటి తక్షణం ప్రారంభించండి అదీ నే టి- రహదారి తక్షణ ప్రాచుర్యానికి

మధు, అంబుసోలి

★ ఈ సమాజంలో ఓ పెళ్లికాని అమ్మాయి- ఓ అబ్బాయితో ఒంటరిగా మాట్లాడితే- అదోలా చూస్తారెందుకు?

● అదోలా మాట్లాడుతున్నారేమోనని- లేకపోతే వంటరితనం కోరుకుంటారా అని!

★ జీవిత భాగస్వామిగా అడదానికి- భర్త ముఖ్యమా? తల్లి తండ్రులు ముఖ్యమా?

★ పుట్టింటి పెరటి నుంచి అత్తింటి తోటలో నాటిన మొక్క అవుతుంది ఆడపిల్ల అంచేత ఆమె జీవితంలో భర్త భాగస్వామి- తల్లి తండ్రులు చల్లని నీడ

కె.వి.ఆర్. ఖర్గపూర్

★ రచన చేయడం ఓ వరంలాంటి దంటారు మరి ఆ వరాన్ని ఎంతమంది సద్వినియోగం చేస్తున్నారో చెప్పండి?

● ఎవరి వరం వారు- సద్వినియోగం చేసుకుంటూనే వున్నారు!!

ఎస్. వి. జువారినగర్

★ నాతో మంచిగా వుంటూనే నా వెనకాల నన్ను చెడ్డగా మాట్లాడుకుంటున్నారు

● ఎలా తెలిసింది? ఎవరో చెప్తేనే కద? చెప్పుడు మాటలు వినడం- చాలా బలహీనత వెనక మాట్లాడే మాటలు- పట్టించుకోడం శుద్ధ దండుగ

★ మీరు ఎంతసేపూ ఆడవారినే వెనుకేసుకొస్తారు నాకు జరిగిన అన్యాయం గురించి ఒక్కసారి ఆలోచించారా?

● ఎవరికి జరిగిన అన్యాయం వారికి- చాలా దారుణంగానే వుంటుంది స్వామి స్వీయానుభవ మంత గొప్పదేముంటుంది కనుక?

ఇ.పి. ఎల్. కాజీపేట

★ ద్వంద్వార్థాలతో బూతుమాటలతో తెలుగు సినిమాలు చెడిపోతున్నాయి పొరుగురాష్ట్రాల కెడితే 'మీ సినిమా బాగుంటుందని' చెప్పుకునేట్టు లేవు మీరేమంటారు

● నాకా బాధ తప్పింది.. నేను సినిమాలు చూడ్డంలేదు

ఎన్. పి. ఆర్. మడకశిర

★ ఎంత డబ్బున్నా కొన్ని సమస్యలకు పరిష్కారం వుండదు. ఎందుచేత

● ప్రతీదీ డబ్బుతో సాధించవచ్చుననుకోడంవల్ల

ఎన్. ఎస్. బి. కోటబొమ్మాళి

★ మేం రాసే ఉత్తరాలు మీరే చదువుతారా? మీ అసిస్టెంట్లు చదువుతారా?

● నేనే చదువుతా! నేనింకా అక్షరాలు మరిచి పోలేదు?

జి. వి. కె. ఆర్. హైదరాబాదు

★ ప్రభుత్వాల ముఖ్యమైన పనేది?

● మొదటిదీ- ఆఖరుదీ- అంతా- కూడ పౌరుల పరిరక్షణే- వారికి రక్షణ కల్పించలేని ప్రభుత్వం ప్రభుత్వంకాదు

★ కీర్తి ఎలా సంపాదించాలి?

● నిజమైన కీర్తి- సంపాదించరు- తానుగా చేకూరుతుంది


★ సమస్యలు కొని తెచ్చుకునే వారి నేమనాలి?


● మనం ఏం అనక్కరలేదు ఎవరికివారు సమస్యలు- కావలిస్తే సృష్టించుకోవచ్చు కాని వాటిని ఇరుగు పొరుగులకు పంచడానికి ప్రయత్నించడం- దారుణం.

ఎం. ఎస్. ఎన్. అన్నవరం

★ ప్రతి రచనలోనూ ఏదో కొంత సామాజిక స్పృహ వుండాలన్న అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా?

● బ్రతుకుతున్న కాలాన్ని సమస్యలని కాస్తో కూస్తో ప్రతిబింబించని రచనలు రాయడం కష్టమే కదా ఏదైనా ఒక 'ఇజానికి' తగిన సామాజిక స్పృహ వుండాలనడం – సబబు కాదు □




మొటిమలు ?
బైద్యనాథ్ సురక్తాస్ట్రాంగ్
మొటిమలు, చర్మవ్యాధులకు కారణమైన అపరిశుద్ధ రక్తమునకు కారణము
అంత్ర ములు ఉదరము సరిగా పనిచేయకపోవటమే
సురక్తా జీర్ణక్రియ సరిగా జరుగుటకు సహాయపడి
చర్మమును మృదువుగాను, సుందరముగాను
చేయును.
సురక్తాస్ట్రాంగ్ మలిన రక్తమునుండి
చర్మరోగములనుండి మిమ్ములను కాపాడును.
Baidyanath
SURAKTA
STRONG.
బైద్యనాథ్ సురక్తాస్ట్రాంగ్
మొటిమలు మొదలగువాటి నివారణకు సురక్షితమైన
విశ్వసనీయమైన ఆయుర్వేద ఔషధము

ఆఖరినిర్ణయం

కె.వి.వి. సత్యనారాయణరాజు

'అయ్యగారు పిలుస్తున్నార'నే మాట వినీ వినబడడంతోనే చేతిలోని ఫైల్ మూసేసి, కుర్చీ వెనక్కి జరిపి పరుగులాంటి నడకతో బాస్ ఛాంబర్‌లోకి ప్రవేశించాడు పరమేశ్వర్రావు

అడుగుల చప్పుడు విని తలెత్తి, 'కూర్చోండి". అంటూ తన కెదురుగా ఉన్న కుర్చీ వైపు దృష్టి సారించాడు సురేంద్ర

కానీ పరమేశ్వర్రావు, కూర్చునే ప్రయత్నం చేయకుండా అతడు చెప్పబోయే విషయాన్ని రిసీవ్ చేసుకునేందుకు చెవులు రిక్కించాడు

పరమేశ్వర్రావే కాదు, ఆ ఆఫీస్‌లో పని చేస్తోన్న మరే వ్యక్తి కూడా సురేంద్ర ఎదురుగా కూర్చునే ప్రయత్నం చేయడు- ఒక్క స్టెనో గ్రాఫర్ మధుబాల తప్ప ఆమె అయినా కూర్చుంటుందంటే అతడిచ్చే డిక్టేషన్ తీసుకునేందుకు అంతే!

సురేంద్రలో హిపోక్రసీ లేదు తన క్రింది వాళ్ళను మనఃస్ఫూర్తిగానే అతడు కూర్చోమని అంటాడు కానీ ఎవరూ అతడి ఎదురుగా కూర్చునే ప్రయత్నం చేయరు

ఓసారి సెక్షన్ లోకి సురేంద్ర వచ్చినపుడు కాలుస్తోన్న సిగరెట్‌ను ఆర్పేసి దాచేయ బోయిన చలపతి దగ్గరకు వెళ్ళి తన జేబులోంచి లైటర్ తీసి వెలిగించి అతడి ఎదురుగా పట్టుకున్నాడు సురేంద్ర

'నువ్వీపని చెయ్యొద్దంటే- 'ఎందుకు చేయ కూడద'నే అహం తలెత్తుతుంది తప్ప, 'నీకిష్టమైన పని నువ్వు చెయ్'-- అన్నపుడు ప్రతివాడూ తన కిష్టం కలిగించే పని ఎదుటి వాడికేమైనా కష్టం కలిగిస్తుందా? అనే ఆలోచిస్తాడు.

ఊహల్లో తప్ప వాస్తవంలో కనబడని ఆఫీస్ వాతావరణం అక్కడ నెలకొంది - సురేంద్రక్కడ చేరినప్పటి నుంచీ

నిత్యమూ కళ్ళెదురుగా తిరిగే వ్యక్తి గురించి ఓ అవగాహనకు వచ్చేందుకు రెండు సంవత్సరాల కాలం తక్కువేమీ కాదు అయినా అతడు పైకి మాట్లాడే మాటలు తప్ప అతడు మనసులో ఏం ఆలోచిస్తూ ఉంటాడో ఎవరికీ అంతు బట్టేదికాదు

ఏ సాయం సమయంలోనూ అతడే బార్‌లోనూ దూరడం ఎవరికంటా బడలేదు అతడి దగ్గర ఎప్పుడూ సిద్ధంగా ఉండే సిగరెట్ పాకెట్, లైటర్ ఎదుటి వారి కోసమే తప్ప అతడి కోసం అతడుపయోగించగా ఎవరూ చూడలేదు ఇరవై ఎనిమిదేళ్ళ వయసతడికి ఉన్నా అతడేనాడు ఆడ దానివైపు వెకిలిగా చూడడం గానీ, చాటుగా సుఖం కొనుక్కునేందుకు గానీ ప్రయత్నించలేదు

ఆ మాట కొస్తే - అదే ఆఫీస్‌లో పని చేస్తోన్న భామలిద్దరు- అతడు చేరిన కొత్తల్లో అతడి వైపు అమితంగా ఆకర్షింపబడి తమ నతడాకర్షించేలా చేసేందుకు పాట్లు పడ్డారు తప్ప అతడేనాడూ వారి వైపు ఆకర్షింప బడినట్లుగా బయట పడలేదు.

ఎదుటి వాళ్ళ సంతోష పెట్టే గుణం ఎంత తక్కువ మందికి ఉంటుందో, ఎదుటి వారినేడిపించే గుణం కలిగిన మనుషులంత ఎక్కువగా ఉంటారు సమాజంలో అలా ఎదుటి వారినేడిపించి తద్వారా లభించే సంతోషంతో తృప్తి పడే వాళ్ళను శాడిస్టులంటారు అటువంటి శాడిస్టులు కూడా అతణ్ణేనాడూ తమ తృప్తి కోసం ఓ పావుగా వాడుకునే ప్రయత్నం చేయలేదు

ఆ ఆఫీస్‌లో పని చేసే మధుబాలకూ అందరిలానే సురేంద్రప్రవర్తన ఎంత ఆలోచించినా అర్థమయ్యేదికాదు

తన ప్రస్తుత వయసులో సగం వయసప్పటి నుంచీ వయసు పోరును తట్టు కుంటూనే ముప్పయ్యవ పుట్టిన రోజీ మధ్యనే జరుపుకుంది మధుబాల.

ఉద్యోగంలో చేరి ఏడేళ్ళయినా మొదటి రెండు మూడు సంవత్సరాలు మాత్రమే ఆమె ఏడ్చింది. తనకీ జన్మకు పెళ్ళి యోగం లేదేమోనని కానీ గత నాలుగేళ్ళ నుంచీ మనసులో ఏం బాధపడుతోందో గానీ పైకి మాత్రం అందరితోనూ నవ్వుతూ ప్రవర్తించడం అలవాటు చేసుకొంది

తనంతట తానుగా అలవాటు చేసుకుందనే కంటే కూడా అవసరం ఆమెనలా అలవాటు చేసుకునేలా చేసిందంటే సబబుగా ఉంటుంది

ఉద్యోగంలో చేరిన కొత్తల్లో సన్నగా, లేడిపిల్లలా ఉండేదామె లేడి మాంసం పులికెంత ఇష్టమో - నాజూగ్గా ఉన్న లేడీస్ అంటే అంత పిచ్చి - అప్పట్లో సురేంద్ర స్థానంలో ఆ ఆఫీస్‌లో పనిచేసిన యాభై ఏళ్ళ నరసింహానికి.

దున్నపోతును చూస్తే అతడి దేహాన్ని చూడ నక్కర్లేదు ఎలుగుబంటి నెవరైనా చూసి ఉంటే అతడి మొహం ఎలా ఉంటుందో చెప్పేటందు కంతకంటే వివరణ అక్కర్లేదు

ఉద్యోగంలో చేరిన రెండు నెలలకు ఆఫీస్ టైమ్ అయి పోయాక ఆరుగంటలకు తన చేయి పట్టుకొన్న నరసింహాన్ని చూసి వణికి పోయింది మధుబాల ఆ వణుకు నుంచి ఆమె బయట పడకుండానే ఆఫీస్‌కు ఎటాచ్ చేసి ఉన్న రూమ్‌లోకి ఆమెను చేర్చాడు నరసింహం

రాకరాక వచ్చిన ఉద్యోగం పోతే- ముష్టెత్తు కోవడమో, వ్యభిచారం చేయడమో తప్ప మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఉన్న ఆడపిల్లల్లో మధుబాల కూడా ఒకర్తె ముష్టి వాడికి ముష్టి ఊళ్ళు తిరిగినా పిడికెడు ముద్ద దొరుకుతుందనే గ్యారంటీ లేని రోజులు కనుక, వ్యభిచారిగా గడపడం కంటే ఇదే నయమనే స్థితికి ఆమె మిదడు రావడంతో - ఆమెనోదార్చ వలసిన అవసరం నరసింహానికి కనబడలేదు

ఓ ఆడది పొరపాటున పవిట వదిలేసి మగాళ్ళ ముందో అరక్షణం నిలబడితే అందుకు విపరీతార్థాలు తీయని సమాజం సమాజమే కాదు కదా? అందుకే నరసింహం టూర్ మీద వెళ్ళినప్పుడల్లా తరచూ మధుబాలను తీసుకెళ్ళడం, ఆమెతో అతిథి గృహాల్లో పనిసాకుతో బస చేయడం - ఆ ఆఫీస్‌లో పని చేస్తోన్న వ్యక్తులకు చర్చనీయాంశంగా ఉపయోగ పడడంలో వింతేమీ లేదు

నరసింహాన్నేమైనా అంటే తమ కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సను చీల్చి చెండాడుతాడు కనుక- మధుబాలను మృదు మధురంగా పలకరించడం, ఆమె దేహానికి కాళ్ళో, వేళ్ళో తగిలించడం, వెనకా ముందూ ద్వంద్వార్థాలనిచ్చే బూతు డైలాగులు వ్యంగ్యంగా విసరడం ఎంతో ప్రీతిగా ఉండేవి వాళ్ళందరికీ

వారి వ్యాఖ్యానాలు ప్రాణసంకటంగా ఉండే వామెకు మొదట్లో తనలో హాన్నాధారం చేసుకొని తనకు దగ్గరగా రాబోయిన ఓ కొలీగ్‌ను నరసింహం సహకారంతో ఆ ఆఫీస్‌కు దూరంగా తరిమి కొట్టాక ఆమెలో మొండి తనం ప్రవేశించింది

ఇప్పుడామే మగవాళ్ళను పిలిచి కవ్విస్తుంది అలా కవ్వింప బడి మనసులు పాడు చేసుకున్న ఒకరిద్దరు మగవాళ్ళనామె ఎక్కడ దెబ్బ కొట్టాలో అక్కడ కొట్టింది అదరిమిలా ఆమె జోలికి వెళితే దీపం దగ్గరకు చేరిన శలభాల గతే తమకూ పడుతుందని భావించిన మగవాళ్ళామెకు దూరంగా ఉండసాగారు.

తన అనుభవం తనకిచ్చిన ధైర్యంతో ఒకరిద్దరు మగ వాళ్ళను తన దగ్గరకు చేరే అవకాశాన్నివ్వక పోలేదు మధుబాల. అంత మాత్రాన ఆమె వారిని ప్రేమించిందనేందుకు వీలు లేదు అదో బిజినెస్ డీల్‌లాంటిదంతే!

మనసుచంపుకొని బ్రతుకుతున్న మధుబాల తనకు తెలియకుండానే సురేంద్ర వైపు ఆకర్షితు రాలైంది కానీ మలిన మైన తన మనసు కతణ్ణి ఆకర్షించే యోగ్యతా, పరాధీన మైన శరీరానికతణ్ణి కోరే అర్హతా ఉన్నాయని ఆమేనాడూ అనుకోలేదు

★ ★ ★ ★ ★

"నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలను కుంటున్నాను మీ అభిప్రాయం తెలుసుకోవచ్చా?"

ఎన్నడూ ఆఫీసు విషయాలు తప్ప మరో మాట మాట్లాడని సురేంద్ర, ఆ రోజు ఏ ఉపోద్ఘాతమూ లేకుండా తననలా అడగడంతో, అణువిస్ఫోటనం జరిగినట్లుగా ఆమె మనసు కంపించి పోయింది ఆ

పరిస్థితి నుంచి తేరుకుని మామూలుగా కావడానికి చాలా సమయం పట్టిందామెకు.

"మీ మనసేమిటో తెలుసుకోకుండా నా కోరికను బహిర్గతం చేయడం మీకు కష్టం కలిగిస్తే చెప్పండి. ఈ విషయం ఇంతటితో మరచిపోదాం." అంటూ ఫైల్ అందుకున్నాడు సురేంద్ర.

ఆమె కంగారు పడింది.

'అహ... అసలు మీకు నాగురించి .... " అంటూ ఏదో చెప్ప బోయింది.

చిరునవ్వు నవ్వి అన్నాడు సురేంద్ర– "గతం నాకు అనవసరం. మీశీలం ఎటువంటిదైనా ఫర్వాలేదు. మీ గురించి ఎన్నో కథలు విన్నాను వాటిలో నిజమున్నా కూడా వాటిని కథలుగానే భావించగల స్థైర్యం నాకుంది. మీరాలోచించాల్సిం దల్లా ఒకే ఒక్క విషయం– నాతో పెళ్ళి మీ కిష్టమా? కాదా? అదేది అంతే!"

మధుబాల గుండె ఒక్కసారి ఆగి కొట్టుకొంది

సురేంద్ర పిచ్చివాడు కాదుకదా? అనిపించిందామెకు.

భార్య పరాయి మగాడితో మాట్లాడితేనే గింజుకు పోయే మహాను భావులున్న ఈ లోకంలో సురేంద్ర లాంటి వ్యక్తులుంటారంటే ఎందుకో నమ్మశక్యం గాలేదామెకు అయినా అతని మాటల ధోరణి చూస్తే తన గురించి అంతా తెలిసే తనను చేపట్టేందుకు సిద్ధమైనట్టున్నాడు. అతడాలోచించని శీలం గురించి తను బుర్ర పగుల గొట్టు కోవడం ఎందుకు?

"మరోసారి ఆలోచించు కోండి. నాకంటే సుమారు రెండు మూడేళ్ళు చిన్నవారే అయి ఉంటారు మీరు నా గురించి తెలిశాక కూడా మీరు నన్ను చేసుకుంటానంటే అభ్యంతర పెట్టేందుకు నేను పిచ్చిదాన్ని కాను

నాగురించి మీరేం కథలు విన్నారో నాకు తెలియదు. కానీ ఆ కథల సారాంశం – నాకు శీలం లేదనే విషయమే అయితే మాత్రం నిజం' అంటూ అతడిగదిలోంచి లేచి వచ్చేసింది మదుబాల

* * * * *

సురేంద్ర, మధుబాలను పెళ్ళి చేసుకున్నాడనే వార్త – ఆ ఆఫీస్‌లో సంచలనం కలిగించింది

కొలీగ్స్ అంతా ఆరోజు మందు పార్టీ చేసుకున్నారు.

తమతో పని చేసే మగవాళ్ళకు గతంలో వీలైనంత దూరంగా ఉండే అరుణ, అపర్ణ లిద్దరూ అదే విషయం గురించి పదే పదే మాట్లాడారు మగ కొలీగ్సుతో.

వాళ్ళిద్దరికీ పెళ్ళి కాలేదింకా. ఇద్దరికీ సురేంద్ర మీద ఆశ ఉండేది గతంలో. కానీ ఈ సంఘటనకు



తట్టుకో లేక ప్రత్యర్థులిద్దరూ ఏకమయ్యారు. కసిగా తిట్టుకున్నారతన్ని. మధుబాల లాంటి శీలం చెడిపోయిన ఆడదాన్ని చేసుకున్నాడంటే అందు కతడి గొప్పదనం కాక- అతడి లోనూ తత్సమాన మైన లొసుగేదో ఉండడమే నని తీర్మానించారు.

అటువంటి వాడు తమను చేసుకోనందుకు తామెంత అదృష్ట వంతులమో? అని ఒకరినొకరు అభినందించు కున్నారు.

మనసనేది లేనివాడు మనిషని పించుకోడు బాహాటంగా నిరసనను, హేళనను వ్యక్తం చేసిన ప్రతి వ్యక్తీ మనసులో సురేంద్రను అభినందించక పోలేదు

ఆరాత్రి జరిగిన మందు పార్టీలో మగవాళ్ళంతా ఒక నిర్ణయం తీసుకున్నారు. తత్ఫలితంగా-

మర్నాడు బజర్ చప్పుడు నాలుగైదు సార్లు వినిపించాక గానీ ఆఫీస ప్యూన్. సురేంద్ర గదిలోకి వెళ్ళలేదు. వెళ్ళిన వాడు ఎప్పటిలా వినయంగా నిలబడక పోగా, నిర్లక్ష్యంగా చూశాడు సురేంద్ర వైపు.

అర్జంట్ మేటర్ డిస్కస్ చేసేందుకు పరమేశ్వర్రావుకు కబురు పెడితే అతడు పాంటు జేబుల్లో చేతులు పెట్టుకొని వీలైనంత ఠీవిగా ఛాంబర్‌లోకి ప్రవేశించి ఎదురుగా ఉన్న కుర్చీని చప్పుడయ్యేలా లాగి కూర్చుని రెక్లెస్‌గా చూశాడు సురేంద్రవైపు - 'ఏం డిస్కస్ చేస్తావో చెయ్యి? అన్నట్టుగా.

ఆరోజు మధ్యాహ్నం - కొద్ది రోజుల క్రితం సురేంద్రను చూసి సిగరెట్ ఆర్పేసిన చలపతి - రింగులు రింగులుగా పొగ వదులుతూ విలాసంగా చేతిలోని ఫైల్‌ను సురేంద్ర ఎదురుగా ఉన్న టేబిల్ మీద పడేసి-'నీకేం కావాలో చూసుకో' అన్నట్టుగా వెళ్ళి పోయాడు.

రెండ్రోజులు గడిచాక మధుబాలకు వినబడేలా మిత్రురాలితో అంది అరుణ- "బాగానే వల్లో వేసుకుందే!"

మధుబాలను ఓరకంట చూస్తూ అరుణతో

ఆఖరి నిర్ణయం

అంది అపర్ణ-

"వేసుకోదూ మరి? ఎంతకాలం ఊరి మీద బ్రతుకుతుంది? తన కంటూ ఓ తోడుండాలికదా?"

అరుణ మిత్రురాలి వైపు మెచ్చుకోలుగా చూస్తూ అంది- "బాగా చెప్పావ్! మనకైతే పెళ్ళిళ్ళవుతాయనే గ్యారంటీ ఉంది గానీ పాపం ఈవిడ కా గ్యారంటీ లేదు కదా?"

మరొకప్పుడైతే మధుబాల వాళ్ళిద్దర్నీ చీల్చి చెండాడేది

కానీ తనకు సురేంద్రతో పెళ్ళయ్యాక ఆఫీస్ వాతావరణమే మారి పోయింది.

వాళ్ళిద్దరే కాకుండా- మిగిలిన స్టాఫ్ కూడా తనపట్ల ఎలా ప్రవర్తిస్తున్నారో సురేంద్ర చెప్పినపుడు - తమ పెళ్ళి ఎక్కడికి దారితీస్తుందో అర్థం కాలేదామెకు. అందుకే ఆలోచిస్తూ ఉండి పోయింది చాలాసేపు

నెలరోజుల తర్వాత రాత్రి పదకొండు గంటలకు తూలుతూ ఇంటి కొచ్చిన సురేంద్రను చూడగానే అర్థమైందామెకు- అతడెక్కడ్నుంచి వస్తున్నాడో.

కాఫీ, టీలు తాగడం కూడా అలవాటు లేని వ్యక్తి బార్ కెళ్ళి త్రాగి రావడం అలవాటు చేసుకున్నాడంటే తనిక ఉపేక్షించి లాభం లేదు.

* * * * *

మర్నాడు ఇంటి కొచ్చిన సురేంద్రకు డ్రెస్సింగ్ టేబిల్ మీద మడత పెట్ట బడిన కాగితం కనిపించింది.

చేతిలో ఉన్న సిగరెట్‌ను నోట్లో ఉంచి ఆ కాగితాన్ని విప్పాడు సురేంద్ర.

"నా ప్రియాతి ప్రియమైన మీ కిలా వ్రాయ వలసి వస్తుందని నేనేనాడూ అనుకోలేదు.

ఈ జన్మకు నాకు పెళ్ళవుతుందనే నమ్మకం కోల్పోయిన సమయంలో మీలాంటి ఉత్తమ వ్యక్తికి భార్యనయ్యే అవకాశం నాకు లభిస్తుందని కలలో నైనా ఊహించలేదు నేను.

కానీ నా ఊహకు భిన్నంగా, జన్మ జన్మలకూ గుర్తుండి పోయేలా మీతో నా వివాహం జరిగింది. సమాజాన్ని లెక్క చేయకుండా నన్ను మీదాన్ని చేసుకున్న మిమ్మల్ని సమాజం ఇంత ఘోరంగా సత్కరిస్తుందనుకోలేదు.

ఒకప్పుడెంతో గౌరవించిన వ్యక్తులే మిమ్మల్ని పురుగుకంటే హీనంగా చూస్తుంటే, భరించగలిగే శక్తిని సంపాదించుకునేందుకు కొత్త అలవాట్లు చేసుకున్నారు మీరు.

ఇంత వ్యధను భరిస్తూ కూడా నన్నొక్క మాటనని మీ వ్యక్తిత్వం ముందు నేనెంతో అల్పురాలిననే భావన నన్ను నిలకడగా ఉండనీయడం లేదు.

శీలం చెడిన ఆడదాని జీవితం బాగుపరచే ప్రయత్నం చేయని సమాజం - ఒక వ్యక్తికా అవకాశం లభిస్తే అభినందించక పోగా ఏదో చేయరాని తప్పు చేసినట్టు అభిశంసిస్తోందనే విషయం తలచుకుంటే చుట్టూ ఉన్న మనుషుల మీద నాకెంతో అసహ్యం కలుగుతోంది.

నన్ను పాడు చేసిన నరసింహాన్నేమి చేయలేని సమాజం, నా జీవితానికి వెలుగు నిచ్చి నాకో నీడ చూపించిన మీ ఉనికినే సహించలేక పోతోందనే ఊహను సహించ గలిగే శక్తి నాకు లేదు.


నాతో జరిగిన పెళ్ళినో పీడ కలగా భావించి నన్ను మరచిపోయేందుకు ప్రయత్నించండి.

అన్ని విధాలా సమాజం చేత ఆమోదించబడిన అనుకూలవతి యైన వ్యక్తి మీకు భార్యగా లభించాలని మనసారా కోరుకుంటూ,

-నిన్నటి మీ మధుబాల'


చేష్టలు దక్కి నిలబడి పోయిన సురేంద్ర, అక్షణాన్నే ఒక నిర్ణయం తీసుకున్నాడు- ఈ లోకంలో మధుబాల ఎక్కడున్నా వెదికి పట్టుకొని ఆమెతో నే మిగిలిన జీవితం గడపాలని □





రైతు సౌభాగ్యానికి నాగార్జున యూరియ





అన్ని పైర్లకు కీలకమైన పోషక పదార్థం నత్రజని. అధికదిగుబడులకు దోహదం చేసే ఈ నత్రజనిని పుష్కలంగా అందిస్తుంది నాగార్జున యూరియ. పంపిణీ ప్రారంభించిన అనతికాలంలోనే రైతుల ప్రీతిపాత్రంగా నిలిచింది నాగార్జున.

విశేష అనుభవం, విస్తృత విక్రయ సదుపాయాలతో, అధిక దిగుబడులకు కీలకమైన ఆధునిక వ్యవసాయ రీతులను పలు కార్యక్రమాల ద్వారా రైతులకు అందజేస్తుంది నాగార్జున ఫెర్టిలైజర్స్.

నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
NFC
నాగార్జున హిల్స్ హైదరాబాదు 500 482

పైరుకు పసిమి-రైతుకు కలిమి
నాగార్జున యూరియ

సీరియల్

ఒకటి ఒకటి మూడు

తేజోవతి



(గత సంచిక తరువాయి)

ఆ రోజు సోమవారం ..

కాష్ కౌంటర్‌లో వున్నారు ప్రసాద్... బ్యాంకిలో జనం బాగా రద్దీగా వున్నారు. ఈలోపల వెనుకనుండి వచ్చిన అతడి కొలీగ్ "ప్రసాద్. నిన్ను మేనేజరుగారు పిలుస్తున్నారు.. నేను చూసుకుంటాను లే వెళ్ళు అన్నాడు.

మేనేజరుకు తనతో అర్జంటు పని ఏం వచ్చిందో తెలియక తికమక పడుతూనే మేనేజరు రూమ్‌లో కెళ్ళాడు...

'ప్రసాద్ .. ఈయన డాక్టరు శ్యామసుందర్‌గారు... నా బెస్ట్ ఫ్రెండ్... ఈయన మీతో మాట్లాడాలట..." అని, "డాక్టరుగారూ . యితడే మీరడిగిన ప్రసాద్‌గారు " అని పరిచయం చేశారు.

డాక్టరుగారు లేచి షేక్‌హాండ్ యిస్తూ, "గ్లాడ్ టు మీట్‌యూ. ' అని, "నేను మీతో మాట్లాడాలి ... కొంచెం టైము స్పేర్ చెయ్యగలరా?" అని అడిగారు

"అఫ్‌కోర్స్... కానీ కౌంటర్‌లో" అర్ధోక్తిలో ఆగిపొయ్యాడు మేనేజరుగారి వైపు చూస్తూ .

'నేను అడ్జస్టు చేస్తానులే. . వెళ్ళండి."

ప్రసాద్, శ్యామసుందర్‌గారూ యిద్దరూ బయటకు వచ్చాక, "చెప్పండి." అన్నాడు ప్రసాద్ ఆయన వైపు తిరిగి..

"నాతో బాటు హోటలు రూమ్‌కు రావడానికి అభ్యంతరమా?" అన్నారు శ్యామసుందర్‌గారు కారు ఫ్రంట్‌డోర్ తెరుస్తూ.

ఆయన్ను ఒక్కసారి పరిశీలనగా చూసి,

'మీరు ఎక్కడికి రమ్మన్నా రావడానికి నాకు అభ్యంతరం లేదు " అన్నాడు ప్రసాద్ ఫ్రంట్‌సీట్‌లో కూర్చుంటూ.

కారులో యిద్దరూ మౌనంగానే వున్నారు. ఇద్దరూ ఒకర్ని ఒకరు ఎసెస్ చేసుకుంటూ ఆలోచనల్లో వున్నారు

ఆయన తనుంటున్న హోటలు దగ్గరకు డ్రైవ్‌చేసి కారు పార్కు చేశారు ..

> జరిగిన కథ – 13: అత్త ఆరళ్ళ కారణంగా ఇంట్లోంచి వెళ్ళిపోయిన సీత, ఐదు సంవత్సరాల తర్వాత లక్ష్మి పేరుతో శ్యామసుందర్‌కు కనిపిస్తుంది. రెండు నెలల కోసం తన దగ్గరికి తెచ్చుకున్న శ్యామసుందర్ లక్ష్మిలో నుంచి సీతను బైటికి తీసుకు రావడానికి ప్రయత్నిస్తుంటాడు. కేరళ యాత్రతో వాళ్ళిద్దరూ సన్నిహితమవుతారు. కన్యాకుమారిలో సముద్ర స్నానం సమయంలో లక్ష్మి మెడలో మంగళసూత్రం శ్యామసుందర్ కంటబడుతుంది. కోవళం బీచిలో రాత్రి పూట ఉండి పోవలసి వచ్చి, ఒకే గది కాటేజిలో గడపవలసి వచ్చినప్పుడు వాళ్ళిద్దరూ ఒకటవుతారు. ఇన్నాళ్ళూ రహస్యంగా ఎందుకున్నావని శ్యామసుందర్ ప్రశ్నించగా లక్ష్మి తన కథ చెప్పడానికి ఉద్యుక్తురాలవుతుంది.

లోపలికి వెళ్ళాక. "కూర్చోండి" అని కుర్చీ చూపించి కాఫీకి ఆర్డరిచ్చారు. .

ప్రసాద్ గదంతా పరికించి చూస్తున్నాడు ఆయనున్న ఆగది ఆయన అంతస్థును తెలియచేస్తుంటే, ఆయన డ్రైవ్‌చేసిన కారు ఆ అంతస్థును కన్‌ఫర్మ్ చేస్తుంటే ఏదో ఆలోచిస్తున్న ప్రసాద్‌కు ఎదురుగా వచ్చి కూర్చుంటూ, "కాఫీ తీసుకోండి." అన్నారు అప్పుడే వెయిటర్ తెచ్చిపెట్టిన కాఫీని అందిస్తూ...

కాఫీ తాగాక సిగరెట్ వెలిగించుకోబోతూ ప్రసాద్‌కు ఆఫర్ చేశారు 'నో థాంక్‌యూ.. అలవాటులేదు." అన్నాడు ప్రసాద్...

డాక్టరుగారు సిగరెట్ వెలిగించుకుని తాపీగా పొగపీలుస్తూ, "సీత హైదరాబాదు వచ్చాక ఏం జరిగిందో తెలుసుకోవాలని వచ్చాను నేను " అన్నారు రింగులుగా వదులుతున్న పొగలోంచి ప్రసాద్‌ను పరిశీలనగా చూస్తూ...

"సీత!" వులిక్కిపడ్డాడు ప్రసాద్... "సీత హైదరాబాద్ రావడం ఏమిటి?" అయోమయంగా చూశాడు.

"ఇప్పుడు కాదు... అయిదు సంవత్సరాల క్రితం సీతను మీరు కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో మీట్ అయిన తర్వాత "

"సీతను నేను కలుసుకున్నానని మీకెళ్ళా తెలుసు??' ఆశ్చర్యంగా అడిగాడు ప్రసాద్..

నవ్వారు శ్యామసుందర్‌గారు.

"ఆ విషయం తెలిసింది మీకూ, సీతకే. మీరు నాకు చెప్పలేదు కనుక. యిక ఎవరు చెప్పివుంటారో వూహించలేరా?'

"అంటే అంటే. సీత బ్రతికుందా!" అదిరి పడ్డట్టు చూశాడు ప్రసాద్ అవునని తలూపారు శ్యామసుందర్‌గారు...

"అమ్మయ్య " ఒక్కసారి మనసు ,తేలికపడ్డట్టు వూపిరి పీల్చి వదిలేసి టీపాయ్ మీదున్న మంచినీళ్ళు గడ గడ తాగి కుర్చీలో వెనక్కువాలాడు ప్రసాద్ . తనమీదున్న పెద్దబరువు దిగిపోతే కన్పించే రిలీఫ్ కన్పించింది అతడిలో .

ఒక్క రెండు నిముషాలు అలా రిలాక్స్ కానిచ్చి ఆ తర్వాత, "ఇప్పుడు చెప్పండి ఏం జరిగిందో" అన్నారు శ్యామ సుందర్‌గారు

వెంటనే జవాబు చెప్పకుండా ప్రసాద్–

'సీత బ్రతికే వుంటే – ఎక్కడున్నట్టు?" అని అడిగాడు.

"నాదగ్గరే "

ఆయన వైపు పరిశీలనగా తృటికాలం చూసి అన్నాడు ప్రసాద్

"సీత మీ దగ్గరవుంటే.. సీతే చెప్పివుండాలి కదా ఏం జరిగిందో "

"అసలు తెలియకుండా వుంటే మీ దగ్గరకు రాను గదా . కానీ అన్ని డిటెయిల్సు తెల్సుకోకుండా లీగల్‌గా ప్రొసీడవడం యిష్టం లేక .."

"లీగల్‌గా నామీద ప్రొసీడవాలనా?!" ప్రసాద్ అడిగాడు. డాక్టరుగారు నవ్వారు ..

"మీ మీద ఎందుకూ... సమయానికి నా భార్యను ఆదుకున్నందుకా!"

"వెల్... మీకామాత్రం తెలిస్తే చెప్పడానికి నా కభ్యంతరం లేదు... కానీ... మీకు ఎంతవరకూ తెలుసో... ఎంతవరకూ చెప్పచ్చో నాకు తెలియటం లేదు."

"నాకు అన్ని విషయాలూ కావాలి.... చాలా ఫ్రాంక్‌గా కావాలి".

ప్రసాద్ మళ్ళీ ఒక్క నిముషం ఆగాడు...

"సీత నాకు నిశ్చితమైన పిల్లని... ముహూర్తాలు కూడా పెట్టుకున్నారని.... నేను శుభలేఖలు కూడా అచ్చు వేయించుకున్నానని... పెళ్ళికి ముందే ఆ అమ్మాయి నాదగ్గరికి వచ్చి కట్నం తీసుకోవద్దని బ్రతిమిలాడిందని మీకు తెలుసా?"

డాక్టరు గారు తలాడించారు...

"ఆ రోజున ఆ అమ్మాయి కోరినట్టుగా పెళ్ళి చేసుకో గలిగిన స్థితిలో నేనుంటే సీత నా భార్య అయివుండేది... యిన్ని అనర్థాలు కూడా జరిగి వుండేవి కావేమో...." ఎక్కడో ఆలోచిస్తూ అన్నాడు ప్రసాద్....

శ్యామసుందర్ గారు చిన్నగా నవ్వారు...

"పెళ్ళి అనేది ఎవరెవరికి రాసి పెట్టి వుంటే వాళ్ళకు జరుగుతుంది... యిక మిగతావంటారా... అలా జరగాల్సి వుంటే జరక్కుండా తప్పించుకోడం ఎవరితరం?" అని, "ఇప్పుడు చెప్పండి జరిగిందంతా వివరంగా" అన్నారు.....

ప్రసాద్ కుర్చీలో వెనక్కు వాలి కూర్చున్నాడు... ఎలా మొదలు పెట్టాలో ఆలోచిస్తుండగా అడిగారు శ్యామసుందర్ గారు...

"ఎనీ హాట్ డ్రింక్స్?"

"నో.... థాంక్స్.... సిగరెట్టే అలవాటు లేని వాడిని... అంతేకాదు... హాట్ డ్రింక్స్‌ను ఎఫర్డ్ చెయ్యగలిగే పరిస్థితిలో నే వుంటే... సీతను చేజార్చు కోవలసిన పరిస్థితి... యీ కథ యీ మలుపు తిరిగే అవకాశం లేదని.... మళ్ళీ గుర్తు చేస్తున్నాను".

శ్యామసుందర్ కుర్చీలో యిబ్బందిగా కదిలారు.... ఏం జరిగిందో వినడానికి సిద్ధంగా వున్నానని సూచిస్తూ... ప్రసాద్ వెనక్కి వాలి ఏదో ఆలోచిస్తూ అయిదు సంవత్సరాల వెనుక జ్ఞాపకాల పుటలు తిరగేస్తూ అన్నాడు.

"ఆరోజు కృష్ణా ఎక్స్‌ప్రెస్ సరిగ్గా టైముకు బయలుదేరింది.

బయల్దేరిన బండిలోకి హడావుడిగా ఎక్కిన నేను ఎక్కడ కూచోవాలా అని చుట్టూ కలయ చూచాను. జనరల్ కంపార్టుమెంటులో ఒక మూల వొదిగి బితుకు బితుకు లాడుతూ కూర్చుని వుంది సీత...

ఆ అమ్మాయిని చూడగానే మొదట చెప్ప లేనంత కోపం వచ్చింది నాకు...

కోపం ఎందుకంటారేమో... పెళ్ళి ఆవిధంగా ఆగిపోవడం నాకు నలుగురిలో తలవంపులు తేవడమే కాదు... నాకెన్నో సమస్యల్ని తెచ్చి పెట్టింది...

నా పెళ్ళితో బాటు నా చెల్లెలి పెళ్ళి కూడా ఆగిపోయింది.

కట్నం తర్వాత ఇస్తామని, అనుకున్న వేళకు ముహూర్తం కానిమ్మని



ఒకటి ఒకటి మూడు

బ్రతిమిలాడాను. వాళ్ళు పెళ్ళి కూడా పోస్టుపోను చెయ్యండన్నారు..

దాని వుద్దేశం తెలుసు కనుక ఆ ఆశ వదిలేశాను...

బోలెడు అప్పు చేసి పెళ్ళి ప్రయత్నాలు చేశాము.... అవన్నీ వృధా అవడమే కాదు నేను ఎన్నో ఆర్థికవత్తిడులు కూడా తట్టుకోవలసి వచ్చింది..

పైగా అందరూ మొఖాన అడగడం.... పెళ్ళాగి పోయిందటగా అని.... ఆ పరిస్థితుల్లో మా మేనేజరుకు అంతా వివరంగా చెప్పుకుని ట్రాన్స్‌ఫర్ చెయ్యమని అడిగాను.. ఆయన హెడ్డాఫీసు వాళ్ళతో మాట్లాడి హైద్రాబాద్ ట్రాన్స్‌ఫర్ చేయించారు....

అక్కడకు వెళ్ళి జాయిన్ అయిన తర్వాత యిక్కడికి వచ్చాను... ఫామిలీని తెనాలి నుండి మా వూరికి మార్చాను ఖర్చు కలిసివస్తుందని. అలా అన్ని ఏర్పాట్లూ చేసి నేను మళ్ళీ వెళ్తున్నప్పుడే కన్పించింది సీత.

మొదట నాలుగూ మొహం మీద అడగాలని ఎదురుగ్గా వెళ్ళి కూర్చున్నాను... కాని ఆ అమ్మాయిని చూశాక కుతూహలం పెరిగింది...

నన్ను కాదని ఒక డాక్టర్ను పెళ్ళి చేసుకున్న పిల్ల... మెడనిండా నగలూ గిగలూ అట్టహాసంగా వుంటుందనుకున్న పిల్ల.... తన వెంట ఎవరో తరుముకు వస్తున్నట్టు బిత్తర చూపులు చూస్తుంటే ఆసక్తి పెరిగింది...

గుర్తున్నానా.... అని పలకరించాను.

గుర్తున్నట్టు తలాడించింది.... యింకా ఏమన్నా అడుగుతుందనుకున్నాను... అడగలేదు... నేనే అడిగాను 'ఎక్కడికి వెళ్తున్నావని?'

హైదరాబాద్ అంది బెదురుతూ నాలుగు వైపులా చూస్తూ- తర్వాత మీరెక్కడికి అని అడిగింది.... నేను హైద్రాబాద్ ఫలానా బ్రాంచికి ట్రాన్స్‌ఫరయిందని చెప్పాను...

మీ వారేరీ... ఒంటరిగా వెళ్తున్నావ్.... అని అడిగాను...

ఆయన..... ఆయన బిజీగా వున్నారు... రాలేదు... అని చెప్పింది.

ఆ అమ్మాయి నాతో మాట్లాడ్డానికిష్ట పడటం లేదనిపించింది... నేను మాట్లాడకుండా తెచ్చుకున్న న్యూస్ పేపరు చదువుకుంటూ కూర్చున్నాను... అయితే మధ్య మధ్యలో సీత వెనక సీట్లో కూర్చున్నతడు... ఆ అమ్మాయితో మాట్లాడు తుండడం గమనించినా నేను పట్టించు కోలేదు. ఒకటి రెండు సార్లు కూల్ డ్రింక్స్ అవీ వస్తే ఆ వెనకసీటులో అతడు ఆఫర్ చెయ్య బొయ్యాడు... సీత తీసుకోలేదని కూడా చూశాను. చుట్టాలేమో అనుకున్నాను.

ఆరోజు కృష్ణా హైద్రాబాదు వెళ్ళేసరికి రాత్రి పదకొండున్నర అయింది... సీత... సీతతో బాటు అతడూ దిగడం చూశాను. పాంటూ షర్టూ వేసుకుని పెద్దమనిషిలానే వున్నాడతడు... నేను ఆ అమ్మాయిని గురించి యింకేం పట్టించుకోకుండానే వెళ్ళిపొయ్యాను...

మర్నాడు జస్ట్ బ్యాంకి తెరిచారు... నేను అప్పుడే నా సీటులో కూర్చోబోతుండగా వచ్చింది సీత...

మనిషి వణికి పోతోంది.... ముచ్చెమటలు పోసి తడిసి పోయినట్టుగా వుంది... నాతో మాట్లాడాలని అడిగింది....

నాకా అమ్మాయి మీద చాలా కోపంగా వుంది. మాట్లాడాలని సీత బ్యాంకికి రావడం అది రెండో సారి... నాకు వీలు కాదని చెబ్దామనుకున్నాను... కానీ ఆ అమ్మాయి కళ్ళు చాలా దీనంగా ప్రార్థిస్తున్నట్టున్నాయి.

నేను మెత్త బడ్డాను... బయటికి వచ్చాను.. ఆటోకి డబ్బులిమ్మని అడిగి, ఎప్పటిదో పాత వుత్తరం మీదున్న అడ్రసు చూపించి అక్కడికి తనను చేర్చమని అడిగింది..

నేను ఆటో వాలాకు వివరాలు చెబ్తాను - అతడు తీసుకెళ్తాడు అన్నాను.

అలావద్దు.... దయచేసి మీరు తోడొచ్చి దింపండి... నాకు హైద్రాబాదు కొత్త... అని బ్రతిమిలాడింది...

అపూటకు సెలవు పెట్టి అయిష్టంగానే బయలు దేరాను... తీరా తను చెప్పిన

అడ్రసు కనుక్కుని వెళితే అక్కడ వాళ్ళు లేరు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళి పోయి చాలా రోజులయిందిట ఎక్కడకు వేశారో ఏమిటో కూడా తెలియదని చెప్పారు వాళ్ళు.

ఇవతలికి రాగానే రెండు చేతుల్లో మొహం దాచుకుని పెద్దగా ఏడవడం మొదలెట్టింది సీత నడి రోడ్డు మీద ఆ అమ్మాయి అలా ఏడవడం నాకు చాలా యిబ్బంది కరంగా తోచింది.

ఇంకెవరన్నా తెల్సిన వాళ్ళుంటే చెప్పు అక్కడ దించుతాను అయినా నువ్విలా వస్తున్నావని మీ ఆయన ఫోను చెయ్యలేదా అని అడిగాను

దానికి సమాధానంగా కూడా ఏడుపే నాకు ఏం చెయ్యడానికీ తోచక,

మీ వూరి కెళ్తానంటే బస్సు స్టాండులో దించుతాను లేదంటే అభ్యంతరం లేక పోతే మాయింటికిరా కానీ నడి రోడ్డు మీద యిలా నిలబడ్డం బాగుండదని చెప్పాను

సరే మీ యింటికి తీసుకెళ్ళండని అన్నది ఇంటికి వెళ్ళాక కుతూహలం చంపుకోలేక ఏం జరిగిందని అడిగాను

అప్పుడు చెప్పింది తను యింట్లో నుండి వచ్చేసిన విషయం తర్వాత రాత్రి తన వెంట వచ్చిన వ్యక్తి చాలా మంచిగా అమ్మా అమ్మా అంటూ మాట్లాడాడని తను అడ్రసు కాగితం చూపిస్తే నాకు తెల్సిన ఆటో వాలా వున్నాడు అదే పేట చేరుస్తాడు నేను కూడా తోడొచ్చి మీ ఫ్రెండ్ యింట్లో దింపుతానని నమ్మించి ఆటో ఎక్కించాట్ట

ఆ ఆటోలో ఎక్కాక తనకేమయిందో తెలియదు కానీ తనకు స్పృహ వచ్చేటప్పటికి ఒక గదిలో మంచం మీద వున్నానని చెప్పింది పక్కగదిలో గోలగోలగా మాటలూ అరుపులు వాళ్ళ మాటల బట్టి తనను కొన్ని వేల రూపాయలకు ఎవరికో అమ్మేశారని రెండు రోజుల్లో వాళ్ళు ఏదో దేశానికి తనను పంపించెయ్యాలను కుంటున్నారని ఆ వచ్చిన డబ్బులు పంపకాలు కుదరక తన్ను కుంటున్నారని గ్రహించిందిట తనకు ఏదో మత్తుమందు యిచ్చారని, అప్పుడే స్పృహరాదని అనుకోడం గూడా విన్నదిట

ఆవెంటనే గదిలో నుండి తప్పించుకుని దొడ్డి వైపు గోడ ఎక్కి దూకి బయట పడ్డానని కొట్లాటల్లో వాళ్ళు గమనించి వుండరనీ చెప్పింది

మీ వారికీ, మీ అన్నయ్యకూ ఫోన్ చేస్తాను ఎవరో ఒకళ్ళు వచ్చి తీసుకు పోతారని చెప్పాను ఆ అమ్మాయి వొప్పుకోలేదు

వాళ్ళాయనగానీ, అత్తగారు గానీ యీ పరిస్థితిలో అసలు యింట్లోకి రానివ్వరని వాళ్ళన్నయ్య అయితే అత్తింట్లోంచి పారిపోయి బ్రోతల్ హౌస్‌లో చిక్కుకున్న చెల్లెల్ని అసలు క్షమించడనీ వాళ్ళు క్షమించినా యిలాంటి గొడవల్లో యిరుక్కున్న తను వాళ్ళ పరువు తియ్యడం మర్యాద కాదని అన్నది

సీతకు నేనెంతో చెప్పి చూశాను ఆ అమ్మాయి వినలేదు ఒక్కరోజు ఆశ్రయమిస్తే ఎక్కడి కయినా వెళ్ళి పోయి బతుకుతానని చెప్పింది

వాళ్ళన్నయ్య చాలా అభిమాన వంతుడని నాకు తెలుసు మీ రెలాంటి వాళ్ళో నాకు తెలియదు అందుకే సాహసం చేసి మిమ్మల్ని పిలిపించ లేక పొయ్యాను. ఒక వేళ అలా పిలిపించినా ఆ అమ్మాయి మీతో వస్తుందని కూడా అనిపించలేదు పరువుకు పోయి ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటుందని భయమేసింది

సరే ఒక్క రోజే కదానని వుండమన్నాను చెవుల దుద్దులు అమ్ముకొచ్చి పెట్టమని అడిగింది మర్నాడు అమ్మిపెడతానని చెప్పాను

కానీ నేను కానీ సీత గానీ గమనించని విషయం వాళ్ళు సీతను చేజ్ చేస్తుంటారని సీత మాయమవడం గమనించి వెంటనే వెంటాడుతుంటారని అనుకోలేదు.


మర్నాడు పొద్దుటి కల్లా పోలీసు లొచ్చారు అరెస్టు వారెంటు పట్టుకుని సీత తన భార్యనీ, నేను తన భార్యను ఎత్తుకొచ్చానని కంప్లయింటు యిచ్చాట్ట సీతను రైల్లో కలిసిన పెద్దమనిషి

దానికి సాక్ష్యంగా సీత అతడు పక్క పక్కన కూర్చున్న ఫోటో సీతను అతడు ఎత్తుకున్న ఫోటో సీత బట్టలు బహుశా సీతకు మత్తు మందు యిచ్చాక తీశారేమో ఆఫోటో అతడు స్టేషనులో నే కూర్చుని వున్నాడు

నాకు ఏం చెయ్యడానికీ తోచలేదు ఆ పరిస్థితిలో నిజం చెప్పడానికీ లేదు మీ రెవరైనా వచ్చి సాక్ష్యం యిస్తారో లేదో నాకు తెలియదు అలా మిమ్మల్ని పిలిచి పరువు పోగొట్ట డానికి సీత వొప్పుకోదనీ తెలుసు యింకేమన్నా చెబుదామనుకున్నాను కానీ అతడికి పోలీసులతో లాలూచీ వుందని వెంటనే తెలిసి పోయింది నేను ఏం చెప్పినా ముందు అతడి బార్యను అతడికి అప్పగించమంటున్నారు అలా అప్పగిస్తే ఒక్కరోజయినా ఏం జరుగుతుందో నాకు తెలుసు ఒకటి రెండు రోజుల్లో షిప్పు కెక్కిస్తారు నేను ఆలోచించుకునే లోపలే పోలీసులు నన్ను బండబూతులు తిడుతూ మాన్ హేండిల్ చెయ్యడం మొదలెట్టారు నా దగ్గర వున్న శుభలేఖ సడన్‌గా గుర్తొచ్చింది వాడు నాటకమాడు తున్నాడు నాటకానికి ఎదురు నాటకం తప్ప గత్యంతరం లేదు అందుకే సీత నా భార్య అనీ వాళ్ళే ఎత్తుకు పొయ్యారని చెప్పాను

బజారుకు వెళ్తుంటే ఎత్తుకు పొయ్యారని చెప్పాను బార్యను ఎత్తుకు పోతే పోలీసు కేసు ఎందుకు పెట్ట లేదని అడిగారు

నేనింకా తన స్నేహితురాలింటికి వెళ్ళిందను కుంటున్నానని, తను వచ్చి చెప్పే దాకా నాకు తెలియదని చెప్పాను సాక్ష్యం ఏమిటన్నారు శుబలేఖ చూపిస్తానన్నాను ఫోటోలు చూసుకో మన్నాను ఈ పోటోలు సీత నాతో మాట్లాడ్డానికి వచ్చినప్పుడు నాఫ్రెండ్ స్టూడియోకి తీసుకు వెళ్ళాను స్టూడియోలో నా ఫ్రెండ్ సీతను సింగిల్‌గా పాస్ పోర్టు సైజు పోటో ఒకటి, యిద్దరం నిలబడి వుండగా ఒకటీ తీశాడు అతడు డామ్ సైట్ వర్క్ తగలడంతో



వెళ్ళిపోతూ పెళ్ళికి పది రోజులు ముందుగానే ఆ ఫోటో ఆల్బమ్‌లో అంటించి నాకు బహుమతిగా యిచ్చి వెళ్ళాడు

మా పెళ్ళి కాన్సిల్ కాగానే చింపేద్దామను కున్నాను ఆ ఫోటోలను కానీ ఆ పని చెయ్య లేక పొయ్యాను

ఫ్రాంక్‌గా చెప్పాలంటే నాకు సీతంటే అభిమానం ఆ అమ్మాయిని చూడగానే వొప్పుకున్నాను పెళ్ళికి అమ్మ యిష్టపడక పోతే పోట్లాడి వొప్పించాను ఆ అబిమానమే ఆ ఫోటోను చింపనివ్వలేదు

పోలీస్‌లు వెళ్ళగానే సీత మీద బాగా కోపం వచ్చి కేకలేశాను తన మూలంగా ప్రతి సారీ యిబ్బందులకు గురి అవుతున్నానని యిప్పుడేం చెయ్యమంటావని అడిగాను

ఆ పరిస్థితుల్లో సీత స్టేషనుకు వచ్చి నేను తన బర్తనని అతడిని గురించి సవిస్తరంగా చెప్పింది పోటోలు శుబలేఖ చూపించాం

కానీ అతడికి పోలీసులతో లాలూచీ వుందని ముందే చెప్పాను గదా సీత తన భార్యే నని నాతో అక్రమ సంబందం పెట్టుకుని ఆవిదంగా అబద్ధాలు చెబుతోందని అక్రమ సంబంధం వున్నప్పుడు ఎప్పుడైనా యిద్దరూ కలిసి ఆ ఫోటో తీయించుకుని వుంటారని వాదించాడు చివరికి పెళ్ళి పోటోలు చూపిస్తే గానీ నమ్మమని అన్నారు

పెళ్ళి ఫోటోలు మా వూర్లో వుంటయి రెండు రోజులు గడువిస్తే తీసుకొచ్చి

మనిషి హృదిలో శిలయై

ఒక వైపు నుండి ఆవరించిన మబ్బులు
మెరుస్తున్నాయి ఉరుముతూన్నాయి
విసరుతూ కత్తులూ రాళ్ళూ సూర్యునిపై
సూర్యుని కేమయ్యేదీ తెలీదు, కాని
నేలపై వెలుగు మాత్రం కరువైంది,
ఒక వైపు నుండి మంటల పొగలు
మరొకవైపు నుండి నీడల ముసుగులు

మానవతా రూపం ఏ ముసుగులో ఎక్కడ
దాక్కుందీ కన్పించడం మానేసింది!
ఎప్పుడో కంటి వెలుగుతో నుండి
తొంగిచూస్తూ నిలిచి నిలిచి మెల్లగా
జారుతూంది కన్నీటి బిందువులై
రాగంతో స్నిగ్ధమైన హృదయం కోసం
వెదుకుతూన్నాయి కళ్ళు నాల్గు వైపులా

భయంతో హృదయ శబ్దం వేగమై దూరమైంది
మనీషా దారిద్ర్యంతో మానవాకృతి అదృశ్యమైంది
రాత్రి మండి మండి మూర్ఛిల్లిన జ్వాలలపై
ఉదయం మంచు కన్నీరు కారుస్తోంది
కన్నీరు ఆగిపోతే కథ ఏముంది ?
కథ లేకపోతే జీవితం ఎక్కడిది?
ఏ స్పందన లేంది అస్తిత్వం ఎక్కడుంది?

ద్వేషంతో ఎరుపెక్కిన చెక్కిళ్ళను
మంచుగాలి నిమురుతూంది జాలిగా
హింసతో పదునెక్కిన చూపులపై
తెల్లని పావురాళ్ళు ఎగురుతున్నాయి.
అగ్ని కురుస్తూ నెత్తురు చిందుతూ
నిలిచి ఉన్నాడు మనిషి శిలయై హృదిలో
ఉలి దెబ్బ పడంది ఏ శిల్పం రూపొందేను?

— మాదిరాజు రంగారావు

ఒకటి ఒకటి మూడు

చూపిస్తామని చెప్పాం.

ఆవిధంగా పాతది ఎప్పటిదో రీలు మీద నాలుగైదు ఫోటోలు తాళి కడుతున్నట్టు, తలంబ్రాలు వగైరా తీయించి అవి చూపించాము. అది కూడా మా బ్యాంకి మేనేజరు కల్పించుకుని అక్కడ తెలిసిన పోలీసు ఆఫీసరుకు ఫోన్ చేస్తే...

అప్పటికి పోలీసులు వదిలేశారు నన్ను.

సీత ఎక్కడికన్నా వెళ్ళి పోతానన్నది.

కానీ ఒంటరిగా పంపడానికి నాకే మనసొప్పలేదు. యింతగా వెంబడించిన వాళ్ళు అంత తొందరగా వదలరు... అందుకని ఒక్కరోజు ఆగితే బ్యాంకికి వెళ్ళి సెలవు పెట్టి.... నే నొచ్చి మద్రాసులో దింపుతానని చెప్పాను... అలాగే వుండి పోయింది సీత కూడా.

ఆరాత్రి తను లోపల పడుకుంది. నేను బయట వరండాలో పడుకున్నాను. నాకున్నది ఒక్కటే గది. పక్కవాళ్ళు కూడా లేరు. తాళం పెట్టి ఎటో వెళ్ళారు.

వరండాలో పడుకున్న నాకు అర్ధరాత్రి నన్నెవరో చుట్టు ముట్టినట్టుగా అనిపించి మెళకువ వచ్చింది.

చూస్తే యిద్దరు మనుషులు ... చాలా బలంగా వున్నారు. నాకు సమయానికి మెలుకువ రాకపోతే వాళ్ళిద్దరూ నిద్రలోనే నా గొంతు నులిమి నన్ను చంపేసి వుండేవారు....

నన్ను బండబూతులు తిడుతూ సీతను తమకు అప్పగించమని, లేకుంటే వాళ్ళ చేతుల్లో నాకు చావు మూడిందని హెచ్చరించారు.

డాక్టరు గారూ, సీత మూలంగా నేను యిబ్బందులకు గురయితే అయ్యుండవచ్చు. తాత్కాలికంగా ఆ అమ్మాయి మీద కోపగించు కుంటే కోపగించుకోవచ్చు.

కానీ నారక్షణ కోరివచ్చిన పిల్లను... వాళ్ళ కప్పచెబితే ఏమవుతుందో ఆపిల్ల బతుకు తెలిసి కూడా ఎలా అప్పగించను... అందుకే వాళ్ళతో పెనుగులాడుతుంటే ఆ గొడవకు తలుపు తెరుచుకుని సీత ఎప్పుడు వచ్చిందో తెలియదు.

ఒకడు నాగుండె మీద కూర్చుని వంగి పీక నులిమేస్తున్నప్పుడు అతడి తలమీద రోకటి బండ పడింది.

అతడు స్పృహతప్పి పడిపోయ్యాడు. అతడలా పడిపోగానే రెండో వాడు వాడ్ని భుజాన వేసుకుని గోడదూకి పారిపోయ్యాడు..

అమాయకంగా ముగ్ధలా వుండే సీతలో అంత ధైర్యం తెగింపూ వున్నాయని నేననుకోలేదు.

ఆ అమ్మాయిని మద్రాసు తీసుకు వెళ్ళి ఎక్కడన్నా హాస్టల్లో నైనా చేరుస్తానని ఎంత ఖర్చయినా చదివిస్తానని... తన కాళ్ళ మీద తను నిలబడ గలిగే దాకా నేను సాయం చేస్తానని ధైర్యం చెప్పాను.

అంత దాకా నాకా అమ్మాయి అంటే కోపం వుండేది అంతరాంతరాల్లో... ఆ రాత్రి నన్ను కాపాడ్డం కోసం అంత తెగించిన తర్వాత తనంటే నాకు అభిమానం ఎక్కువయింది. జాలి కల్గింది.

ఏమైనా సరే ఆ అమ్మాయిని చదివించాలని, ఒక అండ కల్పించాలని అనుకున్నాను. మర్నాడు బ్యాంకుకు వెళుతూ తలుపులు వేసుకుని కూర్చోమని చెప్పి వెళ్ళాను.

నేను బాంకికి వెళ్ళి పదిహేను రోజులు సెలవు పెట్టి నా ఫ్రెండ్ దగ్గర ఒక వెయ్యి అప్పు తీసుకుని యింటికి వచ్చేసరికి బాగా చీకటి పడింది. తలుపు తాళం పెట్టి వుంది... తాళం చెవి పెట్టే చోట గూట్లో తాళం చెవితో బాటు ఒక చీటీ వుంది.

"నా దురదృష్టం నన్ను వెంటాడు తూనే వుంది.... నాకు చావుతప్ప మార్గాంతరం కన్పించటం లేదు. నాకోసం వెతకకండి... మీకు యిప్పటికే చాలా యిబ్బంది కల్గించాను. నా మూలంగా మీరింకా కష్టాలు పడడం నాకిష్టం లేదు... వెళుతున్నాను..."

... ఆ చీటీ చూసి నా జీవితంలో ఎప్పుడూ బాధపడనంతగా బాధపడ్డాను. కానీ ఎక్కడని వెతకను? అంతకూ చాలా చోట్ల వెతికాను.. ఒక చోట నా దుప్పటి కన్పించింది..

బహుశా నా దుప్పటి కప్పుకుని వెళ్ళుంటుంది. ఆ పరిసరాల్లోని రైలు పట్టాలు బావులూ అన్నీ వెతికాను... చాలా పిచ్చిగా వెతికాను.

నేను అభిమానించిన పిల్ల.. నాదగ్గరికే వచ్చి జీవితం అంతం చేసుకోడం... నేను ఏమీ చెయ్య లేక పోవడం ... చాలా బాధ పడ్డాను.

మీకు గానీ, వాళ్ళన్నయ్యకు గానీ తెలియ చేద్దామను కున్నాను. మీ అడ్రసు నాకు సరిగా తెలియదు.. వాళ్ళన్నయ్యకు తెలియ చేసి యీ బాధ అతడిక్కూడా కలిగించడం ఎందుకని వూరుకున్నాను..

ఎలాగో సెలవు పెట్టాను గనుక ఆ పదిహేను రోజులూ పిచ్చిగా వూళ్ళన్నీ తిరిగి వచ్చాను.. సీత దుద్దులు అమ్మిన డబ్బులు నాదగ్గరే వుండి పోయ్యాయి.. దాన్ని తన పేరు మీదనే ఒక అనాధ ఆశ్రమానికి జమ చేశాను.

ఇంత వరకూ ప్రతి ఏటా తను నాయింట్లో నుండి మాయమైన రోజున అనాధాశ్రమానికి వెళ్ళి ఆ పిల్లలకు పండ్లో స్వీటో ఏదో ఒకటి యిచ్చి వస్తుండేవాడిని.

డాక్టరుగారూ... యిదీ జరిగిన విషయం పూసగుచ్చినట్టు చెప్పాను.. ఒక్కోసారి సీత భర్తతో చెబుతున్నానన్న విషయం కూడా మర్చిపోయి నా మనసులో మాట చెప్పేసి వుంటాను.

కానీ ఒక్కటి మాత్రం నిజం. ఆ అమ్మాయి నా ఆశ్రయం అర్థించి వచ్చిందన్న అసరాగా నేను ఏ చనువూ తీసుకోలేదు.

ఇప్పుడు చెప్పండి. సీత ఆత్మహత్య చేసుకోకుండా ఎవరు రక్షించారు?.. మళ్ళీ ఆ దుర్మార్గుల కళ్ళ బడకుండా ఎవరు కాపాడగలిగారు?"

శ్యామ సుందర్ గారు మళ్ళీ సిగరెట్ వెలిగించారు

"ఆ విషయాలు చెప్పబోయ్యే ముందు నాకు మరికొన్ని వివరాలు కావాలి అభ్యంతరం లేదుగా "

"అడగండి ... అభ్యంతరం ఎందుకు?"

"మీరూ . సీతా కలిసి మళ్ళీ ఫోటో లు తీయించుకున్నామని అన్నారు కదా

'అవును అన్నాను. కానీ ఆ పరిస్థితిలో అలా తీయించుకోడం తప్పంటారా?" సూటిగా అడిగేశాడు ప్రసాద్

"అహా .. తప్పని నేననటం లేదు.. కానీ ఆ ఫోటో లు ఎలా తీయించుకున్నారు? అందే ఫోటో కోసం జస్ట్ పోజు పెట్టి తీయించారా. లేక మళ్ళీ గుళ్ళో తాళి కట్టి . " ఆ మాట అంటుంటే డాక్టరు గారి దవడ అసంకల్పిత ప్రతీకార చర్యగా బిగుసుకున్నది.

"పెళ్ళయిన పిల్లతో మళ్ళీ పెళ్ళేమిటి ఏం లేదు మా ఫ్రెండ్ నడిగి కెమెరా తీసుకుని జస్ట్ రెండు మూడు స్నాప్స్ తీయించుకున్నాం అంతే "

'అంటే లీగల్ బైండింగ్ ఏమీ లేదుగా?'

లీగల్ బైడింగే కాదు.. మారల్ బైండింగ్ కూడా ఏమీ లేదు సినిమాలో నో నాటకంలో నో ఒక సీనులో దంపతులుగా పక్క పక్క కూర్చుని అగ్ని చుట్టూ ప్రదక్షిణం చేస్తే దంపతులు అయిపోతారా?"

శ్యామ సుందర్ గారు ఒక్కసారి ముందుకు వంగి ప్రసాద్ చెయ్యి అందుకుని షేక్ హాండ్ యిస్తూ, "థాంక్యూ మిస్టర్ ప్రసాద్ థాంక్యూ" అన్నారు

ఆయన ముఖంలో యింతదాకా కన్పించని వికాసం, సంతోషం కన్పించింది... కుర్చీలో వెనక్కువాలి ఒక్క నిముషం కళ్ళు మూసుకున్నారు .

ఆ ఫోటో స్ అన్నీ నాకివ్వడానికి మీకేమీ అభ్యంతరం లేదనుకుంటాను '

ఆ ఫోటో స్ మీకిమ్మంటే యిస్తాను లేదూ చించెయ్యమంటే చింపేస్తాను "

"లేదు నాకు హాండోవర్ చెయ్యండి ఆ తర్వాత సీతను మోసంచేసి యిదంతా చేసిన వ్యక్తుల్లో ఎవరన్నా ఆ తర్వాత మిమ్మల్ని వెంటాడినట్టుగానీ లేదా మీరు చూడ్డం కానీ జరిగిందా?"

"లేదు . మళ్ళీ నేను చూడలేదు సీత మాయమైన తర్వాత పదిహేను రోజులు నేను వూళ్ళు తిరుగుతూ గడిపాను. ఆ తర్వాత యీ వూళ్ళోనే వేరే బ్రాంచి అతడు మ్యూచువల్‌కి కావాలంటే ఆ బ్రాంచికి మారిపొయ్యాను.. దానికితోడు యిల్లు కూడా ఆ వెంటనే మార్చేశాను

అంతేకాదు... వాళ్ళకు కావలసింది సీత . ఆ సీత లేకపోయిం తర్వాత వాళ్ళకు నాతో విరోధం ఏముంటుంది?"...

"ప్రసాద్‌గారూ, వాళ్ళు మీరు పడుకున్నప్పుడు వచ్చి దాడిచేసేశారని, ఫైట్ జరిగిందని చెప్పారు గదా. అప్పుడే మీకు దెబ్బలవీ ఏమన్నా బాగా తగిలినయ్యా

ప్రసాద్ ఒక్క నిముషం మాట్లాడలేదు .. తర్వాత అన్నాడు "మా మేనేజరుగారు మిమ్మల్ని పరిచయం చేసినప్పుడు డాక్టర్ శ్యామసుందర్ అని చెప్తే నేను 'లా'లో డాక్టరేటా లేక ఎం బి బి. ఎస్. డాక్టరా అని అడగడం మర్చిపొయ్యాను "

శ్యామసుందర్‌గారు ఫక్కున నవ్వారు

"నేను ఎం బి. బి ఎస్. డాక్టరునే . సర్జరీలో పోస్టుగ్రాడ్యుయేషను 'లా'లో కాదు. . కానీ నా భార్య జీవితంలోని అత్యంత క్లిష్టమైన ఘట్టాన్ని మీతో చర్చించడానికి వచ్చేటప్పుడు లాయరును కన్సల్ట్ చెయ్యకుండా వచ్చి వుంటాననుకుంటున్నారా?' అన్నారు

ప్రసాద్ కూడా చిన్నగా నవ్వి-

"ఇట్సాల్‌రైట్. నామీద దాడి జరిగిన మర్నాడు బ్యాంకిలో సెలవు కావాలని అడిగాను అప్పటికి మిగతా సెలవులన్నీ అయిపోయినయి సిక్ లీవ్ అడిగితే డాక్టరు సర్టిఫికెట్ కావాలన్నారు

డాక్టరుగారి దగ్గరకు వెళ్ళినప్పుడు ఆయన మెడమీద కమిలిన గుర్తులు గాయాలు చూసి ఏమైందని అడిగారు. రాత్రి ఎవరో దుండగులు గొంతు నులమడానికి ప్రయత్నించారని చెబితే ఆయన పరీక్షచేసి సర్టిఫికెట్ యిచ్చారు పోలీసు కంప్లెంటు యిమ్మని ఆయన సలహా యిస్తే అలాగే యిచ్చాను కూడా అయితే మిగతా వివరాలేమీ అందులో చెప్పలేదు . యింకోసారి ఎప్పుడైనా వాళ్ళు మళ్ళీ నామీద దాడి జరిపినా యిలా పోలీసు కంప్లయింటు యివ్వడం మంచిదని యిచ్చాను "

ఒక విధంగా చాలా మంచిపని చేశారు ప్రసాద్‌గారూ యింకొక్క విషయం చెప్పండి సీత పచ్చడిబండపెట్టి కొడితే చనిపోయిన వ్యక్తి, అతన్ని గురించి ప్రశ్నించడానికి పోలీసు లెప్పుడైనా మీదగ్గరకు వచ్చారా? హత్య జరిగిందని హంతకులకోసం గాలిస్తున్నామని ఏమన్నా పేపరు రిపోర్టులుగానీ ఏమన్నా '

"అతడు చనిపొయ్యాడా! చనిపోయినట్టు ఎవరు చెప్పారు మీకు?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రసాద్

'అతడు చచ్చిపోయినట్టు మీకు తెలియదా!" మరింత ఆశ్చర్యంగా అడిగారు శ్యామసుందర్‌గారు

"మీరు మర్నాడు బ్యాంకికి వెళ్ళినప్పుడు సీత తలుపులన్నీ బిగించుకుని లోపల కూర్చుందిట కిటికీలో నుండి ఒక చీటీపడిందిట


ఆ చీకటిలో సీత కొట్టిన వ్యక్తి చచ్చిపొయ్యాడని ప్రాణానికి ప్రాణం యివ్వాల్సి వుంటుందని. తమనుండి ఎవ్వరూ కాపాడలేరని ముప్పు తనకే కాకుండా మాటిమాటికీ అడ్డం వస్తున్న ఆ బ్యాంకి కుర్రాడిక్కూడా మా చేతుల్లో చావు తప్పదని రాసివుందిట ఆ చీటీలో అది చూసి వాళ్ళు ఎంతకైనా తగ్గవాళ్ళు. తనకేకాకుండా తనకు సాయం చేసినందుకు మీక్కూడా వాళ్ళు హాని చేస్తారని . ఆ భయంతోనే ఆత్మహత్య చేసుకోవాలని రైలుకింద పడబోతుంటే మిలిటరీ ఆఫీసరెవరో ఫామిలీతో వెళుతూ ఆయన చూసి రక్షించాట్ట సీతను...


వాళ్ళే ఒక సంవత్సరంపాటు తమ దగ్గర పెట్టుకుని చదివించారట వాళ్ళకు పూనా ట్రాన్స్‌ఫరయి వెళుతూ సీతను విశాఖ పట్టణం వాళ్ళకు తెల్సిన వాళ్ళింట్లో వుంచారు ఆయన డాక్టరు మెట్రిక్ కాగానే తన నర్సింగ్‌హోమ్‌లో నర్సు ట్రెయినింగ్ యిచ్చారుట

ఆ డాక్టరుగారు చనిపోగానే ఆ నర్సింగ్‌హోమ్ నా క్లాస్‌మేట్ సుధ తీసుకుంది . సీత తన దగ్గర నర్సుగా వుంటున్నప్పుడు యీ మధ్యనే నేను చూడ్డానికి వెళ్ళడం . అనుకోకుండా సీత కన్పించడం జరిగింది

సీత అతడు చచ్చిపొయ్యాడన్న భయంతో, మీతో తీయించుకున్న ఆ ఫోటోలు తర్వాత బయటపడితే మళ్ళీ వాళ్ళు వెంట బడ్తారని వీటితో భయపడిపోయి తన వూరూ పేరూ సహితం మార్చుకుని నలుగురులోకి రాకుండా అలా గడుపుతోంది.

భయపడుతూ ఎన్నాళ్ళు గడ పగలం . యీ విషయాలన్నీ తేల్చుకోవాలనే





డి. వి. ఎస్. ఎమ్. - తిరుపతి

నా వయస్సు 24 సం॥లు నాకు కంఠంలో మూడు నెలల నుండి నెప్పిగాఉన్నది మందులు వాడినా కొంచెం తగ్గి మరలా వస్తున్నది ఒక డాక్టరుకు చూపిస్తే టాన్సిల్స్ సెప్టిక్అయినది అన్నారు ఇది మందులతో తగ్గుతుందా? ఆపరేషన్ చేయించుకోవాలా? వీటికి కేన్సర్‌కి ఏమయినా సంబంధం ఉన్నదా?

సెప్టిక్ టాన్సిల్స్ యాంటిబయాటిక్ మందుల వాడకం వల్ల తాత్కాలికంగా మామూలు పరిస్థితికి వస్తాయి. కాని అలా తరచూ వస్తూ వుంటే శస్త్రచికిత్స ద్వారా వాటిని తీసివేయవలసి ఉంటుంది. సెప్టిక్ టాన్సిల్స్‌కి కేన్సర్‌కి సంబంధంలేదు.

జె. ఎస్. - పరకాల

నాకు ముగ్గురు పిల్లలు 12, 5, 8 సం॥లు. పెద్ద పాపతో చాలా బాధపడుతున్నాము. అన్నీ చిన్న పిల్లల చేష్టలు 12 సం॥ల పిల్లలా ఉండదు. ఏది చెప్పినా గ్రహించదు ఎగరటం, ఆటలు తప్ప ఏమీ రావు 6వ తరగతి చదువుతున్నది ఇది ఏమి జబ్బు సరిగా మాట్లాడదు ప్రతివారు ఇది ఏమిటి పిచ్చిదానిలాగ చేస్తుంది అంటున్నారు దీనిని చూచి మిగతా ఇద్దరూ పాడయిపోతారని భయం

మీరు మీ అమ్మాయిని సైకియాట్రిస్టులకి చూపించండి. మెదడు పరిపక్వం చెందకపోవడం వల్ల ఇలా జరగవచ్చును. కాలక్రమేణా పరిస్థితిలో మెరుగుదల కనిపిస్తుంది.

పి. హెచ్. కె. - కొండపల్లి

నా చెల్లెలు లూపు వేయించుకున్నది రెండు, మూడు నెలలు బ్లీడింగ్ ఎక్కువగా ఉన్నదట ఇప్పుడు పదిహేను, ఇరవై రోజులకే బహిష్టు అవుతున్నదట పొట్ట ఎత్తుగా ఉన్నట్లు అనుమానంగా ఉన్నది లూపువలన పొట్ట ఎత్తు వస్తుందా? లూపు వేయించుకున్నవారు విరోచనాల మందు వేసుకోవచ్చా?

లూపు వేయించుకోవడం వల్ల పొట్ట ఎత్తుగా అయ్యే అవకాశంలేదు. ఋతుస్రావం తక్కువ వ్యవధిలోనే రావటం, అధికంగా రావటం లూపు వేసిన మొదటి కొన్ని నెలలో కొందరికి సహజమే. కాలగతిలో ఋతుస్రావం మామూలుగా వచ్చేస్తుంది. అలా కానప్పుడు లేడీ డాక్టర్ల సలహా పొందవలసి ఉంటుంది. లూపు వేయించుకున్నవారు విరోచనాల మందును వేసుకోవచ్చును.

ఎం. సి. పి. ఆర్. గుంతకల్లు

మా అన్నయ్య వయస్సు 30 సంవత్సరములు 6 సం॥ల క్రితం క్షయ రోగం వచ్చింది 2 సం॥ల తర్వాత మా అక్కయ్యకి వచ్చింది ఇప్పుడు నాకు మా తమ్ముడుకు రావచ్చునని భయముగా ఉన్నది ఈ రోగం ఎందువల్ల వస్తుంది దీనికి చికిత్స ఏమిటి?

★ కుటుంబంలో ఉన్న సంఖ్యలలో 5 శాతం వారికి మాత్రమే ఈ రోగం సోకే అవకాశం ఉంటుందని శాస్త్రజ్ఞుల అంచనా ఈ విషయం దృష్ట్యా మీరు భయపడవలసిన అవసరం లేదు ముందు జాగ్రత్తగా రోగి వాడిన వస్తువులు (గ్లాసులు, కంచాలు, టవల్స్ జేబురుమాళ్ళు) వాడకూడదు రోగి దగ్గేటప్పుడు నోటికి అడ్డంగా కర్చీఫ్ పెట్టుకోవటం అవసరం

క్షయ రోగం మైకో బాక్టీరియం ట్యూబర్కులోసిస్ అనే సూక్ష్మక్రిముల వల్ల వస్తుంది ఈ రోగానికి స్ట్రెప్టోమైసిన్, ఐ ఎన్ హెచ్, పి ఎ ఎస్, థై అసిటజోన్ అనే మందులలో ఏ రెండింటినైనా 18 నెలల పాటు వాడవలసి వుంటుంది ఆరు నెలల కొకసారి వైద్య పరీక్ష అవసరం

జి. ఎ. కె. పి. శహపురం

నా వయస్సు 18 సం॥లు చిన్నప్పటి నుండి ఎడమ వైపు బుగ్గపై పుట్టు మచ్చ ఉండేది ఇప్పుడు చిన్న కాయగా పెరుగుతూ ఉంది శరీరం కంటె కొంచెం ఎత్తుగా ఉంది అది నల్లగా పెరుగుతూ ఉన్నది

★ ఏ మచ్చ అయినా పెరుగుతూ వస్తున్నప్పుడు శస్త్ర చికిత్స వైద్యుల పరీక్ష అవసరం ఆ మచ్చను బయాప్సీ చేసి చూడటం చాలా అవసరం ఫలితాన్ని ఒట్టి చికిత్సా విధానం ఉంటుంది వెంటనే సర్జన్లను కలుసుకోవటం ఉత్తమం

జె యస్ ఆర్. ఏలూరు

నాకు 4 సం॥ల క్రితం 'థైరాయిడిజమ్' వచ్చింది ఒక డాక్టర్ జీవితమంతా ఎల్‌ట్రాక్సిన్ వాడమన్నారు అలానే వాడుతూ ఉండాలా?

★ మీకు ఉన్న జబ్బు 'థైరాయిడిజం' కాదు హైపోథైరాయిడిజం థైరాయిడ్ గ్రంధి నుంచి ఉత్పత్తి అయ్యే థైరాక్సిన్ ప్రమాణం తగ్గటం వల్ల ఈ జబ్బు ఏర్పడుతుంది ఈ జబ్బు ఉన్నవారు మాత్రలు వాడుతూనే ఉండాలి □

ఒకటి ఒకటి మూడు

నేను హైదరాబాద్ వచ్చాను దీనికి మీ సహాయం తప్పకుండా వుంటుందని అనుకుంటున్నాను అన్నారు డాక్టరు గారు

నా సహాయం ఎలాగూ వుంటుంది ఎందుకంటే యిందులో నేను కూడా యిన్‌వాల్వ్ అయ్యాను కాబట్టి కానీ సీతను వెంటాడిన ఆ ముఠా వెనుక చాలా పెద్ద హస్తం యొక్క అండదండలున్నాయని నా అనుమానం

అధికార స్థాయిలో చాలా మందితో చాలా రకాల సర్దుబాట్లు, లాలూచీలు వున్నాయి

ఆరోజున పోలీస్ స్టేషన్లో ఫోటోలు చూపించి నేను వచ్చేసేటప్పుడు అతడి దగ్గరున్న సీత ఫోటోలు నాకిమ్మని అడిగాను నా భార్యకు మత్తు మందు యిచ్చి స్పృహలో లేనప్పుడు తీశారు అవి వాళ్ల దగ్గర వుండకూడదని వాదించాను కానీ నామాట ఎవ్వరూ విన్పించుకోలేదు ఎంత ప్రయత్నించినా ఆ ఫోటోలు రాబట్ట లేకపోయ్యాను

నామీద దాడి చేశారని పోలీసు రిపోర్టు యిచ్చినా ఒక్కళ్ళు పట్టించుకోలేదు అలాంటిది

మిస్టర్ ప్రసాద్ లెటజ్ ట్రై యిప్పుడున్న మంత్రుల్లో ఒకాయన నాకు బాగా తెలుసు ఆయన నాకు సాయం చేస్తానని ప్రామిస్ చేశారు

అది చాలా పెద్దబలగం వున్న ముఠా అయ్యుంటుందనే అనుకున్నాను నిజానికి యీ రోజు వుదయం ఆయనతో మాట్లాడే మీ దగ్గరకు వచ్చాను. ఆయన దానికి సంబంధించిన మంత్రిగారికి ఫోనుచేసి మాట్లాడారు కూడా

సరే మోస్ట్ క్రిటికల్ పిరియడ్ ఆఫ్‌హర్ లైఫ్‌లో నా భార్యకు అండగా నిల్చారు ప్రసాద్‌గారు మీకు చాలా చాలా థాంక్స్

అవసరమైతే మా లాయరుగారితో కూడా మాట్లాడ్డానికి మీకు అభ్యంతరం లేదుగా?

అభ్యంతరం ఏం లేదు సీత యీ వూబినుండి బయటపడాలి సుఖంగా వుండాలనే నా కోరిక దానికోసం ఏ సాయం చేయమన్నా చేస్తాను వస్తాను డాక్టరుగారు అనేసి లేచి వెళ్ళిపోయ్యాడు ప్రసాద్

(ఇంకా వుంది)




"ప్రెషర్ కుక్కర్స్ డీలర్ నైన నేను, ఏది భద్రతగల కుక్కరో ఏది మరింత భద్రతాయుక్తమైనదో చెప్పగలను. **అయితే వాటి అన్నింటిలోను** అత్యంత భద్రమైనది న్యూ ప్రెస్టీజ్. కనుక మీరు మీ శ్రీమతికి న్యూ ప్రెస్టీజ్‌ని కొనిపెట్టారంటే, మీకు ఆమెపట్ల మిక్కిలి మక్కువ కలదని నిరూపిస్తున్నారన్న-మాట. మరియు ఆమె శ్రేయస్సుకే అత్యధిక ప్రాధాన్యాన్ని యిస్తున్నారన్న మాట-సర్వదా.

న్యూ ప్రెస్టీజ్ ఎంత భద్రమైనదో చూడండి

100% SAFE

నూటికి నూరు పాళ్ళు భద్రతను చేకూర్చే అద్వితీయమైన గాస్కెట్ రిలీజ్ సిస్టం (జి.ఆర్.ఎస్.) ఒక్క న్యూ ప్రెస్టీజ్‌కి మాత్రమే కలదు. 'వెయిట్ వెంట్'



పూడుకొనిపోయినట్లయితే, కుక్కర్ లోపల మితిమించిన ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది కుక్కర్‌కు అత్యంత సమీపములో వున్న వ్యక్తికి ప్రమాదకరంగా పరిణమించవచ్చును.

న్యూ ప్రెస్టీజ్ **అయితే**, మితిమీరి ఏర్పడిన నీటి ఆవిరి జి.ఆర్.ఎస్‌ను బయటకు నెట్టుతుంది. తత్ఫలితంగా జి.ఆర్.ఎస్. ఆవిరిని భద్రంగా, రూఢిగా క్రిందికి విడిచిపెడుతుంది. గాస్కెట్‌ను ఒక స్పూన్‌తో **లోపలికి నెట్టండి.**



అంతే, ప్రెషర్ కుక్కర్ **తిరిగి** వినియోగానికి సిద్ధంగా వుంటుంది. న్యూ ప్రెస్టీజ్ **అయితే** ఎన్నడూ **అణుమాత్రంకూడా** ప్రమాదం వుండదు. అందుచేతనే ఎట్టి పరిస్థితులలోనైనప్పటికి అది అత్యంత భద్రమైనది- సర్వదా."

భార్యపై నిజమైన ప్రేమగలవారు ప్రెస్టీజ్ వద్దని ఎట్లా అంటారు



ప్రెస్టీజ్

Prestige 25 SILVER JUBILEE 1984-85

TTK తయారి.

న్యూ ప్రెస్టీజ్ ఒక్కటి మాత్రమే 100% భద్రమైనది. న్యూ ప్రెస్టీజ్ ఒక్కదానికి మాత్రమే జి.ఆర్.ఎస్. కలదు.

MAA (S) TTP 3B TEL 85

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

అమ్మయ్యా! బ్రతికాను

అది విశాలమైన ఆవరణ చుట్టూ ఎన్నో రకాల పూల మొక్కలు, వికసించి సువాసనలను వెదజల్లుతున్నాయి అప్పటి వాతావరణం ఎంతో మనోహరంగా ఉంది కాని ఆ తోటలోనే తిరుగుతున్న స్వాతి మనస్సు మటుకు ప్రశాంతంగా లేదు కారణం ఆ ఉదయాన తన భర్త అన్న మాటలే ఆమెను ఇంకా బాధ పెడుతున్నాయి. తన కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తెలిసి కొని తనని గర్భస్రావం చేయించుకోమని బలవంతం పెడుతున్నారు తన భర్త ప్రభాకర్. కాని తనకు ఆడపిల్ల అంటే ఎంతో ఇష్టం. స్వాతికి ఇప్పటికి ఒక బాబు ఉన్నాడు. ఆ బాబు అంటే ప్రభాకర్‌కు ప్రాణం. తనకు ఇష్టమే కాని తనకు ఆడపిల్ల అన్నా ఇష్టమే

ఇంతలో 'అమ్మా' అని ఆడ గొంతుతో ఎవరో పసిపిల్ల పిల్చి నట్లయింది స్వాతికి ఎవరా అని చుట్టూ చూచింది. కాని ఎవరూ కనబడలేదు. మళ్ళీ 'అమ్మా' అనే పిలుపు వినబడింది. 'నేనమ్మా నీ కడుపులో ఉన్న పాపను' అని స్వాతికి వినబడగానే స్వాతి ఆశ్చర్య పోతూ ఎంతో ప్రేమతో 'పాపా' అని పిల్చింది. "ఎందుకమ్మా నేనంటే అంత ఇష్టం ఇంకా ఈ భూమి మీదికి రాని నాకోసం ఎందుకమ్మా కన్నీరు కారుస్తున్నావు. నాన్నగారికి నేను పుట్టడం ఇష్టం లేదు. నీకేమో ఇష్టం. ఈ సంఘంలో ఆడవారి మాట నెగ్గడం చాలా తక్కువ అమ్మా!"

"లేదమ్మా! నీవు అంటే కూడా నాన్న గారికి ఇష్టమే తల్లీ. కాని ఈ సమాజంలో ఒక ఆడపిల్లను పెంచడం కష్టమేమో నని భయ పడుతూ, నన్ను కూడా భయపెడు తున్నారు. నాన్న గార్కి నేను చెప్పి నిన్ను కని పెంచుతానమ్మ' అని ఎంతో ఇష్టంగా స్వాతి తన అభిప్రాయాన్ని



వెలిబుచ్చింది. కాని పాపనమ్మలేదు. "ఎందుకమ్మ నాలో ఆశలు రేపుతావు. నాన్న గారు నీ మాట వింటారో! ఒక వేళ నాన్నగారు నీ మాట విని నన్ను బ్రతికిస్తే, నేను కూడా అన్నయ్యలాగా బాగా చదివి, మంచి ఉద్యోగము సంపాదించి నా జీవితాన్ని సుఖ మయం చేసుకొంటానమ్మ. నన్ను కంటావు గదూ!" అని ఏడుస్తూ మాట్లాడింది పాపం. స్వాతి కన్నీరు మున్నీరుగా విలపించుచున్నది. పాప మాట్లాడే ప్రతి మాట వింటున్న స్వాతికి ఒక ప్రక్క ఆనందం, మరొక ప్రక్క దుఃఖం వస్తున్నది.

స్వాతి ఒక నిర్ణయానికి వచ్చింది. ఈ కాలంలో ఆడపిల్ల అయినా, మగపిల్లవాడైనా ఇద్దరు ఒకటే. ఒకరు తక్కువ, ఒకరు ఎక్కువ అనే బేధమును చూపకూడదు. అలా బేధమును చూపిస్తూ మన ఆడపిల్లను మనమే కించ పరుస్తున్నాము. కాదు. అలా కాకూడదు. ఈ రోజే ప్రభాకర్‌కు అన్ని విషయాలుచెప్పి నా బంగారు తల్లి ప్రాణాలను కాపాడుతాను. అబార్షన్ చేయించుకోను. కాసేపటికి ప్రభాకర్ ఆఫీసు నుంచి వచ్చి "స్వాతి" అని కేక వేస్తూ కుర్చీలో కూర్చొని షూ విప్పుకొంటున్నాడు. భర్త పిలుపు విని స్వాతి కాఫీ కప్పుతో వచ్చి నిలబడింది. ప్రభాకర్, స్వాతిని చూచాడు.. స్వాతి ముఖం ఎంతో ఆనందంతో ఉండడం చూచి ప్రభాకర్ ఆశ్చర్య పోయినాడు. స్వాతిని తన దగ్గరకు తీసుకొని, "ఏమిటి స్వాతి! ఇంత ఆనందంగా ఉన్నావు. ప్రొద్దున నేను చెప్పిన విషయాన్ని గురించి ఏమి ఆలోచించావు. అన్నాడు" ప్రభాకర్. స్వాతి ప్రభాకర్‌కు దూరంగా జరిగి తనకు, పాపకు మధ్య జరిగిన సంభాషణ అంతా చెప్పింది. అంతా విన్న ప్రభాకర్‌కు నోట మాట రాలేదు. ఎంతగానో ఆశ్చర్య పడినాడు. తను ఆడపిల్ల అంటే భయపడిన మాట



నిజమే! కాని ఎందుకని అంటే ఆడపిల్లకు నేటి సమాజంలో జరిగే అన్యాయాలకు తన పాప బలి కాకూడదని. అంతేగాని తనకు మాత్రం ఇష్టం కదూ పాప అంటే! పాపకు ఉన్న ధైర్యములో తనకు ఒక వంతైనా ఉన్న తను ఇలా పిరికి వాడై వాడు కాదుగదా! తన పాపే తనకు ధైర్యము చెప్పినది. అవునూ! పాపను బ్రతికించు కొంటాను. "నాకు పాప కావాలి స్వాతి" అని అంటూ ప్రేమగా స్వాతి వైపు చూచాడు ప్రభాకర్. స్వాతి కడుపులో ఉన్న పాప ప్రభాకర్ మాటలు విని ఎంతగానో సంతోష పడి పోతూ "అమ్మయ్యా! బ్రతికాను" అని అను కొన్నది. తను ఎప్పుడు బయట ప్రపంచానికి వస్తానా అని రోజులు లెక్కిస్తూ నిద్రకు ఒరిగింది పాప.

ఎల్. నాగమణి, చేబ్రోలు,
(గుంటూరు)

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు : ____________________

____

పూర్తి చిరునామా ____________________

పిన్ కోడ్ : ____________________

స్త్రీజాతికే అవమానం

"శాంతి ఓ శాంతీ మీ అన్నయ్య వచ్చాడటగా పాపం చాన్నాళ్ళకు చెల్లెలి మీద ప్రేమ కలిగింది కాబోలు ఎక్కడా కనిపించడేంటి? అదేంటి అలా ఆశ్చర్యం మొహం నీవూనూ మధ్యాహ్నం కారేజీ తెచ్చినప్పుడు ప్యూన్ చెప్పాడులే ఏడీ పిలువ్" అంటూ శాంతి సమాధానం కోసరం ఆగకుండా ప్రశ్నలు కురిపించాడు శరత్ "అబ్బ ఆగండి! మీ హడావిడి మీదే కానీ నేను చెప్పే వరకు ఆగలేరా? మొన్న మా అమ్మకు లెటరు రాసాను. ప్రవీణ్‌ని పట్టుకోవడం కష్టంగా ఉందని అసలే ఈ వాంతులతో నాకు చాలా నీరసంగా వుంటుందని సాయం రమ్మని రాసాను. ఆవిడకు వీలు కాదని నన్ను తీసుకొని రమ్మని అన్నయ్యను పంపింది వాడేమో ఉదయం హాస్పటల్‌కి తీసుకొని వెళ్ళి చెకప్ చేయించాడు. ఆడపిల్ల అని చెప్పారు. నాకు ఆడపిల్ల అంటే అసహ్యం కదా! అందుకని అబార్షన్ చేయించు కుంటానంటే డేటు ఫిక్స్ చేసుకొని రావటానికి హాస్పటల్‌కి వెళ్ళాడు సరేనా! మీరు వెళ్ళి త్వరగా



ముఖం కడుక్కొనిరండి కాఫీ ఇస్తాను అంది శాంతి

ఛీ. శాంతీ ఎంత సిగ్గు మాలిన పని చేస్తున్నావు అసలు నీవు ఆడదానివేనా? ఒక ఆడదాని వయి వుండి ఒక ఆడపిల్లకు జన్మనియ్యలేవూ? చూడూ ఆఖరిసారి చెప్తున్నా నాకు ఆడపిల్ల అయినా, మొగపిల్ల వాడయినా ఒకటే నీకిష్టం లేక పోతే కని నాకిచ్చి వెళ్ళిపో! నేను పెంచుకుంటాను! అర్థమయిందా? అంటూ బయటకు వెళ్ళి పోయాడు శరత్. ఆ రాత్రి శాంతిగానీ, శరత్ గానీ భోజనం చేయలేదు బావగారి విషయం కూడా పట్టించుకోలేదు శరత్

ఉదయం ఆఫీసుకి వెళ్తూ "చూడు శాంతీ వెనుకటి రోజుల్లో మొగపిల్ల వాడి కోసరం పూజలు, వ్రతాలు చేసి కనేవాళ్ళు కారణం తలకొరివి పెట్టి పున్నామ నరకం నుండి తప్పిస్తాడని పిచ్చి శాంతీ మనకు ప్రవీణ్ ఉన్నాడు, పాప పుడితే ప్రశాంతి అని పెట్టుకుందాము. అనవసరమైన ఆలోచనలతో ఇద్దరి జీవితాలు నాశనం చెయ్యకు బాగా ఆలోచించు" అంటూ ఆఫీసు కెళ్ళిపోయాడు శరత్

"ఏమ్మారడినా? హాస్పటల్‌కి వెళ్దామా?" అంటూ వచ్చిన అన్నయ్యకు 'ఒరేయ్! ఆయనకు ఇష్టం లేని పని చేసి నా కాపురం నాశనం చేసుకోను నా ఆలోచనకు నాకే చాలా సిగ్గుగా వుంది డెలివరీ అయ్యాక ఆపరేషన్ చేయించు కుంటాను అమ్మకు రావటానికి కుదరక పోతే ఆయాను పెట్టుకుంటాము సరేనా! నీవు వెళ్ళి అమ్మకు చెప్పు రానన్నానని అన్నది శాంతి సరేనని వెళ్ళి పోయాడు శాంతి అన్నయ్య

సాయంత్రం ఇంటికి వచ్చిన శరత్‌కి చిరునవ్వుతో స్వాగతం పలికింది శాంతి 'ప్లీజ్ నన్ను మన్నిస్తారు కదూ! మీలా విశాల హృదయం లేక పోయినందుకు బాధపడు తున్నాను" అంటూ శరత్ చెయ్యి పట్టుకొని చెప్పింది శాంతి

ఛ దీన్లో అంత బాధపడాల్సింది ఏముందోయ్! నీ పిచ్చిగానీ ఆడ వాళ్ళే ఇలా ఆలోచిస్తే స్త్రీ జాతికే అవమానం కాదా! త్వరలో ప్రశాంత వాతా వరణం నెలకొల్పటానికి ప్రశాంతి మనింటికి రాబోతున్నది కదా! అంటూ ఇద్దరూ నవ్వుకుంటూ ప్రవీణ్‌ని ఎత్తుకొన్నారు నిజం అంతే కదా

కె. వి. శివరామకృష్ణ, బాపట్ల

మార్పు

"అంకుల్! 'కీ' తీసికొండి అంటీ ఇచ్చివెళ్ళారు" అంటూ ప్రక్కింటి వాళ్ళబాబు తాళం చెవి మోహన్ కిచ్చాడు 'ఎక్కడకు వెళ్ళిందబ్బా!' అనుకొంటూ తాళం తీశాడు ఎదురుగా టీపాయ్ మీద కాగితం కనిపించింది



ఆత్రుతగా తీశాడు

డియర్ మోహన్!

ఇలా లెటరు వ్రాసి వెళ్తున్నందుకు క్షమించండి భర్తగా మీరంటే గౌరవముంది ప్రేమాభిమానాలున్నాయి కాని భార్యకూడ మనిషేననీ, ఆమెకూ వ్యక్తిత్వం వుంటుందని మరిచారు 'ఆడపిల్ల' అనగానే 'అబార్షన్ చేయించుకో" అన్నారు నా యిష్టా యిష్టాలతో ప్రమేయం లేకుండ ఏక పక్షంగానే ఆలోచించారు నేను ఎందుకు ఒప్పుకోవాలి? సంసారం సక్రమంగా నడవాలంటే భార్యా భర్త లిరువురు సమానంగానే కృషి చేయాలి మీకు (భర్తకు) ఎంత ప్రాముఖ్యత వుందో నాకు (భార్యకు) అంతే వుంది ఇల్లాలిగా ఏ బిడ్డనైనా కనే స్వేచ్ఛ నాకుంది తొలిసారిగా మన ఇంట్లో పుట్టబోయే పాపను పోగొట్టుకోలేను 'ఆడపిల్ల అంటే డబ్బు ఖర్చేకాదు రక్షణ కూడ కష్టమే మన కెందుకీ కష్టాలు? ఇద్దరూ మగ పిల్లలయితే హాయి అన్నారు కాని మైడియర్ హజ్బెండ్! నేను స్త్రీని కాదా? సమస్యలుంటాయనే అపోహ తోనే భవిష్యత్తులో కన్న కూతురికి రక్షణ కల్పించలేనని భయపడుతున్న మీరు సమస్యలున్న ఈ కాలంలో (వర్తమాన) భార్యకు ఏ మాత్రం రక్షణ నివ్వగలరని పెళ్ళి చేసికొన్నారు? ఒక్కసారి ఆలోచించండి మీరు జన్మించింది ఒక స్త్రీకి కాదా? పెరిగింది ఆ తల్లి ప్రేమతో కాదా? ఈ నాడు సంసార సౌఖ్యాన్ని పొందుతుంది స్త్రీతో కాదా? స్త్రీకి జన్మించి, ఆమె నీడన పెరిగి ఒక ఆడపిల్లకు జన్మ నివ్వకపోవటం ఎంత సంకుచితం? "అందరూ చేస్తున్నదే" అని సమర్థించుకొన్నారు మరి మన కొడుకులకు భార్యలెలా వస్తారు? సృష్టి కేవలం పురుషుల వలనే జరగదు కదా! స్త్రీ కూడ అవసరమే! అలాంటి స్త్రీ పుట్టుకను నిరోధించటం తెలివి తక్కువ తనం చేతగానితనం. సమస్యలు అంతరించవు సరికదా క్రొత్త సమస్యలు పుట్టుకొస్తాయి "ఆడ పిల్ల ఉనికినే భరించలేనన్న మీ దగ్గర నేను మాత్రం ఎలా ఉండగలను? అందుకే మా వూరు వెళ్తున్నాను మీ మనసు మారితే మీతో మనుగడకు సిద్ధంగా వున్నాను లేదంటే డైవోర్సుకైనా సిద్ధమే! ఎందుకంటారా! ముందుగా ఆడపిల్లను తర్వాతే భార్యను మీ మనసు మారాలని ఆశించే

మీ

లత

పూర్తిగా చదివిన మోహన్ నీరసంగా కుర్చీలో కూలబడ్డాడు మనసు నిండా ఆలోచనలు "చచ్చి నీ కడుపున పుడతానురా! అన్న తల్లి మాటలు గుర్తొచ్చాయి "బాబూ! నన్ను పుట్టనివ్వవురా?" అంటూ దీనంగా తల్లి అడుగుతున్నట్లనిపించింది. పుట్టబోయే పాపలో తల్లిని ఊహించుకొన్నాడు అంతే! మోహన్ కళ్ళంట నీటి చుక్కలు రాలాయి ప్రక్కింటి రేడియో నుంచి 'మానవజాతి మనుగడకే ప్రాణం పోసింది మగువ' అంటూ పాట వినిపిస్తోంది మారిన మనసుతో హుషారుగా లత కోసం బయలు దేరాడు మోహన్

కె. జ్యోతి, నాగార్జున నగర్, (గుంటూరు) □



దూరదర్శనం

లత

శుక్రవారం (23-1-87) స్వరమాధురితో నేటి కార్యక్రమాలు ప్రారంభమయినయ్ బొత్తిగా హిందూస్తానీ సంగీతం హైద్రాబాద్‌లో హిందూస్తానీ వినేవారుండవచ్చును ఆ మాట కొస్తే మద్రాసు నిండా సింధీలే అయినా వారు తమిళం తప్ప మరో భాషలో ప్రోగ్రాం వెయ్యరు వారి సెందమిళ్ మీద వారికభిమానం ఉంటే మన భాష దేశ భాషలందు లెస్స గదా మరి – ఈ పాయింట్ వదిలేస్తే సంగీతం బాగుంది మామిడి కాయల్లో వెరైటీ గురించి చక్కగా చెప్పారు ఈ మధ్య వచ్చిన కృషి దర్శన్‌లో ఇది కొత్త కార్యక్రమం ఆ చెట్లనూ కాయలనూ చూస్తుంటే ఆనందంగా ఉంది నృత్య కార్యక్రమాలు మరీ ఎక్కువగా ఉన్నాయ్ వాటిని గురించి ఏం రాయాలో తెలియటం లేదు

మాస్టర్ నాగేశ్ చేసిన అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం శ్లాఘయోగ్యంగా ఉంది మొన్న దుర్యోధనుడు కూడా ఇతనేనని ఇంట్లో అంటున్నారు అది నిజమే అయితే అదింకా ఘోరంగా ఉండి ఉంటుంది నేను చూడలేదు

ఎవరైనా చచ్చి పోయినప్పుడు కొందరు డప్పులు వాయిస్తూ తీసుకెడతారు అలాటి డప్పుల వాద్యం ఒకటి మన మొహాన కొట్టారు అది వింటుంటే శవాలూ దాని మీద చల్లే పేలాలూ వగైరా జ్ఞాపకం వస్తున్నాయి ఇంతకూ ఆ డప్పులు వాయించిందెవరో ఎనౌన్స్‌మెంటు లేదు

ఇంద్రధనుస్సు అనే శీర్షికన 'అద్దాల కిటికీ' అనే కథానికా నాటిక ప్రదర్శిస్తున్నారు రచన యర్రంశెట్టి శాయి – మగవాడు తనెంత గొప్పవాడైనా కనీసం అక్షర జ్ఞానం లేని ఆడదానితో సహజీవనం శతాబ్దాలుగా చేస్తున్నాడు స్త్రీ మాత్రం తప్ప జారి ఆపిసరయితే తన కన్నా ఒక మెట్టు తక్కువవాడని చేసుకోదు చివరికి వృద్ధ కన్య అయి అవతలకి పిలుపు వినిపించని అద్దాల కిటికీ దగ్గర కూర్చుంటుంది ఎవరు చూస్తూ చివరికి ఆ అద్దాల కిటికీలోంచి మంచులా వార్ధక్యం – చల్లగా మృత్యువూ ఆవరిస్తాయి యవ్వనం జీవనం వృథా చేసుకునే వీళ్ళకి బుద్ధి వస్తుందని కలలో కూడా మనం ఆశించరాదు నాటకం వస్తుంటే బ్యాక్‌గ్రవుండ్ మ్యూజిక్ ఎక్కువయింది అది పెద్ద లోపం

హిందీ కార్యక్రమాల్ని జాతీయ కార్యక్రమాలు అనాలట అందాం పోనీ చిత్రహార్‌తో ప్రారంభం ఈ రోజు హిందీ చిత్రాల్లో చాలా మటుకు కాశ్మీర్‌లో గంతు లెయ్యటం ఎక్కువలాగుంది తరువాత మోటార్ బోట్లూ విహారాలూ డ్యూయట్లూ బహుశా ఇదే జీవితం అని మన యంగర్ జనరేషను భావిస్తే మన కొంప మునిగిందన్న మాటే యాత్ర – శ్యామ్ బెనెగల్ – ఈ యాత్రలో టికెట్ లేని యాత్రికురాలు రైలు దింపబడి స్టేషను మాస్టర్‌కి అనేక ఆశలు రేకెత్తించి ఎలా వచ్చిందో అలా వెళ్ళి పోతుంది పెళ్ళి కూతురూ పెళ్ళికొడుకూ చనువుగా ఒంపురితో మాట్లాడతారు రామభక్తుడొకడు శ్రీరాంపూర్ పేరు విని తన్మయుడవుతాడు ఇప్పటికి ఇదీ యాత్ర పాత్రలు వస్తున్నాయి పోతున్నాయి యాత్ర గదా

శనివారం (24-1-87) వీణా వాదనం అద్భుతంగా ఉంది – అతని పేరు క్లోజింగ్‌లో ఎనౌన్స్ చేయలేదు నేను కొన్ని క్షణాలు ఆలస్యంగా ట్యూన్ చేశాను ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగం చెప్ప-నక్కరలేదు దానికదేసాటి రామాయణంలో పిడకల వేట – బడ్జెట్ దాటకుండా తీసిన చక్కని కుటుంబ కథా చిత్రం – సావిత్రి చివరి రోజులలో చాలా సన్నబడింది పాపం అంతటి హీరోయిన్ తల్లి వేషం వేయటం- డైలాగు పలకటానికి బాధ పడటం అహో జీవితం'

ఈ నాటి ఫిల్మోత్సవ్ మొమెంటో లివ్వడంలో ఒక గొప్ప- ఫ్రెంచి నటుడుకి ఆంధ్రుడైన నాగేశ్వరరావు గారు మొమెంటో అందివ్వడం మనకి గర్వకారణం శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి అభినందనలు – ఆయన మాట్లాడుతూ ఒకానొక నవీనత్వం ఈ ఫిలిం ఫెస్టివల్‌లో ఉందన్నారు

లేట్‌మూవీ రంగ్ అనేది నిద్ర రాక చూశాను పారెన్ కోలాబరేషన్‌తో ఒక రంగుల ఫాక్టరీ నడుస్తుంటుంది మేనేజింగ్ డైరెక్టర్ వచ్చినప్పుడే ఒక కార్మికుడి రక్తం ఆ పాక్టరీలో ఒలుకుతుంది జనరల్ మానేజర్ రంగుల్నీ వాటిలో కలిపే కెమికల్సునీ విమర్శిస్తూ ఉంటాడు చివరకి కింద ఉన్న రక్తం వేలితో తీసి ఇది ఫర్‌ఫెక్టయిన రంగు అంటాడు మేనేజరు కార్మికుల్ని పిలిచి ఇకముందు మనం ఇలాటి రంగునే ఉత్పత్తి చెయ్యాలంటాడు ఆ రంగు ఏమిటో తెలిసిన కార్మికులు నిర్ఘాంతపోయి నిలుచుంటారు అవును రక్తంలో ఏ కెమికల్సు కలిశాయో ఆ ఈశ్వరుడికే తెలియాలి వాటి తయారీ పిలుం బాగుంది తీసింది బెంగాలీ వాళ్ళు

ఆదివారం (25-1-87) అప్నా ఔర్ పప్నా మామూలే. ఏనుగూ అడివీ ఆటవికులూ షికారీలూ చందమామ కథలాగా సరదాగా ఉంది

.ఈ రోజు నుంచీ భారతీయులకు మాత్రమే కాక ప్రపంచంలో చాలా మందికి తెలిసిన ఇష్టమైన రామాయణ కథ ప్రారంభమవుతున్నది. కొంత ధన్యులం.

సాగర్ ఆర్ట్స్ ఎంటర్‌ప్రైజెస్ వారి సమర్పణకు తులసీదాస రామచరిత మానస్ ఆధారంగా రామానందసాగర్ సమర్పణ – సంగీతం జయదేవ్.

తులసీదాస్ రామాయణం వ్రాయటంతో ప్రారంభమయింది వ్యాఖ్యానం అశోక్‌కుమార్ – వాల్మీకిని చూపించారు – రంగనాథుడిని చూపించారు – బెంగాలీలో కృత్తి వాసుడిని చూపించారు – సంత్ ఏకనాథ్‌ని చూపించారు – ఈ పాత్ర వేసిన నటుడు వాల్మీకి కవికోకిలని తల్చుకుని దండం పెట్టాడు – రాముని జననం, శిశు లీలలు చాలా సుందరంగా తీశారు – అసలు తులసీదాస్ కథలో నే ఆ అందం ఉంది తులసీదాస్ అంటాడు – శ్రీరామా నిన్ను వర్ణించాలంటే నోటికి కళ్ళు లేవు కళ్ళకి నోరు లేదు అందుకే వర్ణించలేక పోతున్నాను అని. రామాయణమదేలయన్న తినుచున్న అన్నము తినుచున్నయట్లు అన్నారు విశ్వనాథ వారు తమ జాతీయతనీ భారతీయతనీ మర్చిపోతున్న ఒకటి రెండు తరాలకి ఈ రామాయణ కథా చిత్రం కనువిప్పు కలిగించుగాక క్రికెట్ – గురించి చెప్పారు కొన్ని ప్రశ్నలు అడిగారు ఏమిటో నాకు దాని గురించి ఇంట్రస్టు లేదు క్రీడాభిమానులు క్షమింతురు గాక

డిటెక్టివ్ సీరియల్ ఒకటి బాంక్ రాబరీ మీద ఇస్తున్నారు బాగుంది కాని తెల్ల కాగితాల మీద తెల్ల అక్షరాలతో టైటిల్సు వేశారు కనక ఎవరో ఏమిటో చెప్పాలన్నా కనిపించలేదు

'జిందగీ జిందగీ' డైరెక్షన్ – బేడీ

డాక్టర్ల స్ట్రైక్ – డ్యూటీ మైండెడ్‌నెస్ పాలిటిక్స్ వీటి మీద మానవుడి జీవితం, మరణం ఆధారపడి ఉంటుంది కనక డాక్టర్ తన డ్యూటీని ఏ క్షణం విస్మరించకూడదు అన్నది సందేశం డాక్టర్ సునీల్ అనే డాక్టర్ మీద కథ నడుస్తున్నది ప్రయోజన-కరమైన కథ వైద్య వృత్తి పుస్తకాల్లో ఉండదు జీవితాల్లో ఉంటుంది అన్నది సునీల్ నినాదం నిజం కూడా

"తస్వీర్ కా దూసరా రుఖ్" రవీ ఉషా అందరి చేతా చివాట్లు తినటం చూసి కాబోలు ఆ ప్రోగ్రాం ఆపి టి వి గౌరవం నిలిపి మనల్ని ధన్యుల్ని చేశారు ఇలాటి చెత్త హాస్యం ఇక రాదని ఆశిద్దాం

గోపీ గ్యాన్‌బాగా బాచా కథ – మాటలు – పాటలు మొత్తం సత్యజిత్‌రాయ్ – అచొక విరలాచార్య చిత్రం కన్న వికారంగా ఉంది సత్యజిత్‌రాయ్ పోనీ పిల్లల కోసమే అయినా ఇంత దౌర్భాగ్యపు చిత్రం తీస్తాడని నేను అనుకోలేదు దెయ్యాలూ మాయలూ ఉన్నా ఫరవాలేదు అవి ఆయనకి లొంగలేదు మణిమాల అనటానికి మొణిమొల అంటే కాస్త చెవుడున్న వాళ్ళకి మొండి మొలలాగా వినబడుతుంది సత్యజిత్‌రాయ్ గొప్పవాడు అనుకున్నానే?


ఉపకార్ – మంచి కథా చిత్రం – మహోజ్వల కాంతి లోకంలోంచి పవనాంధో లోకానికి పడిపోయాం సింపుల్- కరెంటు పోయింది □

ఖాద్య తైల యోగి శ్రీ సర్దేశాయి తిరుమలరావు

కొందరు తమ తెలివి తేటలతో మనను దిగ్భ్రాంతులను చేస్తారు. కొందరు తమ పరిశ్రమతో మనను శ్రద్ధాళువులను చేస్తారు; మరి కొందరు తమ సచ్ఛీలంతో మనను వినమ్రులను చేస్తారు. ఈ ముగ్గురి సమాహారం మిత్రులు సర్దేశాయి తిరుమల రావుగారు ఈ అయిదడుగుల వామనుడు నేను చూచినప్పుడల్లా త్రివిక్రముడుగా, అతి త్రివిక్రముడుగా, అధి త్రివిక్రముడుగా కనిపించి తల వంచేట్టు చేస్తాడు మూర్తీభవించిన సచ్ఛీలుడైన తిరుమలుడు తన ఉద్యోగ కాలంలో ఒక్క ఫిర్యాదుకుగాని, విచారణకుగాని గురి కాలేదు ఒక్కరినీ దూషించలేదు. దూషణలు పొందలేదు శత్రుత్వం లేకుండా సంవత్సరాల కొద్దీ పోట్లాడ గలడు- వాద వివాదాలు కొనసాగించగలడు తన నిర్మల హృదయానికి ప్రతీకగా, తెల్లటి ఖద్దరు దుస్తులే ధరిస్తాడు బ్రహ్మచారి తన బలవంతం మీదో, ఇతరుల బలవంతం మీదో వివాహాలు జరుగుతాయి నాకు ఎలాటి బలవంతమూ లేదు కనుకు వివాహం చేసుకోలేదు ఇంతకూ వివాహం పెద్ద అవసరమేమీ కాదు మానవునికి- అంటాడు ఆయన ఆస్తిపాస్తులు లేవు- సొంత ఇల్లయినా లేదు అద్దె యింట్లో నేల మీద పుస్తకాల మధ్య పడక బసవేశ్వరునిలాగ ఉపనయనాన్ని నిరాకరిం చాడు హోటల్లో భుజించడు మునగ, ఉల్లి, సొర వంటి తామస వస్తువులను ముట్టడు ఇలాటి వాడు ఎక్కడో మునిగా ముక్కు మూసుకొని వుండవలసినవాడు కాని, దేశంలో ఏకైక సంస్థ అయిన అనంతపురంలోని ఆయిల్ టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్‌కు (తైల సాంకేతిక పరిశోధన సంస్థకు) డైరెక్టరయ్యాడు ఇలాటివాడు- యోగి వంటి వాడు ఉన్నందుననే ఆ సంస్థ గొప్ప విజయాలు సాధించింది. ఈ తైల సంస్థ ఖాద్య తైల పరిశోధన సంస్థ. దీనికి జాతీయాంతర్జాతీయ విఖ్యాతిని సంతరించిన తిరుమలరావు కర్నూలుజిల్లా, ఆలూరు తాలూకా జోహరాపురంలో జన్మించారు. తండ్రి శ్రీ నరసింగరావు కరణం. తల్లి శ్రీమతి కృష్ణవేణమ్మ. సర్ దేశాయి అనేది ఈ వంశం పెద్దలు ఆర్జించిన బిరుదు. దేశాయి అంటే దేశ ప్రముఖుడు, సర్ దేశాయి దేశాయిలకు తలమానికం. పూర్వపు రాజులు, నవాబులు ఈ బిరుదం తమ అనుగ్రహ పాత్రులకు ప్రసాదించేవారు. ఆదవాని నవాబు వద్ద దివానుగా వుండి, మంత్రాలయ బృందావనం స్థాపించిన వెంకన్న పంతులు ఈ వంశం పూర్వులలో ఒకరు. తిరుమలరావు రెండవ ఫారం వరకు ఆదవానిలో చదివాడు. పిదప బి.ఎస్‌సి. వరకు అనంతపురంలో చదివి, సంవత్సరంపాటు ఉపాధ్యాయుడుగా పని చేశాడు. తర్వాత పిలానీలోని బిర్లా కళాశాలలో చదివి ఎం.ఎస్‌సి.లో ప్రథముడుగా ఉత్తీర్ణుడై మైసూరు సిటీ కాలేజీలో ఉపన్యాసకుడుగా ఉండి, 1954 మే నెలలో ఆయిల్

హైదరాబాద్ నోట్‌బుక్

టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్‌లో రసాయన శాస్త్రజ్ఞుడుగా చేరి, ఒక తరం పని చేసి, ఆ సంస్థ డైరెక్టరయి ఉద్యోగ విరమణ చేసి, ప్రస్తుతం ఆ సంస్థలోనే ప్రత్యేకాధికారిగా పని చేస్తున్నాడు ఉద్యోగ కాలంలో ఒక్క లీవు కూడ తీసుకోలేదు మెడికల్ లీవు కూడా తీసుకోలేదు ట్రాన్స్‌ఫర్ కాలేదు ప్రమోషన్లు వచ్చినా, సిరిరా మోకాలు అడ్డు వారు కలరని నిరూపించాడు ప్రమోషన్లు వద్దని ఒక తరం పాటు పని చేశారు గదా మీరు, మీ సంస్థ సాధించిందేమి?- అనడిగాను పొరపాటున ఆయన తమ సంస్థ విజయాలను రెండు గంటల సేపు వివరించారు మహోత్సాహంతో, దాని సారాంశమిది ఇవన్నీ ఆయన యాజమాన్యంలో, ఆయన పరిశోధనలో జరిగినవి ఆయన మాటలివి- నా సర్వీసు దాదాపు 400 నెలలు, సరాసరి నెలకొకటి ప్రకారం 400 జాతీయ అంతర్జాతీయ పరిశోధన పత్రాలు తైల సాంకేతిక శాస్త్రంపై సిద్ధపరచాను ఒక్కొక్క పరిశోధన పత్రం సిద్ధపరచడానికి- దాని ఫలితం తెలియడానికి- దాదాపు 40 వేల రూపాయలు వ్యయమవుతాయి ఈ పరిశోధన పత్రాలను బ్రిటన్, ఇటలీ, జర్మనీ, అమెరికా శాస్త్రజ్ఞులు మెచ్చుకొని ప్రయోగించి ఫలితం పొందారు ఈ సంస్థ పదకొండు పేటెంట్లు సంపాదించింది పేటెంట్లంటే పారిశ్రామిక ముఖ్య ప్రక్రియలు. ఈ సంస్థ 1949లో స్థాపించబడింది 13 అవార్డులు సంపాదించింది వాటిలో తొమ్మిది నా పేరు మీద వచ్చాయి. వాటిలో మూడు బంగారు పతకాలు. కాశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు తైల



పారిశ్రామికులకు పదివేల దాక సలహాలిచ్చి పరిశ్రమను ఆదుకున్నాము. జాతీయ మానక సంస్థకు తైలాది వస్తువుల విషయంలో 60 దాక పరీక్షించి ప్రమాణాలు నిర్ణయించాము. సంస్థ గర్వించదగిన గొప్ప పనులు చాల ఉన్నాయి. వాటిలో కొన్ని- పత్తి గింజల నుంచి ఖాద్య తైలాలు తీయడం ఈ ప్రక్రియకు ఈ సంస్థ ఆద్యం. ఇంత వరకు పత్తి గింజల నుంచి రెండులక్షల టన్నుల ఖాద్య తైలం తయారు చేశాము బియ్యపు తౌడు పనికిమాలినదని లోకులంటారు గతి లేని వాడిని తౌడు బొక్కేవాడని ఈసడించుకుంటారు అలాటి తౌడు నుంచి ఈ సంస్థ తొలిసారిగా ఖాద్య తైలాన్ని తీసింది ఇంత వరకు లక్ష టన్నుల ఖాద్య తైలం తయారయింది వేరుసెనగ చెక్క నుంచి ఖాద్య పిష్టం చేసే ప్రక్రియకు ఈ సంస్థ పేటెంటు తీసుకొంది ఈ పిష్టం పుష్టికరమయింది. బిస్కత్తులు మొదలయిన వాటిలో వాడవచ్చు పొగాకు, గోగు పంట మన రాష్ట్రంలో ఎక్కువ వీటి విత్తనాల నుంచి నూనెను తీసే ప్రక్రియకు తొలిసారిగా పూనుకుంది ఈ సంస్థ ఈ నూనె చాల వాటికి ఉపయోగపడుతుంది వెల్త్ ఫ్రమ్ వేస్ట్- చెత్త నుంచి విత్తం, వ్యర్థం నుంచి అర్థం- అనే నినాదాన్ని తొలిసారిగా అమలు పరచింది ఈ సంస్థ. ఈ పద్ధతితో విదేశాలలో కోకబట్టర్ తయారు చేస్తారు దానికి ప్రత్యామ్నాయంగా మామిడి టెంకలలోని జీడినుంచి వెన్నను ఈ సంస్థ తొలి సారిగా తయారు చేసింది (మామిడి టెంకల నూనెను 9వ శతాబ్ది నాటి హరమేఖలా అనే ప్రాకృత వైద్య గ్రంథం తెలిపింది) చచ్చిన పట్టు పురుగులను చెత్తలో వేస్తారు వాటి నుంచి నూనెను ఈ సంస్థ తొలిసారిగా తీసింది ఇది సబ్బులతయారీకి ఉపయోగం నూనె తీసిన తరువాత మిగిలే పిప్పి నుంచి కోళ్ల మేత తయారు చేశాము ఇది విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే లక్షల టన్నుల ఫిష్ మీలుకు ప్రత్యామ్నాయం. రెడిమేడ్ కాఫీని, కాఫీ పొడి పిప్పి నుంచి ఘనపదార్థమైన కొవ్వును తయారు చేశాము. ఇది సబ్బులకు వినియోగమవుతుంది. మన రాష్ట్రంలో మిరపపంట కూడ ఎక్కువే. మిరప విత్తనాలను చెత్తలో పారేస్తుంటారు. ఈ సంస్థ మిరప విత్తనాల నుంచి ఖాద్య తైలాన్ని తొలిసారిగా తీసింది. మిరప విత్తనాల నుంచి 22 శాతం నూనె దిగుతుంది. ఈ నూనెను పెయింట్లకు కూడ వాడవచ్చు. ఈ సంస్థ కొత్త సుగంధి తైలాలను సిద్ధపరచింది. దవనం, మరువం, సుగంధరాజ, పుదీనా, మల్లె మున్నగు పూవుల నుంచి సుగంధ తైలాలు దించాము. ఒక కిలో మల్లెపూల నుంచి 1.2 తైలం దిగుతుంది. దీనికి విదేశాలలో గిరాకీ చాలవుంది. (సుగంధి తైలాలను గురించి హరమేఖల ఒక అధ్యాయమే చెప్పింది) ఓమం, ధనియాలు, జీలకర్ర మున్నగు సుగంధ ద్రవ్యాల నుంచి రెండు విధాల తైల ప్రక్రియ- ఒకటి కొవ్వు, మరొకటి సుగంధ తైలం- కనుగొన్నది ఈ సంస్థ. ఈ పద్ధతిని

చైనాలో "గోల్ఫ్" ఆటకు పునర్జన్మ

"గోల్ఫ్" ఆట అసియా ఖండంలోని ప్రాచీన క్రీడలలో ఒకటి. ప్రాచీన చైనా, భారతదేశం, అరేబియా దేశాలలో "గోల్ఫ్" లాంటి ఆట ఆదే వారసత్వానికి ఆధారాలు ఉన్నాయి. ఐరోపా దేశస్థులు మన ప్రాచీన క్రీడను అనేక మార్పులు చేసి అధునిక "గోల్ఫ్" ఆటగా రూపొందించారు.

కాని అధునిక చైనా నిర్మాతలకు "గోల్ఫ్" ఆట అంటే వెగటు. దీనికి కారణము గోల్ఫ్ ఐశ్వర్య వంతులకి కాలక్షేప క్రీడ అని, యిదివరలో చైనా రాజులు, భూస్వాముల ప్రాపకం పొందిన ఆట అని నిషేధించారు. చైనా విప్లవం నాటికి కొన్ని లక్షల మంది "గోల్ఫ్"ను పోలిన ఆటఆడేవారు. అధునిక చైనా నిర్మాతగా పేరుపొందిన "మావో" అధికారము లోకి రాగానే యీ క్రీడను నిషేధించారు. "మావో" అతని అనుచరులు యీ ఆట ఆడడం చైనా కమ్యూనిస్టులకు తగదని ప్రచారము కూడా చేశారు.

సుమారు అర్ధశతాబ్దము తర్వాత తిరిగి యీ ఆట ఆడడానికి చైనాలో వారికి అనుమతి లభించినది అగ్రగామి జపాన్ వ్యాపారసంస్థ సహకారముతో బెయిజింగ్ నుంచి 25 మైళ్ళ దూరములో ఉన్న "మింగ్ టూంబ్స్" (మింగ్ సమాధులు) లోయలో 18



77 ఏళ్ళ వాంగ్‌జెన్ ఇటీవల ప్రారంభోత్సవము జరుపుతున్న చిత్రం

హోల్స్" కోర్స్ ఆటస్థలము ఏర్పరచబడినది. చైనా పొలిట్‌బూరో అధినేతలలోని అగ్రగామి సభ్యులలో ఒకరైన 77ఏళ్ళ వాంగ్‌జెన్ యీ నూతన క్రీడా స్థలమును ప్రారంభించారు. వాంగ్‌జెన్ మావోతో బాటు "హ్యునన్" నుండి ప్రసిద్ధ "లాంగ్ మార్చి"లో పాల్గొన్నారు.

నేడు చైనాలో గోల్ఫ్ ఆటకు ప్రోత్సాహం యివ్వబడుచున్నది. దీనికి కారణము చైనా వాసులకు యీ ఆటయందు అనుకోని అభిమానము కలుగటమేకాని ప్రపంచములో గుర్తింపు కోసము కాదు. చైనా సందర్శించే యాత్రికులు యీ ఆట ఆడుటకు ఆసక్తి కలిగి ఉండటమే అని చెప్ప బడుతున్నది. 1990 నాటికి యీ ఆట చైనాలో విశేష ఆదరణ పొందుటకుయేగాక చైనా సందర్శించు యాత్రికుల సంఖ్య అయిదు రెట్లు పెరగవచ్చునని భావించబడుచున్నది. "గోల్ఫ్" ఆట పరిచయానికి కొందరికి అభ్యంతరము కూడా కలదు. సుప్రసిద్ధ చైనానవలా రచయిత హాన్ సూవిన్ యీ ఆట ఎంతో ఖర్చుతో కూడినదని, తమ అధినేతల ఆశయాలకు విరుద్ధమని వ్యతిరేకించారు.

"గోల్ఫ్" ఆటను యీ చైనా క్రీడలో 72 బార్సు ఉంటాయి.

—ముకరమ్

ప్రపంచంలో ఎవరూ చేయలేదు తిరుమలరావు భగవంతుని నమ్మడు కాని, సంప్రదాయాన్ని, సంస్కృతిని నమ్ముతాడు. మన సంప్రదాయం తొలిరూపం ఋగ్వేదమంటాడు. వేదాలు, నన్నయ తిక్కన భారతం చదివిన తర్వాత మరొక కవిత, సాహిత్యం అంతగా రుచించవంటాడు అధునిక తెలుగు సాహిత్యంలో కన్యాశుల్కం, మాలపల్లి, శివభారతం చాల ఇష్టం. ప్లేటో, షేక్స్‌పియర్, తిక్కన భారతం, బైబిలు- వీనిలోని కొన్ని ఘట్టాలు, పిక్‌విక్ పేపర్స్ ఒక అంతస్థువంటారు ప్రపంచం సాహిత్యంలోని వివిధాంశాలు ప్రజలకు తెలియ జేయడం తన ఆశయమంటాడు ఈ లక్ష్యంతో ఆంగ్ల పత్రికలలో 500 లేఖలు ప్రచురించారు 500 లేఖలు తిరిగివచ్చాయి 1966 నుంచి ఆంధ్రుల ఏకైక సాహిత్య పత్రిక భారతికి వ్యాసాలు వ్రాస్తున్నాడు వివాదాలు చాల ఇష్టం ఈశావాస్యో పనిషత్తు చెప్పినట్లు భస్మాంతం శరీరమని నమ్మినవాడు నిరాడంబరుడు, నిరీహుడు కావడంవల్ల మంది మార్బలం చేర్చుకొని ప్రచారం చేసుకోని వాడు కావడంవల్ల అంటీ అంటనట్లుగా వున్నా, ఈయన విజయాలు ఈయన కీర్తిని ప్రపంచవ్యాప్తం చేశాయి నహికస్తూరికామోదః శపథేనని వార్యతే ఇలాటి మహనీయుని మన రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలు కనీసం డాక్టరేట్‌తో నన్నా సత్కరించక పోవటం ఆశ్చర్యకరం ఏ కొద్దిపాటి యోగ్యత వున్నా గుర్తించి కళా ప్రపూర్ణాది బిరుదులతోను, క్రీడాకళా ప్రపూర్ణాది బిరుదుల తోను గౌరవించే ఆంధ్ర విశ్వవిద్యాలయమూ, ఖాద్యతెలా లు వ్యవసాయానికి సంబంధించినవి గనుక వ్యవసాయ విశ్వవిద్యాలయమూ, పలువురు ప్రముఖ రాజకీయ నాయకులను సత్కరించే శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయమూ, విదేశ రాజకీయ విప్లవకారులనూ సన్మానించే ఉస్మానియా విశ్వ-విద్యాలయమూ, చివరకు తిరుమలరావు ఊళ్లో వుండే శ్రీ కృష్ణదేవ విశ్వవిద్యాలయమూ ఈలాటి మహామేధావిని, మహా పరిశోధకుని, మహాసాహిత్య విమర్శకుని ఎందుకు చూడలేదో! ఇకనైనా చూస్తాయని నమ్మినాను తిరుమలరావు పుట్టిన రోజు 1928 జులై 21వ తేదీ తిరుమలరావు తన అమూల్య పరిశోధనలతో, సాహిత్య విమర్శలతో మరి అరవైయేళ్లు ప్రజలను- ముఖ్యంగా ఆంధ్ర ప్రజలను అలరించగలరని నమ్మినాను

ఉపశ్రుతి :—

అనంతపురంలో జరిగిన అఖిలభారత ద్రావిడ భాషావేత్తల మహా సభకు వచ్చిన డాక్టర్ అక్కిరెడ్డి (మద్రాసు విశ్వవిద్యాలయం) అందరి ప్రసంగాలు నోట్సు తీసుకోవడం వల్ల రీఫిల్లు ఖాళీ అయింది ఏమిటి అప్పుడే సభవారిచ్చిన రీఫిల్ ఖాళీ చేశారే నాదింకాసగమైనా ఖర్చుకాలేదు- అన్నాను పక్కనే వున్న ఎం ఫిల్ విద్యార్థిని కుమారి డి విజయలక్ష్మి (మద్రాసు విశ్వవిద్యాలయం) వెంటనే అందుకుని, వ్రాయకుండా వుంటే అదీ ఖర్చుకాదు- అన్నది తమ గురువుగారిని సమర్థిస్తూ

—తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667



శ్రీ కడియాల వెంకయ్యగారు

అలనాటి ఎడ్ల పోటీ విజేత శ్రీ కడియాల

ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో ఎనలేని కీర్తి నార్జించుకుని, చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. అటువంటి కోవకు చెందినవారే శ్రీ కడియాల వెంకయ్యగారు. రైతుకుటుంబంలో పుట్టిన వీరు 1950 నుండి 62 వరకూ ప్రతి సంవత్సరం తమ స్వగ్రామంలో జరిగే ఎడ్ల పరుగు పోటీల్లో తమ ఎడ్ల జతలను ప్రవేశపెట్టి ప్రథమ బహుమతులు గెల్చుకుంటూ, ఎడ్ల పరుగు పోటీల్లో తిరుగులేని విజేతగా నాటిరైతులలో పేరు పొందారు. తెలుగునాట రైతుల జీవకళగా పరిగణింపబడే ఎడ్ల పోటీలకు ఆయన కృషి ప్రశంసనీయం.

కృష్ణాజిల్లా, ఉయ్యూరు తాలూకా, చినఓగిరాల గ్రామ రైతు శ్రీ సీతారామస్వామి– అన్నపూర్ణ దంపతులకు 1932లో జన్మించారు వెంకయ్యగారు. ఒకవైపు బెజవాడలో కె. పి. ఆర్. ట్రావెల్సు బస్సుల సర్వీసు నిర్వహిస్తూ, మరోవైపు జాతి పశువులను పోషిస్తూ, ఇంకోవైపు ఎడ్ల పోటీలకు గిత్తల జతను కృషి సలుపుతూ, 1962లో నందిగామ లో జరిగిన ఎడ్ల పరుగు, నదిలో వున్న ఇసుకలో బండిలాగుడు పోటీలలో తమ గిత్తల జతను పాల్గొనపెట్టి రెండు ప్రథమ బహుమతులు, అందాల పోటీలో మరొ ప్రథమ బహుమతి గెలుచుకుని, ఆ మూడు బహుమతులను, సినీ నటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారి చేత అందుకున్నారు వెంకయ్యగారు. తరువాత ఉయ్యూరులో జరిగిన ఎడ్ల పరుగు పోటిలో కూడా ప్రథమ బహుమతి నెగ్గారు. 1964లో గుంటూరులో జరిగిన రెండవ సైజు బండిమీద ఇసుకలాగుడులో ఫస్టు, పోటెద్ల ఇసుకలాగుడులో ఫస్టు, గిత్తను రైతులు తమతో తోలినందుకు, హిందూ కాలేజీ స్టూడెంట్సు స్పెషల్ బహుమతి, అందాల పోటీలో ప్రథమ బహుమతులను అందుకున్న వెంకయ్యగారు ఎడ్ల పోటీ విజేతలకు ఆదర్శప్రాయులయ్యారు.

విజయవాడలో కె. పి. ఆర్. ట్రావెల్సు బస్సు సర్వీసులు నడుపుతూ, స్వగ్రామంలో ఉన్న ఆ పశువుల్ని ప్రతి నిత్యం వెళ్ళి చూసి రావటం ఆయన దినచర్య. కృష్ణాజిల్లా టూరిస్టు బస్సుల ఓనర్సు అసోసియేషన్‌కి ప్రెసిడెంటుగా ఉన్నారు.

1958లో చెరుకురైతు సంఘం తరఫున వెంకయ్యగారు అనాటి పార్లమెంటు సభ్యులు శ్రీ పి. కృష్ణారావుగారు, భూపేష్‌గుప్తాగారు ఎ. కె. గోపాలన్‌గారు, టి. వి. విఠల్‌రావుగారు, తరిమెల నాగిరెడ్డిగార్ల తో కలిసి ఢిల్లీ వెళ్ళి, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అజిత్‌సింగుజైన్‌తో సంప్రదించి, రైతులకు మేలు కలిగించారు. అటువంటి కార్యక్రమాలలో ముందంజవేసి వెంకయ్యగారు రైతులకు ఎంతో సేవ చేశారు.

1986లో విజయవాడలో జరిగిన శ్రీ కాకాని వెంకటరత్నం మెమోరియల్ ఆంధ్ర రాష్ట్ర ఎడ్ల అందాలు, లాగుడు పోటీల కమిటీకి సలహాదారుగా ఉండి, ఆ పోటీలను క్రమ పద్ధతిలో నడిపించి, పోటీ విజేతలకు ఘనమయిన బహుమతులు ఇప్పించిన ఘనత వెంకయ్యగారికే దక్కింది. వీరి స్వీయ ధనంతో ఆ పోటీ విజేతల్లో కొందరికి ప్రత్యేక బహుమతులను ఇచ్చారు. తన ఎడ్ల జతతో పాల్గొనే స్పెషల్ బండిలాగించిన పెరుకలపాడు కులకర్ణి రామయ్యకు– అర్ధ వెయ్యి నూట పదహార్లు, రెండుబస్తాలు జొన్నలు విరాళంగా యిచ్చి, పేదలపాలిటి పెన్నిధి శ్రీ వెంకయ్యగారు అని బుజువు చేసుకున్నారు. శ్రీ వెంకయ్యగారికి బాల్యం నుంచి తెలుగుదు పోటీల్లో ప్రవేశం ఉన్నది. 15-10-86లో తమ స్వగ్రామంలో జరిగిన బంది వెంకటకృష్ణయ్య మెమోరియల్ ఆంధ్ర రాష్ట్ర తెలుగుదు పోటీల్లో శ్రీ వెంకయ్యగారి శ్రీమతి స్వర్గీయ, శ్రీ కడియాల కనకరత్నమ్మ మెమోరియల్ మూడు సంవత్సరాలు రొలింగు బహుమతిగా స్వీయ ధనంతో సుమారు పదివేల రూపాయల విలువగల బంగారు నందిని బహూకరించారు. అదికాక ఇంకా అనేకమైన బహుమతులు బహూకరించారు వెంకయ్యగారు.

–బొజ్జా సత్యనారాయణ

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

సంక్రాంతి సంచిక

"ఆరోహణ" సీరియల్ శైలి బాగుంది. కథనంకూడా పకడ్బందీగా ఉంది. పాత్రలు జీవం ఉట్టిపడేలా ఉన్నాయి. సినీ పరిశ్రమలో నేడు జరుగుతున్న విధానాన్ని చక్కగా చిత్రీకరించారు.

కె. నీలిమ, నార్తురాజుపాలెం (నెల్లూరు)

★ ★ ★

సంక్రాంతి సంచిక కథల పోటీల ఫలితాలతోను, కార్టూన్లతోను, సంక్రాంతి విశేషాలతోను చాలా మనోజ్ఞంగా ఉన్నది.

అకెళ్ళ సుబ్బారావు, కందికుప్ప

★ ★ ★

నటి మాధవి ముఖ చిత్రంతో వెలువడిన సంక్రాంతి సంచికలో 'ఆశయం' కొత్త సీరియల్ చాలా బావుంది. 'పడగనీడ', 'క్రమ శిక్షణ', కథలు ఫస్టుగా వున్నాయి. ముఖ్యంగా 'ఒడిలో చెలి మోహన రాగం' అందరినీ ఆకట్టుకుంది.

చోడవరపు నాగేశ్వరరావు, రమాదేవి, హైదరాబాదు

★ ★ ★

'మాధవి' ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చూడ ముచ్చటగా ఉంది. సీరియల్ 'ఒడిలో చెలి మోహనరాగం' మమ్మల్ని ఎంతో ఆకట్టుకొంది.

వామర్తి సాయిగంగాధర్, విజయవాడ

★ ★ ★

క్రొత్తగా ప్రారంభమైన యం. ఎస్. ఆర్. చౌదరిగారి సీరియల్ 'ఆశయం' బాగుంది.

బి. కేశవ్ నాయుడు, ఇతరులు, తాడేపల్లిగూడెం

★ ★ ★

"ఆశయం" క్రొత్త సీరియల్ కథ మమ్మల్నెంతో ఆకట్టుకొంది. ముందు ముందు ఆసక్తిగా వుంటుందని ఆశిస్తున్నాను.

సి.హెచ్. ఉమా మహేశ్వరరావు, కురుపాం